# 3. ఆలి ఇమ్రాన్ (ఇమ్రాన్ కుటుంబం) సూరా

## పరిచయం

దివ్య ఖుర్‌ఆన్‌లో ఇది మూడవ సూరా. అయితే దివ్య ఖుర్‌ఆన్ అవతరణ క్రమంలో మూడవ సూరాగా భావించరాదు. ఇది మదనీ సూరా, అంటే మదీనాలో అవతరించింది. ఈ సూరాలో తౌహీద్ (ఏక దైవారాధన), దివ్య ఖుర్‌ఆన్ అవతరణల ధృవీకరణ, ప్రవక్తల పరంపర, కొన్ని ఇస్లామీయ చట్టపరమైన ఆదేశాలు ప్రధానంగా ఉన్నాయి. అత్యంత ధర్మపరాయణత్వం కలిగిన ఇమ్రాన్ కుటుంబం – ప్రవక్త మూసా (అస), ప్రవక్త ఈసా (అస)లకు పూర్వీకుడైన ఇమ్రాన్ కుటుంబం పేరు ఈ సూరాకు పెట్టడం జరిగింది.

ఈ సూరా తౌహీద్ (ఏక దైవారాధన)ను నొక్కి చెబుతూ ప్రారంభం అవుతుంది. దివ్య ఖుర్‌ఆన్ దేవుని తరఫున అవతరిస్తున్న దైవవాణి అని నొక్కి చెబుతూ, ఇంతకు ముందు అవతరించిన దివ్య గ్రంథాలు – తౌరాత్, ఇంజీల్‌లను ధృవీకరిస్తుంది. మునుపటి దివ్య గ్రంథాలు – తౌరాత్, ఇంజీల్‌ల మాదిరిగా కాకుండా దివ్య ఖుర్‌ఆన్ ఒక సంపూర్ణమైన దివ్య వాణి అని ఈ సూరా తెలుపుతుంది. దివ్య ఖుర్‌ఆన్‌లోని రెండవ సూరా ముఖ్యంగా యూదుల గురించి, ప్రవక్త మూసా (అస) గురించి ప్రస్తావించింది. కాగా, ఈ సూరా ముఖ్యంగా క్రైస్తవుల గురించి, ప్రవక్త ముహమ్మద్ (సఅసం) గురించి ప్రస్తావించింది.

ఈ సూరాను రెండు ముఖ్యమైన భాగాలుగా విభజించవచ్చు. మొదటి భాగంలో గ్రంథ ప్రజల (యూదుల, క్రైస్తవుల) గురించి, ముఖ్యంగా క్రైస్తవుల గురించి ప్రస్తావన ఉంది. వారిని ప్రత్యేకంగా ఉద్దేశించి చెప్పడం జరిగింది. కొత్తగా అవతరిస్తున్న ఈ దైవవచనాలను స్వీకరించాలనీ, అల్లాహ్‌కు భాగస్వాములుగా ఎవరినీ చేర్చరాదని చెప్పడం జరిగింది. రెండవ భాగంలో ఇస్లామీయ ధర్మ సూత్రాలు, దైవాదేశాల ప్రస్తావన ఉంది.

యావత్తు మానవాళిని సృష్టించింది ఆయనే. మనిషికి మాతృగర్భంలో ఆయన రూపురేఖలు ఇస్తాడు. ఇక్కడ అర్థం చేసుకోవలసిన విషయమేమంటే, మాతృగర్భంలో జీవితం ఎలాంటిదో మనకు తెలియనట్లే, పుట్టుక వెనుక ఉన్న రహస్యాలు మనకు తెలియనట్లే, ఈసా ప్రవక్త (అస) పుట్టుక కూడా మనిషి మేధకు అందని విషయం.

ఇస్రాయీల్ సంతతి గురించి ప్రస్తావిస్తూ, వారిని అల్లాహ్ చిహ్నాలను విశ్వసించడానికి నిరాకరించే వారిగా వర్ణించడం జరిగింది. గత కాలానికి చెందిన 43 మంది ప్రవక్తలను హతమార్చిన జాతిగా, 170 మంది సదాచార సంపన్నులను చంపిన వారిగా పేర్కొంది. యూదులను, క్రైస్తవులను ఉద్దేశించి, వారికి దివ్య గ్రంథాలను ప్రసాదించడం జరిగిందనీ,

కాని వారు ఆ గ్రంథాలకు కట్టుబడలేదని విమర్శించడం జరిగింది. వారి గ్రంథాలలో ప్రవక్త ముహమ్మద్ (సఅసం) గురించిన ప్రస్తావన ఉందనీ, కాబట్టి గ్రంథప్రజలు ప్రవక్త ముహమ్మద్ (సఅసం)ను విశ్వసించాలని చెప్పడం జరిగింది.

మెస్సయ్య అల్లాహ్ కాదనీ, అల్లాహ్ కుమారుడు కూడా కాదనీ, కేవలం మామూలు మనిషి మాత్రమేననీ, ఒక ప్రవక్త మాత్రమేనని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా అనేక చారిత్రక సంఘటనలను ప్రస్తావించడం జరిగింది.

ఈ సూరాలో ఆదమ్, ఈసా (అస)ల సృష్టి గురించి గుర్తు చేయడం జరిగింది. ఈసా ప్రవక్త సృష్టిని ఆదమ్ (అస) సృష్టితో పోల్చటం జరిగింది. ఆదమ్ (అస)ను దేవుడు తల్లితండ్రి ఇద్దరూ లేకుండా సృష్టించాడు. ఈసా (అస)ను కేవలం తండ్రి లేకుండా పుట్టించాడు. ఈసా ప్రవక్త అల్లాహ్ సృష్టించిన మానవమాత్రుడు తప్ప అంతకు మించి ఏమీ కాదని ఈ ఆయతులు స్పష్టం చేస్తున్నాయి. అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు మరెవ్వరూ లేరని ఈ విధంగా స్పష్టం చేయడం జరిగింది.

మానవాళి కోసం ఉనికిలోకి తీసుకురాబడిన ఉత్తమ సమాజంగా ముస్లిములను ఈ సూరాలో అభివర్ణించడం జరిగింది. మంచి వైపునకు పిలిచే, చెడు నుంచి నిరోధించే సమాజంగా ఏర్పడాలని ముస్లిములను ప్రోత్సహించింది. ఈ సూరాలో ముస్లిముల నైతిక స్థయిర్యాన్ని పెంపొందించే వాక్యాలు ఉన్నాయి. అవిశ్వాసులు ఎన్నటికీ ముస్లిములకు నష్టం కలిగించలేరనీ, పరాభవం, అవమానం, దైన్యం, దైవాగ్రహం, పతనాలు వారికి తప్పవని తెలియజేసింది. ముస్లిములు కష్టకాలంలో సహనం వహిస్తే, అల్లాహ్‌ను నమ్ముకుంటే అవిశ్వాసుల కుట్రలు భగ్నమవుతాయని భరోసా ఇచ్చింది.

ఈ సూరా రెండు ముఖ్యమైన విషయాలను నొక్కి చెబుతూ ముగుస్తుంది. అవి :

1. దేవుడు ఒక్కడే అన్న విషయం. భూమ్యాకాశాల సృష్టి, రేయింబవళ్లు ఒకదాని తర్వాత ఒకటి రావడం వంటి దృష్టాంతాలు దేవుడు ఒక్కడే అన్న వాస్తవాన్ని స్పష్టం చేస్తున్నాయి.

2. సహనమే సాఫల్యానికి సాధనమని విశదీకరిస్తుంది.

# 3. ఆలి ఇమ్రాన్[1] సూరా

అవతరణ : మదీనా ఆయతులు : 200

అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన
అల్లాహ్ పేరుతో

**1 – 2** అలిఫ్ లామ్ మీమ్. అల్లాహ్ – ఆయన తప్ప మరో ఆరాధ్య దైవం లేడు. ఆయన సజీవుడు, సర్వసృష్టికి మూలాధారం.[2]

# سُورَةُ آلِ عِمْرَانَ

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِیْمِ ○

الٓمّٓ ①

اللّٰهُ لَآ اِلٰهَ اِلَّا هُوَ الْحَیُّ الْقَیُّوْمُ ②

1. ఈ సూరా మదీనాలో అవతరించింది. ఇందలి వివిధ ఆయతులు వివిధ సందర్భాలలో– హిజ్రత్ అనంతరం – అవతరించాయి. మొదటి 83 ఆయతులు హిజ్రీ 9వ ఏట దైవప్రవక్త (సఅసం) సన్నిధికి వచ్చిన నజరాన్ క్రైస్తవబృందం గురించి అవతరింపజేయబడినవే. క్రైస్తవ మతాచార్యులు దైవప్రవక్త (స) వద్దకు వచ్చి క్రైస్తవ మత విశ్వాసాల గురించి – ఇస్లాం గురించి వాదించారు. వారి సిద్ధాంతాలను ఖండిస్తూ 'ముబాహలా' కొరకు కూడా వారిని పిలువటం జరిగింది. వాటి వివరాలు ముమ్ముందు వస్తాయి. ఈ నేపథ్యంలోనే ఈ సూరాలోని ఈ ఆయతులను అధ్యయనం చేయాలి.

2. **హయ్యున్** మరియు **ఖయ్యూమున్** : ఇవి రెండూ అల్లాహ్ యొక్క ముఖ్య గుణాలు. 'హయ్యున్' అంటే సజీవుడు. నిత్యుడు, ఆది మధ్యాంత రహితుడు. పూర్వం కూడా ఉన్నాడు. నేడూ ఉన్నాడు, ఏనాటికైనా ఉంటాడు. ఆయనకు మరణం అన్నది ఉండదు. 'ఖయ్యూం' అంటే సమస్త సృష్టికి మూలాధారం, సమస్తాన్నీ ప్రతిష్ఠించినవాడు, సర్వాన్నీ కాపాడేవాడు, పర్యవేక్షకుడు అని భావం. విశ్వం మొత్తం ఆయనపైనే ఆధారపడి ఉంది. కాని ఆయన మాత్రం ఎవరిపైనా ఆధారపడిలేడు. విశ్వమంతటికీ ఆయన యొక్క అవసరం ఉంది. కాని ఆయనకు మాత్రం ఎవరి అవసరమూ లేదు. క్రైస్తవులు ఏసుక్రీస్తు (హజ్రత్ ఈసా)ను దైవంగా లేక దేవుని కుమారుడుగా లేక ముగ్గురిలో ఒకనిగా నమ్మేవారు. కనుక వారికి ఈ ఆయతు ద్వారా జవాబు ఇవ్వబడింది – ఏసుక్రీస్తు కూడా దేవుని సృష్టి అయినపుడు, ఆయన సయితం తల్లి కడుపు నుంచి పుట్టినప్పుడు, ఆయన పుట్టుక కూడా సృష్టి ఉనికిలోకి వచ్చిన చాలా కాలం తరువాత జరిగినపుడు ఆయన దేవుడు లేక దేవుని కుమారుడు ఎలా అవుతారు? మీ విశ్వాసమే గనక ఒకవేళ నిజమైనదైతే ఆయన ఒక మానవ సృష్టిగా ముందుకువచ్చే బదులు దైవత్వపు లక్షణాలతో సృష్టి ఉనికికి ముందుగానే ప్రభవించి ఉండాల్సింది. ఆయనకు మరణం కూడా సంభవించవలసింది కాదు. కాని ఒకానొక నిర్ణీత సమయంలో

**3** (ఓ ప్రవక్తా!) ఆయన నీపై సత్యంతో పాటు ఈ గ్రంథాన్ని అవతరింపజేశాడు.[3] దానికి పూర్వం వచ్చిన గ్రంథాలను అది ధృవపరుస్తుంది. ఆయనే తౌరాతు, ఇన్జీలు గ్రంథాలను అవతరింపజేశాడు,[4]

نَزَّلَ عَلَيْكَ الْكِتٰبَ بِالْحَقِّ مُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيْهِ وَاَنْزَلَ التَّوْرٰىةَ وَالْاِنْجِيْلَ ۝٣

**4** ఇంతకు మునుపు ప్రజల మార్గదర్శకత్వంగా. ఇంకా గీటురాయి (ఖుర్ఆన్)ని కూడా ఆయనే అవతరింపజేశాడు.[5] అల్లాహ్ ఆయతులను తిరస్కరించిన వారికి కఠినశిక్ష పడటం ఖాయం. అల్లాహ్ సర్వాధిక్యుడు. ప్రతీకారం చేసేవాడూను.

مِنْ قَبْلُ هُدًى لِّلنَّاسِ وَاَنْزَلَ الْفُرْقَانَ ۗ اِنَّ الَّذِيْنَ كَفَرُوْا بِاٰيٰتِ اللّٰهِ لَهُمْ عَذَابٌ شَدِيْدٌ ۗ وَاللّٰهُ عَزِيْزٌ ذُو انْتِقَامٍ ۝٤

ఆయన మరణించవలసినవారే. క్రైస్తవులైతే ఆయన మృత్యువాతన పడ్డారనే అంటారు.

దివ్య ఖుర్ఆన్‌లోని మూడు ఆయతులలో అల్లాహ్ యొక్క మహోన్నత నామం (ఇస్మె ఆజమ్) పేర్కొనబడిందనీ, దాని ఆధారంగా చేసే వేడుకోలు త్రోసిపుచ్చబడదనీ హదీసుల్లో చెప్పబడింది : వాటిలో మొదటిది ఆలి ఇమ్రాన్ సూరాలోని ఈ (రెండవ) ఆయతు. రెండవది : ఆయతుల్ కుర్సీలోనిది (అల్లాహు లా యిలాహ ఇల్లా హువల్ హయ్యుల్ ఖయ్యూమ్). మూడవది : తాహా సూరా లోనిది (వ అనతిల్ వుజూహు లిల్ హయ్యిల్ ఖయ్యూమ్) (ఇబ్నె కసీర్ – తఫ్సీర్ ఆయతుల్ కుర్సీ).

3. అంటే ఈ గ్రంథం అల్లాహ్ తరఫు నుండి అవతరింపజేయబడిందనేది సత్యం. ఇందులో సందేహానికి ఆస్కారం లేదు. ఇక్కడ గ్రంథం అంటే దివ్య ఖుర్ఆన్ అని భావం.

4. ఇంతకు మునుపు దైవప్రవక్తల (అలైహిముస్సలాం)పై అవతరించిన గ్రంథాలు సత్యమైనవని ఈ గ్రంథం ధృవీకరిస్తుంది. ఆ గ్రంథాలలో వివరించబడిన అంశాలన్నింటినీ అంగీకరిస్తుంది. వాటిలో పేర్కొనబడివున్న భవిష్యత్తుకు సంబంధించిన ప్రకటనలను ఒప్పుకుంటుంది. పూర్వపు గ్రంథాలను అవతరింప జేసినవాడే ఈ ఖుర్ఆన్ గ్రంథాన్ని కూడా అవతరింపజేశాడనటానికి ఇదొక ప్రబల తార్కాణం. ఒకవేళ సర్వలోక ప్రభువు తరఫునగాక వేరొకరి ప్రమేయంతో, మానవుల కృషితో ఇది రూపొందించబడి ఉంటే అది పూర్వపు గ్రంథాలను సత్యమని ధృవీకరించేది కాదు, వాటికి విరుద్ధంగా ఉండేది. అన్ని విషయాలలోనూ వాటితో విభేదించేది.

5. అంటే తౌరాత్, ఇన్జీలు గ్రంథాలు కూడా తమ తమ కాలాల్లో మానవాళికి సన్మార్గం చూపేవన్నది నిర్వివాదాంశం. ఎందుకంటే ఆ గ్రంథాలను అవతరింపజేయటంలోని అసలు ఉద్దేశ్యం మార్గం చూపటమే. ఆ తర్వాత "ఈ గీటురాయిని కూడా ఆయనే

5 నిశ్చయంగా – భూమ్యాకాశాలలోని ఏ వస్తువూ అల్లాహ్‌కు గోప్యంగా లేదు.

إِنَّ اللَّهَ لَا يَخْفَىٰ عَلَيْهِ شَيْءٌ فِي الْأَرْضِ وَلَا فِي السَّمَاءِ ۞

6 ఆయనే తాను కోరిన విధంగా మాతృ గర్భాల్లో మీ రూపురేఖలను మలుస్తాడు.[6] ఆయన తప్ప మరో ఆరాధ్యుడు లేడు. ఆయన శక్తి సంపన్నుడు, వివేక సంప న్నుడు కూడాను.

هُوَ الَّذِي يُصَوِّرُكُمْ فِي الْأَرْحَامِ كَيْفَ يَشَاءُ ۚ لَا إِلَٰهَ إِلَّا هُوَ الْعَزِيزُ الْحَكِيمُ ۞

7 నీపై గ్రంథాన్ని అవతరింపజేసినవాడు ఆయనే. అందులో సుస్పష్టమైన (ముహ్కమాత్) వచనాలున్నాయి. అవి గ్రంథానికి మూలం. మరికొన్ని బహువిధ భావంతో కూడిన (ముతషాబిహాత్) వచనాలున్నాయి.[7] హృదయాలలో వక్రత ఉన్న వారు అందులోని బహువిధ భావ వచనాల (ముతషాబిహాత్) వెంటపడి

هُوَ الَّذِي أَنزَلَ عَلَيْكَ الْكِتَابَ مِنْهُ آيَاتٌ مُّحْكَمَاتٌ هُنَّ أُمُّ الْكِتَابِ وَأُخَرُ مُتَشَابِهَاتٌ ۖ فَأَمَّا الَّذِينَ فِي قُلُوبِهِمْ

అవతరింపజేశాడు" అన్న పలుకును బట్టి విదితమయ్యేదేమిటంటే అంతిమ దైవగ్రంథ మైన ఖుర్‌ఆన్ వొసగబడిన తరువాత ఇక ఇన్జీలు (బైబిలు), తౌరాత్‌ల అవసరం లేదు. నేడు సత్యాసత్యాలను, ధర్మాధర్మాలను వేరుపరచగలిగే గ్రంథం ఖుర్‌ఆన్ ఒక్కటే. కనుక ఖుర్‌ఆన్ గ్రంథాన్ని సత్యమని నమ్మేవరకూ ఎవరూ ముస్లింలు, విశ్వాసులు కాజాలరు.

6. అంటే అందంగానూ–అందవికారంగానూ, మగవానిగానూ–ఆడదానిగానూ, భాగ్య వంతునిగానూ – దౌర్భాగ్యునిగానూ, సర్వాంగ సుందరంగానూ – అంగవికలునిగానూ తనకిష్టం వచ్చిన విధంగా మలుస్తాడు. మాతృగర్భాలలో ఇన్ని విధాలుగా రూపకల్పన చేసే అధికారం దైవానికి మాత్రమే ఉంది. అటువంటప్పుడు హజ్రత్ ఈసా అలైహిస్సలాం (ఏసుక్రీస్తు) దైవం ఎలా అవుతారు? వాస్తవానికి ఆయన సయితం మాతృగర్భంలో సృష్టిప్రక్రియ యొక్క వివిధ దశలను అధిగమించిన వారేనాయె!

7. **ముహ్కమాత్ :**అంటే స్పష్టమైనవి. ఇందులో చేయవలసినవి–చేయకూడనివి, ఆదేశాలు–ఆజ్ఞలు, అనుజ్ఞలు, గాధలు–వృత్తాంతాలు అన్నీ ఉన్నాయి. అవి ఎంతో కూలంకషంగా ఉంటాయి. వాటి అర్థం స్థిరంగా ఉంటుంది. వాటిని అర్థం చేసుకోవటంలో ఎలాంటి ఇబ్బందీ ఉండదు. దీనికి ప్రతిగా ముతషాబిహాత్ అనబడే ఆయతులు ఉన్నాయి.

(ప్రజలను) భ్రష్టుపట్టించటానికి ప్రయత్నిస్తారు. తమ ఉద్దేశ్యాల కనుగుణంగా తాత్పర్యాలు తీస్తారు. నిజానికి వాటి వాస్తవికత అల్లాహ్‌కు తప్ప వేరెవరికీ తెలీదు.[8] అయితే జ్ఞానంలో పరిపక్వత

زَيْغٌ فَيَتَّبِعُونَ مَا تَشَابَهَ مِنْهُ ابْتِغَاءَ الْفِتْنَةِ
وَابْتِغَاءَ تَأْوِيلِهِ وَمَا يَعْلَمُ تَأْوِيلَهُ إِلَّا اللَّهُ وَالرَّاسِخُونَ

ఉదాహరణకు : అల్లాహ్ అస్తిత్వం, స్వర్గనరకాలు, దైవదూతలు మొదలగునవి. వాటి వాస్తవికతను ఆకళింపు చేసుకోవటంలో మానవ బుద్ధిజ్ఞానాలు విఫలమవుతూ ఉంటాయి. వాటినుంచి నానార్థాలు తీయడానికీ లేక వాటిలోని అస్పష్టతను ఆధారంగా చేసుకుని ప్రజలను పెడదారి పట్టించడానికి ఆస్కారం ఉంటుంది. హృదయాలలో 'వక్రత' ఉన్నవారు ఇలాంటి క్లిష్టమయిన ఆయతుల నుంచి కూపీలు లాగి, వాటి ద్వారా 'ఉపద్రవం' సృష్టిస్తూ ఉంటారు.

క్రైస్తవులు చేసింది కూడా అదే. దివ్య ఖుర్‌ఆన్ హజ్రత్ ఈసా (ఏసుక్రీస్తు)ను దైవదాసుడు మరియు దైవప్రవక్త అని స్పష్టం చేసింది. ఇది ఎంతో స్పష్టమైన, నిర్దిష్టమైన విషయం. కాని క్రైస్తవులు ఈ సుస్పష్టమైన విషయాన్ని వదిలేసి ఏసుక్రీస్తును దివ్య ఖుర్‌ఆన్ రూహుల్లాహ్ (దేవుని ఆత్మ), కలిమతుల్లాహ్ (దైవవాక్కు) అని అభివర్ణించిన పదాలను ఆశ్రయించి, వాటి ఆసరాతో తప్పుడు విశ్వాసాల వైపుకు ఆధారాలు వెలికితీసే ప్రయత్నం చేస్తారు. ఈనాటి మన సమాజంలోని బిద్అతీల (ధర్మంలో కొత్త పుంతలు తొక్కుతున్న వారి) పరిస్థితి కూడా యింతే. ఖుర్‌ఆన్ ప్రబోధించిన స్పష్టమైన విశ్వాసాలకు విరుద్ధంగా బిద్అతీలు కల్పించిన బూటకపు సూత్రాలన్నీ ఈ 'ముతషాబిహాత్'ల ఆధారంగా కల్పించినవే. ఒక్కోసారి 'ముహ్కమాత్' లను సయితం ఈ ప్రబుద్ధులు తమ గారడీతో 'ముతషాబిహాత్'లుగా మార్చే ప్రయత్నం చేస్తుంటారు. దీనికి భిన్నంగా సత్యబద్ధమైన విశ్వాసంగల ముస్లింలు 'ముహ్కమాత్' వచనాలను తు.చ. తప్పకుండా పాటిస్తారు. 'ముతషాబిహాత్'ల దగ్గరకు వచ్చేసరికి వారు తమ విజ్ఞతను ప్రదర్శిస్తూ వాటిపట్ల తమకు ప్రగాఢమైన విశ్వాసం ఉందని చెప్పి సంశయాలకు తెర దించేస్తారు. వీలయినంతవరకు స్పష్టమైన వచనాల ఆధారంగా అస్పష్టమైన వచనాలను కూడా అవగాహన చేసుకునేందుకు యత్నిస్తూ ఉంటారు. ఎందుకంటే ఈ 'ముహ్కమాత్'నే ఖుర్‌ఆన్ 'అసలు గ్రంథం'గా ఖరారు చేసింది. మనిషి వీటిని చిత్తశుద్ధితో అర్థం చేసుకునే ప్రయత్నం చేసినపుడు ఉపద్రవాల నుంచి సురక్షితంగా ఉంటాడు. తప్పుడు విశ్వాసాలకు లోను కాకుండా ఉంటాడు. అల్లాహ్ మనల్ని అటువంటి సద్బుద్ధి కలవారిగా చేయుగాక!

8. మూలంలో **"తావీల్"** అనే పదం వచ్చింది. తావీల్‌కు "ఏదైనా విషయానికి

فِي الْعِلْمِ يَقُولُونَ آمَنَّا بِهِ كُلٌّ مِنْ عِنْدِ رَبِّنَا ۗ وَمَا يَذَّكَّرُ إِلَّا أُولُو الْأَلْبَابِ ۝٧

పొందినవారు మాత్రం, "మేము వీటిని విశ్వసించాము. ఇవన్నీ మా ప్రభువు తరఫునుంచి వచ్చినవే" అని అంటారు. వాస్తవానికి బుద్ధీ జ్ఞానాలు కలవారు మాత్రమే హితబోధను గ్రహిస్తారు.

رَبَّنَا لَا تُزِغْ قُلُوبَنَا بَعْدَ إِذْ هَدَيْتَنَا وَهَبْ لَنَا مِنْ لَدُنْكَ رَحْمَةً ۚ إِنَّكَ أَنْتَ الْوَهَّابُ ۝٨

**8** (వారు ఇలా వేడుకుంటూ ఉంటారు:) "మా ప్రభూ! సన్మార్గభాగ్యం ప్రసాదించిన తరువాత మా హృదయాలలో వక్రతను రానీయకు. నీ వద్ద నుంచి మాకు కారుణ్యాన్ని ప్రసాదించు. నిశ్చయంగా నీవే గొప్ప దాతవు."

رَبَّنَا إِنَّكَ جَامِعُ النَّاسِ لِيَوْمٍ لَا رَيْبَ فِيهِ ۚ إِنَّ اللَّهَ لَا يُخْلِفُ الْمِيعَادَ ۝٩

**9** "మా ప్రభూ! నిశ్చయంగా నీవు జనులందరినీ ఒక రోజు సమీకరిస్తావు. ఆ రోజు రావటంలో సందేహానికి ఎలాంటి ఆస్కారం లేదు, అల్లాహ్ ఎట్టి పరిస్థితిలోనూ వాగ్దానానికి విరుద్ధంగా వ్యవహరించడు."

إِنَّ الَّذِينَ كَفَرُوا لَنْ تُغْنِيَ عَنْهُمْ أَمْوَالُهُمْ وَلَا أَوْلَادُهُمْ مِنَ اللَّهِ شَيْئًا ۖ وَأُولَٰئِكَ هُمْ وَقُودُ النَّارِ ۝١٠

**10** అవిశ్వాసులను[9] వారి సిరిసంపదలు గానీ, వారి సంతానంగానీ అల్లాహ్ (శిక్ష) నుంచి విడిపించటంలో ఏమాత్రం ఉపయోగపడవు. నరకానికి ఇంధనం అయ్యే వారు వీరే.

సంబంధించిన అసలు వాస్తవికత" అని ఒక అర్థం ఉంది. ఈ అర్థం గనక తీసుకుంటే మూలంలో తప్పనిసరిగా 'ఇల్లల్లాహ్' (అల్లాహ్ తప్ప) వరకు వాక్యం పూర్తయినట్లు భావించాలి. అయితే తావీల్‌కు 'ఏదయినా విషయానికి సంబంధించిన వ్యాఖ్యానం, తాత్పర్యం, వివరణ' అనే మరో అర్థం కూడా ఉంది. ఈ అర్థం తీసుకుంటే 'ఇల్లల్లాహ్' దగ్గర కాకుండా 'వర్రాసిఖూన ఫిల్ ఇల్మి' (జ్ఞానంలో పరిపక్వత పొందినవారు) అనే చోట కూడా వాక్యాన్ని పూర్తి చేయవచ్చు. ఎందుకంటే పరిపక్వ జ్ఞానులు కూడా సరైన వ్యాఖ్యానం, వివరణ చేసే సామర్థ్యాన్ని, జ్ఞానాన్ని కలిగి ఉంటారు. దివ్య

**11** ఫిరౌను జనులకు, వారికి పూర్వం గతించిన వారికి పట్టిన గతే వీరికీ పడు తుంది. (ఎందుకంటే) వారు మా వచనా లను ధిక్కరించారు. మరి అల్లాహ్ కూడా వారిని వారి పాపాలకుగాను పట్టు కున్నాడు. అల్లాహ్ తీవ్రంగా దండించే వాడు సుమా!

كَدَأْبِ آلِ فِرْعَوْنَ ۙ وَالَّذِينَ مِن قَبْلِهِمْ ۚ كَذَّبُوا بِآيَاتِنَا
فَأَخَذَهُمُ اللَّهُ بِذُنُوبِهِمْ ۗ وَاللَّهُ شَدِيدُ الْعِقَابِ ⑪

**12** (ఓ ప్రవక్తా!) అవిశ్వాసులతో చెప్పు: "త్వరలోనే మీరు ఓటమి పాలవుతారు. నరకం వైపుకు సమీకరించబడతారు. అది అత్యంత చెడ్డ నివాస స్థలం."

قُل لِّلَّذِينَ كَفَرُوا سَتُغْلَبُونَ وَتُحْشَرُونَ إِلَىٰ جَهَنَّمَ ۚ
وَبِئْسَ الْمِهَادُ ⑫

**13** ముఖాముఖీ అయిన ఆ రెండు వర్గా లలో మీ కోసం నిశ్చయంగా గుణపాఠ సూచన ఉంది. వాటిలో ఒక వర్గం దైవ మార్గంలో పోరాడుతూ ఉండగా, రెండోది అవిశ్వాసుల వర్గం. వారు తమ కన్నా రెండింత లుండటాన్ని వారు స్వయంగా తమ కళ్ళతో తిలకించారు.[10] అల్లాహ్ తాను తలచిన వారికి తన సహాయంతో బలం చేకూర్చుతాడు. కళ్ళున్న వారికోసం ఇందులో గొప్ప గుణపాఠం ఉంది.

قَدْ كَانَ لَكُمْ آيَةٌ فِي فِئَتَيْنِ الْتَقَتَا ۖ فِئَةٌ تُقَاتِلُ فِي سَبِيلِ
اللَّهِ وَأُخْرَىٰ كَافِرَةٌ يَرَوْنَهُم مِّثْلَيْهِمْ رَأْيَ الْعَيْنِ ۚ وَاللَّهُ
يُؤَيِّدُ بِنَصْرِهِ مَن يَشَاءُ ۗ إِنَّ فِي ذَٰلِكَ لَعِبْرَةً لِّأُولِي
الْأَبْصَارِ ⑬

---

ఖుర్ఆన్‌లో 'తావీల్'కు సంబంధించిన ఈ రెండు అర్థాలూ ఉపయోగించబడినట్లు దాఖలాలున్నాయి (ఇబ్నె కసీర్ వ్యాఖ్యాన సారాంశం).

9. ఇక్కడ అవిశ్వాసులు అంటే యూదులని భావం. ఈ భవిష్యవాణి అతి త్వరలోనే నెరవేరింది. యూదులకు చెందిన బనూఖైనుఖా, బనూ నజీర్ తెగలు దేశం నుంచి బహిష్కరించబడ్డాయి. బనూ ఖురైజ తెగవారు వధించబడ్డారు. ఖైబర్ జయించబడింది. ఆ తరువాత యూదులపై 'జిజ్‌యా' విధించబడింది (ఫత్‌హుల్ ఖదీర్).

10. అంటే ప్రతి వర్గం తమ ప్రత్యర్థి వర్గాన్ని తమకన్నా రెండింతలుగా చూడసాగింది. అవిశ్వాసుల సంఖ్య దాదాపు వెయ్యి. అంటే ముస్లింలకన్నా మూడు రెట్లు ఎక్కువగా ఉన్నారన్నమాట. అయితే వారి కంటికి ముస్లింలు రెండువేల మందిగా కానవచ్చారు.

**14** స్త్రీలు, కుమారులూ, పోగుచేయబడిన వెండి బంగారు రాసులూ, అచ్చువేయ బడిన (మేలిజాతి) గుర్రాలు, పశువులూ, పంటపొలాలు వంటి వ్యామోహాలపై ప్రేమ, జనులకు మనోజ్ఞంగా చేయ

زُيِّنَ لِلنَّاسِ حُبُّ الشَّهَوٰتِ مِنَ النِّسَآءِ وَالْبَنِيْنَ وَالْقَنَاطِيْرِ الْمُقَنْطَرَةِ مِنَ الذَّهَبِ وَالْفِضَّةِ وَالْخَيْلِ

ముస్లింలంటే అవిశ్వాసుల గుండెల్లో దడ పుట్టించటమే దీని అసలు ఉద్దేశ్యం. మరోవైపు ముస్లిం సైనికుల సంఖ్య మూడు వందల పైచిలుకు (313) మాత్రమే. వారి కంటికి అవిశ్వాసులు 600 లేక 700 మందిగా కనిపించారు. నిజానికి అవిశ్వాసుల సంఖ్య రణరంగంలో సుమారు వెయ్యి. ముస్లింల ఆత్మ విశ్వాసాన్ని, స్థయిర్యాన్ని ఇనుమడింప జేయడానికి దేవుడిలా చేశాడు. దేవుని వ్యూహమే గనక యిక్కడ పనిచేసి ఉండకపోతే, తమకన్నా మూడింతలు అధికంగా ఉన్న అవిశ్వాసులను చూసి ముస్లింలు భయపడే వారేమో! మూడింతలకు బదులు రెండింతలుగా కనబడేసరికి వారి ఆత్మ విశ్వాసం సడలలేదు. అయితే ఈ రెట్టింపుగా కానవచ్చే స్థితి కదన రంగంలో కాలు మోపక ముందు మాత్రమే. ఇరు పక్షాల సేనలు పరస్పరం తలపడిన మీదట ప్రతి వర్గంవారికి ప్రత్యర్థి వర్గం తక్కువగా కనిపించేటట్టు చేయటం జరిగింది. ఏ ఒక్క వర్గం కూడా యుద్ధంపట్ల విముఖత చూపరాదన్నదే దీని లక్ష్యం (ఇబ్నె కసీర్). అన్‌ఫాల్ సూరాలోని 44వ ఆయతులో ఈ విషయం మరింత స్పష్టంగా వివరించబడింది.

మహాప్రవక్త (స) మక్కా నుంచి మదీనాకు హిజ్రత్ చేసిన రెండు సంవత్సరాలకే బద్ర్ యుద్ధమైదానంలో ఎదురయిన సంఘటన ఇది. అనేక విధాలుగా ఇది కీలకమైన పోరాటం. 1. అది సత్యాసత్యాలకు మధ్య జరిగిన ప్రప్రథమ పోరాటం! 2. ఈ పోరాటం ఎలాంటి పథకం, వ్యూహరచన లేకుండానే జరిగింది. సిరియా నుంచి వర్తక సామగ్రిని తీసుకుని మక్కాకు వెళుతున్న అబూ సుఫ్యాన్ కోసం ముస్లింలు బయలుదేరారు. ఈ వర్తమానాన్ని తెలుసుకున్న అబూ సుఫ్యాన్ తన వర్తక బిడారు దిశను మార్చి ఎలాగో తప్పించుకున్నాడు. కాని మక్కా అవిశ్వాసులు తమ శౌర్యాన్ని ప్రదర్శించే ఉద్దేశ్యంతో ముస్లింలపై దండెత్తి వచ్చారు. బద్ర్ మైదానంలో ఇరువర్గాలూ మార్కొన్నాయి. 3. ఈ యుద్ధ సందర్భంగా దేవుని ప్రత్యేక సహాయం ముస్లింలకు లభించింది. 4. చరిత్ర దిశను మలచిన ఈ యుద్ధంలో అవిశ్వాసులకు ఘోర పరాజయం ఎదురయింది. పర్యవసానంగా వారిలోని ఆత్మ విశ్వాసం నీరుగారి పోయింది.

الْمُسَوَّمَةِ وَالْأَنْعَامِ وَالْحَرْثِ ۗ ذَٰلِكَ مَتَاعُ الْحَيَاةِ الدُّنْيَا ۖ
وَاللَّهُ عِندَهُ حُسْنُ الْمَآبِ ﴿١٤﴾

బడింది.[11] ఇది ప్రాపంచిక జీవన సామగ్రి. మరలిపోవలసిన అత్యుత్తమ నివాసమైతే అల్లాహ్ వద్దనే ఉంది.

11. **షహవాత్ :** అంటే సహజంగా మనిషి ఇష్టపడే, అతని మనసును దోచుకునే వస్తువులు అని భావం. అందుకే ఆ వస్తువులను కోరుకోవటం, వాటి పట్ల మోజు చూపటం తప్పు కాదు. కాకపోతే ఈ విషయంలో మనిషి మితిమీరిపోకూడదు. షరీయతు విధించిన హద్దులను అతిక్రమించకూడదు. వాటిని మనిషి కొరకు ఆకర్షవంతంగా, మనోజ్ఞమైనవిగా చేయటం అన్నది కూడా దేవుని తరఫున ఓ పరీక్షే. "మేము మనుషులను పరీక్షించే నిమిత్తం భూమిపై ఉన్న వాటిని మనోజ్ఞమైనవిగా చేశాము" (అల్ కహఫ్ – 7).

అన్నిటికన్నా ముందు స్త్రీ ప్రస్తావన వచ్చింది. ఎందుకంటే యుక్తవయస్సుకు చేరిన ప్రతి మనిషికీ స్త్రీ అత్యంత అవసరం. అతనికి అత్యంత యిష్టమైనది కూడా స్త్రీయే. "స్త్రీ మరియు సువాసన నాకు అత్యంత ప్రీతికరమైనది" అని మహనీయ ముహమ్మద్ (సఅసం) వారు స్వయంగా వక్కాణించారు (ముస్నదె అహ్మద్). అలాగే "ప్రపంచంలో అత్యంత శ్రేష్ఠమయిన సామగ్రి ఏదన్నా ఉందంటే అది మంచి నడవడికగల స్త్రీ మాత్రమే" అని కూడా ఆయన (స) ప్రవచించారు. అందుకే ఆమె యెడల గల ప్రేమ షరీయతు విధించిన పరిమితుల్లో ఉంటే ఆమె మనిషి కొరకు అత్యుత్తమ సహధర్మచారిణిగా ఉండగలదు. అలాగే పరలోక సాఫల్యానికి దోహదపడే విలువైన సంపదగా కూడా పరిణమించగలదు. లేకపోతే ఈ మగువే మగవానిపాలిట ఓ ఉపద్రవంగా కూడా తయారవగలదు. అందుకేనేమో మహాప్రవక్త (సఅసం) ఈ విధంగా సెలవిచ్చారు: నా తదనంతరం పొడసూపే ఉపద్రవాలలో పురుషుల పాలిట అత్యంత నష్టదాయకమైన ఉపద్రవం స్త్రీలదే" (సహీహ్ బుఖారీ : కితాబున్నికాహ్).

అలాగే మగపిల్లల పట్ల ప్రేమ: ముస్లింల శక్తిని, బలాన్ని పెంచటం, సంతతిని అధికం చేసుకోవటం, విస్తృతపరచుకోవటం దీని లక్ష్యమయితే ఈ ప్రేమ మెచ్చుకో దగినదే. లేకపోతే అది నిందార్హం. ఈ సందర్భంగా అంతిమ దైవప్రవక్త(స) వారి ఈ ప్రవచనాన్ని గమనించండి : ఆయన (స) ఇలా అన్నారు – "అమితంగా ప్రేమించే, అధిక సంతానాన్ని కనే స్త్రీని మనువాడండి. ఎందుకంటే నేను ప్రళయదినాన ఇతర సమాజా లకు ప్రతిగా నా అనుచర సమాజం (ఉమ్మత్) యొక్క అధిక సంఖ్యపై గర్వపడతాను."

ఈ ఆయతు ద్వారా సన్యాసత్వం, వైరాగ్యం, మనుజ జాతి జననాలను నియంత్రించే కుటుంబ నియంత్రణా పథకాల వంటివి ఖండించబడ్డాయి. ఎందుకంటే 'బనీన్' (సంతానం) అనేది బహువచన పదం. ఇకపోతే సిరిసంపదల ద్వారా మనిషి తన ఆర్థిక స్థితిని మెరుగుపరచుకుంటాడు. బంధుత్వ హక్కులు నెరవేరుస్తాడు. సంక్షేమ

قُلْ أَؤُنَبِّئُكُمْ بِخَيْرٍ مِّنْ ذٰلِكُمْ ۚ لِلَّذِيْنَ اتَّقَوْا عِنْدَ رَبِّهِمْ
جَنّٰتٌ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْأَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا وَأَزْوَاجٌ
مُّطَهَّرَةٌ وَّرِضْوَانٌ مِّنَ اللّٰهِ ۗ وَاللّٰهُ بَصِيْرٌ ۢ بِالْعِبَادِ ﴿١٥﴾

**15** (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు : వీటికన్నా మేలైనదేదో నేను మీకు తెలుపనా? దైవభక్తి కలవారికి వారి ప్రభువు వద్ద స్వర్గ వనాలున్నాయి. వాటి క్రింద కాలువలు ప్రవహిస్తుంటాయి. వాటిలో వారు ఎల్లకాలం ఉంటారు.[12] పవిత్రులైన భార్యలు వారి కోసం ఉంటారు.[13] (వీట న్నింటితోపాటు) అల్లాహ్ ప్రసన్నత వారికి ప్రాప్తిస్తుంది. అల్లాహ్ దాసులను కనిపెట్టు కొని ఉన్నాడు.

కార్యక్రమాలకై, దానధర్మాలకై డబ్బును వెచ్చిస్తాడు. ఒకరి ముందు చేయిచాచి అర్థించే దీన స్థితి నుంచి తన్ను తాను కాపాడుకుంటాడు. ఈ లక్ష్యాల కోసం అతడు దైవ ప్రసాదితాలను ఉపయోగిస్తే మంచిదే. అలా కాని పక్షంలో అవి అతని వినాశానికి కారణభూతమవుతాయి. గుర్రాలు దైవమార్గంలో పోరాటానికి ఉపయోగపడతాయి. పశువులు సేద్యానికి, తదితర ప్రయోజనాల కోసం ఉద్దేశించినవి. భూమిని పంటలు పండించటానికి ఉపయోగించుకుంటాం. మరి ఈ లక్ష్యాల కోసం గాక కేవలం డబ్బు సంపాదించటం కోసం, పేరు ప్రతిష్ఠల కోసం, బడాయి కోసం గుర్రాలను, పశువులను పోషిస్తే అది ముమ్మాటికీ గర్హనీయమే. మనిషి ఈ పశుపోషణలో, గుర్రాల మోజులో దైవనామస్మరణ పట్ల నిర్లక్ష్యం వహించి, విలాసవంతమైన జీవితానికి అలవాటుపడితే లాభదాయకమైన ఈ వస్తువులే అతని పాలిట హానికరంగా పరిణమిస్తాయి. **'ఖనాతీర్'** : ఇది **'ఖిన్‌తార్'**కు బహువచనం. అంటే నిధులు; వెండి బంగారాలు, సిరిసంపదల అధిక విస్తృతి అని ఇక్కడ దాని భావం. **'అల్ ముసవ్వమహ్'** అంటే మేతకోసం మేతశాలలోకి వదలిపెట్టబడిన గుర్రాలు లేక యుద్ధం కోసం సిద్ధపరచబడినవి లేక గుర్తుకోసం ఏదయినా సంఖ్య లేక చిహ్నం వేయబడిన గుర్రాలు అని భావం (ఫత్‌హుల్ ఖదీర్, ఇబ్నె కసీర్).

12. మీరు ప్రపంచంలోని ఈ వస్తువుల పట్ల మోజు పెంచుకుని సర్వస్వం ఇదేనని భ్రమపడకండి. నిజానికి దైవం వద్ద మీకోసం సిద్ధంచేసి ఉంచబడినది ఇంతకన్నా మేలైనది. అది కేవలం దైవభక్తిపరాయణులకు మాత్రమే లభిస్తుంది. కాబట్టి మీరు భయభక్తుల విధానాన్ని (తఖ్వాను) అవలంబించండి అని విశ్వాసులకు బోధపరచటం జరిగింది. మీలోనే గనక దైవాదేశాలను పాలించే గుణం పెంపొందితే, ఇహపరాల శుభాలన్నీ మీ ముందు వచ్చిపడినట్లేనని చెప్పబడింది.

13. పవిత్ర స్త్రీలంటే ప్రాపంచిక అపరిశుభ్రతలు, బహిష్టుస్థితి, పురిటిస్థితి వంటివి ఉండని

**16** వారు ఇలా వేడుకుంటారు: “మా ప్రభూ! మేము విశ్వసించాము. కనుక మా పాపాలను క్షమించు. ఇంకా మమ్మల్ని అగ్ని శిక్ష నుంచి కాపాడు.”

الَّذِينَ يَقُولُونَ رَبَّنَا إِنَّنَا آمَنَّا فَاغْفِرْ لَنَا ذُنُوبَنَا وَقِنَا عَذَابَ النَّارِ ﴿١٦﴾

**17** వారు ఓర్పు వహిస్తారు, సదా సత్యమే పలుకుతారు. విధేయత చూపుతారు. దైవమార్గంలో ఖర్చుచేస్తారు. రాత్రి చివరి భాగంలో క్షమాభిక్షకై వేడుకుంటారు.

الصَّابِرِينَ وَالصَّادِقِينَ وَالْقَانِتِينَ وَالْمُنْفِقِينَ وَالْمُسْتَغْفِرِينَ بِالْأَسْحَارِ ﴿١٧﴾

**18** అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యదైవం లేదని స్వయంగా అల్లాహ్, ఆయన దూతలు, జ్ఞాన సంపన్నులూ సాక్ష్య మిస్తున్నారు.[14] ఆయన సమత్వం, సమతూకంతో ఈ విశ్వాన్ని నిలిపి ఉంచాడు. సర్వాధిక్యుడు, వివేచనాశీలి అయిన ఆయన తప్ప మరొకరెవరూ ఆరాధనకు అర్హులు కారు.

شَهِدَ اللَّهُ أَنَّهُ لَا إِلَٰهَ إِلَّا هُوَ وَالْمَلَائِكَةُ وَأُولُو الْعِلْمِ قَائِمًا بِالْقِسْطِ ۚ لَا إِلَٰهَ إِلَّا هُوَ الْعَزِيزُ الْحَكِيمُ ﴿١٨﴾

**19** నిస్సందేహంగా ఇస్లాం మాత్రమే అల్లాహ్ వద్ద సమ్మతమైన ధర్మం.[15]

إِنَّ الدِّينَ عِنْدَ اللَّهِ الْإِسْلَامُ ۗ وَمَا اخْتَلَفَ الَّذِينَ

---

స్త్రీలు, సౌశీల్యవతులు అని అర్థం. రాబోయే రెండు వాక్యాల్లోనూ దైవభక్తిపరాయణుల సుగుణాలు వివరించబడ్డాయి.

14. ఇక్కడ **షహాదత్** (సాక్ష్యమివ్వటం) అంటే విడమరచిచెప్పటం, సావధానపరచటం అని భావం. అంటే అల్లాహ్ ఏదైతే సృష్టించాడో, మరేదైతే బోధపరచాడో వాటిద్వారా తన ‘ఏకత్వం’ వైపుకు మనందరికీ మార్గదర్శకత్వం వహించాడు (ఫత్‌హుల్ ఖదీర్). దైవదూతలు, జ్ఞానులు కూడా ఈ ‘దేవుని ఏకత్వాన్ని’ (తౌహీద్) గురించి సాక్ష్యమిస్తున్నారు. అల్లాహ్ తన దూతలతో పాటు తమ పేరును కూడా ప్రస్తావించటం జ్ఞానుల, విద్వాంసుల అదృష్టం అనాలి. దీనిద్వారా జ్ఞానానికి గల ప్రాధాన్యత, మహత్తు ఎటువంటిదో తెలుస్తోంది. జ్ఞానం అంటే దైవగ్రంథ జ్ఞానం, సున్నత్ జ్ఞానం అని భావం (ఫత్‌హుల్ ఖదీర్).

15. ఇస్లాం ధర్మం కొత్త ధర్మమేమీ కాదు. ప్రవక్తలందరూ, తమ తమ కాలాల్లో, తమ తమ జాతులకు బోధపరచిన ధర్మమే ఇది. కాకపోతే అంతిమ దైవప్రవక్త ముహమ్మద్

| | |
|---|---|
| గ్రంథంకల ప్రజలు తమ వద్దకు జ్ఞానం వచ్చేసిన పిదపనే తమలోని పరస్పర అసూయా ద్వేషాల కారణంగా విభేదించు | أُوتُوا الْكِتٰبَ إِلَّا مِنْ بَعْدِ مَا جَاءَهُمُ الْعِلْمُ بَغْيًا بَيْنَهُمْ ۚ وَمَنْ يَكْفُرْ بِاٰيٰتِ اللّٰهِ فَإِنَّ اللّٰهَ سَرِيعُ الْحِسَابِ ﴿١٩﴾ |

(సఅసం) ద్వారా ఇది మానవాళికి సంపూర్ణంగా అందజేయబడింది. మహాప్రవక్త (సఅసం) తెలిపినట్లుగానే మనం ఈ ధర్మాన్ని పూర్తిగా నమ్మి నడుచుకోవాలి. తౌహీద్ (దేవుని ఏకత్వం), రిసాలత్ (దైవదౌత్యం), ఆఖిరత్ (పరలోకం)పై దృఢ విశ్వాసం కలిగి ఉండాలి. అల్లాహ్ ఒక్కడే అనీ కేవలం నమ్మినంతమాత్రాన లేక కొన్ని మంచి పనులు చేసుకున్నంత మాత్రాన మన జీవితంలో సంపూర్ణ ఇస్లాం రాదు. దానివల్ల పరలోక సాఫల్యం కూడా సిద్ధించదు. ఇస్లాం అన్నా, ఈమాన్ అన్నా, జీవన ధర్మం అన్నా పూర్తిభావం ఏమిటంటే – అల్లాహ్ ఒక్కడేనని నమ్మాలి. కేవలం ఆయన్నే ఆరాధించాలి, ముహమ్మద్ (సఅసం) సమేతంగా దైవప్రవక్తలందరినీ విశ్వసించాలి. మహాప్రవక్త ముహమ్మద్ (స)తో దైవదౌత్యం పరిసమాప్తమయిందన్న విషయాన్ని మనసారా అంగీకరించాలి. ఈ విశ్వాసాలతో పాటు ఖుర్ఆన్ హదీసుల ప్రకారం సదాచరణలను శ్రద్ధగా అవలంబించాలి. ఇదే ఇస్లాం ధర్మం. ఈ ధర్మం తప్ప మరొక ధర్మం ఏదీ దైవ సమక్షంలో స్వీకారయోగ్యం కాదు. ఈ మార్గాన్ని తప్ప మరో మార్గాన్ని అవలంబించిన వాడు పరలోకంలో విఫలుడవుతాడు, నష్టపోతాడు. **“వమైం య్యబ్తగి గైరల్ ఇస్లామి దీనన్ ఫలైఁ యుఖ్బల మిన్హు. వ హువ ఫిల్ ఆఖిరతి మినల్ ఖాసిరీన్”** (ఎవరైనా ఇస్లాంను కాకుండా మరో ధర్మాన్ని అన్వేషిస్తే అతని ధర్మం స్వీకరించబడదు. అలాంటి వ్యక్తి పరలోకంలో నష్టపోయినవారిలో చేరిపోతాడు – ఆలి ఇమ్రాన్ : 85).

దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) గారి దైవదౌత్యం సమస్త మానవులకు వర్తిస్తుంది. “(ఓ ప్రవక్తా) వారితో అనండి : ప్రజలారా! నేను మీ అందరికోసం పంపబడిన దైవ సందేశహరుణ్ణి” (ఆరాఫ్ – 158). “సమస్త లోకవాసులకు హెచ్చరించేవానిగా ఉండేందుకు ఈ గీటురాయి (దివ్య ఖుర్ఆన్)ని తన దాసునిపై అవతరింపజేసినవాడు ఎంతో శుభప్రదమైనవాడు” (అల్ ఫుర్ఖాన్ – 1).

హదీసులో మహనీయ ముహమ్మదు (సఅసం) వారు ఇలా ప్రవచించారు : “ఎవరి చేతిలో నా ప్రాణం ఉందో ఆయన మీద ప్రమాణం చేసి చెబుతున్నాను – నన్ను విశ్వసించకుండా చనిపోయిన ఏ యూదుడైనా, క్రైస్తవుడయినా సరే అతను నరకవాసియే” (సహీహ్ ముస్లిం). ఆయన (స) ఇంకా ఇలా చెప్పారు: “నేను తెల్లవారికోసం, నల్లవారికోసం – అందరికోసం ప్రవక్తగా పంపబడ్డాను.” అందుకే

కున్నారు.[16] అల్లాహ్ వచనాల పట్ల ఎవరు తిరస్కార వైఖరిని అవలంబించినా సరే, అల్లాహ్ చాలా తొందరగానే వారి లెక్క తేలుస్తాడు.[17]

فَإِنْ حَاجُّوكَ فَقُلْ أَسْلَمْتُ وَجْهِيَ لِلَّهِ وَمَنِ اتَّبَعَنِ ۗ
وَقُل لِّلَّذِينَ أُوتُوا الْكِتَابَ وَالْأُمِّيِّينَ أَأَسْلَمْتُمْ ۚ فَإِنْ

**20** ఒకవేళ అప్పటికీ వారు నీతో గొడవ పడితే, "నేనూ, నా అనుచరులు దైవ విధేయతకు తలఒగ్గాము" అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పేయి. "మరి మీరు కూడా దైవాజ్ఞకు తలఒగ్గుతున్నారా?"

ఆయన (స) తన సమకాలీన రాజులకు, చక్రవర్తులకు, సర్దారులకు ఉత్తరాలు వ్రాస్తూ ఇస్లాంను స్వీకరించమని కోరారు (సహీహైన్ : ఇబ్నె కసీర్ ఆధారంగా).

16. "వారి పరస్పర విభేదం" అంటే ఒకే ధర్మాన్ని అనుసరించేవారు పరస్పరం చేసుకున్న విభేదాలని భావం. ఉదా : యూదుల్లోని పరస్పర విభేదాలు, వాటి మూలంగా ఏర్పడిన వర్గాలు. అలాగే క్రైస్తవుల్లోని పరస్పర విభేదాలు, వాటిమూలంగా వారిలో ఏర్పడిన వర్గాలు. అదేవిధంగా యూదులకు – క్రైస్తవులకు మధ్యగల విభేదాలకు కూడా ఈ ఆయతు వర్తిస్తుంది. ఈ విభేదాల మూలంగానే యూదులు క్రైస్తవులను, క్రైస్తవులు యూదులను "మీరు అసలు ఏ ధర్మంపైనా లేరు" అని పరస్పరం తూలనాడుకునేవారు. అలాగే ముహమ్మద్ (స) దైవదౌత్యానికి, ఈసా (అలైహి) దైవదౌత్యానికి సంబంధించిన విభేదాలు కూడా ఇందులోకి వచ్చేస్తాయి. మరి చూడబోతే వారి ఈ విభేదాలకు, ఘర్షణలకు ఏదైనా బలమైన ఆధారం ఉందా అంటే అలాంటిదేదీ లేదు. కేవలం అసూయ, వైరభావం వల్ల ఈ తగాదాలొచ్చేవి. అంటే వారు సత్యాన్ని తెలుసుకుని కూడా ప్రాపంచిక స్వప్రయోజనాల కోసం, కుహనా ప్రతిష్ఠల కోసం తమ పెడసరి ధోరణిపై పాతుకుపోయి ఉండేవారు. కడు శోచనీయమైన విషయం ఏమిటంటే నేటి ముస్లిం విద్వాంసులలోని ఒక పెద్ద వర్గం ఇటువంటి స్వార్థపూరిత లక్ష్యాల కోసమే తమ మంకుతనంపై మొండిగా నిలబడి ఉంది. అల్లాహ్ మనందరికీ సద్బుద్ధిని ప్రసాదించుగాక!

17. అల్లాహ్ వచనాల పట్ల తిరస్కారవైఖరి అంటే భావం, ఇస్లాం దైవసమ్మతమైన ధర్మం అని చాటిచెప్పే వచనాలను త్రోసిపుచ్చటం అన్నమాట! ఇలా త్రోసిపుచ్చేవారి సంగతి అల్లాహ్ చూసుకుంటాడు.

أَسْلَمُوا فَقَدِ اهْتَدَوا ۖ وَّإِن تَوَلَّوْا فَإِنَّمَا عَلَيْكَ الْبَلَاغُ ۗ
وَاللَّهُ بَصِيرٌ بِالْعِبَادِ ﴿٢٠﴾

అని గ్రంథవహులను, నిరక్షరాస్యులను[18] అడుగు. ఒకవేళ వారేగనక ఒప్పుకున్నట్లయితే సన్మార్గ భాగ్యం పొందినట్లే. ఒకవేళ వారు విముఖతను ప్రదర్శిస్తే, సందేశాన్ని అందజేయటం వరకే నీ బాధ్యత. అల్లాహ్ తన దాసులను చూస్తూనే ఉన్నాడు.

إِنَّ الَّذِينَ يَكْفُرُونَ بِآيَاتِ اللَّهِ وَيَقْتُلُونَ النَّبِيِّينَ
بِغَيْرِ حَقٍّ وَيَقْتُلُونَ الَّذِينَ يَأْمُرُونَ بِالْقِسْطِ مِنَ
النَّاسِ فَبَشِّرْهُم بِعَذَابٍ أَلِيمٍ ﴿٢١﴾

**21** ఎవరయితే అల్లాహ్ ఆయతులను తిరస్కరిస్తూ, అన్యాయంగా ప్రవక్తలను చంపుతూ, ప్రజల్లో న్యాయం గురించి ఆజ్ఞాపించేవారిని కూడా తుదముట్టిస్తున్నారో[19] వారికి (ఓ ప్రవక్తా!) వ్యధాభరితమైన శిక్ష ఉందన్న శుభవార్తను వినిపించు.

أُولَٰئِكَ الَّذِينَ حَبِطَتْ أَعْمَالُهُمْ فِي الدُّنْيَا
وَالْآخِرَةِ وَمَا لَهُم مِّن نَّاصِرِينَ ﴿٢٢﴾

**22** వారి కర్మలు ఇహపరాలలో వృధా అయిపోయాయి. వారిని ఆదుకునే వారెవరూ లేరు.

أَلَمْ تَرَ إِلَى الَّذِينَ أُوتُوا نَصِيبًا مِّنَ الْكِتَابِ يُدْعَوْنَ إِلَىٰ كِتَابِ

**23** గ్రంథంలోని ఒక భాగం ఇవ్వబడగా, తమ పరస్పర వ్యవహారాల తీర్పు కోసం

18. ఇక్కడ నిరక్షరాస్యులంటే అరేబియాకు చెందిన బహుదైవారాధకులన్నమాట. గ్రంథవహులైన యూదులు, క్రైస్తవులతో పోల్చుకుంటే వారు దాదాపు అక్షర జ్ఞానం లేనివారే.

19. ఇది వారి తలబిరుసుతనానికి, ఉన్మాదానికి పరాకాష్ఠ అన్నమాట! వారు దైవప్రవక్తలనే గాకుండా న్యాయం గురించి మాట్లాడేవారిని కూడా వదలిపెట్టలేదు. మంచిని గురించి ప్రబోధించి, చెడునుంచి ఆపే బాధ్యతను నిర్వర్తించే సత్యసందేశకర్తలను, చిత్తశుద్ధులైన విశ్వాసులను సైతం హత్య చేశారు. ఈ సందర్భంగా గమనించవలసిన ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే; అల్లాహ్ తన ప్రవక్తలతోపాటు సత్యధర్మ ఉన్నతికై పాటుపడే, మంచిని ప్రబోధించే, చెడులనుంచి వారించే సజ్జనుల గురించి ప్రస్తావించి వారి స్థానం ఎంత ఉన్నతమైందో తెలియజేశాడు.

اللّٰهِ لِيَحْكُمَ بَيْنَهُمْ ثُمَّ يَتَوَلّٰى فَرِيْقٌ مِّنْهُمْ وَهُمْ مُّعْرِضُوْنَ ﴿٢٣﴾

దైవగ్రంథం వైపునకు రండి అని పిలిచి నప్పటికీ వారిలోని ఒక వర్గం ముఖం తిప్పుకుని[20] పోవటాన్ని నీవు చూడలేదా?

ذٰلِكَ بِاَنَّهُمْ قَالُوْا لَنْ تَمَسَّنَا النَّارُ اِلَّآ اَيَّامًا مَّعْدُوْدٰتٍ ۪ وَّغَرَّهُمْ فِيْ دِيْنِهِمْ مَّا كَانُوْا يَفْتَرُوْنَ ﴿٢٤﴾

**24** వారి (ఈ వైముఖ్య) ధోరణికి కారణం; "నరకాగ్ని మమ్మల్ని లెక్కించ దగిన కొన్ని రోజులు మాత్రమే కాల్చుతుంది" అని వారు చెప్పటమే. వారి ఈ మనోకల్పిత విషయాలే ధర్మం విషయంలో వారిని మోసంలో పడ వేశాయి.[21]

فَكَيْفَ اِذَا جَمَعْنٰهُمْ لِيَوْمٍ لَّا رَيْبَ فِيْهِ ۣ وَوُفِّيَتْ كُلُّ نَفْسٍ مَّا كَسَبَتْ وَهُمْ لَا يُظْلَمُوْنَ ﴿٢٥﴾

**25** మరి మేము వారిని సమావేశపరచిన రోజున వారి గతేంకాను? అది రావ టంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. అప్పుడు ప్రతి ప్రాణికీ అది సంపాదించు కున్న దాని పూర్తి ప్రతిఫలం ఇవ్వబడు తుంది. ఎవరికీ ఎలాంటి అన్యాయం జరగదు.[22]

20. గ్రంథం వొసగబడిన వారంటే యిక్కడ యూదులని భావం. మదీనాలో నివసించే యూదుల్లోని ఓ పెద్ద వర్గం ఇస్లాంను ఒప్పుకోలేదు సరికదా, ముస్లింలకు, అంతిమ దైవప్రవక్త (స)కు వ్యతిరేకంగా కుట్రలు పన్నటంలో నిమగ్నమైంది. వారి ఈ కుయుక్తుల, విచ్ఛిన్నకర కార్యకలాపాల కారణంగా వారిలోని రెండు తెగలను నగరం నుంచి బహిష్కరించటంతోపాటు, ఒక తెగను తుదముట్టించవలసి వచ్చింది.

21. ఇది యూదుల మితిమీరిన నిర్లక్ష్యధోరణికి ప్రబల తార్కాణం. వారు దైవగ్రంథాన్ని నిర్లక్ష్యం చేసిందిగాక, అసలు నరకాగ్ని తమను తాకనే తాకదని, ఒకవేళ తాకినా కొన్నాళ్లు మాత్రమేనని ధీమాను వ్యక్తం చేసేవారు. వారి ఈ స్వీయకల్పిత విషయాలే రుజుమార్గం పట్ల వారిని మోసానికి గురిచేశాయి.

22. ప్రళయదినాన వారి ప్రగల్భాలు, మూఢనమ్మకాలు ఏమాత్రం పనికిరావు. తిరుగులేని న్యాయాధీశుడు, తీర్పుదినపు యజమాని అయిన అల్లాహ్ ప్రతి ఒక్కరికీ వారు చేసుకున్న కర్మల్ని బట్టి పూర్తి ప్రతిఫలం ఇస్తాడు. ఎవరికీ ఎలాంటి అన్యాయం జరగదు.

**26** (ఓ ముహమ్మద్) ఈ విధంగా పలుకు: "ఓ అల్లాహ్! విశ్వరాజ్యాధిపతీ! నీవు కోరినవారికి రాజ్యాధికారం ఇస్తావు. నీవు కోరిన వారినుండి రాజ్యాన్ని లాక్కుం టావు. నీవు కోరిన వారికి గౌరవమొసగు తావు. నీవు కోరిన వారిని పరాభవానికి గురిచేస్తావు. సమస్త మేళ్లూ నీ చేతిలోనే ఉన్నాయి.[23] నిశ్చయంగా నీవు ప్రతి వస్తువుపైన అధికారం కలవాడవు.

قُلِ اللّٰهُمَّ مٰلِكَ الْمُلْكِ تُؤْتِي الْمُلْكَ مَنْ تَشَآءُ وَتَنْزِعُ الْمُلْكَ مِمَّنْ تَشَآءُ ۫ وَتُعِزُّ مَنْ تَشَآءُ وَتُذِلُّ مَنْ تَشَآءُ ؕ بِيَدِكَ الْخَيْرُ ؕ اِنَّكَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ۝٢٦

**27** నువ్వే రాత్రిని పగటిలోనికి ప్రవేశింప జేస్తావు, పగటిని రాత్రిలోనికి తీసుకెళ తావు.[24] నువ్వే నిర్జీవమైన వాటినుంచి జీవమున్న వాటిని తీస్తున్నావు, మరి నువ్వే

تُوْلِجُ الَّيْلَ فِي النَّهَارِ وَتُوْلِجُ النَّهَارَ فِي الَّيْلِ ۫ وَتُخْرِجُ الْحَيَّ مِنَ الْمَيِّتِ وَتُخْرِجُ الْمَيِّتَ مِنَ الْحَيِّ ۫ وَتَرْزُقُ مَنْ تَشَآءُ

23. ఈ ఆయతులో అల్లాహ్ యొక్క అపారమైన శక్తిసామర్థ్యాలు వివరించబడ్డాయి. ఆయన తానిష్టపడిన వారికి ఇష్టమొచ్చినంతగా అనుగ్రహిస్తాడు. రాజును పేదగా మార్చినా, పేదవాణ్ణి రాజుగా పట్టాభిషేకం చేసినా – అది ఆయనకే చెల్లుతుంది. ఆగ్రహానుగ్రహాలు ఆయనకే శోభిస్తాయి. అధికారాలన్నింటికి యజమాని ఆయనే. "అల్ ఖైరు బియదిక" అని అనే బదులు "బియదికల్ ఖైర్" అని సమాచార పదాన్ని ముందుగా పేర్కొనటం ప్రత్యేకార్థాన్ని సూచిస్తోంది. అంటే మేళ్ళన్నీ నీ చేతిలోనే ఉన్నాయి, నీవు తప్ప మరొకరెవరూ మేలును ప్రసాదించలేరు అని దాని భావం. 'కీడు'ను సృష్టించినవాడు కూడా ఆయనే అయినప్పటికీ యిక్కడ దాని ప్రస్తావన లేదు. కేవలం మేలు మాత్రమే ప్రస్తావనకు వచ్చింది. ఎందుకంటే మేలు అన్నది కేవలం దైవకృప మాత్రమే. ఇక కీడు అంటారా! అది మనిషి చేసిన దుష్కర్మలకుగాను లభించే ప్రతిఫలం. మరో విషయం ఏమిటంటే, మానవునికి కలిగే కీడు కూడా విధివ్రాతలో రాయబడి ఉన్నదే! మరి అంతిమంగా విధివ్రాత మొత్తం మేలుతో కూడుకున్నదిగానే భావించబడుతుంది. ఈ విధంగా అల్లాహ్ పనులన్నీ కూడా మేళ్ళే అవుతాయి. బహుశా అందుకేనేమో ఈ ఆయతులో కేవలం మేళ్లను మాత్రమే ప్రస్తావించటం జరిగింది (ఫత్‌హుల్ ఖదీర్).

24. రాత్రిని పగటిలోనికి, పగలును రాత్రిలోనికీ ప్రవేశింపజెయ్యటం అంటే భావం రుతువుల మార్పులు. రాత్రి సుదీర్ఘంగా ఉన్నప్పుడు పగలు చిన్నదిగా ఉంటుంది. రాత్రి చిన్నదిగా ఉన్నప్పుడు పగలు పొడవుగా ఉంటుంది. అంటే కొన్ని సమయాలలో

بِغَيْرِ حِسَابٍ ﴿٢٧﴾

జీవమున్న వాటి నుంచి నిర్జీవమైన వాటిని వెలికితీస్తున్నావు.[25] ఇంకా నీవు కోరిన వారికి లెక్కలేనంత ఉపాధిని ఇస్తావు.”

لَا يَتَّخِذِ الْمُؤْمِنُونَ الْكٰفِرِينَ أَوْلِيَآءَ مِنْ دُونِ
الْمُؤْمِنِينَ ۚ وَمَنْ يَفْعَلْ ذٰلِكَ فَلَيْسَ مِنَ اللّٰهِ فِي شَيْءٍ

**28** విశ్వాసులు తమ తోటి విశ్వాసులను వదలి అవిశ్వాసులను స్నేహితులుగా చేసుకోరాదు.[26] అలా చేసేవాడు ఏ

పగలులోని ఒక భాగం రాత్రిలోనికీ, మరికొన్ని సమయాలలో రాత్రిలోని ఒక భాగం పగటిలోనికీ వస్తుంది. పర్యవసానంగా రేయింబవళ్లు తరుగుతూ పెరుగుతూ ఉంటాయి. ఈ తేడాలు ఆసియా లాంటి ఉష్ణోగ్రత హెచ్చుగా ఉన్న దేశాలలో కన్నా ఐరోపావంటి శీతల దేశాలలో అధికంగా కనిపిస్తాయి.

25. ఉదాహరణకు: ముందు సజీవమైన మనిషి నుంచి (నిర్జీవమైన) రేతస్సు వెలువడు తుంది. తర్వాత ఆ నిర్జీవమైనదాని (రేతస్సు) నుంచే మళ్లీ మనిషి పుట్టుక జరుగుతుంది. అదేవిధంగా జీవం లేని ‘గుడ్డు’ నుంచి, ముందు కోడిపిల్ల వస్తుంది. తర్వాత సజీవమైన ఆ కోడినుంచే (జీవంలేని) గుడ్డు బయటికి వస్తుంది. అలాగే అవిశ్వాసి ఇంట విశ్వాసి పుట్టటం, విశ్వాసి కడుపున అవిశ్వాసి పుట్టటం కూడా దీని భావం కావచ్చు.

కొన్ని ఉల్లేఖనాల ప్రకారం ముఆజ్ (రజి) దైవప్రవక్త (స) సన్నిధికి వచ్చి, తనపై రుణభారం ఉందని విన్నవించుకోగా ఈ ఆయతులను పఠిస్తూ ఉండమని, ఆయతును పఠించిన పిదప ఈ దుఆను కూడా చేయమని ఆయన (సఅసం) సూచించారు. ఆ దుఆ ఇది : **రహ్మానద్దున్‌యా వల్ ఆఖిరతి వ రహీమహుమా తూతీ మన్‌తషావు మిన్‌హుమా వ తమ్‌నవు మన్‌తషావు ఇర్‌హమ్నీ రహ్మతన్ తుగ్‌నీనీ బిహా అన్ రహ్మతి మన్‌సివాక అల్లాహుమ్మ అగ్‌నినీ మినల్ ఫఖ్రి వఖ్‌జి అన్నిద్దైన్** – ‘మీపై ఉహుద్ పర్వతమంత రుణభారం ఉన్నాసరే మీరు దాన్ని తీర్చివేసే ఏర్పాటును అల్లాహ్ ఈ దుఆ ద్వారా చేస్తాడ’ని వేరొక ఉల్లేఖనం ద్వారా తెలుస్తోంది (మజ్‌మవుజ్ జవాయిద్).

పైన పేర్కొనబడిన దుఆకు అర్థం : ఓ ఇహపరలోకాల కరుణామయుడా! ఓ ఇహపర లోకాల కృపాశీలుడా! నీవు కోరినవారికి నీవు ఇహపరాల్లోనూ ప్రసాదిస్తావు. నీవు తలచుకున్నవారికి ప్రసాదించకుండా ఉంటావు. (ప్రభూ!) నీ కరుణపట్ల తప్ప ఇతరులందరి కరుణ పట్లా నిరపేక్షాపరుణ్ణి అయ్యేలా నీవు నన్ను కరుణించు. నన్ను పేదరికం నుంచి స్థితిమంతుణ్ణి చెయ్యి. నా రుణభారాన్ని తొలగించు.

26. ఆయతులో **‘ఔలియా’** అని అనబడింది. ఇది వలీ అనే పదానికి బహువచనం.

إِلَّا أَن تَتَّقُوا مِنْهُمْ تُقَاةً ۗ وَيُحَذِّرُكُمُ اللَّهُ
نَفْسَهُ ۗ وَإِلَى اللَّهِ الْمَصِيرُ ﴿٢٨﴾

విషయంలోనూ అల్లాహ్‌తో సంబంధం లేనివాడు. అయితే ఏ విధంగానయినా వారి కీడు నుంచి రక్షణపొందే ఉద్దేశ్యంతో మీరు మైత్రికోసం ప్రయత్నిస్తే అది వేరే విషయం.[27] అల్లాహ్ తనకు మాత్రమే భయపడవలసిందిగా మిమ్మల్ని హెచ్చరిస్తున్నాడు. కడకు (మీరు) మరలిపోవలసింది అల్లాహ్ వద్దకే.

قُلْ إِن تُخْفُوا مَا فِي صُدُورِكُمْ أَوْ تُبْدُوهُ يَعْلَمْهُ اللَّهُ ۗ
وَيَعْلَمُ مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ ۗ وَاللَّهُ عَلَىٰ كُلِّ
شَيْءٍ قَدِيرٌ ﴿٢٩﴾

**29** (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు : "మీరు మీ గుండెల్లోని మాటలను దాచినా లేక వ్యక్త పరచినా – వాటన్నింటినీ అల్లాహ్ తెలుసు కుంటాడు. భూమ్యాకాశాలలో ఉన్నవన్నీ ఆయనకు తెలుసు. అల్లాహ్ సర్వాన్నీ చేయగల సమర్థుడు."

మనస్ఫూర్తిగా ప్రేమించే, సన్నిహిత సంబంధం కలిగి ఉండే వ్యక్తిని 'వలీ' అని అంటారు. అల్లాహ్ కూడా తనను విశ్వాసుల వలీగా ప్రకటించుకున్నాడు (అల్ బఖర – 257). భావం ఏమిటంటే విశ్వాసులు పరస్పరం ప్రగాఢ స్నేహితులు. అటువంటప్పుడు వారు తమ విశ్వాస సోదరులను కాదని అవిశ్వాసులకు ఆ స్థానం ఇవ్వటం ఎంతమాత్రం భావ్యం కాదు. ఎందుకంటే అవిశ్వాసులు అటు అల్లాహ్‌కూ, ఇటు ముస్లింలకు కూడా విరోధులే. మరి అటువంటప్పుడు వారితో స్నేహానికి ఆస్కారం ఎక్కడుంది? అందుకే అల్లాహ్ ఈ అంశాన్ని ఖుర్ఆన్‌లో అనేకచోట్ల ఎంతో స్పష్టంగా, నిర్దిష్టంగా చెప్పేశాడు. విశ్వాసులు అవిశ్వాసులను ఆంతరంగికులుగా చేసుకుని నష్టపోరాదన్నదే దీని ముఖ్యోద్దేశం. కాకపోతే అనివార్య పరిస్థితుల్లో వారితో సంధి చేసుకోవటం, మైత్రీ సంబంధాలను ఏర్పరచుకోవటం, వాణిజ్య ఒప్పందాలు చేసుకోవటం, లావాదేవీలు జరపటం సమంజసమే. అలాగే ముస్లింల పట్ల వైరవైఖరిని అనుసరించకుండా ఉండే అవిశ్వాసుల యెడల ఉదారంగా వ్యవహరించి, మేలు చేయటం ధర్మసమ్మతమే. 'ముమ్తహినా' సూరాలో దీనికి సంబంధించిన వివరాలు రానున్నాయి. ఎందుకంటే ఒకరి యెడల ఉపకారభావంతో మెలగటం, వారితో వ్యవహారాలు జరపటం వేరు, వారిని ఆంతరంగికులుగా చేసుకోవటం వేరు.

27. అవిశ్వాసుల ఏలుబడిలో ఉన్న ముస్లిములకు సంబంధించిన ఆదేశం యిది. మైత్రి

**30** ఆ రోజు ప్రతి వ్యక్తీ తాను చేసుకున్న పుణ్యాన్నీ, తాను చేసిన పాపాన్నీ తన ముందు చూసుకుంటాడు. తనకూ – తన పాపానికీ మధ్య ఎంతో దూరం ఉంటే బావుండేదే! అని కాంక్షిస్తాడు. అల్లాహ్ తన గురించి మిమ్మల్ని హెచ్చరిస్తున్నాడు. అల్లాహ్ తన దాసుల పట్ల అమితమైన వాత్సల్యం గలవాడు.

يَوْمَ تَجِدُ كُلُّ نَفْسٍ مَّا عَمِلَتْ مِنْ خَيْرٍ مُّحْضَرًا ۛ وَمَا عَمِلَتْ مِن
سُوٓءٍ تَوَدُّ لَوْ أَنَّ بَيْنَهَا وَبَيْنَهُۥٓ أَمَدًۢا بَعِيدًا ۗ وَيُحَذِّرُكُمُ ٱللَّهُ
نَفْسَهُۥ ۗ وَٱللَّهُ رَءُوفٌۢ بِٱلْعِبَادِ ﴿٣٠﴾

**31** (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు : "మీకు నిజంగానే అల్లాహ్ పట్ల ప్రేమ ఉంటే మీరు నన్ను అనుసరించండి.[28] (తత్ఫలితంగా) అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు. మీ పాపాలను మన్నిస్తాడు.[29] ఆయన అమితంగా క్షమించేవాడు, అపారంగా కనికరించేవాడు."

قُلْ إِن كُنتُمْ تُحِبُّونَ ٱللَّهَ فَٱتَّبِعُونِى يُحْبِبْكُمُ ٱللَّهُ وَيَغْفِرْ لَكُمْ
ذُنُوبَكُمْ ۗ وَٱللَّهُ غَفُورٌ رَّحِيمٌ ﴿٣١﴾

భావనను వ్యక్తపరచటం వినా మార్గాంతరం లేనపుడు వారు ఇలా చేయటం విపరీతం అనిపించుకోదు.

28. అల్లాహ్ పట్ల తమకు, తమ పట్ల అల్లాహ్‌కు ఎనలేని ప్రేమ ఉందని ఒక వైపు యూదులూ, మరోవైపు క్రైస్తవులు కూడా చెప్పుకునేవారు. ముఖ్యంగా క్రైస్తవులు హజ్రత్ ఈసా మరియు మర్యమ్‌ల ప్రేమలో, భక్తిలో ఎంతగా అతిశయిల్లి పోయారంటే వారిని దైవత్వపు స్థానంలో ప్రతిష్ఠింపజేశారు. ఈ విధంగా చేస్తే తాము దైవప్రసన్నతను బడయగలమని, ఆయన సామీప్యం పొందగలమని వారు తలపోసేవారు. కాని వారు డాంబికాలు పలికినంతమాత్రాన లేక స్వయంకల్పిత ఆచారాలను అనుసరించినంత మాత్రాన అల్లాహ్ ప్రేమ లభించదనీ, నిజంగానే వారు దైవప్రేమను కోరుకునేవారైతే అంతిమ దైవప్రవక్త (సఅసం)ను విశ్వసించి, ఆయన చూపిన విధానాన్ని అనుసరించాలని స్పష్టంగా ప్రకటన గావించబడింది. ఈ ఆయతు ద్వారా అల్లాహ్ తనపట్ల ప్రేమకు, ప్రసన్నతకు సంబంధించిన ఒక 'గీటురాయి'ని నిర్ధారించాడు. ఆ 'గీటురాయి'పై మేలిమి అని తేలినవారు సాఫల్యం పొందినట్లే లెక్క. లేకుంటే అతని ప్రేమ బూటకమైందని అర్థం. అలాంటి వ్యక్తి లక్ష్యసాధనలో విఫలుడైనట్లే. దైవప్రవక్త స్వయంగా ఇలా ప్రవచించి ఉన్నారు : "మాతో సంబంధం లేని – అంటే మేము

قُلْ أَطِيعُوا اللَّهَ وَالرَّسُولَ ۖ فَإِن تَوَلَّوْا فَإِنَّ اللَّهَ لَا يُحِبُّ الْكَافِرِينَ ﴿٣٢﴾

**32** ఇంకా వారికి చెప్పు : "మీరు అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయులై ఉండండి." ఒకవేళ వారు విముఖత చూపితే అల్లాహ్ తిరస్కారులను ఏ మాత్రం ఇష్టపడడు.[30]

إِنَّ اللَّهَ اصْطَفَىٰ آدَمَ وَنُوحًا وَآلَ إِبْرَاهِيمَ وَآلَ عِمْرَانَ عَلَى الْعَالَمِينَ ﴿٣٣﴾

**33** నిశ్చయంగా అల్లాహ్ ఆదమ్‌కూ, నూహ్‌కూ, ఇబ్రాహీం పరివారానికీ, ఇమ్రాన్ సంతతికీ సమస్త లోకవాసులపై (ప్రాధాన్యత ఇచ్చి తన సందేశం కోసం) ఎన్నుకున్నాడు.[31]

చూపిన పద్ధతికి భిన్నమైన– రీతిలో ఎవరయినా ఏదన్నా ఆచరిస్తే అది త్రోసిపుచ్చ దగినది" (బుఖారి, ముస్లిం).

29. అంటే దైవప్రవక్త (స) విధానాన్ని అనుసరించటం వల్ల మీ పాపాలు క్షమించబడటం ఒక్కటే కాదు, మీరు దైవానికి ప్రియతములుగా కూడా ఖరారు చేయబడతారు. ఒక మనిషి దైవ దర్బారులో ప్రియతమునిగా నిలబడటం అంటే సామాన్య విషయం కాదు – అది ఎంతో ఉన్నతమైన స్థానం సుమా!

30. ఈ ఆయతులో మరోసారి దైవ విధేయతతోపాటు, దైవప్రవక్త (స) విధేయత గురించి నొక్కి చెప్పబడింది. కనుక ఇక మోక్షం, సాఫల్యం అనేవి ఎక్కడయినా ఉన్నాయంటే కేవలం ముహమ్మద్ (సఅసం) వారి సున్నత్ అనుసరణలోనే నన్నమాట. ఆయన (స) విధానంపట్ల వైముఖ్యం కనబరచటం అంటే తిరస్కారవైఖరికి పాల్పడటమే. కాగా; తిరస్కారులను అల్లాహ్ ఎంతమాత్రం ప్రేమించడు. వారు దైవప్రేమకు సంబంధించిన ఎన్ని సాక్ష్యాలు సమర్పించినా, ఎన్ని కోతలు కోసినా నిరర్థకమే అవుతాయి. 'హుజ్జియ్యతె హదీస్' (హదీసులు ప్రామాణికమైన ఆధారాలు) అన్న విషయాన్ని త్రోసిపుచ్చేవారికి, దైవప్రవక్త విధేయతపట్ల వైముఖ్యం కనబరచే వారిరువురికీ ఈ ఆయతులో తీవ్రమైన హెచ్చరిక ఉంది. ఎందుకంటే ఈ రెండు వర్గాలవారూ తమదైన రీతిలో అవలంబిస్తున్న ధోరణినే ఇక్కడ కుఫ్ర్ (ధర్మతిరస్కారం)గా పరిగణించటం జరిగింది. అల్లాహ్ మనల్ని ఈ ఉపద్రవం నుంచి కాపాడుగాక!

31. దైవప్రవక్తల (అలైహిముస్సలాం) కుటుంబాలలో ఇద్దరు ఇమ్రాన్‌లున్నారు. వారిలో ఒకరు ప్రవక్త మూసా, హారూన్‌ల తండ్రి. రెండవవారు హజ్రత్ మర్యమ్ తండ్రి. ఈ ఆయతులో ప్రస్తావనకు వచ్చిన ఇమ్రాన్ రెండవవారు. ఖుర్ఆన్ వ్యాఖ్యాతల్లో అత్యధికమంది ఈ అభిప్రాయంతో ఏకీభవిస్తారు. ఈ వంశానికి హజ్రత్ మర్యమ్

34 వారిలో కొందరు మరికొందరి సంతానం.[32] అల్లాహ్ అంతా వినేవాడు, అన్నీ తెలిసినవాడు.

ذُرِّيَّةً بَعْضُهَا مِنْ بَعْضٍ وَاللّٰهُ سَمِيعٌ عَلِيمٌ ﴿٣٤﴾

35 (ఆ సందర్భాన్ని జ్ఞాపకం చేయి,) ఇమ్రాను భార్య ఇలా వేడుకున్నది : "ఓ నా ప్రభూ! నా గర్భంలో ఉన్న దానిని నీ సేవకోసం అంకితం చేయాలని[33] మొక్కు కున్నాను. నీవు నా తరఫున దీనిని స్వీక రించు. నిస్సందేహంగా నీవు సర్వం వినే వాడవు, సర్వం తెలిసినవాడవు."

إِذْ قَالَتِ امْرَأَتُ عِمْرَانَ رَبِّ إِنِّي نَذَرْتُ لَكَ مَا فِي بَطْنِي مُحَرَّرًا فَتَقَبَّلْ مِنِّي إِنَّكَ أَنْتَ السَّمِيعُ الْعَلِيمُ ﴿٣٥﴾

మరియు ఆమె కుమారుడైన హజ్రత్ ఈసా మూలంగా గొప్పస్థానం లభించింది. మర్యమ్ తల్లిపేరు 'హన్నా బిన్తె ఫాఖూద్' అని వ్యాఖ్యాతలు పేర్కొన్నారు (ఖుర్తుబీ, ఇబ్నె కసీర్). ఈ ఆయతులో అల్లాహ్ ఇమ్రాన్ సంతతితోపాటు మరో మూడు కుటుం బాలను గురించి కూడా ప్రస్తావించాడు. ఆయా కాలాల్లో ఆయన వారికి గౌరవోన్నతుల్ని వొసగాడు. వారిలో ఒకరు: హజ్రత్ ఆదం (అలైహిస్సలాం). ఈయన్ని దేవుడు తన స్వహస్తాలతో చేశాడు. ఆయనలో ప్రాణం పోశాడు. దైవదూతలు ఆయన ఎదుట మోకరిల్లేంత శ్రేష్ఠస్థానం వొసగాడు. వివిధ వస్తువుల పేర్లు చెప్పే జ్ఞానమొసగాడు. ఆయనకు స్వర్గంలో నివాసం కల్పించాడు. ఆ తరువాత ఆయన్ని భూమండలంపైకి పంపాడు. అలా పంపటంలో అసంఖ్యాకమైన పరమార్థాలు దాగి ఉన్నాయి. రెండవ వారు: హజ్రత్ నూహ్. ఈయన తన జాతి ప్రజల కోసం ప్రవక్తగా చేసి పంపబడ్డారు. నిజదైవాన్ని వదలి విగ్రహారాధన మొదలెట్టిన తన జాతి జనులనుద్దేశించి ఆయన ధర్మబోధ చేశారు. అల్లాహ్ ఈయనకు దీర్ఘాయుషు ప్రసాదించాడు. ఈయన తన జాతి వారిపై తొమ్మిదిన్నర శతాబ్దాల పాటు పరిశ్రమించారు. కాని గుప్పెడు మంది తప్ప ఎవరూ ఆయన మాట వినలేదు. ఎట్టకేలకు ఆయన బాధాతప్త హృదయంతో చేసిన శాపనార్థాల మూలంగా – విశ్వసించిన వారు మినహా – జాతి జనులంతా ఉప్పెనలో ముంచివేయబడ్డారు. ఇక ఇబ్రాహీం సంతతి : అల్లాహ్ ఈయన సంతతిలో ఎంతోమందిని ప్రవక్తలుగా నియుక్తుల్ని చేశాడు. వారిలో కొందరికి రాజ్యాధికారాన్ని కూడా ఇచ్చాడు. కడకు కట్టకడపటి ప్రవక్త అయిన ముహమ్మద్ (సఅసం) కూడా ఈ పరంపరలోనివారే. ఈయన (స) హజ్రత్ ఇబ్రాహీం కుమారుడగు ఇస్మాయీల్ (అలైహిస్సలాం) వంశపరంపరలో పుట్టారు.

32. లేక దీని రెండవ అర్థం ధర్మం విషయంలో ఒకరికొకరు సహాయకులు అని.

فَلَمَّا وَضَعَتْهَا قَالَتْ رَبِّ إِنِّي وَضَعْتُهَآ أُنثَىٰ وَٱللَّهُ أَعْلَمُ
بِمَا وَضَعَتْ وَلَيْسَ ٱلذَّكَرُ كَٱلْأُنثَىٰ وَإِنِّي سَمَّيْتُهَا مَرْيَمَ
وَإِنِّيٓ أُعِيذُهَا بِكَ وَذُرِّيَّتَهَا مِنَ ٱلشَّيْطَٰنِ ٱلرَّجِيمِ ﴿٣٦﴾

**36** తరువాత ఆమె ప్రసవించినప్పుడు, "ప్రభూ! నాకు ఆడపిల్ల కలిగినదే!" అని విన్నవించుకుంది. ఆమె కన్న సంతానం ఏదో అల్లాహ్‌కు బాగా తెలుసు. మగ పిల్లవాడు ఆడపిల్ల వంటివాడు కాడు.[34] "నేను ఈ పాపకు మర్యమ్ అని పేరు పెట్టాను.[35] నేను ఈమెనూ, ఈమె సంతానాన్ని శాపగ్రస్తుడైన షైతాన్ బారి నుంచి రక్షణ పొందటానికి నీకు అప్ప గిస్తున్నాను"[36] అని అన్నది.

33. **'ముహర్రరన్'** (నీ పేరుమీద వదలిపెడుతున్నాను) అనేది మూల పదం. అంటే నీ ఆరాధనాలయ సేవకోసం అంకితం చేస్తున్నాను అని దాని భావం.

34. ఈ మాటలో కొంచెం నిరాశ ఉంది, తనను మన్నించి తను సమర్పించుకుంటున్న దానిని స్వీకరించమనే విన్నపమూ ఉంది. 'నేను అనుకున్న దానికి భిన్నంగా ఆడపిల్ల పుట్టిందే!' అన్న బాధ మరియు 'నీ ప్రసన్నత కోసం ఒక సేవకుణ్ణి సమర్పించు కోవాలనుకున్నాను, ఈ సేవ మగవాడైతేనే బాగా చేస్తాడు, ఇప్పుడు నేను నీకు ఏం సమర్పించగలనో నీకు తెలుసు, దయచేసి దాన్నే స్వీకరించు' అన్న విన్నపమూ ఆమె మాటలో తొణకిసలాడుతున్నది (ఫత్‌హుల్ ఖదీర్).

35. హాఫిజ్ ఇబ్నె కసీర్ ఈ ఆయతు ఆధారంగా, మహాప్రవక్త (స) వారి ఇతర హదీసుల ఆధారంగా చెప్పేదేమిటంటే; శిశువు జన్మించిన నాడే నామకరణం చేయాలి. ఏడవ రోజున పేరు పెట్టాలన్న హదీసును ఆయన బలహీనమైనది (జయీఫ్)గా ఖరారు చేశారు. అయితే హాఫిజ్ ఇబ్నె ఖయ్యిమ్ దీనికి సంబంధించిన హదీసులన్నింటినీ శోధించిన తరువాత, మొదటి రోజుగానీ, మూడవ రోజుగానీ, ఏడవ రోజున గానీ నామకరణం చేయవచ్చున్న అభిప్రాయానికి వచ్చారు. ఈ విషయంలో వీటన్నింటికీ వెసులుబాటు ఉంది (తొహ్ఫతుల్ మౌదూద్).

36. ఆమె మొరను అల్లాహ్ ఆలకించాడు. ఒక సహీహ్ హదీసులో ఇలా ఉంది: ఏ శిశువైనా సరే జన్మించినపుడు షైతాన్ దాన్ని తాకుతాడు. దాంతో శిశువు ఏడుస్తుంది. అయితే అల్లాహ్ మర్యమ్‌ను, మర్యమ్ కుమారుడగు ఈసా (అలైహిస్సలాం)ను ఈ షైతాన్ తాకిడి నుండి సురక్షితంగా ఉంచాడు (సహీహ్ బుఖారీ – కితాబుత్తఫ్సీర్; ముస్లిం – కితాబుల్ ఫజాయెల్).

فَتَقَبَّلَهَا رَبُّهَا بِقَبُوْلٍ حَسَنٍ وَّاَنْۢبَتَهَا نَبَاتًا حَسَنًا ۙ وَّكَفَّلَهَا
زَكَرِيَّا ۚ كُلَّمَا دَخَلَ عَلَيْهَا زَكَرِيَّا الْمِحْرَابَ ۙ وَجَدَ عِنْدَهَا
رِزْقًا ۚ قَالَ يٰمَرْيَمُ اَنّٰى لَكِ هٰذَا ۚ قَالَتْ هُوَ مِنْ عِنْدِ اللّٰهِ ۚ
اِنَّ اللّٰهَ يَرْزُقُ مَنْ يَّشَآءُ بِغَيْرِ حِسَابٍ ۝٣٧

**37** అంతే! ఆమె ప్రభువు ఆ పసిపాపను ఉత్తమరీతిలో స్వీకరించి, అత్యుత్తమ రీతిలో ఆమెను పోషించాడు. ఆమె బాగోగులు చూసే బాధ్యతను జకరియ్యాకు అప్పగించాడు.[37] జకరియ్యా ఆమె కుటీరానికి వెళ్ళినప్పుడల్లా, ఆమె వద్ద ఆహార పదార్థాలు కనిపించేవి.[38] "మర్యమ్! ఇవి నీ వద్దకు ఎక్కడి నుంచి వచ్చాయి?" అని ఆయన అడిగితే, "అల్లాహ్ వద్ద నుంచి" అని ఆమె చెప్పేది. నిశ్చయంగా అల్లాహ్ తాను కోరిన వారికి లెక్కలేనంతగా ఉపాధిని ప్రసాదిస్తాడు.

37. హజ్రత్ జకరియ్యా (అలైహిస్సలాం) హజ్రత్ మర్యమ్‌కి పినతండ్రి కూడా. అదీగాక ఆయన ఆనాటి దైవప్రవక్త కూడా. అందువల్ల ఆమె కోసం ఆయనకన్నా మంచి సంరక్షకులు ఇంకెవరు కాగలుగుతారు? హజ్రత్ మర్యమ్ భౌతిక అవసరాలను తీర్చటంలోనూ, ఆమెకు విద్యాబుద్ధులు నేర్పటంలోనూ, ఆమెను సంస్కారవతిగా తీర్చిదిద్దటంలోనూ హజ్రత్ జకరియ్యా మాత్రమే తగిన వ్యక్తి.

38. మూలంలో **మిహ్రాబ్, రిజ్ఖ్** అనే రెండు పదాలు వచ్చాయి. మిహ్రాబ్ అంటే కుటీరం అని అర్థం. రిజ్ఖ్ (ఆహారపదార్థాలు) అంటే పండ్లు ఫలాలు అన్నమాట. ఆ సీజన్‌లో లేని పండ్లు ఆమె వద్దకు వచ్చేవి. ఎండాకాలంలో రావలసిన ఫలాలు శీతాకాలంలోనూ, శీతాకాలంలో రావలసిన పండ్లు ఎండాకాలంలోనూ సమర్పించబడటం విచిత్రం, విశేషం కదూ! హజ్రత్ జకరియ్యాగానీ, లేక ఆయన ద్వారా నియమించబడిన మరో సేవకుడుగానీ వాటిని తెచ్చేవారు కాదు. అందుకే ఇవి ఎక్కడినుంచి వచ్చాయి? అంటూ జకరియ్యా ఆశ్చర్యంతో ప్రశ్నించారు. 'అల్లాహ్ వద్ద నుంచి' అని మర్యమ్ జవాబిచ్చింది. ఇది హజ్రత్ మర్యమ్‌గారి విషయంలో జరిగిన మహిమ అనాలి. ప్రకృతికి విరుద్ధంగా సంభవించే దానిని 'మహిమ' లేక 'అద్భుతం' అని అంటారు. ఈ మహిమలు, అద్భుతాలు ఒక దైవప్రవక్త చేతుల మీదుగా జరిగితే దాన్ని "మూజిజా" అంటారు. అదే ఒక వలీ చేత ఇలాంటివి జరిగితే దానిని "కరామత్" అని అంటారు. ఇవి రెండూ సత్యబద్ధమైనవే. కాకపోతే అవి దైవాజ్ఞతో, దైవప్రణాళికకు కట్టుబడి సంభవిస్తాయి. మహిమలను, లేక అద్భుతాలను ఎప్పుడంటే అప్పుడు చూపించే

**38** అక్కడే జకరియ్యా (అలైహిస్సలాం) తన ప్రభువును వేడుకున్నాడు. "ఓ నా ప్రభూ! నీ వద్దనుండి నాకు మంచి సంతానాన్ని ప్రసాదించు. నిస్సందేహంగా నీవు మొరను ఆలకించేవాడవు" అని అన్నాడు.

هُنَالِكَ دَعَا زَكَرِيَّا رَبَّهُ ۚ قَالَ رَبِّ هَبْ لِي مِن لَّدُنكَ ذُرِّيَّةً طَيِّبَةً ۖ إِنَّكَ سَمِيعُ الدُّعَاءِ ﴿٣٨﴾

**39** కుటీరంలో నిలబడి నమాజు చేస్తుండగా దైవదూతలు తనను పిలిచి, "అల్లాహ్ నీకు యహ్యా గురించిన శుభవార్త ఇస్తున్నాడు.[39] అతడు దైవ వాక్కును ధృవ పరుస్తాడు.[40] నాయకుడౌతాడు. ఆత్మ నిగ్రహం కలవాడు, దైవప్రవక్త, సద్వర్తనుల కోవకు చెందినవాడై ఉంటాడు" అని చెప్పారు.

فَنَادَتْهُ الْمَلَائِكَةُ وَهُوَ قَائِمٌ يُصَلِّي فِي الْمِحْرَابِ أَنَّ اللَّهَ يُبَشِّرُكَ بِيَحْيَىٰ مُصَدِّقًا بِكَلِمَةٍ مِّنَ اللَّهِ وَسَيِّدًا وَحَصُورًا وَنَبِيًّا مِّنَ الصَّالِحِينَ ﴿٣٩﴾

అధికారం, శక్తి ప్రవక్తలకు మరియు వలీలకు ఉండదు. ఈ మహనీయులకు దైవసన్నిధిలో విశిష్టస్థానం ఉందన్న దానికి ఇవి తార్కాణమే. అయితే వారు విశ్వవ్యవస్థలో తాము తలచిందల్లా చేయగలిగే అధికారం కూడా కలిగి ఉన్నారని భావిస్తే అది పొరబాటు. 'బిద్‌అతీలు' ఇక్కడే పొరబడ్డారు. ఔలియాలకు (దేవుని ప్రియతమ దాసులకు) గల కొన్ని మహిమల్ని ఉదాహరిస్తూ ఈ ప్రబుద్ధులు జనసామాన్యాన్ని షిర్కుకు (అల్లాహ్‌తో పాటు వలీలను సమానంగా భావించే పాపానికి), అంధ విశ్వాసాలకు లోను చేస్తుంటారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు మోజిజాత్ (ప్రవక్తల మహిమలు) పేర్కొనబడిన చోట వస్తాయి.

39. సీజన్‌లో రావలసిన పండ్లు అన్‌సీజన్‌లో కనబడేసరికి హ్జ్రత్ జకరియ్యాలో కూడా ఆశలు చిగురించాయి. ఒకవైపు తాను ముసలివాడై ఉండి, మరోవైపు తన భార్య గొడ్రాలు అయినప్పటికీ ఆయనలో దైవకారుణ్యం పట్ల ఆశ అంతరించలేదు. మర్యమ్‌కు అద్భుతమైన రీతిలో పండ్లు ఫలాలను ప్రసాదించినట్లుగానే దేవుడు తనకూ ఒక మంచి బిడ్డనిస్తే ఎంత బావుండు! అన్న కోరిక పుట్టింది. అందుకే దైవసన్నిధిలో ఆయన చేతులు అప్రయత్నంగా పైకి లేచాయి. ఆయన అధరాల నుంచి వేడుకోలు వచనాలు వెలువడ్డాయి. దేవుడు వాటిని దయతో ఆమోదించాడు.

40. దైవ వాక్కును ధృవపరచటమంటే భావం దైవప్రవక్త హ్జ్రత్ ఈసా (అలైహిస్సలాం – ఏసుక్రీస్తు)ను ధృవీకరించటం అన్నమాట! అంటే యహ్యా, ఈసా కంటే పెద్దవారని

قَالَ رَبِّ اَنّٰى يَكُوْنُ لِىْ غُلٰمٌ وَّقَدْ بَلَغَنِىَ الْكِبَرُ وَامْرَاَتِىْ عَاقِرٌ ۚ قَالَ كَذٰلِكَ اللّٰهُ يَفْعَلُ مَا يَشَآءُ ﴿٤٠﴾

**40** దానికి జకరియ్యా ఇలా విన్నవించు కున్నాడు : "ప్రభూ! నేనేమో పండు ముసలివాణ్ణి. నా భార్య ఏమో గొడ్రాలు. అలాంటప్పుడు నాకు కొడుకు ఎలా పుడతాడు?" దానికి, "అలాగే జరుగు తుంది. అల్లాహ్ తాను కోరినది చేస్తాడు" అని (దైవదూత) సమాధానం ఇచ్చాడు.

قَالَ رَبِّ اجْعَلْ لِّىْۤ اٰيَةً ؕ قَالَ اٰيَتُكَ اَلَّا تُكَلِّمَ النَّاسَ ثَلٰثَةَ اَيَّامٍ اِلَّا رَمْزًا ؕ وَاذْكُرْ رَّبَّكَ كَثِيْرًا وَّسَبِّحْ بِالْعَشِىِّ وَالْاِبْكَارِ ﴿٤١﴾

**41** "నా ప్రభూ! దీనికి సంబంధించిన నిదర్శనం ఏదన్నా నా కొరకు నిర్ణయించు" అని అతను మనవి చేసు కోగా, "నీ కొరకు నిదర్శనం ఏమిటంటే, మూడు రోజుల వరకూ నువ్వు సైగలు చేయటం తప్ప జనులతో మాట్లాడ లేవు. నువ్వు నీ ప్రభువును అత్యధికంగా స్మరిస్తూ ఉండు. ఉదయం, సాయంత్రం ఆయన పవిత్రతను[41] కొనియాడుతూ ఉండు" అని చెప్పాడు.

దీనిద్వారా తెలుస్తున్నది. వారిరువురూ ఒండొకరి దైవదౌత్యాన్ని (నబువ్వత్‌ను) సమర్థించుకున్నారు. మరిన్ని వివరాలకోసం మర్యమ్ సూరా వ్యాఖ్యానం చదవండి. 'సయ్యిదన్' అంటే సర్దారు, నాయకుడు అని అర్థం. 'హసూరన్' (ఆత్మ నిగ్రహం కలవాడు) అంటే చెడుల దరిదాపులకు కూడా పోనివాడని అర్థం. 'హసూరన్' అనే పదాన్ని 'మహ్‌సూర్' అన్న అర్థంలో తీసుకుంటే నీతిబాహ్యమైన చేష్టల నుంచి పూర్తిగా ఆపబడినవాడన్న అర్థం కూడా వస్తుంది. దీని ఆధారంగా కొంతమంది వ్యాఖ్యాతలు 'నపుంసకుడు' అని భావించారు. కాని ఈ భావన సరైంది కాదు. పైగా ఇదొక లోపం. ఇక్కడ ఈ గుణాన్ని లోపంగా కాకుండా గొప్పదనంగా అభివర్ణించటం జరిగిందన్న సంగతిని మరువరాదు.

41. వృద్ధాప్యంలో అద్భుతమైన రీతిలో సంతాన శుభవార్త వినిపించబడేసరికి ఆయనలో ఉత్సుకత పెరిగింది. ఆ మేరకు ఏదన్నా ఆనవాలు ఇవ్వమని కోరారాయన. మూడు రోజుల పాటు నీ నోట మాటరాదు. అదే ఆనవాలు. అయితే ఈలోగా నీవు లోలోపలే దైవనామాన్ని వీలైనంత ఎక్కువగా స్మరించాలి. ఉదయం సాయంత్రం దేవుని పవిత్రతను

42 (ఆ సందర్భాన్ని కూడా జ్ఞాపకం చేయి. మర్యమ్‌ను ఉద్దేశ్యించి) దైవదూతలు ఇలా అన్నారు : “ఓ మర్యమ్! అల్లాహ్ (తన సేవ కొరకు) నిన్ను ఎన్నుకున్నాడు. నిన్ను పరిశుద్ధురాలిగా చేశాడు. ప్రపంచంలోని మహిళలందరిపై నీకు ప్రాధాన్యతను ఇస్తూ నీ ఎంపిక చేశాడు.[42]

وَإِذْ قَالَتِ الْمَلَٰٓئِكَةُ يَٰمَرْيَمُ إِنَّ اللَّهَ اصْطَفَىٰكِ وَطَهَّرَكِ وَاصْطَفَىٰكِ عَلَىٰ نِسَآءِ الْعَٰلَمِينَ ﴿٤٢﴾

43 “(కనుక) ఓ మర్యమ్! నువ్వు నీ ప్రభువుకు విధేయత చూపు. ఆయనకు సజ్దా చెయ్యి (ఆయన సాన్నిధ్యంలో మోకరిల్లు). ‘రుకూ’ చేసే వారితో పాటు నువ్వూ రుకూ చెయ్యి (వినమ్రతతో ఆయన ముందు తలవంచు).”

يَٰمَرْيَمُ اقْنُتِى لِرَبِّكِ وَاسْجُدِى وَارْكَعِى مَعَ الرَّٰكِعِينَ ﴿٤٣﴾

కొనియాడుతూ ఉండాలి. ఈ విధంగా నీవు నీకు వొసగబడే అనుగ్రహానికి కృతజ్ఞతలు తెలుపుకున్నట్లవుతుంది అని ఆయనకు సూచించబడింది. ఇందులో గొప్ప గుణపాఠం ఉంది. దేవుడు మీరు కోరుకున్న విధంగా మీకు ప్రసాదించినపుడు అదే రీతిలో దైవానికి కృతజ్ఞతలు కూడా తెలుపుకోవాలి. కృతజ్ఞతలు ఎంత ఎక్కువగా తెలుపుకుంటే అంతే అధికంగా దైవానుగ్రహాలు ప్రాప్తిస్తాయి. అంతేకాదు, అవి మన పాలిట శుభకరంగా కూడా పరిణమిస్తాయి.

42. హజ్రత్ మర్యమ్‌ను దేవుడు అత్యుత్తమ మహిళగా ఖరారు చేశాడు. అంటే ఆమె తన కాలంలో గల మహిళల్లోకెల్లా గొప్ప మహిళ అని భావం. ఎందుకంటే హజ్రత్ మర్యమ్‌తోపాటు హజ్రత్ ఖదీజా (ర.అన్హా)కు కూడా ఈ గౌరవపురస్కారం లభించినట్లు హదీసుల ద్వారా రూఢీ అవుతోంది. హజ్రత్ ఖదీజా నుద్దేశించి **‘ఖైరుని సాయిహా’** – మహిళలందరిలోకీ ఉత్తమురాలు – అని హదీసులో ఉంది. మరికొన్ని హదీసుల్లో నలుగురు మహిళలను సంపూర్ణులుగా పేర్కొనటం జరిగింది. వారు : మర్యమ్, ఆసియా (ఫిరౌన్ భార్య), ఖదీజా, ఆయిషా (రజి). ‘సరీద్’ వంటకానికి ఇతర వంటకాలన్నింటిపై ఎలా ప్రాధాన్యత ఉందో అలాగే హజ్రత్ ఆయిషా (ర.అన్హా)కు మహిళలందరిపై శ్రేష్ఠత ఉంది అని హదీసులో చెప్పబడింది (ఇబ్నె కసీర్). తిర్మిజీలోని ఉల్లేఖనంలో ముహమ్మద్(స) పుత్రిక అయిన ఫాతిమా(ర.అన్హా)కు కూడా అత్యుత్తమశ్రేణి మహిళల సరసన స్థానం ఇవ్వబడింది (ఇబ్నె కసీర్).

**44** ఇవి అగోచర విషయాలలోనివి. (ఓ ప్రవక్తా!) వాటిని నీకు వహీ ద్వారా తెలియజేస్తున్నాము. మర్యమ్‌కు పోషకులుగా ఎవరుండాలి? అన్న విషయమై వారు తమ కలములు విసరినప్పుడు నీవు అక్కడ లేవు. (ఈ వ్యవహారంపై) వారు గొడవపడినప్పుడు కూడా నీవు అక్కడ లేవు.[43]

ذٰلِكَ مِنْ اَنْۢبَآءِ الْغَيْبِ نُوْحِيْهِ اِلَيْكَ ۚ وَمَا كُنْتَ لَدَيْهِمْ اِذْ يُلْقُوْنَ اَقْلَامَهُمْ اَيُّهُمْ يَكْفُلُ مَرْيَمَ ۪ وَمَا كُنْتَ لَدَيْهِمْ اِذْ يَخْتَصِمُوْنَ ﴿٤٤﴾

**45** దైవదూతలు "ఓ మర్యమ్! అల్లాహ్ నీకు తన వాక్కుకు[44] సంబంధించిన

اِذْ قَالَتِ الْمَلٰٓئِكَةُ يٰمَرْيَمُ اِنَّ اللّٰهَ يُبَشِّرُكِ بِكَلِمَةٍ مِّنْهُ ۖ اسْمُهُ

ఈ ఉల్లేఖనాలన్నింటినీ కూర్చగా విదితమయ్యేదేమిటంటే యిక్కడ ప్రస్తావించబడిన మహిళామణులందరికీ అల్లాహ్ స్త్రీ జాతిపై ప్రాధాన్యతను యిచ్చాడు. లేక వీరు తమ తమ కాలాలకు చెందిన మహిళల్లో గొప్పవారుగా ఉన్నారు. వాస్తవం దైవానికే ఎరుక.

43. బిద్అతీలు మహాప్రవక్త (సఅసం) పట్ల ప్రేమాతిశయంతో చెప్పే మాయమాటలకు ఈ వాక్యం చెంపపెట్టు వంటిది. మహాప్రవక్త (స)కు అగోచర జ్ఞానం ఉందనీ, ఆయన (స) అన్నిచోట్లా అన్ని సమయాల్లో ఉంటారని బిద్అతీలు అంటుంటారు. ఒకవేళ వారన్నట్లు మహాప్రవక్త (స) నిజంగా అగోచరజ్ఞాని అయివుంటే ఆయన్ని (స) ఉద్దేశించి దేవుడు ఇలా అని ఉండేవాడు కాదు. ("ఇవి అగోచర విషయాలలోనివి. వాటిని మేము నీకు తెలియజేస్తున్నాము") అలాగే 'నీవు ఆ సమయంలో అక్కడ లేవు' అని అనటాన్నిబట్టి ప్రవక్త (స)గారు అన్నిచోట్లా హాజరై ఉంటారన్నది కూడా నిజం కాదని తేలిపోయింది.

కలములు విసరవలసిన అవసరం ఎందుకు ఏర్పడిందంటే, అనేకమంది మర్యమ్‌కు సంరక్షకులుగా ఉంటామని ముందుకు వచ్చారు. ఈ విషయం తేల్చటానికి నిర్వాహకులు చీటీలు వేసి పేరు నిర్ధారించే పద్ధతిలో కలములు విసిరారన్నమాట. ఈ వివరాలన్నీ మహాప్రవక్త (స) పై అవతరించటం కూడా ఒకవిధంగా ఆయన (స) దైవదౌత్యాన్ని సత్యమని నిర్ధారించే ఒక ప్రమాణ నికషమే. ఎందుకంటే దైవవాణి (వహీ) ప్రవక్త మీదే అవతరిస్తుంది, ఇతరుల మీద అవతరించదు. ముహమ్మద్ (స) వారి ప్రవక్తా పదవిపై అనుమానానికి గురైె ఉన్న యూదులు, క్రైస్తవులకు ఇది దీటైన జవాబు.

44. **'దైవవాక్కు'** (కలిమతుల్లాహ్) అని హజ్రత్ ఈసా (అలైహిస్సలాం) నుద్దేశించి అల్లాహ్ అనటంలోని ప్రధాన ఉద్దేశం ఆయన పుట్టుక ప్రత్యేక తరహాలో జరిగింది. సాధారణ

శుభవార్తను వినిపిస్తున్నాడు. అతని పేరు మసీహ్ ఈసా బిన్ మర్యమ్.[45] అతడు ఇహపరాలలో గౌరవనీయుడవుతాడు. అతను (అల్లాహ్) సామీప్యం పొందిన వారిలో ఒకడు.

الْمَسِيحُ عِيسَى ابْنُ مَرْيَمَ وَجِيهًا فِي الدُّنْيَا وَالْآخِرَةِ وَمِنَ الْمُقَرَّبِينَ ﴿٤٥﴾

మానవ సూత్రానికి భిన్నంగా – తండ్రి లేకుండానే – దైవాజ్ఞతో ఆయన పుట్టించబడ్డారు. 'అయిపో' అన్న దేవుని వాక్కుపై ఆయన సృష్టి జరిగింది. అందుచేత హజ్రత్ ఈసా 'కలిమతుల్లాహ్' (దైవాజ్ఞ లేక దైవవాక్కు) గా పిలువబడ్డారు.

45. **'ఈసా బిన్ మర్యమ్'** అంటే మర్యమ్ కుమారుడైన ఈసా అని అర్థం; **మసీహ్ :** ఇది 'మస్హున్' నుంచి వచ్చిన పదం. అరబీలో 'మసహల్ అర్జ' అంటారు. అంటే అతను భువిలో సంచరించాడని దానికి అర్థం. దాని ప్రకారం 'మసీహ్' అనే పదానికి అత్యధికంగా సంచరించేవాడని అర్థం వస్తుంది. 'మసీహ్' అనే పదానికి చేత్తో స్పర్శించేవాడని కూడా ఒక అర్థం వస్తుంది. ఈసా ప్రవక్త దైవాదేశంతో రోగగ్రస్తులను చేత్తో స్పర్శించి నయం చేసేవారవటంచేత ఆయనకు ఆ పేరు వచ్చింది. మసీహ్ అనే పదం 'ఫయీల్' అనే పదానికి సంతులన పదం. అరబీలో 'ఫయీల్'కు సంతులనంగా వచ్చే పదాలకు కర్త మరియు కర్మణి–రెండు రకాల అర్థాలూ వస్తాయి. దాని ప్రకారం 'మసీహ్'కు పైన చెప్పబడిన రెండు అర్థాలు కర్తాభావాన్ని సూచిస్తున్నాయి.

ఇది ఇలా ఉండగా ప్రళయానికి ముందు పుడతాడని చెప్పుకునే ఉపద్రవాగ్రేసరుణ్ణి (దజ్జాల్‌ను) కూడా 'మసీహ్' అనే పిలుస్తారు. మరి ఈ 'మసీహ్' కర్తాపదమా లేక కర్మణి పదమా? అన్న సందేహం ఈ సందర్భంగా కలుగుతుంది. దానికి సమాధానం ఏమిటంటే అది కర్తాపదమూ కావచ్చు, కర్మణి పదమూ కావచ్చు. ఎందుకంటే 'మస్హున్'కు చెరిపివేయటం అనే ఇంకో అర్థం కూడా ఉంది. దజ్జాల్‌కు ఒక కన్ను మాత్రమే ఉంటుంది. మరోకన్ను చెరిపేసినట్టుగా ఉంటుంది. అందుకని అతణ్ణి 'మసీహ్' (చెరిపివేయబడినవాడు) అని పిలుస్తారు. ఈ విధంగా చూస్తే 'మసీహ్' అన్న పదం కర్మణి పదం అవుతుంది. అయితే దజ్జాల్ కూడా ప్రపంచంలో విపరీతంగా సంచారం చేస్తాడనీ, మక్కా మదీనాలు తప్ప ప్రతి చోటుకీ చేరుకుంటాడని హదీసుల్లో చెప్పబడింది (బుఖారీ, ముస్లిం). అందుకని అతన్ని 'మసీహ్' అని పిలుస్తారని మరికొంతమంది చెబుతారు. సాధారణంగా ఖుర్ఆన్ వ్యాఖ్యాతలు తమ గ్రంథాల్లో ఇదే మాట రాశారు. దీని ప్రకారం 'మసీహ్' అన్నది కర్తాపదం అవుతుంది.

ఇంకొంతమంది శాస్త్రవేత్తలు ఏమంటారంటే యూదుల, క్రైస్తవుల పరిభాషలో దేవుని చేత నియమించబడిన గొప్ప ప్రవక్తను 'మసీహ్' అని పిలుస్తారు. అంటే వారి

**46** "అతడు ఉయ్యాలలో ఉన్నప్పుడూ, పెద్దవాడైనప్పుడూను[46] ప్రజలతో మాట్లాడతాడు. ఇంకా అతడు సద్వర్తనులలోని వాడై ఉంటాడు" అని అన్నప్పుడు;

وَيُكَلِّمُ النَّاسَ فِي الْمَهْدِ وَكَهْلًا وَمِنَ الصّٰلِحِيْنَ ﴿٤٦﴾

పరిభాషలో మసీహ్ అనేది ఒక దృఢచిత్తుడైన ప్రవక్తకు పర్యాయపదం అన్నమాట! ఒక గొప్ప విప్లవానికి కారకుడయ్యే ప్రవక్త ప్రభవించనున్నాడని యూదులకు శుభవార్త ఇవ్వబడింది. దాన్ని వారు తప్పుగా అర్థం చేసుకొని ఆ మసీహ్ (విప్లవానికి కారకుడయ్యే ప్రవక్త ) కోసం ఇప్పటికీ నిరీక్షిస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ప్రళయానికి ముందు రాబోయే ఉపద్రవాగ్రేసరుడు (దజ్జాల్), యూదులు ఎదురుచూస్తున్న 'మసీహ్' తనేనని ప్రకటించుకుంటాడు. అందుకే అతన్ని మసీహ్ దజ్జాల్ అని పిలువటం జరుగుతుందని వ్యాఖ్యాతలు వివరిస్తారు. నిజానికి అతను చెప్పే ప్రతిమాట, చేసే ప్రతి పని దగా, మోసాలతో కూడుకొని ఉంటుంది. ప్రపంచ చరిత్రలో ఎవరూ కనివిని ఎరుగనటువంటి, మహా దగాకోరుతనానికి అతను పాల్పడతాడు. అందుకే అతన్ని 'దజ్జాల్' అన్నారు మరి! దజ్జాల్ అంటే ఉపద్రవాగ్రేసరుడు, మహా మోసగాడు అని అర్థం.

ఇకపోతే 'ఈసా' అనే పదం: కొంతమంది దీన్ని అరబ్బేతర పదంగా ఖరారు చేయగా, మరికొందరు ఇది అరబీ పదమేననీ, దీనికి నాయకత్వం వహించేవాడు అని అర్థమని చెప్పారు (ఖుర్తుబీ, ఫత్‌హుల్ ఖదీర్).

46. హజ్రత్ ఈసా (ఏసుక్రీస్తు) ఉయ్యాలలో ఉండగానే సంభాషించిన విషయం మర్యమ్ సూరాలో ఉంది. ఇదిగాక సహీహ్ హదీసులో ఇద్దరు బాలుర ప్రస్తావన వచ్చింది. వారిలో ఒకరు జురైజ్, మరొకరు ఇస్రాయీల్ వంశస్థురాలైన ఒక స్త్రీకి చెందిన పిల్లవాడు (సహీహ్ బుఖారీ– కితాబుల్ అంబియా, అధ్యాయం : వజ్‌కుర్ ఫిల్ కితాబి మర్యమ్). ఈ ఉల్లేఖనంలో ప్రస్తావనకు వచ్చిన ముగ్గురు బాలురు ఇస్రాయీల్ సంతతికి చెందినవాళ్ళు. ఇదిగాకుండా సహీహ్ ముస్లింలో 'కందకాలవాళ్ళ' గాథలో కూడా పాలు త్రాగే పసివాడు మాట్లాడినట్లు ఉంది. యూసుఫ్ ప్రవక్త గురించి సాక్ష్యాధారాలతో తీర్పు చేసినది పసిపిల్లవాడు అని ప్రచారంలో ఉన్నమాట వాస్తవం కాదు. అసలు ఆ వ్యక్తి గడ్డం గలవాడు (జూ లిహ్‌యహ్). దీనిద్వారా అతను పెద్ద మనిషి అని తెలుస్తున్నది (అజ్జయిఫా గ్రంథం, 881వ పేజీ).

ఈ వాక్యంలో **'కహ్‌లున్'** అనే పదం వచ్చింది. కహ్‌లున్ అంటే నడి వయస్సు అని అర్థం. పెద్దవాడైన తర్వాత నడివయస్సులో సంభాషిస్తాడన్న మాటకు అర్థం ఏమిటి?

قَالَتْ رَبِّ أَنَّىٰ يَكُونُ لِي وَلَدٌ وَلَمْ يَمْسَسْنِي بَشَرٌ ۖ قَالَ
كَذَٰلِكِ اللَّهُ يَخْلُقُ مَا يَشَاءُ ۚ إِذَا قَضَىٰ أَمْرًا فَإِنَّمَا يَقُولُ
لَهُ كُن فَيَكُونُ ﴿٤٧﴾

**47** ఆమె, "నా ప్రభూ! నాకు పిల్లవాడు ఎలా పుడ్తాడు? నన్ను ఏ మనిషీ తాకలేదే!" అని అన్నది. "అలాగే జరుగుతుంది. అల్లాహ్ తాను కోరినది పుట్టిస్తాడు. ఆయన ఏదైనా పనిని చేయ సంకల్పించుకుని 'అయిపో' అని అంటే చాలు, అది 'అయిపోతుంది'[47] అని (దైవదూత ద్వారా) సమాధానం లభించింది.

وَيُعَلِّمُهُ الْكِتَابَ وَالْحِكْمَةَ وَالتَّوْرَاةَ وَالْإِنجِيلَ ﴿٤٨﴾

**48** అల్లాహ్ అతనికి అక్షరజ్ఞానాన్ని,[48] వివేకాన్ని, తౌరాతు, ఇన్జీలు గ్రంథాల జ్ఞానాన్నీ నేర్పుతాడు (అని కూడా దైవ దూతలు తెలిపారు).

అంటే ఆయన పెద్దవాడై, దైవసందేశాన్ని అందుకుని సంస్కరణా కార్యక్రమానికి ఉపక్రమించినపుడు జనులనుద్దేశ్యించి సంభాషిస్తాడని దీని భావం అని కొంతమంది విద్వాంసులు అభిప్రాయపడ్డారు. హజ్రత్ ఈసా (అలైహిస్సలాం) ప్రళయం సమీపించినపుడు దివి నుంచి భువికి దిగివచ్చి చేసే ఇస్లాం ప్రచారమే 'ఈ సంభాషణ' అని ఇంకొంతమంది వ్యాఖ్యాతలు విశదీకరించారు. ప్రళయ సమీప కాలంలో ఈసా ప్రవక్త ఆకాశం నుంచి దిగివస్తారని మన అహ్లెసున్నత్ వారి విశ్వాసం. ప్రామాణికమైన ముతవాతిర్ హదీసుల ద్వారా ఈ విషయం నిరూపితమై ఉంది (తఫ్సీర్ ఇబ్నె కసీర్, ఖుర్తుబీ).

47. పిల్లవాడు పుడతాడన్న వార్త నిన్ను ఆశ్చర్యంలో ముంచెత్తి ఉండవచ్చు. కాని దేవుని శక్తి సామర్థ్యాల ముందు ఇదేమీ కష్టకార్యం కాదు. భౌతిక ప్రాకృతిక విధానానికి విరుద్ధంగా కూడా ఆయన ఏదైనా చేయగలుగుతాడు. 'అయిపో' అన్న ఒక్కమాటతో తాను తలచిందల్లా చేస్తాడు.

48. ఇక్కడ అరబీలో 'కితాబ్' అని వచ్చింది. కితాబ్ అనే పదం యిక్కడ 'వ్రాత' అన్న అర్థంలో తీసుకోబడింది. లేదా తౌరాత్, ఇన్జీలు గ్రంథాలతో పాటు మరేదైనా గ్రంథ జ్ఞానం దేవుడు ఆయనకు వొసగాడని దాని భావం కావచ్చు (ఖుర్తుబీ). లేక తౌరాత్, ఇంజీల్ పదాలు మూలంలో వచ్చిన అల్ కితాబ్, అల్ హిక్మత్ అనే పదాలకు తాత్పర్యం కావచ్చు.

وَرَسُولًا إِلَىٰ بَنِي إِسْرَاءِيلَ ۬ أَنِّي قَدْ جِئْتُكُم بِآيَةٍ مِّن رَّبِّكُمْ ۙ
أَنِّي أَخْلُقُ لَكُم مِّنَ الطِّينِ كَهَيْئَةِ الطَّيْرِ فَأَنفُخُ فِيهِ
فَيَكُونُ طَيْرًا بِإِذْنِ اللَّهِ ۚ وَأُبْرِئُ الْأَكْمَهَ وَالْأَبْرَصَ
وَأُحْيِي الْمَوْتَىٰ بِإِذْنِ اللَّهِ ۚ وَأُنَبِّئُكُم بِمَا تَأْكُلُونَ
وَمَا تَدَّخِرُونَ فِي بُيُوتِكُمْ ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيَةً لَّكُمْ
إِن كُنتُم مُّؤْمِنِينَ ﴿٤٩﴾

**49** ఇంకా అతను ఇస్రాయీలు వంశీయుల వైపుకు ప్రవక్తగా పంపబడతాడు. (వారినుద్దేశ్యించి ఆయన ఇలా అంటాడు) “నేను మీ వద్దకు మీ ప్రభువు దగ్గరినుంచి సూచనను తీసుకువచ్చాను. నేను మీ కోసం పక్షి ఆకారం ఉన్న ఒక మట్టి బొమ్మను[49] తయారుచేసి అందులో ఊదుతాను. అది దైవాజ్ఞతో పక్షి అవుతుంది. ఇంకా నేను దైవాజ్ఞతో పుట్టుగ్రుడ్డిని, కుష్ఠ రోగిని బాగుచేస్తాను. మృతులను బ్రతికిస్తాను.[50] మీరు తినేవాటినీ, మీరు మీ ఇండ్లలో నిలువచేసి ఉంచిన వాటిని గురించి (కూడా) చెబుతాను. మీరే గనక విశ్వసించేవారైతే ఇందులో మీ కొరకు గొప్ప సూచన ఉంది.”

49. **‘అఖ్‌లుఖు లకుమ్’** (నేను మీ కొరకు సృష్టిస్తాను) – ఇందులో అఖ్‌లుఖు అన్న పదం సృష్టిస్తాను అన్న భావంలో చెప్పబడలేదు. ఎందుకంటే సృష్టించేవాడు కేవలం అల్లాహ్ మాత్రమే. అందులో సందేహానికి ఆస్కారమే లేదు. ఇక్కడ ఈ పదం ‘ఉసవ్విరు’, అంటే బాహ్యరూపాన్ని మలుస్తాను. ‘ఉఖద్దిరు’ (తయారుచేస్తాను) అన్న భావంలో మాత్రమే ఉపయోగించబడింది (ఖుర్తుబీ).

50. ‘దైవాజ్ఞతో’ (బి ఇజ్‌నిల్లాహి) అన్న పదం రెండేసిసార్లు చెప్పబడటం గమనార్హం. దీన్నిబట్టి బోధపడేదేమంటే దైవత్వపు గుణాలలో, అధికారాలలో తనను భాగస్వామిగా ఎవరూ ఊహించుకోరాదనీ, తాను కేవలం ఒక దాసుడు మరియు ప్రవక్త మాత్రమేనని ఈసా (అలైహిస్సలాం) చెప్పదలిచారు. తన ద్వారా జరుగుతున్నదంతా ఒక మహిమాన్వితం (మోజిజా) మాత్రమే. అదీ దైవాజ్ఞతోనే జరుగుతోంది. అందులో నా గొప్పతనం ఏమీలేదు అని కూడా ప్రవక్త ఈసా స్పష్టపరచదలిచారు. ఇబ్నె కసీర్ ఇలా అంటున్నారు : అల్లాహ్ ప్రతి ప్రవక్తకూ అతని కాలపు స్థితిగతులనుబట్టి కొన్ని మహిమలు ప్రసాదించాడు. ఆ ప్రవక్తను ప్రజలు సత్యవంతుడుగా, ఔన్నత్యం గలవాడుగా నమ్మాలన్నదే దాని అసలు ఉద్దేశ్యం. దైవప్రవక్త హజ్రత్ మూసా (అలైహిస్సలాం) కాలంలో ప్రజల్లో చేతబడి ప్రభావం విపరీతంగా ఉండేది. మంత్రవిద్యలు,

وَمُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيَّ مِنَ التَّوْرٰىةِ وَلِاُحِلَّ لَكُمْ بَعْضَ الَّذِيْ حُرِّمَ عَلَيْكُمْ وَجِئْتُكُمْ بِاٰيَةٍ مِّنْ رَّبِّكُمْ فَاتَّقُوا اللّٰهَ وَاَطِيْعُوْنِ ﴿٥٠﴾

**50** "ఇంకా నేను నాకు పూర్వం అవతరించిన తౌరాతు (గ్రంథము)ను ధృవపరుస్తున్నాను. మీ కొరకు నిషేధించబడిన[51] కొన్ని వస్తువులను ధర్మసమ్మతం గావించటానికి కూడా నేను వచ్చాను. ఇంకా నేను మీ వద్దకు మీ ప్రభువు సూచనను తీసుకు వచ్చాను. కనుక మీరు అల్లాహ్‌కు భయపడండి. నాకు విధేయత చూపండి."

కనికట్లు పెచ్చరిల్లాయి. కాని అల్లాహ్ ఆయనకు అత్యంత శక్తిమంత మైన మహిమను ప్రసాదించేసరికి దానిముందు మాంత్రికుల మంత్రతంత్రాలన్నీ పటాపంచలైనాయి. దాంతో హజ్రత్ మూసా (అలైహిస్సలాం) సత్యవంతుడైన ప్రవక్త అని తేటతెల్లం అయిపోయింది. మంత్రగాళ్లు సయితం ఈ విషయాన్ని ఒప్పుకుని మూసాను విశ్వసించారు.

అదేవిధంగా హజ్రత్ ఈసా (అలైహిస్సలాం) కాలంలో వైద్యం, వ్యాధి నివారణ ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అందుకే మృతుణ్ణి బ్రతికించే, పుట్టుగ్రుడ్డికి చూపును ప్రసాదించే, కుష్ఠురోగిని నయం చేసే మహిమలు దైవప్రవక్త ఈసా (అలైహిస్సలాం)కు వొసగబడ్డాయి. ఆ కాలపు వైద్యనిపుణుడెవరూ ఈ అద్భుతాలు చేయలేక పోయేవాడు.

అలాగే అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) కాలంలో సాహితీ విలువలకు, తేనెలొలికే తేటమైన కవిత్వానికి అమితమైన ప్రాముఖ్యం ఉండేది. అందుచేత ఆయన (సఅసం)కు దివ్య ఖుర్‌ఆన్ వంటి మనోహర శైలితో కూడుకున్న, అత్యుత్తమ సాహితీ ప్రమాణాలను కలిగివున్న ఉద్గ్రంథం ప్రసాదించబడింది. అటువంటి గ్రంథాన్ని ప్రపంచంలోని గొప్ప సాహితీవేత్తలు, మహాకవులెవరూ ఇప్పటివరకూ రచించలేకపోయారు. మరెప్పటికీ ఇలాంటి కృతిని సమర్పించలేరన్నది సత్యం (ఇబ్నె కసీర్).

51. ఆ వస్తువులు ఎందుకు నిషేధించబడ్డాయన్నది ప్రశ్న. బహుశా దేవుడు వారిని శిక్షించే ఉద్దేశ్యంతో కొన్ని వస్తువులను వారికై హరామ్ (నిషిద్ధం)గా ఖరారుచేసి ఉండవచ్చు. లేదా ధర్మశాస్త్రాన్ని దైనందిన జీవితానికి అన్వయింపజేయటంలో వారి విద్వాంసుల వల్ల జరిగిన పొరబాటు మూలంగా ఈ పరిస్థితి ఏర్పడి ఉండవచ్చు. అలాంటి పొరబాటును బహుశా హజ్రత్ ఈసా సరిదిద్ది వాటిని తిరిగి ధర్మసమ్మతంగా ఖరారు చేసి ఉండవచ్చు (ఇబ్నె కసీర్).

51 "నిశ్చయంగా అల్లాహ్ నాకూ ప్రభువే, మీకూ ప్రభువే. కనుక మీరంతా ఆయన్నే ఆరాధించండి. ఇదే రుజుమార్గం."[52]

إِنَّ اللَّهَ رَبِّي وَرَبُّكُمْ فَاعْبُدُوهُ هَٰذَا صِرَاطٌ مُّسْتَقِيمٌ ﴿٥١﴾

52 అయితే వారిలోని తిరస్కార వైఖరిని పసిగట్టిన[53] తరువాత ఈసా, "అల్లాహ్ మార్గంలో నాకు తోడ్పడేవారెవరు?"[54] అని ప్రశ్నించగా, హవారీలు,[55] "అల్లాహ్ మార్గంలో మేము (మీకు) తోడ్పడతాము.

فَلَمَّا أَحَسَّ عِيسَىٰ مِنْهُمُ الْكُفْرَ قَالَ مَنْ أَنصَارِي إِلَى اللَّهِ ۖ قَالَ الْحَوَارِيُّونَ نَحْنُ أَنصَارُ اللَّهِ آمَنَّا بِاللَّهِ وَاشْهَدْ بِأَنَّا مُسْلِمُونَ ﴿٥٢﴾

52. అంటే దైవసన్నిధిలో ఆరాధన చేయటంలో, ఆయన ఎదుట నిస్సహాయస్థితిని వ్యక్త పరుస్తూ నిలబడటంలో నేనూ, మీరు – సమానులమే. కనుక రుజుమార్గం ఒక్కటే. అదేమిటంటే అందరూ కలసి ఒకే దైవాన్ని ఆరాధించటం! ఆయన దైవత్వంలో వేరొకరిని సహవర్తులుగా నిలబెట్టకుండా ఉండటం!!

53. అంటే ఇస్రాయీలీయులు పన్నే కుట్రలు, కపట చేష్టలు దాదాపు కుఫ్ర్ (అవిశ్వాసం)తో కూడుకున్నవిగా, దైవప్రవక్త ఈసా సందేశాన్ని తృణీకరించేవిగా ఉండేవి. ఇక వీళ్లు ఎంతమాత్రం తన సహాయకులు కాజాలరని ఈసాకు అర్థమైపోయింది.

54. తరతరాలుగా, యుగయుగాలుగా చరిత్ర చాటిచెప్పేదేమంటే ఎంతోమంది దైవప్రవక్తలు తమ జాతి వారి ఆగడాలను భరించలేక తొలుత జాతికి చెందిన వివేకవంతులను సంప్రతించి వారి సహాయ సహకారాలను కోరారు. అంతిమ దైవప్రవక్త (సఅసం) కూడా ప్రారంభంలో ఇదే పని చేశారు. మక్కా ఖురైషులు ఆయన (స) సందేశ కార్య క్రమంలో ప్రధాన అడ్డంకిగా నిలిచారు. అందుచేత ఆయన (స) హజ్ సందర్భంగా దూర ప్రదేశాల నుంచి వివిధ తెగల వారిని కలుసుకుని దైవధర్మ ప్రచారంలో తనకు సహాయకులుగా నిలువమని కోరేవారు. దీనికి అన్సారులు అనుకూలంగా స్పందించారు. హిజ్రత్‌కు ముందు, హిజ్రత్ తరువాత కూడా అన్సార్ వర్గీయులు మహాప్రవక్త (స)కు అండగా నిలిచారు.

హజ్రత్ ఈసా (అలైహిస్సలాం) కూడా ఇదేవిధంగా ప్రజల సహకారాన్ని కోరారు. ఈ రకమయిన అభ్యర్థన 'షిర్క్'గా పరిగణించబడదు. అసలు దైవప్రవక్తలు వచ్చేదే 'షిర్క్'ను రూపుమాపడానికి కదా! మరి అటువంటప్పుడు వారు స్వయంగా షిర్క్‌కి ఎలా పాల్పడతారు? కాని సమాధుల వద్దకు వెళ్ళి మొక్కుబడులు తీర్చుకునే వారు తాము ఒడిగట్టే చేష్టను సమర్థించుకోవటానికి హజ్రత్ ఈసా (అలైహి)గారి ఈ పలుకులను (దైవమార్గంలో నాకు తోడ్పడేవారెవరు? అన్న పలుకులను) ఉదాహరించటం వారి

మేము అల్లాహ్‌ను విశ్వసించాము. మేము విధేయులమయ్యాము. ఈ విషయానికి మీరు సాక్షులుగా ఉండండి” అని జవాబి చ్చారు.

رَبَّنَآ اٰمَنَّا بِمَآ اَنْزَلْتَ وَاتَّبَعْنَا الرَّسُوْلَ فَاكْتُبْنَا مَعَ الشّٰهِدِيْنَ ۝٥٣

**53** (వారు ఇంకా ఇలా అన్నారు) “ప్రభూ! నీవు అవతరింపజేసిన దాన్ని మేము విశ్వసించాము. మేము నీ ప్రవక్తను అనుసరించాము. కనుక సాక్షుల జాబితాలో మా పేర్లు కూడా వ్రాసుకో.”

وَمَكَرُوْا وَمَكَرَ اللّٰهُ ۭ وَاللّٰهُ خَيْرُ الْمٰكِرِيْنَ ۝٥٤

**54** అవిశ్వాసులు రహస్యంగా ఎత్తులు వేయసాగారు. అల్లాహ్ కూడా వారి ఎత్తులకు పై ఎత్తులు వేశాడు. ఎత్తులు వేసే వారిలో అల్లాహ్ సాటిలేని మేటి.[56]

---

అవివేకానికి, హ్రస్వదృష్టికి తార్కాణం. అల్లాహ్ వారికి సన్మార్గాన్నీ, సద్బుద్ధినీ వొసగుగాక!

55. **‘హవారియ్యూన్’** అనేది హవారీ అనే పదానికి బహువచనం. ‘హవారీలు’ అంటే సహాయకులు, తోడ్పాటునిచ్చేవారు అని అర్థం. మహనీయ ముహమ్మద్ (సఅసం)వారు ఇలా ప్రవచించారు : “ప్రతి ప్రవక్తకూ ఎవరో ఒకరు ప్రత్యేక సహాయకులుగా ఉంటారు. నా సహాయకుడు జుబైర్ (రజి)” (సహీహ్ బుఖారీ: కితాబుల్ జిహాద్).

56. హజ్రత్ ఈసా (అలైహిస్సలాం) కాలంలో సిరియా ప్రాంతం రోమనుల ఏలుబడిలో ఉండేది. వారి తరఫున ఆ ప్రాంతానికి అధికారిగా నియమితుడై ఉన్న వ్యక్తి అవిశ్వాసి. ఈసా (ఏసుక్రీస్తు)కు వ్యతిరేకంగా యూదులు ఆ అధికారి చెవుల్లో ఏవేవో నూరిపోసారు. అతడు తండ్రి లేనివాడనీ, కల్లోల కారకుడనీ చాడీలు చెప్పారు. వారి ఫిర్యాదులపై రాజ్యపాలకుడు హజ్రత్ ఈసా (అలైహిస్సలాం)కు శిలువ వేయమని ఆదేశించాడు. కాని అల్లాహ్ హజ్రత్ ఈసా (ఏసుక్రీస్తు)ను సురక్షితంగా ఆకాశంపైకి ఎత్తుకున్నాడు. ఆయన బదులు ఆయన్ని పోలివున్న మరో వ్యక్తికి – ఆయనేనని భ్రమపడి – శిలువ వేశారు. తాము ఈసాకు మరణదండన విధించామని వారంతా సంబరపడుతున్నారు. అరబీలో ‘మక్ర్’ అనే పదం వచ్చింది. మక్ర్ అంటే రహస్యంగా పన్నే కుటిలపన్నాగం, రహస్య ఎత్తుగడ అని అర్థం. ఈ రెండవ భావంలోనే యిక్కడ

**55** అప్పుడు అల్లాహ్ ఇలా అన్నాడు : ఓ ఈసా! నేను నిన్ను పూర్తిగా తీసుకుంటాను.[57] నిన్ను నా వైపుకు లేపుకుంటాను. అవిశ్వాసుల బారినుంచి నిన్ను పరిశుద్ధునిగా చేస్తాను.[58] నిన్ను అనుసరించిన

إِذْ قَالَ اللّٰهُ يٰعِيسٰى إِنِّي مُتَوَفِّيكَ وَرَافِعُكَ إِلَيَّ
وَمُطَهِّرُكَ مِنَ الَّذِينَ كَفَرُوا وَجَاعِلُ الَّذِينَ اتَّبَعُوكَ

అల్లాహ్‌ను ఎత్తుగడల్లో సాటిలేని మేటి (ఖైరుల్ మాకిరీన్) అని చెప్పటం జరిగింది. ఈ ఎత్తుగడ చెడు ఉద్దేశ్యంతో వేస్తే అది కుట్ర, ద్రోహం అనబడుతుంది. అదే సదుద్దేశంతోనో, ఆత్మరక్షణ కోసమో వేస్తే అప్పుడది మంచి వ్యూహం, మేలైన ఎత్తుగడగా పరిగణించబడుతుంది.

57. ఆయతులో **'ముతవఫ్ఫీ'** అని అనబడింది. దీని మూలపదం 'తవఫ్ఫియున్.' అసలు వీటన్నింటి ధాతువు 'వఫియ్యున్.' దీనికి సంపూర్తిగా తీసుకోవటం అనే అర్థం వస్తుంది. మనిషి మరణించినపుడు 'వఫాత్' అనే పదం వాడబడుతుంది. కారణం అతని భౌతిక శక్తి యుక్తులన్నీ ఆ క్షణంలో జప్తు చేసుకోబడతాయి. ఈ విధంగా చూస్తే మరణం అనేది వఫాత్ యొక్క వివిధ స్థితుల్లో ఒక స్థితి మాత్రమే. వఫాత్ అంటే మరణమే అని అనుకోనవసరం లేదు. మనిషి నిద్రలోకి జారుకున్నప్పుడు కూడా అతనికి తనపై ఏమాత్రం అదుపు, అజమాయిషీ ఉండదు. మనిషి శక్తులు– తాత్కాలికంగా – అతన్నుంచి తీసుకోబడతాయి. అందుకే దివ్య ఖుర్ఆన్ నిద్రను కూడా వఫాత్‌గా అభివర్ణించింది. దీనిద్వారా బోధపడేదేమిటంటే **వఫియ్యున్, తవఫ్ఫియున్, వఫాత్** అనే పదాలకు అసలు అర్థం సంపూర్తిగా తీసుకోవటమనేగాని వాటి అర్థం మరణం కాదు. 'ఇన్నీ ముతవఫ్ఫీక' అనే పదం యిక్కడ ఈ అసలు అర్థంలోనే ప్రయోగించబడింది. అంటే – 'ఓ ఈసా! నేను నిన్ను యూదుల కుట్రనుంచి కాపాడి, నిన్ను పూర్తిగా నా వైపుకు – ఆకాశాలపైకి – ఎత్తుకుంటాను' అని దేవుడు చెప్పదలిచాడు. జరిగింది కూడా అదేను. మరణం అనే పదం వఫాత్‌కు ప్రత్యామ్నాయంగా విరివిగా వాడబడుతుండటం చేత కొందరు ఇక్కడ 'ముతవఫ్ఫీక'కు 'నేను నిన్ను మరణింపజేస్తాను' అనే తర్జుమా చేశారు. అయితే అక్కడే వారు మరో సంగతి కూడా స్పష్టం చేశారన్నది గమనార్హం. అదేమిటంటే, ఈ ఆయతులో పదాల వాడకం – ముందుది వెనక్కి, వెనుకది ముందుకి – జరిగింది. అంటే భావం రీత్యా 'రాఫివుక' (నేను నిన్ను నా వైపు ఎత్తుకుంటాను) అన్న పదం ముందు ఉంది. 'ముతవఫ్ఫీక' (నిన్ను మరణింపజేస్తాను) అన్న పదం తర్వాత ఉంది. ఈ విధంగా చేయటం వల్ల భావం ఏమవుతుందంటే – ఓ ఈసా! నేను నిన్ను ఆకాశంపైకి ఎత్తుకుంటాను.

فَوْقَ الَّذِيْنَ كَفَرُوْۤا اِلٰى يَوْمِ الْقِيٰمَةِ ۚ ثُمَّ اِلَيَّ مَرْجِعُكُمْ فَاَحْكُمُ بَيْنَكُمْ فِيْمَا كُنْتُمْ فِيْهِ تَخْتَلِفُوْنَ ﴿٥٥﴾

వారిని ప్రళయదినం వరకూ[59] అవిశ్వాసులపై పైచేయిగా ఉంచుతాను. ఆ తర్వాత మీరంతా మరలి రావలసింది నా వద్దకే. అప్పుడు నేనే మీ మధ్య ఉన్న పరస్పర విభేదాలపై తీర్పు చేస్తాను.

فَاَمَّا الَّذِيْنَ كَفَرُوْا فَاُعَذِّبُهُمْ عَذَابًا شَدِيْدًا فِى الدُّنْيَا وَالْاٰخِرَةِ ۫ وَمَا لَهُمْ مِّنْ نّٰصِرِيْنَ ﴿٥٦﴾

**56** మరి అవిశ్వాసులకైతే నేను ఇహ లోకంలోనూ, పరలోకంలోనూ కఠిన శిక్ష విధిస్తాను. వారిని ఆదుకునే వారెవరూ ఉండరు.

وَاَمَّا الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ فَيُوَفِّيْهِمْ اُجُوْرَهُمْ ۗ وَاللّٰهُ لَا يُحِبُّ الظّٰلِمِيْنَ ﴿٥٧﴾

**57** అయితే విశ్వసించి, సత్కార్యాలు చేసిన వారికి వారి పూర్తి పుణ్యఫలాన్ని అల్లాహ్ ఇస్తాడు. అల్లాహ్ దుర్మార్గులను ఎంత మాత్రం ఇష్టపడడు.

ذٰلِكَ نَتْلُوْهُ عَلَيْكَ مِنَ الْاٰيٰتِ وَالذِّكْرِ الْحَكِيْمِ ﴿٥٨﴾

**58** (ఓ ముహమ్మద్!) మేము నీకు (దివ్య ఖుర్ఆన్) ఆయతులను, వివేకంతో కూడిన హితబోధను చదివి వినిపిస్తున్నాము.

ఆ తర్వాత మళ్లీ ప్రపంచంలోకి దింపినప్పుడు నీకు మరణం ఇస్తాను. ఇప్పుడు యూదుల చేతుల్లో నీకు మరణం రాదు. నీవు సహజమైన మరణమే మరణిస్తావు (ఫత్‌హుల్ ఖదీర్, ఇబ్నె కసీర్).

58. అంటే యూదులు నీకు వ్యతిరేకంగా చేసే దుష్ప్రచారం నుంచి, నీపై వేసే నీలాపనిందల కాలుష్య వాతావరణం నుంచి నిన్ను కాపాడుతాను అని దీని భావం. అల్లాహ్ తన అంతిమ ప్రవక్త (సఅసం) ద్వారా ఈ వాగ్దానాన్ని నెరవేర్చాడు. ఈసా ప్రవక్త నిర్దోషత్వాన్ని, నిర్మలత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పాడు.

59. ఈ 'పైచేయి' ఎవరికి వర్తిస్తుందీ? క్రైస్తవులకా, ముస్లింలకా? అన్న సందేహం యిక్కడ కలగవచ్చు. క్రైస్తవుల విశ్వాసాలు పెడత్రోవపట్టిన కారణంగా పరలోక సాఫల్యం వారికి లభించకపోయినప్పటికీ ప్రపంచంలో మాత్రం వారు యూదులపై ఎల్లప్పుడూ ఆధిక్యతను ప్రదర్శిస్తూ ఉండవచ్చు. ఇది ఒకటి. ఇక రెండవ భావంలో ఈ పైచేయి ముహమ్మద్ (స) అనుయాయులది కావచ్చు. ఎందుకంటే వారు ఈసా ప్రవక్తతో సహా మిగతా ప్రవక్తలందరినీ విశ్వసిస్తారు. వారు చూపిన సరైన, ఏమాత్రం ప్రక్షిప్త

59 అల్లాహ్ దృష్టిలో ఈసా ఉపమానం ఆదం ఉపమానాన్ని పోలినదే. (ఆయన) అతన్ని మట్టితో చేసి 'అయిపో' అని ఆజ్ఞాపించగానే అతను (మనిషిగా) అయిపోయాడు.

إِنَّ مَثَلَ عِيسَىٰ عِندَ اللَّهِ كَمَثَلِ آدَمَ خَلَقَهُ مِن تُرَابٍ ثُمَّ قَالَ لَهُ كُن فَيَكُونُ ﴿٥٩﴾

60 నీ ప్రభువు తరఫునుంచి (వచ్చిన) సత్యం ఇదే. జాగ్రత్త! శంకించే వారిలో చేరిపోకు.

الْحَقُّ مِن رَّبِّكَ فَلَا تَكُن مِّنَ الْمُمْتَرِينَ ﴿٦٠﴾

61 కనుక నీ వద్దకు ఈ జ్ఞానం వచ్చిన తరువాత కూడా నీతో ఎవరయినా ఈ విషయంలో వాదనకు దిగితే వారితో స్పష్టంగా ఇలా చెప్పేయి : "రండి! మీరూ మేము కలసి మన కుమారులను, మన స్త్రీలను పిలుద్దాం. స్వయంగా మనం కూడా వద్దాం. ఆ తర్వాత – 'అబద్ధాలు చెప్పేవారిపై అల్లాహ్ శాపం పడుగాక' అని దీనాతిదీనంగా ప్రార్థిద్దాము."[60]

فَمَنْ حَاجَّكَ فِيهِ مِن بَعْدِ مَا جَاءَكَ مِنَ الْعِلْمِ فَقُلْ تَعَالَوْا نَدْعُ أَبْنَاءَنَا وَأَبْنَاءَكُمْ وَنِسَاءَنَا وَنِسَاءَكُمْ وَأَنفُسَنَا وَأَنفُسَكُمْ ثُمَّ نَبْتَهِلْ فَنَجْعَل لَّعْنَتَ اللَّهِ عَلَى الْكَاذِبِينَ ﴿٦١﴾

నిక్షిప్తాలకు లోనుగాని స్వచ్ఛమైన ధర్మాన్ని అనుసరిస్తారు. ఆ విధంగా ఈసా ప్రవక్తకు నిజమైన అనుయాయులు ముస్లింలే అవుతారు.

60. ఈ ఆయతు (61వ ఆయతు) **'ఆయతె ముబాహలా'**గా పిలువబడుతుంది. అంటే రెండు వర్గాల వారు కూడా తాము చెప్పేదే సత్యమని వాదిస్తున్నప్పుడు అసత్యం పలికేవారిపై దేవుని శాపం పడుగాక! అని ఒండొకరిని శపించటం అన్నమాట. సత్యాసత్యాల విషయమై భేదాభిప్రాయం ఏర్పడి, వ్యవహారం ఎటూ తేలని స్థితి ఏర్పడినప్పుడు ఈ 'ముబాహలా' జరుగుతుంది.

దీని పూర్వరంగం ఏమిటీ? అని ప్రశ్నించుకుంటే హిజ్రీ 9వ సంవత్సరంలో నజ్రాన్ ప్రాంతం నుంచి ఒక క్రైస్తవ బృందం మహాప్రవక్త (స) వద్దకు వచ్చింది. దైవప్రవక్త ఈసా (అలైహిస్సలాం) విషయంలో అతిశయంతో కూడిన తమ విశ్వాసాల గురించి ఆ బృందం వాదించసాగింది. ఎట్టకేలకు ఈ ఆయతు అవతరించింది. దీని ఆధారంగా మహాప్రవక్త (స) క్రైస్తవబృందాన్ని 'ముబాహలా' కొరకు ఆహ్వానించారు. ఇందుకోసం

**62** నిశ్చయంగా ఇదే సత్యబద్ధమైన వృత్తాంతం. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడు. నిస్సందేహంగా అల్లాహ్‌యే సర్వాధిక్యుడు, వివేకవంతుడు.

إِنَّ هَٰذَا لَهُوَ الْقَصَصُ الْحَقُّ ۚ وَمَا مِنْ إِلَٰهٍ إِلَّا اللَّهُ ۚ
وَإِنَّ اللَّهَ لَهُوَ الْعَزِيزُ الْحَكِيمُ ﴿٦٢﴾

**63** (ఈ సవాలు విసిరిన) తరువాత కూడా వారు (సత్యాన్ని) ఒప్పుకోక తిరిగిపోయినట్లయితే, అసలు సంక్షోభాన్ని రేకెత్తించే వారెవరో అల్లాహ్‌కు బాగా తెలుసు.

فَإِن تَوَلَّوْا فَإِنَّ اللَّهَ عَلِيمٌ بِالْمُفْسِدِينَ ﴿٦٣﴾

**64** (ఓ ప్రవక్తా!) వారికి స్పష్టంగా చెప్పు: "ఓ గ్రంథవహులారా! మాలోనూ, మీ లోనూ సమానంగా ఉన్న ఒక విషయం వైపుకు రండి. అదేమంటే మనం అల్లాహ్‌ను తప్ప వేరెవరినీ ఆరాధించ కూడదు, ఆయనకు భాగస్వాములుగా ఎవరినీ కల్పించరాదు.[61] అల్లాహ్‌ను

قُلْ يَا أَهْلَ الْكِتَابِ تَعَالَوْا إِلَىٰ كَلِمَةٍ سَوَاءٍ بَيْنَنَا وَبَيْنَكُمْ
أَلَّا نَعْبُدَ إِلَّا اللَّهَ وَلَا نُشْرِكَ بِهِ شَيْئًا وَلَا يَتَّخِذَ بَعْضُنَا

ఆయన (స) హజ్రత్ అలీ (రజి), హజ్రత్ ఫాతిమా(రజి), హజ్రత్ హసన్ మరియు హుసైన్‌లను కూడా పిలుచుకున్నారు. మీరు కూడా మీ ఆలుబిడ్డలను పిలుచుకోండి. మనం ఉభయులం కలసి మనలోని అసత్యవాదులపై దేవుని శాపం పడమని శపిద్దాం అని సవాలు విసిరారు. ఈ సవాలుపై క్రైస్తవులు పరస్పరం సంప్రతించుకున్న మీదట 'ముబాహలా'ను ఎదుర్కొనలేకపోయారు. తమరు మానుండి ఏం కోరుకున్నా తీర్చడానికి సిద్ధమేగానీ, 'ముబాహలా' మాత్రం వద్దన్నారు. అప్పుడు మహాప్రవక్త(స) వారిపై 'జిజ్‌యా'ను విధించారు. ఆ సొమ్మును వసూలు చేసే నిమిత్తం ఆయన (స) 'అమీనె ఉమ్మత్' (ఉమ్మత్ యొక్క నిజాయితీపరుడు)గా తనచేత కితాబు అందుకున్న హజ్రత్ అబూ ఉబైద బిన్ జర్రాహ్ (రజి)ను వారి వెంట పంపించారు (తఫ్సీర్ ఇబ్నె కసీర్, ఫత్‌హుల్ ఖదీర్ ఆధారంగా). దీని తరువాతి ఆయతులో గ్రంథవహులైన యూదులు, క్రైస్తవులకు ఏకదైవారాధన వైపుకు పిలుపు ఇవ్వబడింది.

61. అంటే ఏ విగ్రహాన్ని గానీ, శిలువను గానీ, అగ్నిని గానీ, మరే యితర వస్తువును గానీ అల్లాహ్‌కు భాగస్వాములుగా నిలబెట్టకూడదు. ఒక్కడైన అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించాలి. ప్రవక్తలంతా యిచ్చిన సందేశం కూడా ఇదే.

بَعْضًا أَرْبَابًا مِّن دُونِ اللَّهِ فَإِن تَوَلَّوْا فَقُولُوا اشْهَدُوا بِأَنَّا مُسْلِمُونَ ﴿٦٤﴾

వదలి మనలో ఎవరూ ఇంకొకరిని ప్రభువులుగా చేసుకోరాదు."[62] ఈ ప్రతిపాదన పట్ల గనక వారు విముఖత చూపితే, "మేము మాత్రం ముస్లిములము అన్న విషయానికి మీరు సాక్షులుగా ఉండండి"[63] అని వారికి చెప్పేయండి.

62. గ్రంథవహుల మనోమస్తిష్కాలను కుదిపివేసే వాక్యం ఇది. మీరు హజ్రత్ ఈసాను, హజ్రత్ ఉజైర్‌ను ప్రభువు(రబ్)గా నమ్ముతున్నారు. కాని మీ నమ్మకం గుడ్డి నమ్మకం. వారు ప్రభువులు కారు. మీలాంటి మనుషులే. అదీగాక మీరు ధర్మాన్ని (హలాల్‌ను) అధర్మం (హరామ్)గా, అధర్మాన్ని ధర్మంగా ఖరారుచేసే నిర్ణయాధికారం మీ మతాధికారులకు, ఆచార్యులకు అప్పగించారు. ఇది కూడా ఒకవిధంగా వారిని ప్రభువులుగా చేసుకోవటమే. తౌబా సూరాలోని 31వ వచనం దీనికి తార్కాణం. ఈ ధోరణి కూడా సరైంది కాదు. ఎందుకంటే హలాల్ – హరామ్‌ల నిర్ణయాధికారం కేవలం అల్లాహ్‌కు మాత్రమే ఉంది (ఇబ్నె కసీర్, ఫత్‌హుల్ ఖదీర్).

63. సహీహ్ బుఖారీలో ఉంది : దివ్య ఖుర్‌ఆన్‌లోని ఈ ఆదేశానుసారం మహాప్రవక్త (సఅసం) రోము చక్రవర్తియగు హెరిక్లియస్‌కు ఒక లేఖ రాశారు. ఆ లేఖలో ఆయన (స) ఈ ఆయతు ఆధారంగా ఇస్లాంను స్వీకరించమని కోరారు. ఒకవేళ నీవు ఇస్లాంను స్వీకరిస్తే నీకు రెట్టింపు పుణ్యఫలం లభిస్తుంది, లేకపోతే నీ పాలిత ప్రజల పాపభారమంతా నీ మీదపడుతుందని హెచ్చరించారు. హదీసు వాక్యాలు ఇలా ఉన్నాయి: "ఇస్లాం ముందు నిన్ను నువ్వు సమర్పించుకో. శాంతిగా ఉంటావు. ఇస్లాం స్వీకరించు, అల్లాహ్ నీకు రెట్టింపు పుణ్యఫలం వొసగుతాడు. ఒకవేళ నువ్వు గనక ఇస్లాం స్వీకారం పట్ల విముఖత చూపావంటే నీ పరిపాలనలో ఉన్న జనుల పాపం కూడా నీమీదే పడుతుంది. (ఎందుకంటే నీ పాలితులు ఇస్లాం స్వీకరించక పోవటానికి నువ్వే కారకుడయ్యావు కాబట్టి!)" (సహీహ్ బుఖారీ : కితాబు బద్‌యిల్ వహీ).

ఈ ఆయతులో మూడు ముఖ్యాంశాలు గమనార్హమైనవి – 1. కేవలం ఒక్కడైన అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించాలి. 2. ఆయనకు భాగస్వాములుగా వేరితరులను నిలబెట్టరాదు – అంటే షిర్క్‌కు ఒడిగట్టరాదు. 3. ప్రపంచంలో ఏ వ్యక్తికీ, ఏ శక్తికీ షరీయత్‌కు రూపకల్పన చేసే అధికారం కట్టబెట్టరాదు. ఎవరికయినా ఈ అధికారాన్ని గనక కట్టబెడితే, వారిని దైవాలుగా, ప్రభువులుగా శిరసావహించినట్లే లెక్క.

**కలిమతున్ సవావున్** (సమానంగా ఉన్న విషయం) అంటే ఈ మూడు అంశాలే. ఈ

يَاۤ أَهْلَ الْكِتٰبِ لِمَ تُحَاۤجُّوْنَ فِيْۤ اِبْرٰهِيْمَ وَمَاۤ اُنْزِلَتِ التَّوْرٰىةُ وَالْاِنْجِيْلُ اِلَّا مِنْۢ بَعْدِهٖ ؕ اَفَلَا تَعْقِلُوْنَ ۞

**65** ఓ గ్రంథవహులారా! మీరు ఇబ్రాహీం విషయంలో ఎందుకు గొడవపడు తున్నారు. తౌరాతు, ఇన్జీలు గ్రంథాలైతే ఆయన తరువాతనే అవతరించాయి కదా! అయినా మీరు అర్థం చేసుకోరే?![64]

هٰۤاَنْتُمْ هٰۤؤُلَاۤءِ حَاجَجْتُمْ فِيْمَا لَكُمْ بِهٖ عِلْمٌ فَلِمَ تُحَاۤجُّوْنَ فِيْمَا لَيْسَ لَكُمْ بِهٖ عِلْمٌ ؕ وَاللّٰهُ يَعْلَمُ وَاَنْتُمْ لَا تَعْلَمُوْنَ ۞

**66** చూడండి, మీకు తెలిసిన విషయం గురించి మీరెలాగూ వాదించారు. కాని మీకు తెలియని విషయాల గురించి ఎందుకు వాదిస్తున్నారు?[65] (యదార్థం) అల్లాహ్‌కు తెలుసు గాని మీకు తెలియదు.

మూడు అంశాల ఆధారంగానైనా ముస్లింలతో ఏకం కమ్మని గ్రంథవహులను పిలువటం జరిగింది. అదేవిధంగా విడిపోయిన మన ముస్లిం సమాజాన్ని ఏకం చేయటానికి కూడా మూడు అంశాలతో కూడిన ఈ 'కలిమతున్ సవావున్'నే ప్రాతిపదికగా చేసుకోవటం ఎంతైనా అవసరం.

64. ఇబ్రాహీం తమవాడంటే తమవాడని అటు యూదులు, ఇటు క్రైస్తవులు కూడా వాదులాడటంలోని ప్రధాన ఉద్దేశం ఏమిటంటే ఆయన వారి ధర్మాన్ని మాత్రమే అనుసరించాడని వారు చెప్పదలిచారు. మరి చూడబోతే యూదులు విశ్వసించే తౌరాతు గ్రంథం గానీ, క్రైస్తవులు నమ్మే బైబిలు గ్రంథంగానీ ఇబ్రాహీం (అలైహిస్సలాం) పరమపదించిన ఎన్నో సంవత్సరాల తరువాత అవతరించాయి. మరి అలాంటప్పుడు ఇబ్రాహీం యూదుడో లేక క్రైస్తవుడో ఎలా అవుతారు? ఇబ్రాహీంకి – మూసాకి మధ్య వెయ్యి సంవత్సరాల తేడా ఉండగా, ఇబ్రాహీంకి – ఈసాకి మధ్య రెండు వేల సంవత్సరాల అంతరం ఉంది (ఖుర్తుబీ).

65. మీకు తెలిసిన విషయాల్లోనే–అంటే మీ ధర్మం, మీరు అనుసరించే గ్రంథజ్ఞానం విషయంలోనే – మీరు అర్థం పర్థం లేకుండా వాదించుకుంటున్నారు. అలాంటప్పుడు అసలు మీకు ఏమీ తెలియని విషయాల్లో వాదులాడుకుంటే అది యింకా ఎంత అర్థరహితంగా, నిర్హేతుకంగా ఉంటుందో ఊహించవచ్చు. వాస్తవానికి మీరు ఏ ఇబ్రాహీం గురించి దెబ్బలాడుకుంటున్నారో ఆయన ఏకదైవారాధనలో నిగ్గుతేలిన వాడు. మిథ్యావాదులకు కొరకరాని కొయ్యగా తయారయిన అసాధారణ వ్యక్తిత్వం ఆయనది. "నువ్వు విధేయుడవు అయిపో" అని దైవాజ్ఞ కాగానే, 'నేను సకల లోకాల ప్రభువైన అల్లాహ్‌కు విధేయుణ్ణి అయిపోయాను' అని స్పందించిన వినయశీలి ఆయన.

**67** ఇబ్రాహీం యూదుడూ కాదు, క్రైస్తవుడూ కాదు. ఆయన ఒకే దేవునివైపు అభిముఖుడైన ముస్లిం.[66] ఆయన ముష్రిక్కులలోని వాడు ఎంతమాత్రం కాదు.

مَا كَانَ إِبْرٰهِيمُ يَهُودِيًّا وَلَا نَصْرَانِيًّا وَلٰكِن كَانَ حَنِيفًا مُّسْلِمًا وَمَا كَانَ مِنَ الْمُشْرِكِينَ ﴿٦٧﴾

**68** అందరికన్నా ఎక్కువగా ఇబ్రాహీంకు దగ్గరివారమని చెప్పుకునే హక్కు ఎవరికయినా ఉందీ అంటే, అది ఆయన్ని అనుసరించినవారికీ, మరియు ఈ ప్రవక్తకూ, విశ్వాసులకూ మాత్రమే ఉంది.[67] అల్లాహ్ విశ్వాసులకు మాత్రమే నేస్తం.

إِنَّ أَوْلَى النَّاسِ بِإِبْرٰهِيمَ لَلَّذِينَ اتَّبَعُوهُ وَهٰذَا النَّبِيُّ وَالَّذِينَ آمَنُوا وَاللّٰهُ وَلِيُّ الْمُؤْمِنِينَ ﴿٦٨﴾

**69** గ్రంథవహులలోని ఒక వర్గం మిమ్మల్ని పెడత్రోవ పట్టించాలని చూస్తోంది. నిజానికి వారు తమను తామే పెడత్రోవలో పడవేసుకుంటున్నారు. కాని ఆ విషయాన్ని వారు గ్రహించటం లేదు.[68]

وَدَّت طَّائِفَةٌ مِّنْ أَهْلِ الْكِتٰبِ لَوْ يُضِلُّونَكُمْ وَمَا يُضِلُّونَ إِلَّا أَنفُسَهُمْ وَمَا يَشْعُرُونَ ﴿٦٩﴾

---

66. అరబీలో **"హనీఫన్, ముస్లిమన్"** అని వచ్చింది. అంటే బహుదైవోపాసనా భావాలపట్ల విసుగును, విరక్తిని వ్యక్తపరుస్తూ, కేవలం ఒకే ఒక్కడైన దేవుని దాస్యానికి అంకితమైన వాడు అని అర్థం.

67. ఇబ్రాహీం అనుసరించిన ధర్మానికీ, ఆయన అనుసరించిన షరీయతుకు చేరువగా ఎవరయినా ఉన్నారూ అంటే వారు మహనీయ ముహమ్మదు (సఅసం) మరియు ఆయన అనుచరులైన ముస్లిములు మాత్రమే. అందుకే దివ్య ఖుర్ఆన్‌లో సయితం ఇబ్రాహీం విధానాన్ని అనుసరించమని మహాప్రవక్త (సఅసం)కు ఆదేశించటం జరిగింది (అన్ నహ్ల్ – 123). హదీసులో ఉంది – దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఇలా ప్రవచించారు : "ప్రతి ప్రవక్తకూ ప్రవక్తలలో కొంతమంది స్నేహితులు ఉంటారు. కాగా, వారిలో నా పితామహుడు మరియు నా ప్రభువుకు స్నేహితుడైన టువంటి ఆయనే (ఇబ్రాహీం గారే) నా స్నేహితులు." ఈ మాట అన్న తర్వాత ఆయన ఈ ఆయత్ పఠించారు. (సుననె తిర్మిజీ – ఇబ్నె కసీర్ ఆధారంగా).

68. ముస్లిముల పట్ల యూదుల్లో గల అసూయకు, వైరభావానికి ఇది ప్రతిరూపం. ఈ

70 "ఓ గ్రంథవహులారా! మీరు స్వయంగా అల్లాహ్ ఆయతులకు సాక్షిగా ఉండి కూడా వాటిని ఎందుకు తిరస్కరిస్తున్నారు?"[69]

يَٰٓأَهۡلَ ٱلۡكِتَٰبِ لِمَ تَكۡفُرُونَ بِـَٔايَٰتِ ٱللَّهِ وَأَنتُمۡ تَشۡهَدُونَ ۝٧٠

71 "గ్రంథం కల ఓ ప్రజలారా! తెలిసి కూడా మీరు సత్యానికి అసత్యపు రంగు పులిమి దానిని ఎందుకు అనుమానాస్పదం చేస్తారు? (ఉద్దేశ్యపూర్వకంగా) సత్యాన్ని ఎందుకు కప్పిపుచ్చుతున్నారు??"[70]

يَٰٓأَهۡلَ ٱلۡكِتَٰبِ لِمَ تَلۡبِسُونَ ٱلۡحَقَّ بِٱلۡبَٰطِلِ وَتَكۡتُمُونَ ٱلۡحَقَّ وَأَنتُمۡ تَعۡلَمُونَ ۝٧١

వైరభావం మూలంగానే వారు ముస్లిములను అపమార్గానికి లోను చెయ్యజూసేవారు. నిజానికి ఈ విధంగా వారు తమల్ని తామే పెడత్రోవలో పడవేసుకుంటున్నారనీ, స్వయంగా వారికి కూడా ఆ విషయం తెలియటం లేదని అల్లాహ్ హెచ్చరిస్తున్నాడు.

69. అంటే ముహమ్మద్ (సఅసం) సత్య సందేశహరుడనీ, ఆయన (స) చెబుతున్నదంతా వాస్తవమనీ తెలిసి కూడా మీరు ఆయన్ని తిరస్కరిస్తున్నారు.

70. యూదుల్లో తిష్ఠవేసిన రెండు పెద్ద నేరాలు యిక్కడ వేలెత్తి చూపబడ్డాయి. 1. ధర్మాధర్మాలను, సత్యాసత్యాలను కలగాపులగం చేసి ప్రజలకు సత్యమేదో స్పష్టంగా బోధపడకుండా చేయటం. 2. నిజాన్ని దాచటం. అంటే తౌరాతు గ్రంథంలో ముహమ్మద్ (స) ప్రవక్త గురించి సూచించబడిన ఆనవాళ్లను జనులకు తెలియకుండా దాచిపెట్టడం. కనీసం ఈ విధంగానయినా ముహమ్మద్ (స) సత్యప్రవక్త అన్న విషయం బహిర్గతం కాకుండా ఉండాలన్నది వారి అసలు ఉద్దేశ్యం. ఈ రెండు అపరాధాలకు దూరంగా ఉండమని వారికి ఈ ఆయతులో తాకీదు చేయడం జరిగింది. ఎందుకంటే ఈ రెండు నేరాలకు వారు బుద్ధిపూర్వకంగా పాల్పడేవారు. ఈ పనికి ఒడిగట్టి వారు తమ దౌర్భాగ్యాన్ని మరింతగా పెంచుకున్నారు. బఖరా సూరాలో కూడా, "తెలిసీ సత్యాన్ని అసత్యంతో కలిపివేయకండి, సత్యాన్ని దాచకండి" అని వారిని మందలించటం జరిగింది (ఆయతు నెం. 42). ఇక్కడ గ్రంథవహులు అనే పదం యూదులతోపాటు, క్రైస్తవులకు కూడా వర్తిస్తుందని కొంతమంది వ్యాఖ్యాతలు భావిస్తున్నారు. అంటే ఈ నేరాలకు దూరంగా ఉండమని ఆ ఇరువర్గాల వారికీ ప్రబోధించటం జరుగుతున్నదని వారి అభిప్రాయం. మరికొంతమంది వ్యాఖ్యాతల దృష్టిలో మదీనాలో నివసించిన యూదతెగలు బనూ ఖురైజ, బనూ నజీర్, బనూ ఖైనుఖాలకు మాత్రమే ఈ ఆయతు వర్తిస్తుంది. ఈ చివరి అభిప్రాయమే సరైనది. ఎందుకంటే ముస్లింల పట్ల

**72** గ్రంథవహులలోని ఒక వర్గం ఇలా అన్నది : "విశ్వసించినవారిపై అవతరించిన దానిని ఉదయం విశ్వసించి, సాయంత్రం తిరస్కరించండి. బహుశా ఇలాగయినా వారు మరలిపోతారేమో!"[71]

وَقَالَتْ طَّآئِفَةٌ مِّنْ اَهْلِ الْكِتٰبِ اٰمِنُوْا بِالَّذِیْٓ اُنْزِلَ عَلَى الَّذِیْنَ اٰمَنُوْا وَجْهَ النَّهَارِ وَاكْفُرُوْٓا اٰخِرَهٗ لَعَلَّهُمْ یَرْجِعُوْنَ ﴿٧٢﴾

**73** "మీరు మీ ధర్మాన్ని అనుసరించేవారిని తప్ప వేరెవరినీ నమ్మవద్దు"[72] (అని అంటారు). (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు : "నిశ్చయంగా అల్లాహ్ చూపే మార్గమే సన్మార్గం."[73] (గ్రంథవహులు తమ వారికి ఇంకా ఈ విధంగా కూడా నూరిపోస్తారు)

وَلَا تُؤْمِنُوْٓا اِلَّا لِمَنْ تَبِعَ دِیْنَكُمْ ؕ قُلْ اِنَّ الْهُدٰى هُدَى اللّٰهِ ۙ اَنْ یُّؤْتٰٓى اَحَدٌ مِّثْلَ مَآ اُوْتِیْتُمْ اَوْ یُحَآجُّوْكُمْ عِنْدَ

నేరుగా వైర వైఖరిని ప్రదర్శించటంలో ఎల్లప్పుడూ అందరికంటే ముందుండేది ఈ మూడు తెగలే.

71. యూదుల కుటిల పన్నాగాల్లో మరొక పన్నాగం ఇది. దీనిద్వారా వారు ముస్లింలను సన్మార్గం నుంచి తప్పించటానికి ప్రయత్నించేవారు. ప్రొద్దున పూట ముస్లింలుగా మారి సాయంత్రం పూట ఇస్లాంను విడనాడుతూ ఉంటే ముస్లింల శిబిరాల్లో కలవరం రేకెత్తుతుంది. ఇస్లాం ధర్మంలో ఏవో లోపాలుండటం వల్లే జనులు ఇలా తిరిగి పోతున్నారేమో! అన్న అనుమానపు బీజాలు వారిలో నాటుకుంటాయి అని కొంతమంది యూదులు ఈ కుటిల పన్నాగాన్ని పన్నారు.

72. యూదులు తమలో తాము చెప్పుకున్న మాటలివి – పైకి మాత్రం మీరు ముస్లింలుగా నటించండి. కాని లోపలినుంచి మాత్రం మీరు యూదులుగానే ఉండండి. మీరు మీ ధర్మంపైనే ఉండాలి. ఇతరుల మాటలకు ప్రభావితం కారాదు.

73. యూదుల సంభాషణల గురించి చెబుతూ మధ్యలో హఠాత్తుగా **'ఖుల్ ఇన్న హుదల్లాహి హువల్ హుదా'** (ప్రవక్తా! చెప్పెయ్యి. నిశ్చయంగా అల్లాహ్ చూపే మార్గమే సన్మార్గం) అన్న వాక్యం తీసుకురావటం పాఠకులకు విచిత్రంగానూ, పైగా అది అసందర్భమైన వాక్యంగానూ అనిపించవచ్చు. వీటినే 'జుమ్లె మూతరిజా' (అసందర్భ వాక్యాలు) అని అంటారు. విషయ ప్రవాహం మధ్యలో, ఇటువంటి వాక్యాలను వివిధ ఉద్దేశాలతో వాడటం జరుగుతుంది. ఇక్కడ యూదుల కుంటిసాకులను, కుటిల పన్నాగాలను స్పష్టీకరించే ఉద్దేశ్యంతో ఇలా చెప్పబడింది. అంటే దైవమార్గంలో వారెన్ని మాయోపాయాలు చేసినా, ఎన్ని అవరోధాలను కల్పించినా దానివల్ల వాటిల్లే నష్టం ఏమీ

رَبِّكُمْ ۗ قُلْ إِنَّ الْفَضْلَ بِيَدِ اللَّهِ يُؤْتِيهِ مَن يَشَاءُ ۗ
وَاللَّهُ وَاسِعٌ عَلِيمٌ ﴿٧٣﴾

"మీకు వొసగబడినదే[74] వేరెవరికయినా వొసగబడి ఉండవచ్చునీ, లేక వారు మీ ప్రభువు సమక్షంలో మీకు వ్యతిరేకంగా వాదిస్తారని (మీరు ఎంతమాత్రం అనుకో కండి)." ఓ ప్రవక్తా! వారితో అను: "అనుగ్రహాలన్నీ అల్లాహ్ చేతిలో ఉన్నాయి. ఆయన తాను కోరిన వారికి వాటిని ఇస్తాడు. అల్లాహ్ గొప్ప విస్తృతి కలవాడు, అన్నీ తెలిసినవాడు."

يَخْتَصُّ بِرَحْمَتِهِ مَن يَشَاءُ ۗ وَاللَّهُ ذُو الْفَضْلِ
الْعَظِيمِ ﴿٧٤﴾

**74** "ఆయన తాను కోరిన వారిని తన కారుణ్యం కొరకు ప్రత్యేకించుకుంటాడు. అల్లాహ్ గొప్ప అనుగ్రహం కలవాడు."[75]

ఉండదు, అల్లాహ్ తాను కోరినవారికి మార్గదర్శకత్వం వహించి తీర్తాడు అని దీని భావం.

74. ఇది కూడా యూదులు చెప్పుకున్న మాటే. అంటే – మీ వర్గంలో దైవదౌత్య పరంపర ఉన్నట్లే, ఇతరులకు కూడా దైవదౌత్యం లభించవచ్చు కదా! యూదుల మాదిరిగానే ఇతరులు కూడా సత్యంపై ఉండవచ్చు కదా! లాంటి మాటలు వారు మీకు చెబుతారేమో! కాని మీరు మాత్రం వారి మాటల్ని నమ్మకండి అని యూద నాయకులు తమ వారికి నూరిపోశారన్నమాట!

75. ఈ ఆయతుకు రెండు అర్థాలున్నాయి. ఒకటి: పొద్దెక్కుతున్న సమయంలో మీరు ఇస్లాం స్వీకరించి పొద్దు గూకుతుండగా ఆ మతం నుంచి మరలిపొండి. మీరు ఇలా చేయటం వల్ల మొదటినుంచీ ఇస్లాంపై స్థిరంగా ఉన్న ముస్లింలు కూడా అయో మయంలో పడిపోయి తమ ధర్మం నుంచి తిరిగిపోయే అవకాశం ఉంది అని యూద పండితులు తమ అనుచర వర్గానికి నేర్పేవారు. వారు తమ శిష్యులకు యింకా ఏమని చెప్పేవారంటే; మీరు నామకా ముస్లింలుగా ఉండాలి. నిజంగా ముస్లింలు అయిపో కూడదు సుమా! వాస్తవానికి మీరు మనస్ఫూర్తిగా యూదులుగానే ఉండాలి. ధర్మం, దైవసందేశం, షరీయతు, దేవుని ప్రత్యేక కృప మాకు వొసగబడినట్లే అన్యులకూ వొసగబడి ఉండవచ్చుకదా! మాలాగే అన్యులు కూడా సత్యమార్గంపై ఉండవచ్చుకదా! వారు రేపటి రోజున దైవసమక్షంలో మాకు వ్యతిరేకంగా వాదించి మమ్మల్ని దోషులుగా నిలదీస్తారేమో కదా! అని ఆలోచించి ఆ ఆలోచనా ప్రవాహంలో కొట్టుకుపోతారేమో!

وَمِنْ أَهْلِ الْكِتٰبِ مَنْ إِنْ تَأْمَنْهُ بِقِنْطَارٍ يُّؤَدِّهٖٓ إِلَيْكَ
وَمِنْهُمْ مَّنْ إِنْ تَأْمَنْهُ بِدِيْنَارٍ لَّا يُؤَدِّهٖٓ إِلَيْكَ
إِلَّا مَا دُمْتَ عَلَيْهِ قَآئِمًا ؕ ذٰلِكَ بِأَنَّهُمْ قَالُوْا لَيْسَ
عَلَيْنَا فِي الْأُمِّيّٖنَ سَبِيْلٌ ۚ وَيَقُوْلُوْنَ عَلَى اللّٰهِ الْكَذِبَ
وَهُمْ يَعْلَمُوْنَ ﴿٧٥﴾

**75** గ్రంథవహులలో కొందరు ఎలాంటి వారంటే, నీవు వారి వద్ద ఒక పెద్ద ధనరాశిని అమానతుగా పెట్టినాసరే, వారు దాన్ని నీకు తిరిగి ఇచ్చేస్తారు. వారిలో మరి కొందరు కూడా ఉన్నారు. వారెలాంటి వారంటే నువ్వు వారికి ఒక్క దీనారును అప్పగించినా వారు తిరిగి ఇవ్వరు – నువ్వు వారి నెత్తిమీద నిల్చుంటే తప్ప! ఎందుకంటే "నిరక్షర కుక్షుల (యూదేతరుల) హక్కు విషయంలో మమ్మల్ని నిలదీయటం జరగదు" అని వారు చెప్పి ఉన్నారు. వీరు తెలిసి కూడా అల్లాహ్‌కు అబద్ధాన్ని ఆపాదిస్తున్నారు.[76]

జాగ్రత్త! అలాంటి తెలివితక్కువ పని చేయకండి... ఈ భావంలో తీసుకుంటే మధ్యలో వచ్చిన 'జుమ్లె మూతరిజా' (అసందర్భ వాక్యం) మినహా "ప్రభువు సమక్షంలో నివేదించుకుంటారు!" అనే వాక్యం వరకు అవి యూదులు చెప్పుకున్న మాటలుగానే పరిగణించబడతాయి.

**రెండు :** ఇక రెండవ భావంలో తీసుకుంటే అల్లాహ్ యూదులకు ఈ విధంగా ప్రబోధించినట్లవుతుంది : ఓ యూదులారా! మీరు సత్యాన్ని అణచివేసే ఉద్దేశ్యంతో ఈ కుట్రలు పన్నుతున్నారు. ఎందుకంటే మీకు ఇవ్వబడినటువంటి విద్య, అనుగ్రహం, వహీ, షరీఅతు, ధర్మం వేరితరులకు కూడా ఇవ్వబడిందే! అన్న అసూయాగ్నిలో మీరు దహించుకుపోతున్నారు. ఈ సత్యమే గనక భూమండలంలో వ్రేళ్లూనుకుంటే ఇప్పటివరకూ ప్రపంచంలో మీకు గల ఆధిపత్యం ఎక్కడ చేజారిపోతుందోనన్న ఆందోళన మీలో ఉంది. అంతేకాదు, ఇప్పటివరకూ సత్యాన్ని దాచిపెట్టడానికి మీరు చేస్తున్న రహస్య యత్నాలు ఎక్కడ బట్టబయలవుతాయోనన్న భయం కూడా మీ ఆంతర్యాల్లో ఉంది. ధర్మం మరియు షరీయతు కేవలం దైవకటాక్షమనీ, ఇవి ఎవరి వారసత్వమూ కావనీ, దేవుడు తాను కోరిన వారిని కటాక్షించి వారికి సన్మార్గభాగ్యం ప్రసాదిస్తాడన్న విషయాన్ని మీరు తెలుసుకుంటే ఎంత బావుండేది!

76. **'ఉమ్మియ్యీన్'** (నిరక్షర కుక్షులు) అంటే చదువురానివారు, అజ్ఞానులు అని అర్థం. అంటే అరేబియాలోని ముష్రిక్కులనుద్దేశ్యించి యూదులు ఈ పదం వాడారు.

**76** ఎందుకు నిలదీయటం జరగదు? (వారిని నిలదీయటం ఖాయం). అయితే ఇచ్చిన మాటను నిలుపుకుని, భయభక్తుల వైఖరిని అవలంబిస్తే, అల్లాహ్ భయభక్తులు గలవారిని ప్రేమిస్తాడు.[77]

بَلٰى مَنْ اَوْفٰى بِعَهْدِهٖ وَاتَّقٰى فَاِنَّ اللّٰهَ يُحِبُّ الْمُتَّقِيْنَ ۝٧٦

**77** ఎవరయితే అల్లాహ్ వాగ్దానాన్ని, తమ ప్రమాణాలను కొద్దిపాటి మూల్యానికి అమ్ముకుంటారో అలాంటి వారికి పర లోకంలో ఏ భాగమూ లేదు. అల్లాహ్ వారిని ప్రళయదినాన పలకరించటం గానీ, వారి వంక చూడటంగానీ చేయడు. వారిని పరిశుద్ధపరచడు. పైగా వారి కోసం బాధాకరమైన శిక్ష ఉంటుంది.[78]

اِنَّ الَّذِيْنَ يَشْتَرُوْنَ بِعَهْدِ اللّٰهِ وَاَيْمَانِهِمْ ثَمَنًا قَلِيْلًا
اُولٰۤىِٕكَ لَا خَلَاقَ لَهُمْ فِى الْاٰخِرَةِ وَلَا يُكَلِّمُهُمُ اللّٰهُ وَلَا يَنْظُرُ
اِلَيْهِمْ يَوْمَ الْقِيٰمَةِ وَلَا يُزَكِّيْهِمْ وَلَهُمْ عَذَابٌ اَلِيْمٌ ۝٧٧

యూదులు అప్పగింతల్లో ద్రోహానికి పాల్పడేవారు. తాము ఒకవేళ తిన్నా ముష్రిక్కుల సొమ్ము తింటున్నాము గనక అది తమ కొరకు ధర్మసమ్మతమేనన్నది వారి ఉవాచ. వారు చెప్పే ఈ మాట అల్లాహ్‌కు అబద్ధాన్ని అంటగట్టడమే. ఎవరి సొమ్మునయినా అన్యాయంగా స్వాహా చేయవచ్చని అల్లాహ్ ఎలా అంటాడు? కొన్ని ఖుర్ఆన్ వ్యాఖ్యా నాలలో గల ఉల్లేఖనాల ప్రకారం మహాప్రవక్త (స) కూడా యూదుల ఈ మాటల్ని విని ఈ విధంగా వక్కాణించారు : "దైవవిరోధులు అబద్ధం చెప్పారు. అజ్ఞాన కాలం నాటి ఇలాంటి అహంభావాలన్నీ నా పాదాల క్రింద ఉన్నాయి–అప్పగింతలు (అమాన తులు) తప్ప. అవి ఎట్టి పరిస్థితిలోనూ చెల్లించబడతాయి. ఆ అమానతులు మంచివారి వైనాసరే, దుర్మార్గులవి అయినా సరే (వారికి ముట్టజెప్ప బడతాయి)" (ఇబ్నె కసీర్, ఫత్‌హుల్ ఖదీర్).

ఈ రకమయిన మాటల్ని నేటి ముస్లింలు కూడా కొందరు అంటూ ఉండటం కడు శోచనీయం. ముష్రిక్కుల సొమ్ముల్ని కబళించే ఉద్దేశ్యంతో వారు 'దారుల్ హర్బ్' (ముస్లింలు యుద్ధం చేస్తున్న దేశం)లో వడ్డీ తీసుకోవచ్చనీ, 'హరబీ' దేశస్థుల సొమ్మును కబళించటం తప్పు కాదని అంటారు. ఇది సరికాదు. పైన పేర్కొనబడిన దైవప్రవక్త ప్రవచనం ఈ అభిప్రాయాన్ని ఖండిస్తున్నది.

77. ఇచ్చిన మాటను నిలుపుకోవటం అంటే; మహాప్రవక్త (సఅసం)ను విశ్వసించ వలసిందిగా గ్రంథవహుల నుంచి లేదా ప్రవక్తల ద్వారా వారి అనుయాయుల నుంచి

وَإِنَّ مِنْهُمْ لَفَرِيقًا يَلْوُنَ أَلْسِنَتَهُم بِالْكِتَٰبِ لِتَحْسَبُوهُ مِنَ الْكِتَٰبِ وَمَا هُوَ مِنَ الْكِتَٰبِ وَيَقُولُونَ هُوَ مِنْ عِندِ اللَّهِ وَمَا هُوَ مِنْ عِندِ اللَّهِ وَيَقُولُونَ عَلَى اللَّهِ الْكَذِبَ وَهُمْ يَعْلَمُونَ ﴿٧٨﴾

**78** వారిలోని మరికొందరు గ్రంథాన్ని పఠిస్తూ తమ నాలుకలను త్రిప్పుతారు – అది గ్రంథంలోని భాగమే అని మీరు భావించాలన్న ఉద్దేశ్యంతో వారలా చేస్తారు. కాని వాస్తవానికి అది గ్రంథంలో అంతర్భాగం కానేకాదు. "అది అల్లాహ్ తరఫు నుంచి వచ్చినది" అని వారు అంటారు. అయితే యదార్థానికి అది అల్లాహ్ తరఫు నుండి వచ్చినది కాదు. వారు ఉద్దేశ్య పూర్వకంగా అల్లాహ్‌కు అసత్యాన్ని అంటగడుతున్నారు.[79]

తీసుకున్న వాగ్దానాన్ని నెరవేర్చటం. భయభక్తుల వైఖరిని అవలంబించటమంటే దేవుడు నిషేధించిన విషయాల జోలికి పోకుండా ఉండటం మరియు దైవప్రవక్త (స) ఆచరించమని చెప్పినవాటిని ఆచరించటం. ఇలాంటి సజ్జనులు దేవుని పట్టులోకి రారు. పైగా వారు దైవప్రీతికి పాత్రులవుతారు.

78. ఇందులో రెండు రకాల దుర్జనుల ప్రస్తావన ఉంది. ఒకరు : దైవంతో చేసిన వాగ్దానాన్ని, తమ ప్రమాణాలను ఆంతర్యంలో అణచిపెట్టేసి, స్వల్పమైన స్వప్రయోజనాల కోసం మహాప్రవక్త (స)ను విశ్వసించేందుకు నిరాకరించినవారు. రెండోవారు : అబద్ధపు ప్రమాణాలు చేసి తమ సరుకును అమ్మేవారు; ఇతరుల సొమ్మును స్వాహా చేసేవారు. హదీసులలో కూడా ఇలాంటి వాళ్ల ప్రస్తావన ఉంది. ఉదాహరణకు మహనీయ ముహమ్మద్ (స) ఇలా ప్రవచించారు : "ఎవరయితే ఇతరుల సొమ్మును కబళించే ఉద్దేశంతో అబద్ధపు ప్రమాణం చేస్తాడో అతడు ఆగ్రహోదగ్రుడైవున్న స్థితిలో అల్లాహ్‌ను కలుసుకుంటాడు (సహీహ్ బుఖారీ – కితాబుల్ మసాఖాత్; సహీహ్ ముస్లిం – కితాబుల్ ఈమాన్). ఆయన (సఅసం) ఇంకా ఈ విధంగా ప్రవచించారు : "ముగ్గురు వ్యక్తులతో అల్లాహ్ మాట్లాడడు, వారి వంక కన్నెత్తి కూడా చూడడు. వారిని పరిశుద్ధుల్ని చేయడు. పైగా వారికొరకు వ్యధాభరితమయిన శిక్ష సిద్ధంగా ఉంటుంది – వారిలో ఒకడు అబద్ధపు ప్రమాణాలు చేసి తన సరకును అమ్మేవాడు" (సహీహ్ ముస్లిం – కితాబుల్ ఈమాన్) ఇంకా అనేక హదీసులలో ఈ విషయాలు ప్రస్తావనకు వచ్చాయి (ఇబ్నె కసీర్, ఫత్‌హుల్ ఖదీర్).

79. యూదుల్లోని పండిత వర్గం ఇది. వారు దైవగ్రంథమైన తౌరాతులో మార్పులు చేర్పులు

**79** అల్లాహ్ ఏ మనిషికయినా గ్రంథాన్నీ, వివేకాన్నీ, ప్రవక్త పదవిని (నబువ్వత్‌ను) ప్రసాదించిన మీదట కూడా 'మీరు అల్లాహ్‌ను వదలిపెట్టి నాకు దాసులు కండి' అని అతడు ప్రజలతో అనటం ఎంతమాత్రం తగదు. దానికి బదులు, 'మీరంతా ప్రభువు వారైపోండి'[80] అని అతడనాలి. ఎందుకంటే మీరు గ్రంథాన్ని నేర్పే వారవటం చేతనూ, గ్రంథాన్ని చదివే వారవటం చేతనూ[81] (మీరు మీ ప్రభువు వారవటమే ధర్మం).

مَا كَانَ لِبَشَرٍ اَنْ يُّؤْتِيَهُ اللّٰهُ الْكِتٰبَ وَالْحُكْمَ وَالنُّبُوَّةَ
ثُمَّ يَقُوْلَ لِلنَّاسِ كُوْنُوْا عِبَادًا لِّيْ مِنْ دُوْنِ اللّٰهِ وَلٰكِنْ
كُوْنُوْا رَبّٰنِيّٖنَ بِمَا كُنْتُمْ تُعَلِّمُوْنَ الْكِتٰبَ وَبِمَا كُنْتُمْ
تَدْرُسُوْنَ ﴿۷۹﴾

---

చేయటమేగాక మరో రెండు అపరాధాలకు కూడా ఒడిగట్టారు. ఒకటేమంటే వారు గ్రంథాన్ని పఠిస్తున్నప్పుడు నాలుకను త్రిప్పి ఉచ్చారణలో మార్పు వచ్చేలా చేసేవారు. ఆ విధంగా ఒక విషయం ద్వంద్వార్థాలకు తావు ఇచ్చేలా చేయటంలో కృతకృత్యులు కాగలిగేవారు. రెండవదేమంటే, తాము స్వయంగా కల్పించిన విషయాలను జనులు దైవప్రోక్తంగా భావించేలా అభినయించేవారు.

దురదృష్టవశాత్తూ ముస్లిం సమాజంలో కూడా ఇలాంటి ప్రబుద్ధులు పుట్టుకువచ్చారు. "మీరు మీ పూర్వీకుల అడుగుజాడల్లో నడుస్తారు" అన్న మహనీయ ముహమ్మద్ (స) వారి భవిష్యవాణిని సాకారం చేస్తూ వారు ప్రాపంచిక స్వప్రయోజనాలు, తమ వర్గ (జమాఅత్) దురభిమానం, తమ ఫికహ్‌పట్ల మితిమీరిన అభిమానం కారణంగా దివ్య ఖుర్ఆన్‌లోని ఆదేశాల మతలబులు తీయటంలో వాస్తవాలకు బహుదూరంగా వెళ్ళిపోతున్నారు. వీరు దివ్య ఖుర్ఆన్ ఆయతులనైతే పఠిస్తారు. కాని తాత్పర్యం చెప్పేటప్పుడు మాత్రం తమ అభిమతం వైపుకు మొగ్గిపోతారు. తమ మౌల్వీ సాహెబు దివ్య ఖుర్ఆన్ వెలుగులో విషయాన్ని విశదీకరించారని సామాన్య ప్రజలు తలపోస్తుంటారు. కాని నిజానికి వారు విడమరచి చెప్పినదంతా ఖుర్ఆన్ స్ఫూర్తికి విరుద్ధంగానూ, తమ మనోకల్పిత ఆలోచనకు అనుగుణంగానూ ఉంటుంది. అల్లాహ్ మనల్ని వాటినుంచి రక్షించుగాక!

80. ఈ వాక్యం క్రైస్తవులను ఉద్దేశించి చెప్పబడింది. ఎందుకంటే వారు ఏసుక్రీస్తు (ఈసా అలైహిస్సలాం)ను దైవంగా చేసుకున్నారు. మరి ఈసా ఒక మానవమాత్రుడే. కాకపోతే ఆయనకు దైవగ్రంథం, వివేకంతో పాటు ప్రవక్త పదవి వొసగబడింది. అటువంటి ప్రవక్త ఎవరూ, నిజదైవాన్ని వదలిపెట్టి తన భక్తులుగా మారిపొమ్మని

وَلَا يَأْمُرَكُمْ أَنْ تَتَّخِذُوا الْمَلٰٓئِكَةَ وَالنَّبِيّٖنَ
أَرْبَابًا ۗ أَيَأْمُرُكُمْ بِالْكُفْرِ بَعْدَ إِذْ أَنْتُمْ مُّسْلِمُوْنَ ﴿٨٠﴾

**80** దూతలను, ప్రవక్తలను ప్రభువులుగా చేసుకోమని అతడు మీకు ఎన్నటికీ ఆదేశించ(లే)డు. ఏమిటీ, మీరు ముస్లిము లయిన మీదట కూడా అతడు మిమ్మల్ని అవిశ్వాసానికి పాల్పడమని ఆజ్ఞా పిస్తాడా?[82] (ఇది అసంభవం).

ఎన్నటికీ అనడు. మీరు మీ ప్రభువు వారలు అవండి అని మాత్రమే అతను పిలుపు యిస్తాడు. 'రబ్బానీ' అంటే ప్రభువు యొక్క మనిషి అని అర్థం. రబ్ (ప్రభువు) మరియు 'ఇ'(వాడు) అనే రెండు పదాల సంయోగంతో 'రబ్బానీ' ఏర్పడింది (ఫత్‌హుల్ ఖదీర్).

81. అంటే గ్రంథజ్ఞానాన్ని గురించి ప్రజలకు బోధించే వారవటంచేత వారు చాలా త్వరగా ప్రభువును తెలుసుకోవాల్సింది. ప్రభువుతో ప్రత్యేక సంబంధం పెట్టుకోవాల్సింది. అలాగే గ్రంథం గురించి తెలిసివున్నవారు జనులకు దివ్య ఖుర్ఆన్ ప్రబోధనలను వినిపించే శిక్షణ ఇవ్వటం అవసరం. తమను పూజించమని ప్రజలకు చెప్పే అధికారం దైవప్రవక్తలకే లేనపుడు మరొకరికి మాత్రం ఆ హక్కు, అధికారం ఎందుకు ప్రాప్తిస్తాయి? (తఫ్సీర్ ఇబ్నె కసీర్).

82. అంటే ప్రవక్తలనుగానీ, దైవదూతలనుగానీ, మరెవరినయినాగానీ దైవంగానో, దైవం యొక్క గుణాలు పుణికి పుచ్చుకున్నవారనో నమ్మబలకటం కుఫ్ర్ (అవిశ్వాసం)తో కూడుకున్న పని. అటువంటప్పుడు మీరు ముస్లింలు అయిపోయిన మీదట ఒక ప్రవక్త అంతటివాడు ఇలాంటి అవిశ్వాస పోకడకు ఎలా పాల్పడతాడు? ఎందుకంటే సాటిలేని ప్రభువైన అల్లాహ్ వైపుకు ప్రజలను ఆహ్వానించటమే ప్రవక్త పనాయె!

మరి కొంతమంది ఖుర్ఆన్ వ్యాఖ్యాతలు ఈ వచనం నేపథ్యం గురించి ఇలా అన్నారు: మహాప్రవక్త (స)కు పాదాభివందనం (సజ్దా) చేసేందుకు అనుమతించమని కొంతమంది ముస్లింలు అనుమతి కోరగా ఈ ఆయతు అవతరించింది (ఫత్‌హుల్ ఖదీర్). మరికొంతమంది అభిప్రాయం ప్రకారం; యూదులు, క్రైస్తవులు ఉభయులూ కలసి మహనీయ ముహమ్మద్ (స) వద్దకు ఒక ప్రతిపాదన తీసుకువచ్చారు. "క్రైస్తవులు ఏసుక్రీస్తును ఆరాధిస్తున్నట్లుగా మేము కూడా తమరిని ఆరాధించాలా?" అన్నది ఆ ప్రతిపాదన. దానికి మహాప్రవక్త(స) ఇలా అన్నారు: "మనం అల్లాహ్‌ను వదలి వేరొక రిని పూజించటమా?! ఇలాంటి మాటల నుంచి నేను అల్లాహ్ శరణు వేడుతున్నాను. అల్లాహ్ నన్ను పంపించింది ఇలాంటి సందేశం ఇవ్వటానికి కాదు." ఈ నేపథ్యంలో ఈ ఆయతు అవతరించింది *(ఇబ్నె కసీర్ – సీరత్ ఇబ్నె హిషామ్ ఆధారంగా).*

**81** అల్లాహ్ (తన) ప్రవక్తల నుండి వాగ్దానం తీసుకున్నప్పుడు "నేను మీకు గ్రంథాన్ని, వివేకాన్ని ఒసగిన తరువాత, మీ వద్ద ఉన్న దాన్ని సత్యమని ధృవీకరించే ప్రవక్త మీ వద్దకు వస్తే మీరు తప్పకుండా అతన్ని విశ్వసించాలి, అతనికి సహాయ పడాలి"[83] అని చెప్పాడు. తరువాత ఆయన "ఈ విషయాన్ని మీరు ఒప్పుకుంటున్నారా?

وَإِذْ أَخَذَ اللَّهُ مِيثَاقَ النَّبِيِّينَ لَمَا آتَيْتُكُم مِّن كِتَابٍ
وَحِكْمَةٍ ثُمَّ جَاءَكُمْ رَسُولٌ مُّصَدِّقٌ لِّمَا مَعَكُمْ

83. ఇది ప్రవక్తల నుండి అల్లాహ్ తీసుకున్న ప్రమాణం. 1. దీని ప్రకారం ఏ దైవప్రవక్త అయినా జీవించి ఉండగా మరోప్రవక్త కూడా ప్రభవింపజేయబడితే మునుపటి ప్రవక్త ఈ ప్రవక్తను విశ్వసించటం, ఇతనికి తోడ్పాటునందించటం తప్పనిసరి. తన జీవితకాలంలో ప్రభవించిన ప్రవక్తను విశ్వసించటం ఒక ప్రవక్తకే తప్పనిసరి అయినప్పుడు అతని అనుయాయులు కూడా ఆ ప్రవక్తను విశ్వసించటం ఇంకెంత అనివార్యమో ఆలోచించండి! 2. మరికొంతమంది విద్వాంసులు దీనికి వ్యాఖ్యానంగా ఇలా అన్నారు: ఈ ఆయతులో **'రసూలుమ్ ముసద్దిఖున్'** అని సాధారణ నామం ప్రయోగించబడినప్పటికీ అది **'అర్రసూల్'** అనే ఒక ప్రత్యేకార్థంలో ఉపయోగించ బడింది. అంతిమ దైవప్రవక్త (స) ధృవీకరణ గురించి ఇది సూచిస్తోంది. మునుపటి ప్రవక్తల హయాంలో గనక అంతిమ దైవప్రవక్త (స) ప్రభవిస్తే వారంతా అంతిమ దైవప్రవక్త (స)ను విశ్వసించి తమ సందేశ బాధ్యతలను విరమించుకోవాలి. అయితే మొదటి అభిప్రాయంలో ఈ రెండవ అభిప్రాయం కూడా అంతర్లీనమై ఉంది. కనుక ఖుర్‌ఆన్ ఆయతులోని పదజాలం రీత్యా మొదటి భావమే ఎంతో సమంజసమైనది. ఎందుకంటే మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం) అందజేసిన జ్యోతిర్మయమైన సందేశం తరువాత మరో జ్యోతిని వెలిగించవలసిన అవసరం లేదు. హదీసులో ఇలా వుంది: ఒకసారి హజ్రత్ ఉమర్ (రజి) తౌరాతు గ్రంథంలోని పుటలను చదువుతుండటం చూచి మహాప్రవక్త (స) వారి ముఖారవిందం ఆగ్రహంతో కందిపోయింది. ఆ సందర్భంగా ఆయన (సఅసం) ఇలా అన్నారు : "ఎవరి చేతిలో ముహమ్మద్ ప్రాణముందో ఆ శక్తిమంతుని సాక్షిగా చెబుతున్నాను–ఒకవేళ మూసా (అలైహిస్సలాం) గారే బ్రతికి వచ్చినా, మీరు నన్ను వదలి ఆయన వెంట వెళ్ళితే, మీరు అపమార్గం పాలవుతారు" (ముస్నదె అహ్మద్ – ఇబ్నె కసీర్ ఆధారంగా).

మొత్తమ్మీద అవగతమయ్యేదేమిటంటే ప్రళయదినం వరకూ మరే ప్రవక్తా రాబోడు. కాబట్టి ముహమ్మద్ (స) ప్రవక్తను విశ్వసించటం తప్పనిసరి. ఆయన్ని (స) అనుసరించినపుడే సాఫల్యం సిద్ధిస్తుంది. అంతేగాని ఏ ఇమామునో, ఏ పీరునో,

నేను మీపై మోపిన బాధ్యతను స్వీకరిస్తున్నారా?" అని ప్రశ్నించగా "మేము ఒప్పుకుంటున్నాము" అని అందరూ అన్నారు. "మరయితే దీనికి మీరు సాక్షులుగా ఉండండి. మీతోపాటు నేనూ సాక్షిగా ఉంటాను" అని అల్లాహ్ అన్నాడు.

لَتُؤْمِنُنَّ بِهٖ وَلَتَنْصُرُنَّهٗ ۚ قَالَ ءَاَقْرَرْتُمْ وَاَخَذْتُمْ عَلٰی ذٰلِكُمْ اِصْرِیْ ۚ قَالُوْۤا اَقْرَرْنَا ۚ قَالَ فَاشْهَدُوْا وَاَنَا مَعَكُمْ مِّنَ الشّٰهِدِیْنَ ﴿۸۱﴾

**82** దీని తరువాత కూడా ఎవరు తిరిగిపోతారో వారే పరమ అవిధేయులు.[84]

فَمَنْ تَوَلّٰی بَعْدَ ذٰلِكَ فَاُولٰٓئِكَ هُمُ الْفٰسِقُوْنَ ﴿۸۲﴾

**83** ఆకాశాలలోనూ, భూమిలోనూ ఉన్న వారంతా – తమకు ఇష్టమున్నా లేకపోయినా[85] అల్లాహ్ విధేయతకు కట్టుబడి ఉండగా, వీరు అల్లాహ్ ధర్మాన్ని కాకుండా మరో ధర్మాన్ని అన్వేషిస్తున్నారా? ఎట్టకేలకు వారంతా ఆయన వైపునకే మరలించబడతారు.

اَفَغَیْرَ دِیْنِ اللّٰهِ یَبْغُوْنَ وَلَهٗۤ اَسْلَمَ مَنْ فِی السَّمٰوٰتِ وَالْاَرْضِ طَوْعًا وَّكَرْهًا وَّاِلَیْهِ یُرْجَعُوْنَ ﴿۸۳﴾

ఏ గురువునో గుడ్డిగా అనుసరించటం వల్ల, వారి చేతుల మీద 'బైత్' (ప్రమాణం) చేయటం వల్ల కాదు. మరి ముహమ్మద్ (స) తర్వాత ప్రవక్తల అధికారమే చెల్లనప్పుడు, జనసామాన్యాన్ని తమ విధేయులుగా మార్చుకునే హక్కు ఇతరులకు ఎక్కడి నుంచి వస్తుంది?; 'ఇస్రున్' అంటే ప్రమాణం, బాధ్యత అని అర్థం.

84. ఈ వాక్యంలో యూదులు, క్రైస్తవులు తదితరులకు హెచ్చరిక ఉంది. ముహమ్మదు ప్రవక్త (స) వచ్చిన తరువాత కూడా ఆయన్ని కాదని తమ తమ ధర్మాలపై పాతుకు పోవటం అంటే ప్రవక్తల ద్వారా వారి అనుయాయుల నుంచి దేవుడు తీసుకున్న ప్రమాణానికి విరుద్ధంగా ప్రవర్తించటమే. కాగా; ఏ జాతి వారైనా సరే తమ ప్రవక్త చేసిన ప్రమాణాన్ని ధిక్కరిస్తే అది కుఫ్ర్ (ధర్మ తిరస్కారం) అవుతుంది. కాబట్టి మహా ప్రవక్త ముహమ్మద్ (స) పట్ల తిరస్కార వైఖరి కూడా 'కుఫ్ర్'గానే భావించబడుతుంది.

**'ఫిస్ఖ్'** అనే పదం ఇక్కడ కుఫ్ర్ (తిరస్కారం) అనే అర్థంలో వాడబడింది. అసలు 'ఫిస్ఖ్' అంటే పాపం, అవిధేయత; కాగా, ముహమ్మద్ (స) గారి దైవదౌత్యాన్ని త్రోసిపుచ్చటం కేవలం పాపం మాత్రమే కాదు, అది కుఫ్ర్ (అంటే ధర్మ తిరస్కారం, దైవ తిరస్కారం).

85. భూమ్యాకాశాలలో వున్న ఏ వస్తువైనాసరే, తన కిష్టమున్నా లేకున్నా అది దాని

قُلْ آمَنَّا بِاللَّهِ وَمَا أُنْزِلَ عَلَيْنَا وَمَا أُنْزِلَ عَلَىٰ إِبْرَاهِيمَ
وَإِسْمَاعِيلَ وَإِسْحَاقَ وَيَعْقُوبَ وَالْأَسْبَاطِ وَمَا أُوتِيَ مُوسَىٰ
وَعِيسَىٰ وَالنَّبِيُّونَ مِنْ رَبِّهِمْ لَا نُفَرِّقُ بَيْنَ أَحَدٍ مِنْهُمْ
وَنَحْنُ لَهُ مُسْلِمُونَ ﴿٨٤﴾

**84** (ఓ ప్రవక్తా!) వారితో అను : “మేము అల్లాహ్‌ను, మాపై అవతరింపజెయ్యబడిన దానినీ విశ్వసించాము. ఇంకా ఇబ్రాహీము, ఇస్మాయీలు, ఇస్‌హాఖు, యాఖూబుపై, ఆయన సంతానంపై అవతరింపజెయ్యబడిన దానినీ, మూసా, ఈసా ఇంకా ఇతర ప్రవక్తలకు వారి ప్రభువు తరఫున వొసగబడిన వాటిని మేము విశ్వసించాము.[86] మేము వారి మధ్య ఎలాంటి భేదభావాన్ని కనబరచము. మేము ఆయనకే విధేయులము.”

وَمَنْ يَبْتَغِ غَيْرَ الْإِسْلَامِ دِينًا فَلَنْ يُقْبَلَ مِنْهُ
وَهُوَ فِي الْآخِرَةِ مِنَ الْخَاسِرِينَ ﴿٨٥﴾

**85** ఎవరయినా ఇస్లాంను కాకుండా మరో ధర్మాన్ని అన్వేషిస్తే అతని ధర్మం స్వీకరించబడదు. అలాంటి వ్యక్తి పరలోకంలో నష్టపోయిన వారిలో చేరిపోతాడు.

كَيْفَ يَهْدِي اللَّهُ قَوْمًا كَفَرُوا بَعْدَ إِيمَانِهِمْ وَشَهِدُوا
أَنَّ الرَّسُولَ حَقٌّ وَجَاءَهُمُ الْبَيِّنَاتُ وَاللَّهُ لَا يَهْدِي
الْقَوْمَ الظَّالِمِينَ ﴿٨٦﴾

**86** (తొలుత) విశ్వసించి, ఈయన ప్రవక్త అనే విషయం సత్యమేనని సాక్ష్యం (కూడా) యిచ్చి, తీరా తమ వద్దకు స్పష్టమైన సూచనలు వచ్చేసిన మీదట అవిశ్వాసులైపోయిన వారికి అల్లాహ్ సన్మార్గం ఎలా చూపుతాడు? అల్లాహ్ ఇటువంటి దుర్మార్గులకు దారి చూపడు.

---

పరిమితులను దాటి పోవటంగానీ, తన కార్య పరిధిని కాకుండా మరో పనిని చేయటం గానీ చేయజాలదు. మరి అటువంటప్పుడు మీరు ఆ శక్తిమంతుని సమక్షంలో తలవంచటానికి ఎందుకు తటపటాయిస్తున్నారు? తదుపరి వాక్యంలో ప్రతి ప్రవక్తను, అల్లాహ్ తరఫు నుంచి అవతరించిన ప్రతి గ్రంథాన్ని ఎలాంటి భేదభావం లేకుండా నమ్మటం తప్పనిసరి అని చెప్పి, వాటిని విశ్వసించవలసిన తీరుతెన్నులను విశదీకరించిన మీదట, ఇస్లాం తప్ప మార్గాంతరం లేదనీ, ఇతరత్రా మార్గాలను అనుసరించిన వారి నొసట నష్టం, పరాభవం మాత్రమే లిఖించబడి ఉంటుందని స్పష్టపరచటం జరిగింది.

86. అంటే, ఆయా కాలాల్లో వచ్చిన ప్రవక్తలందరూ సత్యవంతులనీ, వారు అందజేసిన

**87** వారి పాపఫలంగా వారిపై అల్లాహ్ శాపం, దూతల, సమస్త జనుల శాపం పడుతుంది.

أُولَٰئِكَ جَزَاؤُهُمْ أَنَّ عَلَيْهِمْ لَعْنَةَ اللَّهِ وَالْمَلَائِكَةِ وَالنَّاسِ أَجْمَعِينَ ﴿٨٧﴾

**88** ఈ (శాపగ్రస్త) స్థితిలో వారు కలకాలం ఉంటారు. వారి శిక్షను తగ్గించటంగానీ, వారికి గడువు ఇవ్వటం గానీ జరగదు.

خَالِدِينَ فِيهَا لَا يُخَفَّفُ عَنْهُمُ الْعَذَابُ وَلَا هُمْ يُنظَرُونَ ﴿٨٨﴾

**89** అయితే ఆ తరువాత ఎవరు పశ్చాత్తాపం చెంది, తమ నడవడికను సరిదిద్దుకుంటారో (వారు రక్షించబడ తారు). నిశ్చయంగా అల్లాహ్ క్షమించే వాడు, కరుణించేవాడు.[87]

إِلَّا الَّذِينَ تَابُوا مِن بَعْدِ ذَٰلِكَ وَأَصْلَحُوا فَإِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿٨٩﴾

సందేశం దైవసందేశమని, వారిపై అవతరించిన గ్రంథాలు, సహీఫాలు అల్లాహ్ తరఫు నుంచి అవతరించినవేనని మనస్ఫూర్తిగా నమ్మటం అన్నమాట. అయితే దివ్య ఖుర్ఆన్ అంతిమ దైవగ్రంథం కావటం వల్ల, దాని రాకతో వెనుకటి గ్రంథాలలోని ఆదేశాలన్నీ రద్దయిపోతాయి. ఇప్పుడు కేవలం దివ్య ఖుర్ఆన్ మాత్రమే ఆచరణ యోగ్యం.

87. ఈ వాక్యానికి పూర్వరంగం ఏమిటంటే మదీనాకు చెందిన అన్సారులలో ఒక వ్యక్తి ధర్మభ్రష్టుడై, ముష్రిక్కులతో చేరిపోయాడు. కాని త్వరలోనే అతనికి జ్ఞానోదయం అయి, పశ్చాత్తాపంతో కుంచించుకుపోయాడు. తాను గనక తిరిగి రుజువర్తనుడు కాదలిస్తే తన పశ్చాత్తాపం స్వీకారయోగ్యమవుతుందా?! అసలు తనకు తౌబా చేసుకునే అవకాశం ఉందా? (హల్ లీ మిన్ తౌబతిన్?) అని మరొకరి ద్వారా మహాప్రవక్త (స)ను అడిగించాడు. అప్పుడు ఈ ఆయతు అవతరించింది. ఈ ఆయతుల ద్వారా బోధపడే ఒక ముఖ్య విషయం ఏమిటంటే ధర్మం నుంచి మరలిపోవటం (ఇర్తిదాద్) అన్నది చాలా పెద్ద పాపమే. ఎందుకంటే ఒకసారి ఒక విషయాన్ని సత్యమని కనుగొన్న పిమ్మట దాన్ని విడనాడటమంటే అది మనిషిలోని దురహంకారానికి, వైరభావానికి, ఆంతర్యంలోని అక్కసుకు ప్రబల తార్కాణం. ఈ వైఖరికి ఒడిగట్టిన వారిని కఠినంగా శిక్షించాల్సిందే. అయితే చేసిన తప్పుపై సిగ్గుతో కుమిలిపోయి, చిత్తశుద్ధితో రుజుమార్గం వైపుకు గనక మరలివస్తే, అలాంటి వారి విషయంలో అల్లాహ్ క్షమాశీలి అని మరువరాదు.

**90** ఎవరు విశ్వసించిన మీదట అవిశ్వాస వైఖరికి[88] ఒడిగడతారో, ఆ తరువాత అవిశ్వాసంలో మరింత పెచ్చరిల్లుతారో వారి పశ్చాత్తాపం సుతరామూ స్వీకరించ బడదు. అపమార్గం పాలైన వారంటే వీరే.[89]

إِنَّ الَّذِينَ كَفَرُوا بَعْدَ إِيمَانِهِمْ ثُمَّ ازْدَادُوا كُفْرًا لَّن
تُقْبَلَ تَوْبَتُهُمْ وَأُولَٰئِكَ هُمُ الضَّالُّونَ ﴿٩٠﴾

**91** మరెవరు అవిశ్వాసానికి ఒడిగట్టి, అవిశ్వాసులుగానే మరణించారో వారిలో ఎవరయినాసరే భూమి నిండా బంగారం సమర్పించినా, తమ పాపానికి పరిహా

إِنَّ الَّذِينَ كَفَرُوا وَمَاتُوا وَهُمْ كُفَّارٌ فَلَن يُقْبَلَ
مِنْ أَحَدِهِم مِّلْءُ الْأَرْضِ ذَهَبًا وَلَوِ افْتَدَىٰ بِهِ

88. ఈ ఆయతులో వారికి విధించబడే శిక్ష వివరించబడింది. ధర్మం నుంచి మరలిపోయిన మీదట పశ్చాత్తాపం చెందకుండా జీవితాంతం అవిశ్వాసులుగానే ఉండి, అవిశ్వాసులుగానే మరణించిన వారికి ఈ శిక్ష తప్పదు.

89. జీవితాంతం తలబిరుసులుగా వ్యవహరించి గుండెలోని ప్రాణం గొంతుదాటి బయటికి వస్తున్నప్పుడు చెందే పశ్చాత్తాపం గురించి యిక్కడ చెప్పటం జరిగింది. నిజానికి దేవుడు తన పశ్చాత్తాప స్వీకార ద్వారాన్ని ఎప్పుడూ తెరిచే ఉంచుతాడు. ఇంతకు ముందు వచ్చిన ఆయతులో పశ్చాత్తాపం స్వీకరించబడుతుందని చెప్పబడిన విషయం ఇందుకు ప్రబల నిదర్శనం. అదీగాక దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ పదే పదే పశ్చాత్తాప (తౌబా) ప్రాముఖ్యాన్ని, దాని స్వీకృతిని గురించి విశదపరచాడు. ఉదాహరణకు : 1. "ఆయనే తన దాసుల నుండి పశ్చాత్తాపాన్ని స్వీకరిస్తాడు" (షూరా–25). 2. "అల్లాహ్‌యే తన దాసుల పశ్చాత్తాపాన్ని ఆమోదిస్తాడని వారికి తెలియదా?" (తౌబా– 104). హదీసులలో కూడా ఈ అంశం సవివరంగా వచ్చింది. కనుక పై ఆయతులో వచ్చిన పశ్చాత్తాపం మరణ ఘడియల్లో చెందే పశ్చాత్తాపం అన్నమాట! ఇటువంటి పశ్చాత్తాపం ఆమోదయోగ్యం కాజాలదు. దివ్య ఖుర్‌ఆన్‌లోనే వేరొకచోట చెప్పబడినట్లు – "దుష్కార్యాలకు ఒడిగడుతూ ఉండే వారిలో ఎవరికయినా మరణ ఘడియ దాపురించినపుడు, అతను 'నేను పశ్చాత్తాపం చెందుతున్నాను' అని అంటాడు. కాని అతని పశ్చాత్తాపం ఆమోదించబడదు" (అన్ నిసా – 18). హదీసులో ఇలా ఉంది : "అల్లాహ్ తన దాసునికి మరణ వెక్కిళ్లు రాకుండా ఉన్నంత వరకూ అతని పశ్చాత్తాపాన్ని స్వీకరిస్తాడు" (ముస్నదె అహ్మద్, తిర్మిజీ – ఫైజుల్ ఖదీర్, అల్ జామివుస్స గీర్ వివరణ ఆధారంగా).

أُولَٰئِكَ لَهُمْ عَذَابٌ أَلِيمٌ وَمَا لَهُم مِّن نَّاصِرِينَ ﴿٩١﴾

రంగా ఇచ్చినా సరే అది స్వీకారయోగ్యం అవదు. వ్యథాభరితమైన శిక్షకు పాత్రులయ్యే వారంటే వీరే. వీరిని ఆదుకునే వాడెవడూ ఉండడు.[90]

90. హదీసులో ఇలా ఉంది : ప్రళయదినాన అల్లాహ్ ఒక నరకవాసిని అడుగుతాడు, 'ఒకవేళ నీ దగ్గర భూమండలం నిండా సంపద, సామగ్రి ఉంటే, ఈ నరకశిక్ష నుంచి విముక్తి పొందటానికి నీవు దాన్ని పరిహారంగా ఇవ్వగలవా?' అని. దానికి అతను 'ఇస్తానం'టాడు. అప్పుడు అల్లాహ్ అతనికి ఇలా చెబుతాడు : ప్రపంచంలో నేను నీకు ఇంతకన్నా చాలా సులభమైన పని చెప్పాను, నాకు భాగస్వాములుగా మరెవరినీ నిలబెట్టవద్దని. కాని నువ్వు మాత్రం ఆ పని (షిర్క్ చేయటం) మానుకోలేదు (ముస్నదె అహ్మద్ – ఇబ్నె కసీర్). దీని ద్వారా తెలిసేదేమంటే అవిశ్వాసి కొరకు శాశ్వతమయిన నరక శిక్ష ఉంటుంది. అతడు ఇహలోకంలో ఏవైనా మంచిపనులు చేసి వున్నప్పటికీ అతనిలోని తిరస్కార వైఖరి మూలంగా అవి వృధా అయిపోతాయి. హదీసులో చెప్పబడినట్లు; అబ్దుల్లా బిన్ జద్ఆన్ చాలా మంచివాడు, అతిథి మర్యాదచేసేవాడు, పేదలను పోషించేవాడు, బానిసలకు విముక్తి వొసగుతూ ఉండేవాడు, మరి అతని ఈ సత్కర్మలు అతనికి లాభదాయకం అవుతాయా? అని ఎవరో అడగ్గా, "కావు. ఎందుకంటే అతను జీవితంలో ఒక్క రోజు కూడా తన పాపాల మన్నింపుకై తన ప్రభువును వేడుకోలేదు" అని మహాప్రవక్త (సఅసం) చెప్పారు (సహీహ్ ముస్లిం – కితాబుల్ ఈమాన్).

(నేడు మనం చూస్తూ ఉంటాం – లోక కళ్యాణం, మానవ సంక్షేమం పేరిట చాలామంది చాలా మంచి పనులు చేస్తుంటారు. ఉదాహరణకు ఆసుపత్రుల నిర్మాణం, వాటి పర్యవేక్షణ, విద్యాలయాల స్థాపన, ఆపదల్లో వున్న వారిని ఆదుకోవటం, సానుభూతి, సాంత్వనను వెలిబుచ్చటం మొదలగునవి. ఇలాంటి పనులు చేస్తే సరిపోతుందని వాళ్ళంటారు. ఈమాన్ అన్నా, ఇస్లాం అన్నా వారికెలాంటి ఆసక్తి ఉండదు. సాధారణంగా ప్రజలు వారి సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రభావితులవుతారు. వారి సేవలను కొనియాడతారు. బాగానే ఉంది. మానవసేవ చేయటం గొప్ప విషయమే – అందులో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే ఈ పనులు చేయాలని దేవుడు స్వయంగా ఆజ్ఞాపించాడు.

ఈ సత్కార్యాలు దైవసమక్షంలో ఫలించాలంటే, వీటిని నెరవేర్చిన వ్యక్తి పరలోక మోక్షం పొందాలంటే తొలుత అతను "విశ్వసించాలని" హదీసులు చెబుతున్నాయి. అంటే అతను దైవదౌత్యం సత్యమని, పరలోకం తథ్యమని దృఢంగా నమ్మాలి. దేవుని

**92** మీకు ప్రియాతిప్రియమైన వస్తువుల నుండి మీరు (దైవమార్గంలో) ఖర్చు పెట్టనంత వరకూ మీరు పుణ్య స్థాయికి చేరుకోలేరు.[91] మీరు ఖర్చుపెట్టేదంతా అల్లాహ్‌కు తెలుసు.[92]

لَنْ تَنَالُوا الْبِرَّ حَتّٰى تُنْفِقُوْا مِمَّا تُحِبُّوْنَ ؕ وَمَا تُنْفِقُوْا مِنْ شَیْءٍ فَاِنَّ اللّٰهَ بِهٖ عَلِیْمٌ ﴿٩٢﴾

ఏకత్వం (తౌహీద్) పట్ల దృఢవిశ్వాసం కలిగి ఉండాలి. ఇస్లాంలోని ఆరాధనలను తన జీవితంలో అవలంబించాలి. ఆ తరువాత పైన పేర్కొనబడిన సంక్షేమ కార్యక్రమాలలో హృదయపూర్వకంగా పాల్గొనాలి. అప్పుడు ఈ సత్కార్యాలన్నీ దైవాదేశానికనుగుణంగా నెరవేర్చినట్లుగా పరిగణించబడతాయి. పరలోకంలో వీటికి పుణ్యఫలం ఇన్‌షా అల్లాహ్ (దైవం తలిస్తే) తప్పకుండా లభిస్తుంది. దీనికి బదులుగా అతడు దైవాన్ని విశ్వసించకుండా, ఈ మంచిపనులు దైవాదేశాల్లోనివి అని తలపోయకుండా చేసినట్లయితే – ఇహలోకంలో అతనికి పేరుప్రతిష్ఠలు ప్రాప్తించవచ్చునేమో గాని పరలోకంలో మాత్రం లభించే పుణ్యఫలం ఏమీ ఉండదు. కాబట్టి ప్రతి ఒక్కరూ మొదట అల్లాహ్‌ను, ఆయన ప్రవక్త (స)ను విశ్వసించి, తమ సకల సదాచరణల ప్రధాన ఉద్దేశ్యం దైవం మరియు దైవప్రవక్తల మెప్పు పొందటమేనని భావించి తదనుగుణంగా మసలుకోవాలి – అనువాదకుడు).

రెండో విషయం ఏమిటంటే అక్కడ ఏ వ్యక్తీ భూమండలమంత బంగారాన్ని పరిహారంగా యిచ్చినా నరకశిక్ష నుంచి బయటపడలేడు. అసలు అక్కడ ఎవరివద్దా ఏమీ ఉండదు. ఒకవేళ ఉన్నా భూమి అంతటి నిధిని సమర్పించుకున్నా శిక్షనుంచి ముక్తి లభించదు. ఎందుకంటే పరిహారం తీసుకుని వదలిపెట్టే స్థలం కాదది. వేరొకచోట సెలవీయబడినట్లు "అతని నుంచి ఏదైనా ప్రతిఫలం తీసుకోవటం జరగదు, ఏ సిఫారసూ అతనికి ప్రయోజనకరం కాజాలదు" (అల్ బఖర–123)."ఆ రోజు క్రయ విక్రయాలు జరగటంగానీ, మిత్రుల సాయం పొందటంగానీ జరగదు" (ఇబ్రాహీం–31).

91. అరబీలో **'బిర్ర్'** అని వచ్చింది. బిర్ర్ (సత్కార్యం, పుణ్యం) అంటే యిక్కడ సదాచరణ లేక స్వర్గం అని అర్థం (ఫత్‌హుల్ ఖదీర్). ఈ ఆయతు అవతరించినపుడు మదీనాలో స్థితిమంతుడైన హజ్రత్ అబూ తల్హా అన్సారీ (రజి) దైవప్రవక్త (స) సన్నిధికి వచ్చి, "ఓ దైవప్రవక్తా! బైరుహా తోట నాకు అన్నిటికంటే ప్రియమైనది. కాబట్టి నేను దాన్ని దైవప్రీతి నిమిత్తం దానం చేయదలిచాను" అని విన్నవించుకున్నారు. దానికి ఆయన (స), "అదెంతో లాభదాయకమైన తోట కదా! దాన్ని నువ్వు నీ బంధువులకు పంచిపెడితే బావుంటుందేమో!" అని సలహా ఇచ్చారు. అందుచేత ఆయన ఆ తోటను తన బంధువులకు, బాబాయి, పెత్తండ్రి కుమారులకు పంచిపెట్టారు (ముస్నదె అహ్మద్).

كُلُّ الطَّعَامِ كَانَ حِلًّا لِّبَنِيٓ إِسْرَآءِيلَ إِلَّا مَا حَرَّمَ
إِسْرَآءِيلُ عَلَىٰ نَفْسِهِۦ مِن قَبْلِ أَن تُنَزَّلَ التَّوْرَىٰةُ قُلْ
فَأْتُوا بِالتَّوْرَىٰةِ فَاتْلُوهَآ إِن كُنتُمْ صَٰدِقِينَ ﴿٩٣﴾

**93** తౌరాతు గ్రంథం అవతరించక పూర్వం, ఇస్రాయీల్ (యాఖూబు) తన కోసం నిషేధించుకున్న వస్తువులు తప్ప ఇతర ఆహార పదార్థాలన్నీ ఇస్రాయీల్ వంశస్థుల కొరకు ధర్మ సమ్మతంగానే ఉండేవి. 'మీరు సత్యవంతులే అయితే తౌరాతును తీసుకుని రండి, దాన్ని చదివి వినిపించండి'[93] అని (ఓ ముహమ్మద్!) వారికి చెప్పు.

ఇదేవిధంగా మరెంతో మంది సహాబీలు తాము అమితంగా ప్రేమించే వస్తువులను దైవమార్గంలో ఖర్చుచేశారు. **'మిమ్మా తుహిబ్బూన్'** అని ఆయతులో అనబడింది. మీరు ప్రేమించే వస్తువులన్నింటినీ దానం చేయమని దీని భావం కాదు. 'మీరు ప్రేమించే వస్తువుల్లో నుంచి' అని దీనికి అర్థం వస్తుంది. కాబట్టి దానధర్మాలు చేసే సమయంలో మంచి వస్తువులను దానంగా ఇవ్వాలి. అత్యుత్తమమైన, పరిపూర్ణమైన స్థాయిని పొందటానికి ఇదే పద్ధతిని అవలంబించాలి. అయితే సాధారణమైన లేక తమ అవసరానికి మించిన వస్తువులను లేక తాము ఉపయోగించిన పాత వస్తువులను దానం చేయకూడదనీ, వాటికి పుణ్యం లభించదని దాని భావం ఎంతమాత్రం కాదు. ఇలాంటి వస్తువులను కూడా దానం చేయవచ్చు. వీటికి కూడా పుణ్యం లభిస్తుంది. కాని పరిపూర్ణమైన, అత్యుత్తమమైన స్థానం మాత్రం అమితంగా ప్రేమించే వస్తువులను దానం చేసినప్పుడే దక్కుతుంది.

92. మీరు ఇచ్చే వస్తువు నాసిరకమో, నాణ్యమైనదో అల్లాహ్‌కు బాగా తెలుసు. మనస్ఫూర్తిగా దానం చేశారో, అన్య మనస్కంగా చేశారో కూడా ఆయనకు తెలుసు. దాని ప్రకారమే ఆయన మీకు పుణ్యఫలం ప్రసాదిస్తాడు.

93. ఈ ఆయతు, దీని తరువాతి రెండు ఆయతులు యూదుల ఆక్షేపణలకు సమాధానంగా అవతరించాయి. ఇంతకీ ఆ ఆక్షేపణలేమిటీ? అంటే కొంతమంది యూదులు మహాప్రవక్త(స)నుద్దేశించి ఇలాఅన్నారు:"మీరు ఒకవైపు ఇబ్రాహీము అనుయాయులం అని చెప్పుకుంటూనే మరోవైపు ఒంటె మాంసం తింటున్నారాయె. మరి చూడబోతే ఇబ్రాహీము ధర్మంలో ఒంటె మాంసం, ఒంటెపాలు నిషేధించబడ్డాయి." దీనికి జవాబుగా అల్లాహ్ ఏమన్నాడంటే; యూదుల ఆరోపణ నిరాధారమైనది. ఇబ్రాహీము (అలైహిస్సలాం) ధర్మంలో ఈ రెండు వస్తువులు నిషిద్ధం (హరామ్)గా లేవు. కాకపోతే ఇస్రాయీలు (యాఖూబు) తనంతటతానుగా కొన్ని వస్తువులను తన కోసం

**94** దీని తరువాత కూడా ఎవరయినా అల్లాహ్‌కు అబద్ధాన్ని ఆపాదిస్తే వారే దుర్మార్గులవుతారు.

فَمَنِ افْتَرٰى عَلَى اللّٰهِ الْكَذِبَ مِنْۢ بَعْدِ ذٰلِكَ فَاُولٰٓئِكَ هُمُ الظّٰلِمُوْنَ ﴿٩٤﴾

**95** వారికి చెప్పు: "అల్లాహ్ సత్యం పలికాడు. కనుక మీరంతా ఏకాగ్రచిత్తం కల ఇబ్రాహీము ధర్మాన్నే అనుసరించండి. ఆయన బహుదైవోపాసకులలోని వాడు కాడు."

قُلْ صَدَقَ اللّٰهُ فَاتَّبِعُوْا مِلَّةَ اِبْرٰهِيْمَ حَنِيْفًا وَمَا كَانَ مِنَ الْمُشْرِكِيْنَ ﴿٩٥﴾

**96** నిశ్చయంగా మానవుల కొరకు ప్రప్రథమంగా ఖరారు చేయబడిన (దైవ) గృహం బక్కాలో (మక్కాలో) ఉన్నదే.[94] అది శుభప్రదమైనది, సమస్త లోకవాసులకు మార్గదర్శకం కూడాను.

اِنَّ اَوَّلَ بَيْتٍ وُّضِعَ لِلنَّاسِ لَلَّذِيْ بِبَكَّةَ مُبٰرَكًا وَّهُدًى لِّلْعٰلَمِيْنَ ﴿٩٦﴾

నిషేధించుకున్నారు. ఆ వస్తువులే ఈ ఒంటె మాంసం, ఒంటె పాలు. (మొక్కుబడి మూలంగానో, అనారోగ్యం కారణంగానో ఆయన ఈ నిర్ణయానికి వచ్చారు). హజ్రత్ యాఖూబుగారి ఈ నిర్ణయం కూడా తౌరాతు గ్రంథం అవతరించక పూర్వం జరిగింది. మరి తౌరాతు గ్రంథమేమో ఇబ్రాహీము, యాఖూబుల చాలాకాలం తరువాత వచ్చింది. మరలాంటప్పుడు మీరు ఇలాంటి అభ్యంతరాలను ఎలా లేవనెత్తుతున్నారు? అదీగాక మీరు (యూదులు) పాల్పడే కొన్ని దుర్మార్గాల, దురాగతాల మూలంగానే తౌరాతులో కొన్ని వస్తువులు నిషేధించబడ్డాయి (అల్ అన్ ఆమ్ సూరా:146, నిసా సూరా: 160). మీకు అనుమానముంటే తౌరాతు గ్రంథం తెచ్చి చదవండి – హజ్రత్ ఇబ్రాహీం కాలంలో ఈ వస్తువులు నిషిద్ధంగా ఖరారు కాలేదన్న వాస్తవం మీకే తెలుస్తుంది. మీపైన సయితం కొన్ని ఆహారపదార్థాలు నిషేధించబడ్డాయి. దానిక్కారణం మీ తలబిరుసుతనమే. అంటే దానికి శిక్షగా అవి మీకు నిషేధించబడ్డాయన్నమాట! (ఐసరుత్తఫాసీర్).

94. యూదుల రెండో ఆక్షేపణకు జవాబిది. 'బైతుల్ మఖ్దిస్' అన్నిటికన్నా మొదటి ఆరాధనా కేంద్రం అయి ఉండగా ముహమ్మద్ (స) తన ముఖాన్ని 'కాబా గృహం' వైపుకు ఎందుకు త్రిప్పుకున్నారు?' అని వారు ప్రశ్నించేవారు. దీనికి సమాధానంగా, మీరు చెప్పే ఈ మాట కూడా నిజమయింది కాదనీ, దైవారాధన కోసం నిర్మించబడిన మొట్టమొదటి దైవగృహం మక్కా నగరంలోనున్న కాబా గృహమేనని చెప్పబడింది.

**97** అందులో స్పష్టమయిన సూచనలున్నాయి. మఖామె ఇబ్రాహీం (ఇబ్రాహీం నిలబడిన స్థలం) ఉన్నది. అందులోకి ప్రవేశించినవాడు రక్షణ పొందుతాడు.[95] అక్కడికి వెళ్ళే స్థోమతగలవారికి, ఆ గృహ (యాత్ర) హజ్ చేయటాన్ని అల్లాహ్ విధిగా[96] చేశాడు. మరెవరయినా (ఈ ఆజ్ఞను శిరసావహించటానికి) నిరాకరిస్తే అల్లాహ్‌కు సమస్త లోకవాసుల అవసరం ఎంతమాత్రం లేదు.[97]

فِيهِ آيَاتٌ بَيِّنَاتٌ مَّقَامُ إِبْرَاهِيمَ ۖ وَمَن دَخَلَهُ كَانَ آمِنًا ۗ وَلِلَّهِ
عَلَى النَّاسِ حِجُّ الْبَيْتِ مَنِ اسْتَطَاعَ إِلَيْهِ سَبِيلًا ۚ وَمَن
كَفَرَ فَإِنَّ اللَّهَ غَنِيٌّ عَنِ الْعَالَمِينَ ﴿٩٧﴾

**98** "ఓ గ్రంథవహులారా! మీరు అల్లాహ్ ఆయతుల(వాక్యాల)ను ఎందుకు తిరస్కరిస్తున్నారు? మీరు చేసే కర్మలకు అల్లాహ్ సాక్షిగా ఉన్నాడు" అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు.

قُلْ يَا أَهْلَ الْكِتَابِ لِمَ تَكْفُرُونَ بِآيَاتِ اللَّهِ وَاللَّهُ
شَهِيدٌ عَلَىٰ مَا تَعْمَلُونَ ﴿٩٨﴾

95. ఈ ప్రదేశంలో హత్యాకాండ సాగించటం, రక్తపాతం సృష్టించటం, జంతువులను వేటాడటం, ఆఖరికి చెట్లను నరకటం కూడా నిషిద్ధమే (సహీహైన్).

96. "వెళ్ళే స్థోమత ఉంటే...." అంటే ప్రయాణ ఖర్చులు, వస్తుసామగ్రిని సమకూర్చుకోగలిగితే అని అర్థం. దీంతోపాటు హజ్ యాత్రకై పరిస్థితులు సానుకూలంగా ఉండాలి. వెళ్ళే రూటులో శాంతియుత పరిస్థితులు నెలకొని ఉండాలి. ధనమాన ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం పొంచి ఉండకూడదు. అలాగే యాత్రీకుడు అంతదూరం ప్రయాణం చేయగలిగేందుకు ఆరోగ్యవంతంగా ఉండాలి. స్త్రీలు యాత్రకు బయలుదేరితే వారివెంట మహ్రమ్ బంధువులు ఉండాలి (ఫత్‌హుల్ ఖదీర్). స్థోమత ఉన్న ప్రతి ఒక్కరూ హజ్ చేయటం విధి అని ఈ ఆయతు సూచిస్తోంది. కాగా; జీవితంలో కేవలం ఒకసారి హజ్ చేయటం మాత్రమే విధి (ఫర్జ్) అని హదీసుల ద్వారా తేటతెల్లం అవుతోంది (తఫ్సీర్ ఇబ్నె కసీర్).

97. శక్తిస్థోమతలు ఉండి కూడా హజ్ చేయడానికి నిరాకరిస్తే అది కుఫ్ర్ (తిరస్కారవైఖరి) అవుతుందని ఖుర్ఆన్ ప్రకటించింది. హదీసులలో కూడా ఇలాంటి వారు తీవ్రంగా హెచ్చరించబడ్డారు. కనుక హజ్ చేయటం విధి అన్న విషయంలో ఇక ఎలాంటి సందేహమూ మిగిలుండదు (తఫ్సీర్ ఇబ్నె కసీర్).

قُلْ يَا أَهْلَ الْكِتَابِ لِمَ تَصُدُّونَ عَنْ سَبِيلِ اللَّهِ مَنْ آمَنَ
تَبْغُونَهَا عِوَجًا وَأَنْتُمْ شُهَدَاءُ ۗ وَمَا اللَّهُ بِغَافِلٍ
عَمَّا تَعْمَلُونَ ﴿٩٩﴾

**99** "గ్రంథవహులారా! అల్లాహ్ మార్గం నుంచి మీరు విశ్వసించినవారిని ఎందుకు అడ్డుకుంటున్నారు? (ఇదే సన్మార్గం అన్న దానికి) మీరు సాక్షులై[98] ఉండి కూడా అందులో లోపాలు వెతికే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారు? అల్లాహ్ మీ చేష్టల పట్ల పరధ్యానానికి లోనై లేదు" అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِنْ تُطِيعُوا فَرِيقًا مِنَ الَّذِينَ أُوتُوا
الْكِتَابَ يَرُدُّوكُمْ بَعْدَ إِيمَانِكُمْ كَافِرِينَ ﴿١٠٠﴾

**100** విశ్వసించిన ఓ ప్రజలారా! మీరు గ్రంథవహులలోని ఏదయినా వర్గం వారి మాటను విన్నారంటే, వారు మిమ్మల్ని మీ విశ్వాసస్థితి నుంచి అవిశ్వాసులుగా మార్చుతారు.[99]

98. అంటే ఇస్లాం దైవధర్మం అనీ, రుజుమార్గం అనీ మీకు తెలుసు. ఈ ధర్మాన్ని మానవులకు అందజేస్తున్న సందేశహరుడు సత్యసంధుడని కూడా మీకు తెలుసు. మీ ప్రవక్తలపై అవతరించిన, మీరు నిత్యం పారాయణం చేస్తూ ఉండే మీ గ్రంథాలలో కూడా ఈ సంగతి నమోదై ఉంది. అయినా మీరు వక్ర మనస్కులై దారిలో పెడదారి తీస్తారే?!

99. యూదుల కుటిల పన్నాగాలను, మోసపూరిత చేష్టలను, ముస్లిములను పెడత్రోవ పట్టించటానికి వారు చేసే నీచమయిన పనులను ఖండించిన తరువాత ముస్లిములను కూడా అప్రమత్తం చేయటం జరిగింది. మీరు కూడా వారి విషయంలో జాగ్రత్తగా ఉండాలి సుమా! అనుదినం మీకు దైవవాక్యాలు చదివి వినిపిస్తున్నప్పటికీ, దైవ సందేశహరుడు సయితం మీమధ్య ఉన్నప్పటికీ మీరు యూదుల ఎత్తులకు చిత్తయి పోవచ్చు సుమా! జాగ్రత్త!!

దీనికి పూర్వరంగం ఇది : అన్సార్ వర్గానికి చెందిన రెండు తెగలు ఔస్ మరియు ఖజ్రజ్‌లు ఒక సమావేశంలో కూర్చొని పరస్పరం చర్చించుకుంటున్నారు. అప్పుడే షాస్ బిన్ ఖైస్ అనే యూదుడు అటువైపునుంచే సాగిపోయాడు. ఔస్ – ఖజ్రజ్ తెగల వారి మధ్యగల సఖ్యతను, ప్రేమానురాగాల్ని చూసి ఓర్చుకోలేకపోయాడు. ఎందుకంటే ఈ రెండు తెగల మధ్య ఒకప్పుడు బద్ధవైరం ఉండేది. ఇస్లాం పుణ్యమా అని ఆ రెండు తెగలు పాలుతేనియల్లా కలసిపోయాయి. అయితే హిజ్రత్‌కు కొద్దికాలం

**101** మీకు అల్లాహ్ ఆయతులు (వాక్యాలు) చదివి వినిపిస్తుండగా, ఆయన ప్రవక్త మీ మధ్యనుండగా మీరు అవిశ్వాసానికి ఎలా పాల్పడగలరు? ఎవరు అల్లాహ్ (ధర్మము)ను గట్టిగా పట్టుకున్నాడో[100] నిస్సందేహంగా అతడు రుజుమార్గం వైపు దర్శకత్వం వహించ బడినట్లే.

وَكَيْفَ تَكْفُرُونَ وَأَنتُمْ تُتْلَىٰ عَلَيْكُمْ آيَاتُ اللَّهِ وَفِيكُمْ رَسُولُهُ ۗ
وَمَن يَعْتَصِم بِاللَّهِ فَقَدْ هُدِيَ إِلَىٰ صِرَاطٍ مُّسْتَقِيمٍ ﴿١٠١﴾

**102** ఓ విశ్వాసులారా! అల్లాహ్‌కు ఎంతగా భయపడాలో అంతగా భయ పడండి.[101] ముస్లింలుగా తప్ప మరణించ కండి.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اتَّقُوا اللَّهَ حَقَّ تُقَاتِهِ وَلَا تَمُوتُنَّ
إِلَّا وَأَنتُم مُّسْلِمُونَ ﴿١٠٢﴾

---

క్రితమే ఆ రెండు తెగల మధ్య జరిగిన బుఆస్ యుద్ధాన్ని గుర్తుచేసి, అజ్ఞానకాలపు ప్రతీకార భావాలను రగుల్గొలిపే బాధ్యతను యూదులు ఒక యువకుడికి అప్పగిం చారు. ఒకరింకొకరిని రెచ్చగొడుతూ పాడిన పద్యాలను కూడా చదివి వినిపించమని వారతనికి తాకీదు చేశారు. ఆ వ్యక్తి అక్షరాలా చెప్పినట్లే చేశాడు. దాంతో అక్కడి వాతావరణం మారిపోయింది. ఇరు తెగల మధ్య పాత కక్షలు బుసకొట్టాయి. ఒండొ కరిని దూషించుకున్నారు. కడకు కత్తులు దూసుకోవడానికి కూడా సిద్ధమయ్యారు. ఇంకాస్త ఉంటే యుద్ధం మొదలయ్యేదే. అంతలోనే దైవప్రవక్త (సఅసం) వచ్చి, వారికి నచ్చజెప్పటంతో వాళ్లు శాంతించారు. అప్పుడు ఈ ఆయతు మరియు దీని తర్వాత రాబోయే ఆయతులు అవతరించాయి (తఫ్సీర్ ఇబ్నె కసీర్, ఫత్‌హుల్ ఖదీర్).

100. అల్లాహ్‌ను గట్టిగా పట్టుకోవటం (ఏతిసామ్ బిల్లాహ్) అంటే అల్లాహ్ ఆమోదించిన ధర్మాన్నే గట్టిగా పట్టుకోవటం, దాని అనుసరణలో ఎలాంటి అశ్రద్ధను కనబరచకుండా ఉండటం అని భావం.

101. 'ఎంతగా భయపడాలో అంతగా భయపడండి' అంటే ఇస్లాం ఆదేశాలను, విధులను పూర్తిగా పాటించటం, వారించబడిన వాటికి దూరంగా మసలుకోవటం అని భావం. ఈ ఆయతు అవతరించినప్పుడు దైవప్రవక్త సహచరులు ఇందులోని ఆజ్ఞను, అంటే 'ఎంతగా భయపడాలో అంతగా భయపడండి' అనే ఆదేశాన్ని చూసి ఆందోళన చెందారని, అప్పుడు అల్లాహ్ మళ్ళీ **'ఫత్తఖుల్లాహ మస్తతాతుమ్'** (మీరు మీ శక్తికొలది అల్లాహ్‌కు భయపడండి) అనే ఆయతును అవతరింపజేశాడని కొందరు వ్యాఖ్యాతలు చెబుతారు (అంటే ఈ విధంగా రెండవ ఆయతు మొదటి ఆయతును రద్దుపరచిందన్నది

**103** అల్లాహ్ త్రాడును అందరూ కలసి గట్టిగా పట్టుకోండి.[102] చీలిపోకండి.[103] అల్లాహ్ మీపై కురిపించిన దయానుగ్రహాన్ని జ్ఞప్తికి తెచ్చుకోండి–అప్పుడు మీరు ఒండొకరికి శత్రువులుగా ఉండేవారు. ఆయన మీ హృదయాలలో పరస్పరం ప్రేమానురాగాలను సృజించాడు. దాంతో ఆయన అనుగ్రహం వల్ల మీరు ఒకరికొకరు అన్నదమ్ములుగా మారారు. మీరు అగ్ని గుండం ఆఖరి అంచులకు చేరుకోగా, ఆయన మిమ్మల్ని దాన్నుంచి కాపాడాడు. మీరు సన్మార్గం పొందాలని ఈ విధంగా అల్లాహ్ మీకు తన సూచనలను విశద పరుస్తున్నాడు.

وَاعْتَصِمُوا بِحَبْلِ اللّٰهِ جَمِيعًا وَّلَا تَفَرَّقُوا ۠ وَاذْكُرُوا نِعْمَتَ اللّٰهِ
عَلَيْكُمْ إِذْ كُنْتُمْ أَعْدَآءً فَأَلَّفَ بَيْنَ قُلُوبِكُمْ فَأَصْبَحْتُمْ بِنِعْمَتِهٖٓ
إِخْوَانًا ۚ وَكُنْتُمْ عَلٰى شَفَا حُفْرَةٍ مِّنَ النَّارِ فَأَنْقَذَكُمْ
مِّنْهَا ۗ كَذٰلِكَ يُبَيِّنُ اللّٰهُ لَكُمْ اٰيٰتِهٖ لَعَلَّكُمْ تَهْتَدُونَ ﴿١٠٣﴾

వారి అభిప్రాయం). అయితే రెండవ ఆయతును **నాసిఖ్** (రద్దుపరచేది) గా భావించేకంటే **ముబయ్యిన్** (మొదటిదానికి వివరణ)గా భావించటం సరైనది. ఎందుకంటే రెండు ఆయతుల మధ్య సమరసానికి వీలులేని చోట మాత్రమే మొదటి ఆయతు రద్దయినట్లుగా భావించాలి. కాని ఇక్కడ పరిస్థితి వేరు. ఇక్కడ రెండు ఆయతులు పరస్పరం సమరసం చెందటానికి వీలుంది. ఇప్పుడు ఈ ఆయతుకు **'ఫత్తఖుల్లాహ హఖ్ఖ తుఖాతిహీ మస్తతాతుమ్'** (మీరు మీ శక్తికొలది అల్లాహ్‌కు భయపడవలసిన విధంగా భయపడండి) అనే అర్థం వస్తుంది (ఫత్‌హుల్ ఖదీర్).

102. భయపడమని బోధించిన తరువాత అందరూ కలసి దేవుని త్రాటిని గట్టిగా పట్టుకోమని చెప్పటం గమనార్హం. అంటే మానవ సాఫల్యం ఈ రెండు సూత్రాలపైనే ఆధారపడి ఉంది. మానవుల ఐక్యత కూడా ఈ రెండు అంశాల ఆధారంగానే సాధ్యమవుతుంది, సాధ్యమైన తర్వాత అది స్థిరంగానూ ఉంటుంది.

103. **'వలా తఫర్రఖూ'** అంటే చీలిక తీసుకురాకండి, విభేదించుకోకండి అని అర్థం. పై వచనంలో పేర్కొనబడిన రెండు సూత్రాలను గనక మీరు విస్మరించినట్లయితే మీ మధ్య అనైక్యత, చీలిక వస్తుంది. మీరు చెల్లాచెదురైపోతారు. ముస్లిం సమాజంలో పొడసూపిన ముఠాల వెనుక గల చరిత్రను పరిశోధిస్తే ఈ సంగతి విదితమవుతుంది. ఖుర్ఆన్ హదీసులను అవగాహన చేసుకోవటంలో, భావార్థాల విషయంలో స్వల్పమైన

وَلْتَكُنْ مِّنْكُمْ أُمَّةٌ يَّدْعُوْنَ إِلَى الْخَيْرِ وَيَأْمُرُوْنَ بِالْمَعْرُوْفِ
وَيَنْهَوْنَ عَنِ الْمُنْكَرِ ۚ وَأُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ ﴿١٠٤﴾

**104** మేలు వైపుకు పిలిచే, మంచిని చెయ్యమని ఆజ్ఞాపించే, చెడుల నుంచి వారించే ఒక వర్గం మీలో ఉండాలి. ఈ పనిని చేసే వారే సాఫల్యాన్ని పొందుతారు.

وَلَا تَكُوْنُوْا كَالَّذِيْنَ تَفَرَّقُوْا وَاخْتَلَفُوْا مِنْ بَعْدِ مَا جَآءَهُمُ
الْبَيِّنٰتُ ۚ وَأُولٰٓئِكَ لَهُمْ عَذَابٌ عَظِيْمٌ ﴿١٠٥﴾

**105** తమ వద్దకు స్పష్టమయిన నిదర్శనాలు వచ్చేసిన తరువాత కూడా వర్గాలుగా విడిపోయి, విభేదించుకున్న వారి మాదిరిగా మీరు తయారవకండి.[104] మహాశిక్ష ఉన్నది ఇటువంటివారి కోసమే.

వ్యత్యాసాలు సర్వత్రా ఉండేవే. అవగాహనలో గల ఈ వైవిధ్యం ముఠాలకు, వర్గాలకు దారి తీయదు. ప్రవక్త ప్రియ సహచరులలో, వారి శిష్యులైన తాబయీన్‌లలో సయితం ఈ పాటి వ్యత్యాసాలు ఉండేవి. కాని అవి ముస్లిం సమాజంలో ముఠాలకు దారి తెరవలేదు. ఎందుకంటే అవలంబనా విధానంలో స్వల్పమైన తేడా పాడాలున్నప్పటికీ వారి భక్తీ విశ్వాసాలకు కేంద్రబిందువు ఖుర్ఆన్ హదీసులే. అయితే రానురానూ 'వ్యక్తి ప్రాముఖ్యం' పెరిగిపోయింది. వ్యక్తి పట్ల గల అభిమానం అతిశయిల్లి 'రాగాన' పడింది. ఆ రాగానికి అభిమానుల 'తానం' కూడా తోడయింది. ఫలితంగా మతావలంబనలో ఆయా వ్యక్తులు ప్రాధాన్యత యిచ్చిన 'అభిమతం' ఎనలేని ప్రాచుర్యం పొందింది. వారి పేర్లతో ముఠాలు, వర్గాలు పుట్టుకువచ్చాయి. ఆ వ్యక్తులు నొక్కి వక్కాణించిన దృక్పథం, వారి విచారధార ఉంది చూశారూ, అది ప్రథమ స్థానాన్ని ఆక్రమించుకోగా వారి అభిమానులు దైవం మరియు దైవప్రవక్త ప్రవచనాలను ద్వితీయ స్థానానికి దిగజార్చారు. దాంతో ముస్లిం సమాజంలో చీలికల పర్వం మొదలయింది. ఈ చీలికలు దిన దిన ప్రవర్థమానమైనాయి.

104. స్పష్టమయిన నిదర్శనాలు వచ్చిన తరువాత కూడా విభేదాలు సృష్టించిన వారు యూదులు, క్రైస్తవులు. వారి ఈ విభేదాలకు కారణం సత్యమేదో తెలియక కాదు. అన్నీ తెలిసి కూడా వాళ్లు తమ ప్రాపంచిక స్వప్రయోజనాల కోసం, మనోవాంఛల కోసం డొంకతిరుగుడు ధోరణితో చీలికల పర్వాన్ని మొదలెట్టారు. ఉద్దేశ్యపూర్వకంగా నిర్హేతుక వైఖరిపై పాతుకుపోయారు. దివ్య ఖుర్ఆన్ విభిన్న విధాలుగా వారి ఈ వక్రబుద్ధిని ఎండగట్టింది. పెడసరి ధోరణిని మానుకోమని పలువిధాలుగా నచ్చ జెప్పింది. కాని అత్యంత విచారకరమయిన విషయం ఏమిటంటే ఈ (ముస్లిం) సమాజంలోని ముఠా నాయకులు కూడా ఇలాంటి కపట వైఖరినే ప్రదర్శిస్తూ ఉమ్మత్

**106** ఆనాడు కొన్ని ముఖాలు వెలిగిపోతూ ఉంటాయి. మరికొన్ని ముఖాలు నల్లబడి ఉంటాయి.[105] నలుపు ఆవరించి ఉన్న మొహాలు కలిగిన వారి నుద్దేశించి, "మీరు విశ్వసించిన మీదట తిరస్కార వైఖరికి ఒడిగట్టారా? సరే, మీరు తిరస్కరించిన దాని ఫలితంగా శిక్షను చవి చూడండి" (అని అనబడుతుంది).

يَوْمَ تَبْيَضُّ وُجُوهٌ وَتَسْوَدُّ وُجُوهٌ ۚ فَأَمَّا الَّذِينَ اسْوَدَّتْ وُجُوهُهُمْ أَكَفَرْتُم بَعْدَ إِيمَانِكُمْ فَذُوقُوا الْعَذَابَ بِمَا كُنتُمْ تَكْفُرُونَ ﴿١٠٦﴾

**107** తెల్లగా ప్రకాశిస్తున్న మొహాలవారు దైవకారుణ్యంలో ఉంటారు. అందులో వారు కలకాలం ఉంటారు.

وَأَمَّا الَّذِينَ ابْيَضَّتْ وُجُوهُهُمْ فَفِي رَحْمَةِ اللَّهِ ۖ هُمْ فِيهَا خَالِدُونَ ﴿١٠٧﴾

**108** (ఓ ప్రవక్తా!) ఇవి అల్లాహ్ వచనాలు. వాటిని మేము నీకు ఉన్నదున్నట్లుగా చదివి వినిపిస్తున్నాము. లోకవాసులకు అన్యాయం చేయాలన్న తలంపు అల్లాహ్‌కు ఎంతమాత్రం లేదు.

تِلْكَ آيَاتُ اللَّهِ نَتْلُوهَا عَلَيْكَ بِالْحَقِّ ۗ وَمَا اللَّهُ يُرِيدُ ظُلْمًا لِّلْعَالَمِينَ ﴿١٠٨﴾

సంగరితత్త్వానికి తూట్లు పొడుస్తున్నారు. సత్యమేదో, దానికి సంబంధించిన స్పష్టమైన నిదర్శనాలేవో వారికి తెలీకకాదు, తెలుసు. కాని వాళ్లు తమ కాల్పనిక మతాలను అంటిపెట్టుకుని, తమ తెలివితేటలన్నింటినీ – గత సమాజాలలోని సంకుచిత స్వభావులవలే – ఖుర్ఆన్ హదీసులకు వక్రభాష్యం చెప్పటానికి, ఎటు తిప్పీ వాటినుంచి తాము అనుసరిస్తున్న, తమ మత గురువులు చెప్పిన భావాన్ని రాబట్టే అసహ్యకరమైన పనికోసం వెచ్చిస్తున్నారు.

105. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) ఈ ఆయతుకు తాత్పర్యం చెబుతూ (దైవప్రవక్త సంప్రదాయాన్ని ఖచ్చితంగా అనుసరించే) 'అహ్లె సున్నత్ వల్ జమాఅత్' వారి ముఖాలు ప్రకాశిస్తూ ఉంటాయనీ, దీనికి భిన్నంగా ధర్మంలో కొంగ్రొత్త పోకడలు పోయేవారి (అహ్లె బిద్అత్) ముఖాలు వాడిపోయి, నలుపుగా ఉంటాయని చెప్పారు (ఇబ్నె కసీర్, ఫత్హుల్ ఖదీర్). దీనిద్వారా బోధపడేదేమిటంటే, అహ్లె సున్నత్ వల్ జమాఅత్‌వారు అనుసరిస్తున్నదే అసలు ఇస్లాం ధర్మం. ఇకపోతే బిద్అతీలు (కొత్తపుంతలు తొక్కేవారు) పరలోక సాఫల్యానికి మూలమైనటువంటి ఈ ఇస్లాం అనుగ్రహానికి చాలా దూరంలో ఉన్నారు.

**109** ఆకాశాలలోనూ, భూమిలోనూ ఉన్న సమస్తమూ అల్లాహ్‌కే చెందుతుంది. సకల వ్యవహారాలూ అల్లాహ్ వైపుకే మళ్ళించబడతాయి.

وَلِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ۚ وَاِلَى اللّٰهِ تُرْجَعُ الْاُمُوْرُ ﴿١٠٩﴾

**110** మానవుల కోసం ఉనికిలోనికి తీసుకురాబడిన శ్రేష్ఠ సమాజం మీరు. మీరు మంచి విషయాలకై ఆజ్ఞాపిస్తారు, చెడు నుంచి ఆపుతారు, ఇంకా మీరు అల్లాహ్‌ను విశ్వసిస్తారు.[106] గ్రంథ వహులు కూడా విశ్వసించి ఉంటే, అది వారికోసం శ్రేయస్కరం అయ్యేది. వారిలో కొందరు విశ్వాసులు కూడా ఉన్నారు.[107] కాని అత్యధికులు అవిధేయులే.

كُنْتُمْ خَيْرَ اُمَّةٍ اُخْرِجَتْ لِلنَّاسِ تَاْمُرُوْنَ بِالْمَعْرُوْفِ وَتَنْهَوْنَ عَنِ الْمُنْكَرِ وَتُؤْمِنُوْنَ بِاللّٰهِ ۗ وَلَوْ اٰمَنَ اَهْلُ الْكِتٰبِ لَكَانَ خَيْرًا لَّهُمْ ۗ مِنْهُمُ الْمُؤْمِنُوْنَ وَاَكْثَرُهُمُ الْفٰسِقُوْنَ ﴿١١٠﴾

106. ఈ ఆయతులో ముస్లింలు **శ్రేష్ఠ సమాజం** (ఖైరె ఉమ్మత్) గా పిలువబడ్డారు. దానికి ప్రధాన కారణం కూడా తెలుపబడింది – అదేమంటే వారు మంచిని ఆజ్ఞాపిస్తారు, చెడు నుంచి వారిస్తారు. అల్లాహ్ యెడల విశ్వాసం కలిగి ఉంటారు. అంటే ముస్లిం సమాజంలో ఈ మూడు సద్గుణాలు ఉన్నప్పుడే అది శ్రేష్ఠసమాజం అనిపించుకుంటుంది. లేకపోతే అది తన వైశిష్ట్యాన్ని కోల్పోతుంది. ఆ తరువాత గ్రంథవహుల ధోరణి ఖండించబడింది. అది కూడా ముస్లిములకు మేల్కొలుపు లాంటిది. అంటే మంచిని పెంపొందించే, చెడుల నుండి వారించే పనిని విస్మరించిన ఏ జాతికైనాసరే గ్రంథవహులకు పట్టిన గతే పడుతుంది. ఎందుకంటే వాళ్లు "చెడుల నుంచి ఒండొకరిని ఆపే పనిని మానేశారు" (అల్ మాయిద – 79). ఇంతకీ మంచిని పెంపొందించే పని **'ఫర్జె ఐన్'** (వైయక్తిక విధి) క్రిందికి వస్తుందా? 'ఫర్జె కిఫాయ' (సామూహిక విధి) క్రిందికి వస్తుందా? **'ఫర్జె కిఫాయ'** క్రిందికి వస్తుందని చాలామంది పండితులు అభిప్రాయపడ్డారు. అంటే పండితులు, విద్వాంసులు, మేధావులు ఈ కర్తవ్యాన్ని నెరవేరుస్తూ ఉండాలి. ఎందుకంటే మంచిపనులు–చెడుపనులకు సంబంధించిన సరైన షరీఅతు జ్ఞానం వారికే ఉంటుంది. వారు గనక సమాజంలో ఈ సందేశ ప్రదాన బాధ్యతను నిర్వర్తిస్తే సామాన్య ప్రజానీకంపై నుంచి ఆ బరువు తొలగిపోతుంది. ఏ విధంగా సాధారణ సమయంలో జిహాద్ (దైవమార్గంలో పోరాటం) కూడా ఫర్జె కిఫాయ గానే ఉంటుందో ఆ విధంగా అన్నమాట. అంటే సమాజంలో ఒక వర్గం దాన్ని నిర్వర్తిస్తే మిగతా వారందరి తరపున అది సరిపోతుంది.

لَن يَضُرُّوكُمْ إِلَّا أَذًى وَإِن يُقَاتِلُوكُمْ يُوَلُّوكُمُ الْأَدْبَارَ ثُمَّ لَا يُنصَرُونَ ﴿١١١﴾

**111** వారు మీకు ఏమాత్రం హాని కలిగించలేరు – మహా అయితే కొంచెం బాధించటం తప్ప.[108] ఒకవేళ మీతో తలపడవలసిన పరిస్థితే ఏర్పడినట్లయితే వారు మీకు వెన్ను చూపి పారిపోతారు. ఆ తరువాత వారికెలాంటి సహాయమూ లభించదు.

ضُرِبَتْ عَلَيْهِمُ الذِّلَّةُ أَيْنَ مَا ثُقِفُوا إِلَّا بِحَبْلٍ مِّنَ اللَّهِ وَحَبْلٍ مِّنَ النَّاسِ وَبَاءُوا بِغَضَبٍ مِّنَ اللَّهِ وَضُرِبَتْ عَلَيْهِمُ الْمَسْكَنَةُ ذَٰلِكَ بِأَنَّهُمْ كَانُوا يَكْفُرُونَ بِآيَاتِ اللَّهِ

**112** సర్వత్రా వారిపై పరాభవపు దెబ్బ పడుతుంది – వారికి అల్లాహ్ శరణు లేదా ప్రజల నుండి అభయ హస్తం లభిస్తే తప్ప![109] వారు దైవాగ్రహానికి పాత్రులై

107. ఉదాహరణకు అబ్దుల్లాహ్ బిన్ సలామ్ లాంటివారు. ఆయన మొదట్లో యూదుడే. కాని తరువాత ఇస్లాం స్వీకరించారు. ఇలాంటి విశ్వాసపాత్రుల సంఖ్య చాలా తక్కువ.

108. బాధపెట్టడం (అజన్) అంటే ఇక్కడ అర్థం అపనిందలు మోపటం, అబద్ధాలు కల్పించటం. వీటి ద్వారా ముస్లింలను ఎంత బాధపెట్టినప్పటికీ ముఖాముఖీ అయినప్పుడు మాత్రం వారు మిమ్మల్ని ప్రతిఘటించలేరు. పైగా తోకముడిచి తిరోన్ముఖులవుతారు. ఎట్టకేలకు జరిగింది కూడా అదే. మదీనా నగరం నుంచి యూదులు గెంటివేయబడ్డారు. ఆపైన ఖైబరు కూడా కైవసమయింది. అక్కడి నుంచి కూడా యూదులు తరిమివేయబడ్డారు. అనంతరం సిరియా ప్రాంతంలోని క్రైస్తవులు ముస్లింల చేతిలో పరాజయాన్ని చవిచూశారు. దీనికి ప్రతీకారంగా అన్నట్లు శిలువ యుద్ధాలలో క్రైస్తవులు ముస్లింలపై అప్రతిహతంగా దాడులు చేశారు. 'బైతుల్ ముఖద్దస్'ను ముస్లింల నుంచి స్వాధీనం కూడా చేసుకున్నారు. అయితే 90 సంవత్సరాల తరువాత సుల్తాన్ సలాహుద్దీన్ అయ్యూబీ దానిని క్రైస్తవుల చేతుల్లో నుంచి విడిపించారు. అయితే ఈనాడు ముస్లింల విశ్వాస మాంద్యం వల్లనైతేనేమీ, జియోనిస్టుల కుయుక్తుల వల్లనైతేనేమీ "బైతుల్ మఖ్దిస్" మరోసారి ముస్లింల నుంచి చేజారిపోయింది. కాని పరిస్థితుల ఈ స్వరూపం మారకపోదు. ముఖ్యంగా హజ్రత్ ఈసా (అలైహిస్సలాం) రాకతో క్రైస్తవం అంతమై ఇస్లాం ఆధిక్యత నొందుతుంది. సహీహ్ హదీసులు ఈ విషయాన్ని ధృవపరుస్తున్నాయి (ఇబ్నె కసీర్).

109. దైవాగ్రహానికి గురైన కారణంగా యూదులపై అవమానం, దైన్యావస్థ నెట్టివేయబడ్డాయి. తాత్కాలికంగా ఈ దుస్థితి నుంచి వారు బయటపడే మార్గాలు రెండు. ఒకటి : వారు దేవుని శరణు పొందాలి. అంటే వారు ఇస్లాం స్వీకరించాలి. లేదా ఇస్లామీయ రాజ్యంలో 'జిజ్‌యా'ను చెల్లించి 'జిమ్మీ'లు (బాధ్యత తీసుకోబడినవారు) గా ఉండాలి. రెండు :

وَيَقْتُلُونَ الْأَنْبِيَاءَ بِغَيْرِ حَقٍّ ۚ ذَٰلِكَ بِمَا عَصَوْا
وَّكَانُوا يَعْتَدُونَ ﴿١١٢﴾

పోయారు. వారికి దీనావస్థ అంటగట్ట బడింది. వారి ఈ స్థితికి కారణమేమి టంటే వారు అల్లాహ్ ఆయతులను తిరస్క రించేవారు, అన్యాయంగా ప్రవక్తలను చంపివేసేవారు. వారి అవిధేయతకు, అతిక్రమణలకు[110] శాస్తి ఇది!

لَيْسُوا سَوَاءً ۗ مِنْ أَهْلِ الْكِتَابِ أُمَّةٌ قَائِمَةٌ يَتْلُونَ
آيَاتِ اللَّهِ آنَاءَ اللَّيْلِ وَهُمْ يَسْجُدُونَ ﴿١١٣﴾

**113** వారంతా ఒకలాంటివారు కారు. ఈ గ్రంథవహులలోని ఒక వర్గం వారు (సత్యంపై) నిలకడగా ఉన్నారు. వారు రాత్రి సమయాల్లో కూడా దైవవాక్యాలను పారా యణం చేస్తారు, సాష్టాంగపడతారు.

يُؤْمِنُونَ بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ وَيَأْمُرُونَ
بِالْمَعْرُوفِ وَيَنْهَوْنَ عَنِ الْمُنْكَرِ وَيُسَارِعُونَ
فِي الْخَيْرَاتِ ۖ وَأُولَٰئِكَ مِنَ الصَّالِحِينَ ﴿١١٤﴾

**114** అల్లాహ్‌ను, అంతిమదినాన్ని కూడా వారు విశ్వసిస్తారు. మంచిని ఆజ్ఞాపిస్తారు, చెడు నుండి ఆపుతారు. సత్కార్యాల కోసం పరస్పరం పోటీపడతారు. వీరు సజ్జనుల కోవకు చెందినవారు.

وَمَا يَفْعَلُوا مِنْ خَيْرٍ فَلَنْ يُكْفَرُوهُ ۗ وَاللَّهُ
عَلِيمٌ بِالْمُتَّقِينَ ﴿١١٥﴾

**115** వారు ఏ మంచి పనిచేసినా దానికి విలువ ఇవ్వకపోవటం అనేది జరగదు. భయ భక్తులు గలవారి గురించి అల్లాహ్‌కు బాగా తెలుసు.[111]

---

ప్రజల తరఫున అభయం వారికి లభించాలి. ఈ వాక్యానికి రెండు అర్థాలున్నాయి. (1). ఇస్లామీయ రాజ్యానికి బదులు సాధారణ ముస్లింలు వారికి ఆశ్రయమిచ్చి ఉండాలి. ప్రతి ముస్లింకూ ఈ రకమయిన ఆశ్రయం ఇచ్చే హక్కు ఉంది. ఒక సామాన్య ముస్లిం అయినాసరే ఎవరికయినా అభయమిస్తే అతని ఆశ్రయాన్ని కాదనే అధికారం ముస్లిం పరిపాలకులకు లేదని తాకీదు చేయబడింది. లేదా (2). ఏదైనా పెద్ద ముస్లిమేతర శక్తి లేక రాజ్యం ప్రోద్బలం వారికి లభించాలి. ఎందుకంటే వాక్యంలో 'అన్నాస్' అనే పదం వచ్చింది. ఇది విస్తృతమైన అర్థంకల పదం. ఇందులోకి ముస్లింలు, ముస్లిమేతరులు కూడా వచ్చేస్తారు.

110. అంటే – ఎంత బోధపరచినా తమ పెడసరి ధోరణిని, అహంకారాన్ని మానుకోకుండా హద్దు మీరి ప్రవర్తించినందులకు వారిపై పడిన దేవుని దెబ్బ అది.

إِنَّ الَّذِينَ كَفَرُوا لَنْ تُغْنِيَ عَنْهُمْ أَمْوَالُهُمْ وَلَآ أَوْلَادُهُمْ
مِّنَ اللّٰهِ شَيْـًٔا ۖ وَأُولٰٓئِكَ أَصْحٰبُ النَّارِ ۚ هُمْ فِيهَا خٰلِدُونَ ﴿١١٦﴾

**116** ఇకపోతే అవిశ్వాసులు; వారి సంపదగానీ, సంతానంగానీ దైవ సమక్షంలో వారికి ఏమాత్రం పనికిరావు. వారు నరకాగ్నివాసులు. కలకాలం అందులోనే పడి ఉంటారు.

مَثَلُ مَا يُنْفِقُونَ فِي هٰذِهِ الْحَيٰوةِ الدُّنْيَا كَمَثَلِ رِيحٍ فِيهَا
صِرٌّ أَصَابَتْ حَرْثَ قَوْمٍ ظَلَمُوٓا أَنْفُسَهُمْ فَأَهْلَكَتْهُ ۚ وَمَا
ظَلَمَهُمُ اللّٰهُ وَلٰكِنْ أَنْفُسَهُمْ يَظْلِمُونَ ﴿١١٧﴾

**117** ఈ అవిశ్వాసులు ఇహలోక జీవితంలో చేస్తున్న ఖర్చు తీవ్రమయిన చలిగాలులు తగిలి సర్వనాశనమైన[112] దుర్మార్గుల పొలాన్ని పోలినది. అల్లాహ్ వారికెలాంటి అన్యాయమూ చేయలేదు. వాస్తవానికి వారే తమమీద తాము అన్యాయం చేసుకునేవారు.

111. అంటే వెనుకటి ఆయతులలో ఖండించిన విధంగా గ్రంథవహులంతా అటువంటివారు కారు. వారిలోనూ మంచి వారున్నారు. ఉదాహరణకు అబ్దుల్లా బిన్ సలామ్, అసద్ బిన్ ఉబైద్, సాలబ బిన్ సల్‌యహ్, ఉసైద్ బిన్ సల్‌యహ్ మొదలగువారు. అల్లాహ్ వారికి ఇస్లాం భాగ్యాన్ని అనుగ్రహించాడు. నికార్సయిన విశ్వాసుల్లో ఉండే భయభక్తులు, సాత్వికత వారిలో కూడా ఉన్నాయి. అల్లాహ్ వారితోనూ, వారు అల్లాహ్‌తోనూ ప్రసన్నులవుగాక! ; **ఖాయిమతున్** (సత్యంపై నిలకడగా ఉంటారు) అంటే షరీఅతుకు, దైవప్రవక్త(స)కు విధేయత చూపుతారని భావం. **'యస్‌జుదూన్'** అంటే వారు రాత్రిపూట దైవారాధనలో గడుపుతూ, తహజ్జుద్ నమాజులు చేస్తారు. నమాజుల్లో ఖుర్‌ఆన్ పారాయణం చేస్తారు. ఇలాంటి సద్వర్తనుల ప్రస్తావన ముమ్ముందు కూడా రానున్నది.

112. ప్రళయదినాన అవిశ్వాసుల సంతానంగానీ, వారి ఆస్తిపాస్తులుగానీ వారికేవిధంగానూ తోడ్పడలేవు. అంతేకాదు, లోక కళ్యాణం పేరిట వారు చేసే మంచి పనులు, వారు చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు కూడా–ఈమాన్ లేనందువల్ల–నిరర్థకం అయిపోతాయి. వారి ఖర్చు తీవ్రమైన చలిగాలి తగిలిన పంటపొలం లాంటిది. దుర్మార్గులు ఆ పొలాన్ని చూసుకుని తెగ మురిసిపోయేవారు. ఆ పొలం ద్వారా వచ్చే ఫలసాయంపై ఎన్నో ఆశలు కూడా పెట్టుకున్నారు. కాని అకస్మాత్తుగా వారి ఆశలన్నీ మట్టిలో కలసి పోయాయి. దీన్నిబట్టి విదితమయ్యేదేమిటంటే మనుషులు సంక్షేమ కార్యక్రమాల కోసం ఎంతడబ్బు ఖర్చుపెట్టినా, లోకంలో వారి పేరు ప్రతిష్ఠలు ఎంతగా మార్మోగి పోయినాసరే వారి మనోభూమిలో ఈమాన్ (విశ్వాసం) అనే విత్తనం నాటుకోనంత

**118** ఓ విశ్వాసులారా! మీరు మీ వారిని తప్ప వేరితరులను మీ ఆంతరంగికులుగా చేసుకోకండి.[113] ఇతరులు మీకు నష్టం కలిగించటానికి తమకు దొరికే ఏ అవకాశాన్నీ విడిచిపెట్టరు. మీరు కష్టాల్లో పడాలన్నదే[114] వారి కోరిక. వారిలోని అక్కసు స్వయంగా వారి నోట వెల్లడ యింది. ఇక వారు తమ ఆంతర్యాల్లో దాచి ఉంచినది మరింత తీవ్రమైనది. మేము మీ కొరకు సూచనలను స్పష్టం చేశాము. మీరు బుద్ధిమంతులే అయితే (వీటిపై యోచన చేయండి).

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَتَّخِذُوا بِطَانَةً مِّن دُونِكُمْ لَا يَأْلُونَكُمْ خَبَالًا وَدُّوا مَا عَنِتُّمْ قَدْ بَدَتِ الْبَغْضَاءُ مِنْ أَفْوَاهِهِمْ وَمَا تُخْفِي صُدُورُهُمْ أَكْبَرُ ۚ قَدْ بَيَّنَّا لَكُمُ الْآيَاتِ ۖ إِن كُنتُمْ تَعْقِلُونَ ﴿١١٨﴾

వరకూ పరలోక జీవితంలో వారికెలాంటి పండ్లూ ఫలాలు లభించవు. అక్కడ వారికి శాశ్వితమైన నరకమే స్వాగతం పలుకుతుంది.

113. ఈ విషయం ఇంతకుముందు కూడా వచ్చింది. దీని అవసరం దృష్ట్యా మరోసారి ప్రస్తావించబడింది. అరబీలో **'బితానతన్'** అనే పదం వచ్చింది. ఆంతరంగికుణ్ణి, రహస్యాలు సయితం తెలిసిన మిత్రుణ్ణి 'బితానతన్' అంటారు. ముస్లిములకు సంబంధించి అవిశ్వాసులు, ముష్రిక్కులు వెలిబుచ్చే అభిప్రాయాలను, ఆంతర్యాల్లో దాచివుంచుకునే విషయాలను అల్లాహ్ సూచించాడు. ఈ ఆయతును, ఇటువంటి ఇతర ఆయతులను దృష్టిలో పెట్టుకుని, ఇస్లామీయ రాజ్యంలో ముస్లిమేతరులను కీలక శాఖల్లో నియమించరాదని, కీలకమయిన పదవులు కూడా యివ్వరాదనీ పండితులు, విద్వాంసులు అభిప్రాయపడ్డారు. ఒక ఉల్లేఖనం ప్రకారం హజ్రత్ అబూ మూసా అష్అరీ (రజి) గారు ఒక 'జిమ్మీ' (ముస్లిమేతరు)ని తన వ్యక్తిగత కార్యదర్శిగా పెట్టుకున్నారు. ఈ సంగతి తెలుసుకున్న హజ్రత్ ఉమర్ (రజి) ఆయన్ని తీవ్రంగా మందలించడమేగాక ఇలా అన్నారు: "అల్లాహ్ దూరం చేసిన వారిని మీరు దగ్గరకు చేర్చకండి. అల్లాహ్ వారిని అవమానపరచగా మీరు వారికి గౌరవ మొసగకండి. అల్లాహ్ వారిని నమ్మక ద్రోహులుగా ఖరారు చేయగా మీరు వారిని ఆంతరంగికులుగా చేసుకోకండి." హజ్రత్ ఉమర్ (రజి) గారి ఈ వ్యాఖ్యకు మూలాధారం దివ్య ఖుర్ఆన్‌లోని ఈ వచనమే.

ఇమామ్ ఖుర్తుబీ ఇలా అంటున్నారు : "ఈ కాలంలో గ్రంథవహులను సెక్రటరీలుగా, వ్యక్తిగత సలహాదారులుగా నియమించుకోవటం మూలంగా పరిస్థితులు మారి

هٰٓاَنْتُمْ اُولَآءِ تُحِبُّوْنَهُمْ وَلَا يُحِبُّوْنَكُمْ وَتُؤْمِنُوْنَ بِالْكِتٰبِ
كُلِّهٖ ۚ وَاِذَا لَقُوْكُمْ قَالُوْٓا اٰمَنَّا ۖ ۚ وَاِذَا خَلَوْا عَضُّوْا عَلَيْكُمُ
الْاَنَامِلَ مِنَ الْغَيْظِ ۭ قُلْ مُوْتُوْا بِغَيْظِكُمْ ۭ اِنَّ اللّٰهَ عَلِيْمٌۢ
بِذَاتِ الصُّدُوْرِ ﴿١١٩﴾

**119** మీరైతే వారిని ప్రేమిస్తున్నారు.[115]
కాని వారు మాత్రం మిమ్మల్ని ప్రేమించటం
లేదు. మీరు గ్రంథాన్నంతటినీ విశ్వసిస్తు
న్నారు (కాని వారు విశ్వసించటం లేదు.
మరలాంటప్పుడు వారు మీకు స్నేహితు
లెలా అవుతారు?). వారు మిమ్మల్ని కలసి
నప్పుడు తాము విశ్వసించామని చెబు
తారు, కాని మీ దగ్గరి నుంచి తప్పుకున్న
ప్పుడు మీపై కోపంకొద్దీ తమ వ్రేళ్లను
కసిగా కొరుక్కుంటారు.[116] "మీరు మీ
కోపావేశంలోనే చావండి. నిశ్చయంగా
అల్లాహ్ గుండెల్లోని గుట్టును గురించి
బాగా తెలిసినవాడు" అని వారికి చెప్పండి.

---

పోయాయి. మూర్ఖులు, అవివేకులు నాయకులుగా, అమీర్లుగా అవతరించారు" (తఫ్సీరె ఖుర్తుబీ). దురదృష్టవశాత్తూ నేటి ముస్లిం రాజ్యాలలో సయితం దివ్య ఖుర్‌ఆన్‌లోని ఈ అతి ముఖ్యమయిన సూచనను అంతగా పట్టించుకోవటం లేదు. పైగా ముస్లిం రాజ్యాలలో ముస్లిమేతరులు అత్యంత కీలకమయిన హోదాలను అలంక రించారు. దాని పర్యవసానం కూడా జగద్విదితమే. ముస్లిం రాజ్యాలు గనక తమ దేశీయాంగ, విదేశాంగ వ్యవహారాలలో, విధానాలలో ఈ 'ఆదేశాన్ని' తగు రీతిలో పాటిస్తే ఇప్పుడు జరుగుతున్న భారీ నష్టాన్ని నివారించటం అసంభవం ఏమీ కాదు.

114. మిమ్మల్ని దెబ్బ తీయడానికి వారు సదా పొంచి వుంటారు. మీకు నష్టం చేకూర్చే ఏ చిన్న అవకాశం దొరికినా వారు దాన్ని పోగొట్టుకోరు. మీరు బాధపడుతుంటే చూచి ఆనందించాలన్నదే వారి కోరిక. **'లాయఅల్లూన'** అంటే తక్కువ చేయకుండా ఉండరు, అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోకుండా వదలిపెట్టరు అని భావం; **ఖబాలన్** అంటే నష్టం, నాశనం; **'మా అనిత్తుమ్'** అంటే దేనిమూలంగానైతే మీరు కష్టానికి, బాధలకు గురౌతారో; ఇక్కడ 'అనతున్' అన్న పదం 'ముషఖ్ఖతున్' అనే అర్థంలో వాడబడింది. ముషఖ్ఖతున్ అంటే బాధ, కష్టం.

115. మీరు ఈ నయవంచకుల నమాజులను చూచి, వారి తియ్యని మాటలను విని మోసపోతున్నారు. వారిని మీ మిత్రులుగా తలపోసి, దగ్గరకు చేరుస్తున్నారు. కాని వారు నిజంగా మీ మిత్రులు కారు. వారి అణువణువునా మీరంటే విరోధభావం వెలసి ఉంది.

إِنْ تَمْسَسْكُمْ حَسَنَةٌ تَسُؤْهُمْ وَإِنْ تُصِبْكُمْ سَيِّئَةٌ
يَفْرَحُوا بِهَا ۖ وَإِنْ تَصْبِرُوا وَتَتَّقُوا لَا يَضُرُّكُمْ كَيْدُهُمْ
شَيْئًا ۗ إِنَّ اللَّهَ بِمَا يَعْمَلُونَ مُحِيطٌ ﴿١٢٠﴾

**120** మీకేదైనా మేలు కలిగితే వారు బాధపడతారు. అదే మీకేదైనా హాని జరిగితే మాత్రం ఆనందిస్తారు.[117] మీరే గనక సహనంతో, భయభక్తులతో వ్యవహరించినట్లయితే వారి కుట్ర మీకెలాంటి నష్టమూ చేకూర్చదు.[118] ఎందుకంటే వారి కార్యకలాపాలన్నింటినీ అల్లాహ్ ముట్టడించి ఉన్నాడు.

116. ఇది వారి ఆంతర్యంలో అణగివున్న క్రోధాగ్నిని సూచిస్తోంది. దీని తరువాత వచ్చే ఆయతు కూడా వారిలోని అసహనాన్ని, ఆగ్రహావేశాన్ని వెల్లడిస్తోంది.

117. విశ్వసించిన వారి యెడల కపటులలోని తీవ్ర విరోధభావాన్ని, ఓర్వలేనితనాన్ని ఈ వాక్యం వెల్లడిస్తోంది. ముస్లిములకు కలిమి ప్రాప్తించినా, దేవుని తోడ్పాటుతో వారికెక్కడయినా విజయం వరించినా, వారి సంఖ్యలో వృద్ధి జరిగినా ఈ కపటులు ఓర్చుకోలేరు. లోలోపలే ఉడుక్కుంటారు. అసూయాగ్నిలో దహించుకుపోతూ ఉంటారు. మరి అదే ముస్లింలు కరువు కాటకాలకు లోనవటమో, దైవప్రణాళికననుసరించి ఏ యుద్ధంలోనయినా ఓటమి పొందటమో జరిగితే మహా సంబరపడిపోతారు. వికటాట్ట హాసం చేస్తారు. ఇంతకీ చెప్పొచ్చేదేమిటంటే మనసుల్లో ఇంతటి కుళ్ళును దాచిపెట్టు కున్నవారు మీ శ్రేయోభిలాషులెలా అవుతారు? వారిని మీరు మీ ఆంతరంగికులుగా ఎలా నియమించుకుంటారు? అందుకే అల్లాహ్ యూదులతో, క్రైస్తవులతో సయితం స్నేహం చేయరాదని తాకీదు చేశాడు. ఎందుకంటే వారు కూడా ముస్లింల పట్ల వైరభావం కలిగి ఉన్నారు. ముస్లింలకు విజయం వరిస్తే అసహనంతో చిందులేస్తారు, అపజయం ఎదురైతే మాత్రం ఆనందంతో ఎగిరి గంతేస్తారు.

118. వారి మాయోపాయాల నుంచి బయటపడే మార్గమిది. అంటే కపటుల, ఇస్లాం విరోధుల కుట్రల నుంచి బయటపడటానికి ఉత్తమరీతిలో సహనం వహించాలి. అల్లాహ్కు భయపడుతూ ఉండాలి. ఈనాడు ముస్లిములలో ఈ రెండు గుణాలే లోపిం చాయి. ఈ కారణంగానే వారు అన్యుల ఆగడాలకు బలి అవుతున్నారు. అన్యులు సాధించిన భౌతిక ప్రగతి మూలంగా, వైజ్ఞానికంగా సాంకేతికంగా వారు సంపాదించిన పురోగతి మూలంగా వారికి ప్రపంచాధిక్యత ప్రాప్తించిందని చాలామంది భావిస్తున్నారు. కాని ముస్లిముల అధోగతికి అంతకన్నా బలమైన మరో కారణముంది – అదేమంటే వారు ధర్మమార్గంలో సహనస్థయిర్యాలను కోల్పోతున్నారు. తమను సృష్టించిన దైవానికి భయపడవలసిన రీతిలో భయపడటం లేదు. నిజానికి ఈ రెండు విషయాల్లోనే వారి

وَإِذْ غَدَوْتَ مِنْ أَهْلِكَ تُبَوِّئُ الْمُؤْمِنِينَ مَقَاعِدَ
لِلْقِتَالِ ۗ وَاللَّهُ سَمِيعٌ عَلِيمٌ ﴿١٢١﴾

**121** (ఓ ప్రవక్తా! ఆ సమయాన్ని కూడా జ్ఞప్తికి తెచ్చుకో,) అప్పుడు నీవు తెలతెల వారుతుండగా నీ ఇంటి నుండి బయలు దేరి రణరంగంలో విశ్వాసులు మోహరించ వలసిన స్థలాలను నిర్ధారించ సాగావు.[119] అల్లాహ్ అంతా వినేవాడు, అన్నీ తెలిసిన వాడు.

---

విజయ రహస్యం దాగి ఉంది. అల్లాహ్ సహాయం కూడా ఈ రెండూ ఉన్నప్పుడే లభిస్తుంది.

119. మెజారిటీ ఉలమా (విద్వాంసుల) ప్రకారం ఇది ఉహుద్ యుద్ధ రంగానికి సంబంధించిన సంఘటన. ఈ సంఘటన హిజ్రీ 3వ సంవత్సరం, షవ్వాల్ నెలలో సంభవించింది. క్లుప్తంగా దీని పూర్వరంగం ఇది : ఏడాది క్రితమే (హిజ్రీ 2లో) బద్ర్ యుద్ధమైదానంలో అవిశ్వాసులకు ఘోర పరాజయం ఎదురయింది. వారి వెంటవచ్చిన వారిలో 70 మంది అంతమయ్యారు. మరో డెబ్బయిమంది యుద్ధఖైదీలుగా పట్టుబడ్డారు. ఈ పరాభవం వారిని తలెత్తుకోకుండా చేసింది. అందువల్ల వారంతా కలసి ముస్లిములకు వ్యతిరేకంగా ఓ పెద్ద యుద్ధానికి వ్యూహరచన చేయసాగారు. వారి మహిళలు సయితం సమర సన్నాహాల్లో మునిగిపోయారు. 3 వేలమంది సైనికులతో వారు ఉహుద్ కొండ దగ్గర మోహరించి ఉన్నారని తెలిసినంతనే మహాప్రవక్త (స) తన సహచరులను సంప్రతించారు. మదీనాలోనే ఉండి శత్రువును నిలువరించాలా? లేక మదీనా పొలిమేరలు దాటి వచ్చి శత్రువును ఎదుర్కోవాలా? అన్న విషయంపై సహచరుల సలహా కోరారు. నగరంలోనే ఉండి శత్రువును ఎదుర్కొందామని కొంతమంది సహాబీలు సలహా యిచ్చారు. కపటాగ్రేసరుడైన అబ్దుల్లా బిన్ ఉబై కూడా ఇదే అభిప్రాయాన్ని వెల్లడించాడు. అయితే బద్ర్ యుద్ధంలో పాల్గొనే అవకాశం లభించని కొంతమంది ఔత్సాహిక సహచరులు మదీనా పొలిమేరలు దాటిపోయి, బహిరంగ ప్రదేశంలో తలపడటానికే ప్రాధాన్యత యిచ్చారు. ఆయన (సఅసం) తన కుటీరం లోపలికి వెళ్ళి సాయుధులై వచ్చారు. బహుశా తాము దైవప్రవక్త (సఅసం) మనోగతానికి విరుద్ధంగా సలహాయిచ్చి, ఆయన్ని ఇబ్బందుల్లో పెట్టామేమోనన్న సంశయంతో రెండో వర్గం వారు కించిత్ సిగ్గుపడ్డారు. "దైవప్రవక్తా! నగరంలోనే ఉండి శత్రువును ఎదిరించాలన్నది మీ కోరిక అయితే అలాగే కానివ్వండి. ఇక్కడుండే శత్రువును ఎదుర్కొందాం" అని వారు చెప్పారు కూడా. దానికాయన (స) "యుద్ధవస్త్రాలను తొడిగిన తర్వాత

**122** మీలోని రెండు సమూహాల వారి ఆత్మవిశ్వాసం సన్నగిల్లినప్పుడు[120] అల్లాహ్ వారికి అండగా ఉన్నాడు.[121] విశ్వాసులైన వారు సదా అల్లాహ్‌నే నమ్ముకోవాలి.

إِذْ هَمَّت طَّآئِفَتَانِ مِنكُمْ أَن تَفْشَلَا وَاللَّهُ وَلِيُّهُمَا ۗ وَعَلَى
اللَّهِ فَلْيَتَوَكَّلِ الْمُؤْمِنُونَ ﴿١٢٢﴾

**123** బద్ర్ (యుద్ధం)లో మీరు అత్యంత దయనీయస్థితిలో ఉన్నప్పుడు అల్లాహ్ మిమ్మల్ని ఆదుకున్నాడు.[122] కాబట్టి అల్లాహ్‌కు మాత్రమే భయపడండి. తద్వారా మీకు కృతజ్ఞతలు తెలుపుకునే సద్బుద్ధి ప్రాప్తిస్తుంది.

وَلَقَدْ نَصَرَكُمُ اللَّهُ بِبَدْرٍ وَأَنتُمْ أَذِلَّةٌ ۖ فَاتَّقُوا اللَّهَ
لَعَلَّكُمْ تَشْكُرُونَ ﴿١٢٣﴾

**124** (ఈ కృతజ్ఞతల మూలంగానే మీకు సహాయ సహకారాలు అందవచ్చు. (ఓ ప్రవక్తా!) నీవు విశ్వాసులను ఓదార్చిన ఆ ఘడియలను కాస్త జ్ఞాపకం చేసుకో!) "ఏమిటీ, ఆకాశం నుంచి మూడు వేల మంది దూతలను దింపి మీ ప్రభువు మీకు తోడ్పడటం మీకు చాలదా?" అని అప్పుడు నువ్వు వారితో అన్నావు.

إِذْ تَقُولُ لِلْمُؤْمِنِينَ أَلَن يَكْفِيَكُمْ أَن يُمِدَّكُمْ رَبُّكُم بِثَلَاثَةِ
آلَافٍ مِّنَ الْمَلَائِكَةِ مُنزَلِينَ ﴿١٢٤﴾

---

వాటిని విడువటం ఒక దైవప్రవక్తకు ఏమాత్రం శోభించదు" అని నిష్కర్షగా చెప్పారు. కడకు వెయ్యిమంది ముస్లింలు యుద్ధానికి బయలుదేరారు. తీరా రణరంగానికి చేరు కుంటూ ఉండగా కపటుల సర్దారు అయిన అబ్దుల్లా బిన్ ఉబై దైవప్రవక్త తన సలహాను పాటించలేదన్న సాకుతో మూడువందల మందిని వెంటబెట్టుకుని ఇంటి ముఖం పట్టాడు. అతని ఈ ఆకస్మిక నిర్ణయంతో చాలామంది ముస్లిం యోధుల ఆత్మ విశ్వాసం నీరుగారిపోయింది. దాని ప్రభావం ఆ యుద్ధంపై కూడా పడింది (ఇబ్నె కసీర్).

120. అవి ఔస్, ఖజ్రజ్‌కు చెందిన రెండు తెగలు (బనూ హారిస, బనూ సలమ).

121. ఆ సమయంలో అల్లాహ్ వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ధైర్యాన్ని కూడగట్టి, వారికి సహాయ మందించాడు.

122. సంఖ్యాపరంగానూ, ఆయుధ సామగ్రి రీత్యాను మీరు అత్యంత బలహీనులుగా ఉన్న

**125** “అవును. మీరేగనక సహనం వహించి, భయభక్తులతో మెలగుతూ ఉండి, వారు (దైవ విరోధులు) ఇదే ఆవేశంతో మీపైకి దండెత్తివస్తే, మీ ప్రభువు ఐదువేల మంది[123] ప్రత్యేక చిహ్నాలుగల[124] దూతలతో మీకు సాయమందిస్తాడు.”

بَلَىٰٓ ۚ إِن تَصْبِرُوا۟ وَتَتَّقُوا۟ وَيَأْتُوكُم مِّن فَوْرِهِمْ هَٰذَا
يُمْدِدْكُمْ رَبُّكُم بِخَمْسَةِ ءَالَٰفٍ مِّنَ ٱلْمَلَٰٓئِكَةِ مُسَوِّمِينَ ﴿١٢٥﴾

ప్పుడు ఆయన మీకు అపూర్వంగా తోడ్పడ్డాడు. ఆ సందర్భంగా ముస్లింల సంఖ్య 313 మాత్రమే. కేవలం రెండు గుర్రాలు, 70 ఒంటెలున్నాయి. మిగిలిన వారంతా కాలినడకన వచ్చారు (ఇబ్నె కసీర్).

123. బద్ర్ మైదానం వైపుకు ముస్లింలు బయలుదేరింది యుద్ధం కోసం కాదు. ఖురైష్‌కు చెందిన వర్తక బిడారును తనిఖీ చేయటమే వారి ఉద్దేశం. కాని తీరా అక్కడికి చేరుకునేసరికి మక్కా ముష్రిక్కుల ఒక పెద్ద సైన్యం సకల యుద్ధసన్నాహాలతో, సమర నాదం చేస్తూ వస్తోందని సమాచారం అందింది. ఈ వార్త విన్నంతనే ముస్లింలలో కలవరం మొదలయింది. వారిలో ఆందోళనతోపాటు శత్రువులకు గట్టిగా బుద్ధి చెప్పాలనే భావోద్వేగాలు పొంగుకొచ్చాయి. ఆ తరువాత అందరూ కలిసి దైవసన్నిధిలో కడు దీనంగా వేడుకోవటం జరిగింది. అల్లాహ్ వారి మొరలను ఆలకించాడు. ముందుగా వెయ్యిమందిని, ఆ తర్వాత మూడు వేలమంది దూతలను సాయంగా పంపిస్తానని అల్లాహ్ శుభవార్త అందజేశాడు. మీరు సహనాన్ని పాటిస్తూ, అల్లాహ్‌కు భయపడుతూ ఉన్న పక్షంలో శత్రు సైన్యం మీపై ఇప్పుడున్న ఆగ్రహావేశాలతోనే దాడి చేసినట్లయితే ఐదువేల దూతలను పంపి అయినా మీకు సహాయం చేస్తానని వాగ్దానం చేశాడు. (కాని ముష్రిక్కుల ఉత్సాహం కాస్తా కదన రంగానికి రాగానే నీరుగారిపోయింది. రణరంగానికి చేరుకోకముందే వారి శ్రేణుల్లో భేదాభిప్రాయం పొడసూపింది. కొంతమంది మక్కాకు తిరిగివెళ్ళిపోయారు. వచ్చిన వారిలో కూడా కొన్ని తెగల నాయకులు యుద్ధానికి సుముఖంగా లేరు). ఎట్టకేలకు మూడు వేలమంది దూతల సాయంతోనే ముస్లింలకు విజయం లభించింది. అయిదువేల మంది దూతలు రావలసిన అవసరం కూడా లేకపోయింది. అయితే అయిదువేల మందీ వచ్చారని కొంతమంది వ్యాఖ్యాతలు అభిప్రాయపడ్డారు.

124. అంటే వారు దైవదూతలని గుర్తుపట్టడానికి కొన్ని ప్రత్యేక ఆనవాళ్లు ఉంటాయి.

**126** అల్లాహ్ మీ కొరకు దీనిని శుభవార్త గానూ, ఇంకా మీ మనోనిబ్బరం కోసం జరిగే ఏర్పాటుగానూ చేశాడు. యదార్థానికి అసలు సహాయం మాత్రం అల్లాహ్ తరఫు నుంచి లభించేదే. ఆయన సర్వాధిక్యుడు, వివేచనాపరుడు.

وَمَا جَعَلَهُ اللّٰهُ اِلَّا بُشْرٰى لَكُمْ وَلِتَطْمَئِنَّ قُلُوْبُكُمْ بِهٖ ؕ وَمَا النَّصْرُ اِلَّا مِنْ عِنْدِ اللّٰهِ الْعَزِيْزِ الْحَكِيْمِ ۙ﴿١٢٦﴾

**127** అవిశ్వాసులలోని ఒక వర్గం కథ ముగించడానికి లేదా వారిని పరాభవం పాలుచేయడానికి,(వారంతా) ఓటమిపాలై వెనుతిరిగిపోవటానికి గాను[125] (అల్లాహ్ మీకు ఈ సహాయమందించాడు).

لِيَقْطَعَ طَرَفًا مِّنَ الَّذِيْنَ كَفَرُوْٓا اَوْ يَكْبِتَهُمْ فَيَنْقَلِبُوْا خَآئِبِيْنَ ﴿١٢٧﴾

**128** (ఓ ప్రవక్తా! ఈ వ్యవహారంలో) నీకెలాంటి నిర్ణయాధికారం లేదు.[126] అల్లాహ్ (గనక తలిస్తే) వారి పశ్చాత్తాపాన్ని ఆమోదిస్తాడు లేదా వారిని శిక్షిస్తాడు.[127] ప్రస్తుతానికి వారు అక్రమానికి పాల్పడిన వారే!

لَيْسَ لَكَ مِنَ الْاَمْرِ شَيْءٌ اَوْ يَتُوْبَ عَلَيْهِمْ اَوْ يُعَذِّبَهُمْ فَاِنَّهُمْ ظٰلِمُوْنَ ﴿١٢٨﴾

125. సర్వశక్తుడు, సర్వాధికుడైన దైవ సహాయ ఫలితమిది. అన్‌ఫాల్ సూరాలో దైవదూతల సంఖ్య వెయ్యి అని తెలుపబడింది. "మీరు మీ ప్రభువు సహాయం కోసం అర్థించినపుడు, ఆయన మీ అభ్యర్థనను ఆలకిస్తూ వెయ్యిమంది దూతల ద్వారా మీకు తోడ్పడతానని, వారు వరుసగా మీ వద్దకు వస్తారని అన్నాడు" (అన్ ఫాల్ – 9). ఈ వాక్యం ద్వారా బోధపడేదేమిటంటే దైవదూతలు నిజానికి వచ్చింది వెయ్యిమందే. అయితే అవసరాన్ని బట్టి మూడువేల మందిగానీ, అయిదువేల మందిగానీ పంపబడతారని వాగ్దానం చేయబడింది. కాని ఆ అవసరం ఏర్పడలేదు. కాబట్టి మూడు వేలమంది లేక అయిదు వేల మంది దైవదూతలు రాలేదనీ, ముస్లింల ఆత్మ విశ్వాసాన్ని ఇనుమడింప జేయటమే దీని ఉద్దేశ్యమనీ, అసలు సహాయమైతే అల్లాహ్‌దేనని కొంతమంది వ్యాఖ్యాతలు వ్యాఖ్యానించారు. అల్లాహ్‌కు దూతల అవసరంగానీ, వేరొకరి అవసరంగానీ లేదు. ఆయన సర్వశక్తుడు, సర్వజ్ఞుడు. అందుచేత ఆయన బద్ర్ రంగంలో ముస్లింలకు అండగా నిలిచాడు. ఫలితంగా ముస్లింలకు చరిత్రాత్మక విజయం వరించింది. అవిశ్వాసుల, మిథ్యావాదుల శక్తి సన్నగిల్లింది. సత్య తిరస్కారుల అహం అణిగింది (ఐసరుత్తఫాసీర్).

وَلِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ يَغْفِرُ لِمَنْ يَّشَآءُ
وَ يُعَذِّبُ مَنْ يَّشَآءُ وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿١٢٩﴾

**129** భూమ్యాకాశాలలో వున్నదంతా అల్లాహ్‌దే. ఆయన తాను కోరిన వారిని క్షమిస్తాడు, తాను కోరిన వారిని శిక్షిస్తాడు. అల్లాహ్ క్షమించేవాడూ, కరుణించేవాడు కూడాను.

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَاْكُلُوا الرِّبٰوٓا اَضْعَافًا
مُّضٰعَفَةً وَّاتَّقُوا اللّٰهَ لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ﴿١٣٠﴾

**130** ఓ విశ్వసించిన వారలారా! ద్విగుణీ కృతం, బహుగుణీకృతం చేసి వడ్డీని తినకండి.[128] మీరు సాఫల్యం పొందటా నికి గాను అల్లాహ్‌కు భయపడండి.

126. అంటే ఈ అవిశ్వాసులకు సన్మార్గం చూపటమైనా, లేక వారి విషయంలో మరేదైనా నిర్ణయం గైకొనటమయినా – అదంతా అల్లాహ్ చేతుల్లో ఉంది. హదీసుల ప్రకారం ఉహుద్ రణరంగంలో మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం) వారి దంతాలు రాలి పోయాయి. ముఖారవిందానికి కూడా గాయమైంది. అప్పుడాయన (స) "ప్రవక్తను గాయపరచిన జాతి ఎలా బాగుపడుతుంది?" అని పలికారు. అంటే ఇక వారు సన్మార్గం పొందే అవకాశాలు మృగ్యమైపోయాయన్న భావం ఆయన (స) మాటల్లో వ్యక్తమయింది. అప్పుడు ఈ ఆయతు అవతరించింది.

మరికొన్ని ఉల్లేఖనాల ప్రకారం ఆయన (స) కొంతమంది అవిశ్వాసులను శపించటానికి 'ఖునూతె నాజిలా' కూడా (నమాజులో) చేసేవారు. దానిపై ఈ ఆయతు అవతరించగా ఆయన (స) ఖునూతె నాజిలాలో వారిని శపించటం మానేశారు (ఇబ్నె కసీర్, ఫత్‌హుల్ ఖదీర్). మహాప్రవక్త (సఅసం)కు సర్వాధికారాలు కలవని వాదించేవారికి ఈ ఆయతు కనువిప్పు కావాలి. తాను తలచిన వారినల్లా సన్మార్గాన పెట్టే అధికారం ఆయన (స)కు లేదు. దైవప్రవక్తలు దైవసందేశాన్ని మానవాళికి అందజేసి, వారిని నరకాగ్ని బారినుంచి కాపాడటానికి నిరంతరం పరితపిస్తూ ఉంటారన్నది అక్షర సత్యమైనప్పటికీ, ఆ సన్మార్గ భాగ్యాన్ని ప్రసాదించేవాడు మాత్రం అల్లాహ్‌యేనని మరువరాదు.

127. దైవప్రవక్త ఎవరినయితే శపించారో వారంతా కడకు ఇస్లాం స్వీకరించారు. దేవుడు వారికి సద్బుద్ధినిచ్చాడు. కాబట్టి సర్వాధికారి, అగోచర విషయాల జ్ఞాని కేవలం అల్లాహ్‌యేనని అవగతమవుతోంది.

128. ఉహుద్ పోరాటంలో ముస్లింలకు ఎదురయిన అపజయానికి అసలు కారణం దైవప్రవక్త పట్ల అవిధేయత, ధన వ్యామోహం. అందుకే వారిని ధన వ్యామోహంలో అతి భయం కర రూపమైన 'వడ్డీసొమ్ము' విషయమై హెచ్చరించటం జరిగింది. మనిషిలో ధనవ్యామో

**131** అవిశ్వాసుల కొరకు సిద్ధం చేయబడిన నరకాగ్నికి భయపడండి.

وَاتَّقُوا النَّارَ الَّتِيٓ اُعِدَّتْ لِلْكٰفِرِيْنَ ۝١٣١

**132** దైవానికి, దైవప్రవక్తకు విధేయత చూపండి – తద్వారా మీరు కనికరించబడే అవకాశం ఉంది.

وَاَطِيْعُوا اللّٰهَ وَالرَّسُوْلَ لَعَلَّكُمْ تُرْحَمُوْنَ ۝١٣٢

**133** మీ ప్రభువు యొక్క క్షమాభిక్ష వైపునకు, స్వర్గం వైపునకు పరుగెత్తండి.[129] దాని వెడల్పు భూమ్యాకాశాలంత ఉంటుంది. అది భయభక్తులు గలవారి కోసం తయారు చేయబడింది.

وَسَارِعُوْٓا اِلٰى مَغْفِرَةٍ مِّنْ رَّبِّكُمْ وَجَنَّةٍ عَرْضُهَا السَّمٰوٰتُ وَالْاَرْضُ ۙ اُعِدَّتْ لِلْمُتَّقِيْنَ ۝١٣٣

హాన్ని, పేరాశను పెంచి అతన్ని పరమలోభిగా, కఠినాత్మునిగా మార్చే మహమ్మారి 'వడ్డీ.' ఎన్నోరెట్లు పెరుగుతూ పోయే వడ్డీని తినకండి అని అనటాన్నిబట్టి తక్కువ వడ్డీ అయితే తీసుకోవచ్చా? అన్న సందేహాన్ని ఎవరయినా వెలిబుచ్చవచ్చు. కాని దీనిభావం ఇది ఎంతమాత్రం కాదు. తక్కువైనా ఎక్కువైనా వడ్డీ వడ్డీయే. అది నిషిద్ధం (హరామ్) అన్నది నిర్వివాదాంశం. అజ్ఞాన కాలంలో నిర్ణీత గడువుపై రుణగ్రస్తుడు రుణాన్ని చెల్లించకపోతే, అతనికి మరికొంత గడువు యిచ్చి, పెంచిన గడువునుబట్టి మరింత ఎక్కువ వడ్డీ వడ్డించబడేది. (మననాట దీన్ని చక్రవడ్డీగా వ్యవహరిస్తారు) ఈ వడ్డీ సొమ్ము ఇంతై అంతై – దిన దిన ప్రవర్ధమానమై – రుణగ్రస్తుని పాలిట పర్వతంలా తయారవుతుంది. ఒక సామాన్య మనిషి జీవితాంతం ఆ ఊబిలో నుంచి బయట పడలేడు. అందుకే అల్లాహ్ వారికి హితోపదేశం చేశాడు – 'అల్లాహ్‌కు భయపడండి, అవిశ్వాసుల కొరకు సిద్ధం చేయబడిన నరకాగ్నికి భయపడండి' అని! మీరేగనక వడ్డీ సొమ్మును తినటం మానకపోతే, ఈ జాడ్యం మిమ్మల్ని క్రమక్రమంగా అవిశ్వాస స్థితికి చేర్చి, ఆ తరువాత నరకాగ్నికి ఆహుతి చేస్తుంది అన్న హెచ్చరిక కూడా ఈ ఉపదేశంలో అంతర్లీనమై ఉంది. ఎందుకంటే వడ్డీ తినటం అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు వ్యతిరేకంగా యుద్ధం చేయటమే.

129. సిరిసంపదల వైపుకు, ప్రాపంచిక ప్రయోజనాల వైపుకు పరుగులు తీసి పరలోక జీవితాన్ని పాడుచేసుకునే బదులు దైవం మరియు దైవప్రవక్తకు విధేయులై దేవుని క్షమాభిక్షను, స్వర్గలోకాన్ని పొందే ప్రయత్నం చేయండి, ఆ స్వర్గాన్ని అల్లాహ్ తనకు భయపడుతూ జీవితం గడిపేవారి కోసం తయారుచేశాడని అర్థం. ఆ దైవభీతిపరుల కొన్ని సద్గుణాలు తరువాతి వచనాల్లో విశదీకరించబడ్డాయి.

**134** వారు కలిమిలోనూ, లేమిలోనూ (దైవమార్గంలో) ఖర్చుచేస్తారు.[130] కోపాన్ని దిగమ్రింగుతారు,[131] ప్రజల పట్ల మన్నింపుల వైఖరిని అవలంబిస్తారు. అల్లాహ్ ఇలాంటి సదాచార సంపన్నులనే ప్రేమిస్తాడు.

الَّذِينَ يُنفِقُونَ فِي السَّرَّاءِ وَالضَّرَّاءِ وَالْكَاظِمِينَ الْغَيْظَ
وَالْعَافِينَ عَنِ النَّاسِ ۗ وَاللَّهُ يُحِبُّ الْمُحْسِنِينَ ﴿١٣٤﴾

**135** తమ ద్వారా ఏదైనా నీతిబాహ్యమైన పని జరిగిపోతే లేదా తమ ఆత్మలకు వారు ఏదైనా అన్యాయం చేసుకుంటే వెంటనే అల్లాహ్‌ను తలచుకుని, తమ పాపాల క్షమాపణకై వేడుకుంటారు.[132] – నిజానికి అల్లాహ్ తప్ప పాపాలను క్షమించేవాడెవడున్నాడు? – వారు తమ వల్ల జరిగింది తప్పు అని తెలిసినపుడు దానిపై హటం చెయ్యరు.

وَالَّذِينَ إِذَا فَعَلُوا فَاحِشَةً أَوْ ظَلَمُوا أَنفُسَهُمْ ذَكَرُوا اللَّهَ
فَاسْتَغْفَرُوا لِذُنُوبِهِمْ وَمَن يَغْفِرُ الذُّنُوبَ إِلَّا اللَّهُ
وَلَمْ يُصِرُّوا عَلَىٰ مَا فَعَلُوا وَهُمْ يَعْلَمُونَ ﴿١٣٥﴾

**136** తమ ప్రభువు తరఫునుంచి క్షమాభిక్ష, క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలు ప్రతిఫలంగా లభించేది ఇటువంటి వారికే. వాటిలో వారు ఎల్లకాలం ఉంటారు. ఈ సత్కార్యాలు చేసేవారికి లభించే పుణ్యఫలం ఎంత చక్కనిది!

أُولَٰئِكَ جَزَاؤُهُم مَّغْفِرَةٌ مِّن رَّبِّهِمْ وَجَنَّاتٌ تَجْرِي
مِن تَحْتِهَا الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا ۚ وَنِعْمَ أَجْرُ الْعَامِلِينَ ﴿١٣٦﴾

130. అంటే వారు తమ వద్ద డబ్బు ఉన్నప్పుడేకాదు, ఆర్థిక యిబ్బందులు ఉన్నప్పుడు కూడా దైవమార్గంలో ఖర్చుపెట్టడానికి వెనుకాడడు. ఎల్లవేళలా వారు పుణ్యార్జన కోసం సిద్ధంగా ఉంటారు.

131. బాగా కోపం వచ్చినపుడు వారు ఆవేశంలో ఊగిపోకుండా, దాన్ని లోలోపలే అణచుకుంటారు. ఆగ్రహంలోనూ నిగ్రహాన్ని ప్రదర్శిస్తారు. కసి తీర్చుకోగల అవకాశం ఉండి కూడా తమను తాము కట్టిపడేసుకుంటారు. పైగా తమకు కోపం తెప్పించిన వారిని మన్నించి పొమ్మంటారు.

132. అంటే మానవ సహజమైన దౌర్బల్యం వల్ల వారి ద్వారా ఏదైనా నీతిమాలిన పని జరిగినా, అలసత్వం వల్ల ఏదైనా అన్యాయానికి ఒడిగట్టినా వెంటనే తేరుకుని అల్లాహ్‌ను

قَدْ خَلَتْ مِنْ قَبْلِكُمْ سُنَنٌ فَسِيرُوا فِي الْأَرْضِ فَانْظُرُوا كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُكَذِّبِينَ ﴿١٣٧﴾

**137** మీకు పూర్వం కూడా ఇలాంటి ఘటనలు జరిగాయి. కనుక (దివ్య సందేశాన్ని) ధిక్కరించిన వారికి పట్టిన గతేమిటో భూమిలో సంచరించి చూడండి.[133]

هَٰذَا بَيَانٌ لِلنَّاسِ وَهُدًى وَمَوْعِظَةٌ لِلْمُتَّقِينَ ﴿١٣٨﴾

**138** సామాన్య ప్రజానీకం కోసం ఇది (ఈ ఖుర్‌ఆన్) ఒక బోధన. భయభక్తులు కలవారి కోసమైతే ఇది మార్గదర్శకం మరియు హితోపదేశం.

స్మరిస్తారు. 'అల్లాహ్! క్షమించు' అని ప్రార్థిస్తారు. జరిగిన తప్పుపై సిగ్గుతో కుమిలిపోతారు.

133. ఉహుద్ యుద్ధంలో ముస్లిం సైనికులు 700 మంది వరకూ ఉన్నారు. వారిలో విలువిద్యలో ప్రావీణ్యం గల వారు 50 మంది దాకా ఉన్నారు. మహాప్రవక్త (స) వారందరినీ ఒక దళంగా విడదీసి అబ్దుల్లా బిన్ జుబైర్ (రజి) నేతృత్వంలో ఒక పర్వత గుట్టపై మోహరించారు. విజయం లభించినా, అపజయం ఎదురైనా ఆ స్థలం నుంచి మాత్రం కదలవద్దని వారికి గట్టిగా తాకీదు కూడా చేశారు. ఆ వైపునుంచి ఏ అశ్వదళం వచ్చినా బాణాన్ని సంధించి, దాన్ని వెనక్కి నెట్టాలని కూడా సూచించారు. అయితే ముస్లింలు ఆరంభంలో విజయం సాధించి, విజయప్రాప్తిని పోగుచేసుకోవటం వారి కంటపడింది. దాంతో పర్వతగుట్టపై మోహరించి ఉన్న జట్టులో ఒకింత ఉత్సాహం ఉరకలు వేసింది. తామూ విజయ ప్రాప్తికోసం ఎందుకు పోకూడదు?! అన్న ఆత్రం ఎక్కువయింది. ఈ విషయంపై వారిలో భేదాభిప్రాయం కూడా పొడసూపింది. వారు దైవప్రవక్త (స) గారి హితోపదేశానికి నానార్థాలు తీయసాగారు. యుద్ధం జరుగుతున్నంత సేపూ ఎక్కడికీ వెళ్ళకుండా యిక్కడే ఉండమని దైవప్రవక్త మనకు చెప్పారు. ఇప్పుడెలాగూ యుద్ధం ముగిసింది. శత్రుసేనలు పలాయనం చిత్తగిస్తున్నాయి. అటువంటప్పుడు మనం యిక్కడ దిక్కులు చూస్తూ ఎందుకు నిలబడాలి? అని కొందరు చెప్పారు. అంతే, పదిమంది సహాబీలు మినహా మిగిలిన వారంతా నిర్ణీత స్థలాన్ని వదలివెళ్ళి, విజయప్రాప్తి కోసం ఎగబడ్డారు. ఈ అవకాశం దొరికిందే తడవుగా అవిశ్వాసులు ఆ పర్వత గుట్ట మీదుగానే వచ్చి మెరుపుదాడి చేసి ముస్లింలను నలువైపుల నుంచీ ముట్టడించారు. ముస్లింలలో తీవ్రమైన గంద్రగోళం నెలకొంది. అనూహ్యమైన ఈ పరిణామం నుంచి వారు తేరుకోలేకపోయారు. దీంతో సహజంగానే వారికి ఎంతో నష్టం వాటిల్లింది. ఈ ఆయతు ద్వారా అల్లాహ్ వారిని

**139** క్రుంగిపోకండి, దుఃఖించకండి.[134] విశ్వాసులుగా ఉంటే కడకు మీరే ఆధిక్యత పొందుతారు.

وَلَا تَهِنُوْا وَلَا تَحْزَنُوْا وَاَنْتُمُ الْاَعْلَوْنَ اِنْ كُنْتُمْ
مُّؤْمِنِيْنَ ﴿۱۳۹﴾

**140** మీరు దెబ్బతిన్నారనుకుంటే మీ ప్రత్యర్థులు కూడా అలాగే దెబ్బతిన్నారు. మేము ఈ కాలచక్రాన్ని జనుల మధ్య త్రిప్పుతూ ఉంటాము.[135] (ఉహుద్ యుద్ధంలో మీకు ఎదురైన అపజయానికి అసలు కారణం ఏమిటంటే) మీలో (నికార్సయిన) విశ్వాసులు ఎవరో అల్లాహ్ చూపించదలిచాడు. మీలో కొందరికి 'షహాదత్' (వీర మరణ) స్థాయిని కూడా ఆయన ప్రసాదించదలిచాడు. అల్లాహ్ దుర్మార్గులను సుతరామూ ఇష్టపడడు.

اِنْ يَّمْسَسْكُمْ قَرْحٌ فَقَدْ مَسَّ الْقَوْمَ قَرْحٌ مِّثْلُهٗ ؕ
وَتِلْكَ الْاَيَّامُ نُدَاوِلُهَا بَيْنَ النَّاسِ ۚ وَلِيَعْلَمَ اللّٰهُ
الَّذِيْنَ اٰمَنُوْا وَيَتَّخِذَ مِنْكُمْ شُهَدَآءَ ؕ وَاللّٰهُ
لَا يُحِبُّ الظّٰلِمِيْنَ ﴿۱۴۰﴾

---

ఓదార్చదలిచాడు – ఇలాంటి ఘటన మీకే పరిమితం కాదు. గతకాలంలోనూ ఇలాంటి వైపరీత్యాలు జరిగాయి. ఎట్టకేలకు దైవాన్ని, దైవప్రవక్తను తిరస్కరించిన వారే నష్టపోతారు.

134. క్రితంసారి యుద్ధంలో మీకు నష్టం వాటిల్లిన సంగతి నిజమే. అంతమాత్రాన మీరు కృంగిపోవలసిన, దుఃఖించవలసిన పనిలేదు. మీలోనే గనక విశ్వాసశక్తి ఉన్నట్లయితే అంతిమ విజయం మీకే లభిస్తుంది. అంటే మీ విజయ రహస్యం విశ్వాసం (ఈమాన్) లోనే దాగి ఉందని అల్లాహ్ ఈ వాక్యంలో స్పష్టపరిచాడు. ఈ సంఘటన తరువాత జరిగిన యుద్ధాలన్నింటిలోనూ ముస్లింలు తమ ఆధిక్యతను నిరూపించుకోవటం గమనార్హం.

135. ఇవి మరో విధమైన సాంత్వన వచనాలు. ఉహుద్ యుద్ధంలో మీ పక్షంవారికి ఎక్కువ గాయాలైనాయని బాధపడకండి. మీ శత్రువర్గానికి కూడా బద్ర్ యుద్ధంలో, ఉహుద్ యుద్ధ ప్రారంభంలో ఇలాంటి గాయాలే తగిలాయి. జయాపజయాలు దైవాధీనం. ఈ కాల చక్రపు ఎగుళ్ళు దిగుళ్ళను దేవుడు మీ మధ్య తీసుకువస్తుంటాడు. కాబట్టి మీరు అవమాన భారంతో కృంగిపోకుండా విశ్వాసాన్ని, ధైర్యాన్ని కూడగట్టుకోండి అని దీనిభావం.

وَلِيُمَحِّصَ اللَّهُ الَّذِينَ آمَنُوا وَيَمْحَقَ الْكَافِرِينَ ﴿١٤١﴾

**141** ఈ పరీక్ష ద్వారా అల్లాహ్ సిసలైన విశ్వాసులను వేరు చేసి అవిశ్వాసులను తుదముట్టించదలిచాడు.[136]

أَمْ حَسِبْتُمْ أَن تَدْخُلُوا الْجَنَّةَ وَلَمَّا يَعْلَمِ اللَّهُ الَّذِينَ جَاهَدُوا مِنكُمْ وَيَعْلَمَ الصَّابِرِينَ ﴿١٤٢﴾

**142** ఏమిటీ, మీరు స్వర్గంలో (ఇట్టే) ప్రవేశించగలమని అనుకుంటున్నారా?[137] వాస్తవానికి మీలో (తనమార్గంలో) పోరాడే వారెవరో, ఓర్పు వహించేవారెవరో[138] ఇప్పటివరకూ అల్లాహ్ పరీక్షించనే లేదు.

136. ఉహుద్ యుద్ధంలో ముస్లింలకు తమ స్వయంకృతం మూలంగా తాత్కాలికంగా ఓటమి ఎదురైనప్పటికీ, భవిష్యత్తులో అది వారికొరకు ఎన్నో రకాలుగా ప్రయోజనకరం అయింది. వాటిని అల్లాహ్ ఈ వాక్యాల్లో వివరిస్తున్నాడు. ఒకటి : ఈ యుద్ధం ద్వారా అల్లాహ్ విశ్వాసులను బహిరంగపరచదలిచాడు. కష్టకాలంలో కదలని కొండలా స్థిరత్వాన్ని ప్రదర్శించే వారెవరో అల్లాహ్ చూడదలిచాడు. అలాంటి సహనమూర్తులంతా నికార్సయిన విశ్వాసులన్నమాట! రెండు : దేవుడు తన ప్రియదాసుల్లో కొందరికి అమరవీరు(షహీద్)ల శ్రేణిలో నిలబెట్టదలిచాడు. మూడు: విశ్వాసులను వారి తప్పుల నుంచి పరిశుద్ధుల్ని చేయదలిచాడు. అరబీలో **'యుమహ్హిసు'** అనే పదం వాడబడింది. దాని మూలపదం తమ్హీస్; ఈ పదానికి ఎన్నుకోవటం అని ఒక అర్థం ఉంది. దాంతోపాటే **'తత్హీర్', 'తఖ్లీస్'** అనే మరో రెండు అర్థాలు కూడా ఉన్నాయి. అయితే ఆ రెండింటి భావం దాదాపు ఒక్కటే – పరిశుద్ధపరచటమని; (ఫత్హుల్ ఖదీర్). మన ఉర్దూ అనువాదకులైన ముహమ్మద్ జునాగఢీగారు – (అల్లాహ్ ఆయనపై శాంతి కురిపించుగాక!) ఇక్కడ 'తమ్హీస్' అన్న పదానికి మొదటి అర్థాన్ని, అనగా ఎన్నుకోవటం అనే అర్థాన్నే తీసుకున్నారు. ఈ వాక్యంలో దాగివున్న మరో పరమార్థం ఏమిటంటే అల్లాహ్ అవిశ్వాసులను అంతమొందించగోరాడు. తాత్కాలికంగా తమకు లభించిన విజయంతో వారు ఉబ్బిపోయి, తలబిరుసుతనం ప్రదర్శిస్తారు. ఆ తలబిరుసుతనమే వారి పతనానికి, వినాశానికి నాంది వాచకమవుతుంది.

137. అంటే దైవమార్గంలో పోరాడకుండానే, కఠిన పరీక్షలు ఎదుర్కోకుండానే స్వర్గ ప్రవేశం లభిస్తుందని భావిస్తున్నారా? ఎంతమాత్రం కాదు. కఠిన పరీక్షల్లో నెగ్గుకు వచ్చినవారికే స్వర్గం లభిస్తుంది. వేరొక చోట ఇలా సెలవీయబడింది : "ఏమిటీ, మీరు స్వర్గంలో ప్రవేశిస్తామని ఊహిస్తున్నారా? మీకు పూర్వం గతించిన వారికి ఎదురైన పరిస్థితులు మీకింకా ఎదురు కానేలేదు. వారిపై కష్టాలు, బాధలు విరుచుకుపడ్డాయి. తద్వారా

**143** యుద్ధానికి ముందైతే మీరు (వీర) మరణాన్ని ఎంతగానో కోరుకునేవారు.[139] ఇప్పుడు దాన్ని మీరు మీ కళ్లారా తిలకించారు.[140]

وَلَقَدْ كُنْتُمْ تَمَنَّوْنَ الْمَوْتَ مِنْ قَبْلِ اَنْ تَلْقَوْهُ فَقَدْ رَاَيْتُمُوْهُ وَاَنْتُمْ تَنْظُرُوْنَ ﴿١٤٣﴾

వారు బాగా కుదిపివేయబడ్డారు" (అల్ బఖర:214). మరోచోట ఈ విధంగా అనబడింది: "మేము విశ్వసించాము అని అనగానే విడిచిపెట్టబడతామనీ, పరీక్షించబడమని ప్రజలు అనుకుంటున్నారా?" *(అన్ కబూత్-2).*

138. ఈ విషయం ఇంతకుముందు బఖరా సూరాలో కూడా వచ్చింది. సందర్భోచితంగా యిక్కడ కూడా ప్రస్తావనకు వచ్చింది. స్వర్గ ప్రవేశం కోసం మీలోని మేలిమి బంగారాన్ని వేరు చేయాలి. దానికోసం మీరు పరీక్షించబడటం అవసరం. మీలో కల్తీ సరకు ఏదో, మేలిమి సరకు ఏదో కదన రంగంలో కష్టాలెదురైనప్పుడుగాని తెలిసిరాదు.

139. బద్ర్ యుద్ధంలో పాల్గొనలేకపోయిన సహాబీలు కనే కలలను ఈ వాక్యం సూచిస్తున్నది. తమకూ అవకాశం దొరికినట్లయితే తాము కూడా శత్రువుల పంక్తుల్లోకి చొచ్చుకుపోయి, దైవవిరోధులను అంతమొందించి తమ ప్రతాపాన్ని చాటి చెబుతామని వారు చెప్పేవారు. అటువంటి ఔత్సాహిక సహచరుల కోరికపైనే మదీనా నగరం దాటి - శత్రువును ప్రతిఘటించడానికి - బయటికి రావలసి వచ్చింది. కాని తీరా శత్రువులు చేసిన మెరుపుదాడితో ఓటమి పాలైనాక ఈ ఔత్సాహిక యోధుల్లోని ఆవేశం కాస్తా చల్లారిపోయింది. వారిలో కొందరైతే పలాయనం చిత్తగించారు. కొద్దిమంది మాత్రమే స్థిరంగా నిలబడ్డారు. వివరాలు ముమ్ముందు రాబోతున్నాయి - (ఫత్‌హుల్ ఖదీర్). అందుకే హదీసులో సెలవీయబడింది : "మీరు శత్రువుతో ముఖాముఖీ అవ్వాలని కోరుకోకండి. సదా యోగక్షేమాల కోసమే దైవాన్ని ప్రార్థించండి. ఒకవేళ శత్రువును ప్రతిఘటించక తప్పని పరిస్థితే గనక ఏర్పడితే అప్పుడు మొక్కవోని సాహసాన్ని, స్థయిర్యాన్ని కనబరచండి. ఖడ్గాల నీడలోనే స్వర్గం ఉందన్న విషయాన్ని విస్మరించకండి" (సహీహైన్ - ఇబ్నె కసీర్ ఆధారంగా).

140. అంటే ఖడ్గాల ఝుళిపింపుల్లోని మెరుపును, ఈటెల్లోని వేడిని వాడినీ, బాణాలు సృష్టించిన హోరును, యుద్ధ కాముకుల పోరాట పటిమను - వీటన్నింటిలోనూ తొణికిసలాడే మృత్యువును- మీరు మీ చర్మచక్షువులతో తదేకంగా వీక్షించారుగా!; **'రఐతుమ్'** మరియు **'తన్‌జురూన్'** రెండూ ఒకే అర్థం కలిగిన పదాలు. చూడటం అని వాటికి అర్థం. మాటలో చేవ తీసుకురావటం కోసం ఈ పర్యాయపదాలను ఉపయోగించటం జరిగింది.

**144** ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఒక ప్రవక్త మాత్రమే.[141] ఈయనకు పూర్వం కూడా (చాలామంది) ప్రవక్తలు గతించారు. ఒకవేళ ఈయన చనిపోతే లేక చంపబడితే మీరు – ఇస్లాం నుంచి – వెనుతిరిగిపోతారా? వెను తిరిగిపోయే వాడు అల్లాహ్‌కు ఏమాత్రం హాని కలిగించలేడు.[142] కృతజ్ఞతలు తెలిపే వారికి అల్లాహ్ త్వరలోనే మంచి ప్రతిఫలం వొసగుతాడు.[143]

وَمَا مُحَمَّدٌ اِلَّا رَسُوْلٌ ۚ قَدْ خَلَتْ مِنْ قَبْلِهِ الرُّسُلُ ؕ
اَفَا۟ىِٕنْ مَّاتَ اَوْ قُتِلَ انْقَلَبْتُمْ عَلٰۤى اَعْقَابِكُمْ ؕ وَمَنْ
يَّنْقَلِبْ عَلٰى عَقِبَيْهِ فَلَنْ يَّضُرَّ اللّٰهَ شَيْـًٔا ؕ وَسَيَجْزِى
اللّٰهُ الشّٰكِرِيْنَ ۝١٤٤

141. ముహమ్మద్ (స) ఒక దైవప్రవక్తయే. అంటే దైవదౌత్యం మూలంగా ఆయనకు ఈ లోకంలో విశిష్ఠత ప్రాప్తించింది. అంతమాత్రాన ఆయన మానవ సహజమైన విషయాలకు అతీతులు కారు. దైవిక గుణాలు కలిగివున్న వ్యక్తి కూడా కారు. కనుక ఆయన మరణం కూడా ఏనాటికైనా అసంభవమైన విషయమేమీ కాదు.

142. ఉహుద్ పోరాటంలో ముస్లింలకు ఎదురైన ఓటమికి మరో ముఖ్య కారణం; మహాప్రవక్త (స) అంతమొందించబడ్డారన్న వదంతిని అవిశ్వాసులు వ్యాపింపజేయటమే. ఈ వదంతి ముస్లింలలో వ్యాపించటంతో, వారి ఆత్మ విశ్వాసం సన్నగిల్లింది. తమ మధ్య దైవప్రవక్తే(స) లేనపుడు తాము యింకెవరి కోసం పోరాడాలి?! అన్న నిరాశతో వారు వెనుకంజ వేశారు. వారి ఈ ధోరణిని విమర్శిస్తూ ఈ ఆయతు అవతరించింది. అందులో ఏమనబడిందంటే; అవిశ్వాసుల చేతిలో ప్రవక్త హతమార్చబడటం లేదా ప్రవక్తకు మరణం సంభవించటం – ఇదేమీ కొత్త విషయం కాదు. వెనుకటి ప్రవక్తలు కూడా గతించారు. వారిలో కూడా కొందరు తమ జాతుల వారి చేత వధించబడ్డారు. ఒకవేళ మీ మధ్యన ఉన్న ప్రవక్తకు కూడా ఇలాంటి పరిస్థితే ఎదురవుతే, మీరు ఇస్లాం ధర్మం నుంచి మరలిపోతారా? గుర్తుంచుకోండి, ఈ విధంగా వెన్ను చూపినవాడు అల్లాహ్‌కు ఎలాంటి నష్టమూ కలిగించలేడు. అతడు తన స్వయానికే నష్టం చేకూర్చుకుంటాడు.

హి. శ. 11వ యేట దైవప్రవక్త (సఅసం) వాస్తవంగా మరణించినప్పుడు సర్వత్రా విషాదఛాయలు ఆవరించాయి. హ్రజత్ ఉమర్ (రజి) భావోద్రేకాలకు లోనయ్యారు. ఆవేశపూరితులై దైవప్రవక్త (సఅసం) వారి మరణవార్తను ఖండించసాగారు. ఆ సమయంలో హ్రజత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) ఎంతో విజ్ఞతతో, సమయస్ఫూర్తితో దైవప్రవక్త (స) వారి వేదిక ప్రక్కన నిలబడి ఈ ఆయతును పారాయణం చేశారు.

وَمَا كَانَ لِنَفْسٍ أَنْ تَمُوتَ إِلَّا بِإِذْنِ اللَّهِ كِتَابًا مُؤَجَّلًا ۗ وَمَنْ يُرِدْ ثَوَابَ الدُّنْيَا نُؤْتِهِ مِنْهَا ۖ وَمَنْ يُرِدْ ثَوَابَ الْآخِرَةِ نُؤْتِهِ مِنْهَا ۚ وَسَنَجْزِي الشَّاكِرِينَ ﴿١٤٥﴾

**145** దైవాజ్ఞ కానంతవరకూ ఏ ప్రాణీ చావదు. నిర్ధారిత సమయం రాయబడి ఉంది. ప్రాపంచిక ఫలితాన్ని కోరుకున్న వారికి మేము ఎంతో కొంత ఇచ్చేస్తాము. పరలోక ప్రతిఫలాన్ని కోరుకున్న వారికి మేము దాన్ని కూడా అనుగ్రహిస్తాము.[144] కృతజ్ఞులై ఉండేవారికి మేము త్వరలోనే మంచి ప్రతి ఫలాన్ని వొసగుతాము.

وَكَأَيِّنْ مِنْ نَبِيٍّ قَاتَلَ مَعَهُ رِبِّيُّونَ كَثِيرٌ فَمَا وَهَنُوا لِمَا أَصَابَهُمْ فِي سَبِيلِ اللَّهِ وَمَا ضَعُفُوا وَمَا اسْتَكَانُوا ۗ وَاللَّهُ يُحِبُّ الصَّابِرِينَ ﴿١٤٦﴾

**146** ఎంతోమంది ప్రవక్తలకు ఆదరువుగా నిలిచి, ఎందరో సజ్జనులు దైవమార్గంలో పోరాడారు. వారికి కూడా దైవమార్గంలో కష్టాలెదురయ్యాయి. కాని వారెన్నడూ ధైర్యం కోల్పోలేదు, అశక్తతకు లోను కాలేదు, లొంగిపోనూ లేదు. అల్లాహ్ ఇష్ట పడేది (ఇలాంటి) సహనమూర్తులనే.[145]

అంతే! హజ్రత్ ఉమర్ (రజి) గారి ఆవేశం ఒక్కసారిగా చల్లారిపోయింది. అబూబక్ర్ (రజి)గారు ఖుర్ఆన్ వాక్యం పఠిస్తుంటే అప్పుడప్పుడే అది అవతరిస్తోందా! అనిపించింది. అదీగాక, హజ్రత్ ఉమర్ (రజి) ఎంత ఉద్రేకులైనప్పటికీ, ఖుర్ఆన్ పఠించినప్పుడల్లా ఆయన దానికి 'చిత్తం' అనేవారు.

143. ఇక్కడ కృతజ్ఞతలు తెలపటం అంటే భావం దైవమార్గంలో నిలకడ చూపటం, దేవుడు చేసిన అపారమైన మేళ్లకు బదులుగా దైవాదేశాలను పాలించటం అన్నమాట! కృతజ్ఞతా పూర్వకంగా వ్యవహరించేవారిని అల్లాహ్ మరింతగా అనుగ్రహిస్తాడు.

144. ధైర్యం వీడి, పిరికితనం చూపినవారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడానికి ఈ విధంగా ఉపదేశించటం జరిగింది. మరణ సమయం ముందుగానే నిర్ణయించబడి ఉండగా, పిరికిపందలై పారిపోవలసిన అవసరమేముందీ? అలా పారిపోవటం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటీ? మీరిలా పలాయనం చిత్తగించి, కొద్దోగొప్పో ప్రాపంచిక లాభాలను జుర్రుకున్నప్పటికీ, శాశ్వితమైన పరలోకంలో మీకు లభించే పుణ్యఫలం ఏమీ ఉండదు. దీనికి భిన్నంగా పరలోక సాఫల్యాన్ని లక్ష్యంగా పెట్టుకుని జీవించే వారికి పరలోకంలో పుణ్యఫలం ఎలాగూ లభిస్తుంది. అయితే అలాంటివారికి ప్రపంచంలో కూడా అల్లాహ్ – అద్వాన్సుగా – అనుగ్రహిస్తాడు. వారిలో ఉత్తేజాన్ని,

وَمَا كَانَ قَوْلَهُمْ إِلَّا أَنْ قَالُوا رَبَّنَا اغْفِرْ لَنَا
ذُنُوبَنَا وَإِسْرَافَنَا فِي أَمْرِنَا وَثَبِّتْ أَقْدَامَنَا
وَانْصُرْنَا عَلَى الْقَوْمِ الْكٰفِرِينَ ﴿١٤٧﴾

**147** వారిది ఒక్కటే పలుకు : "మా ప్రభూ! మా పాపాలను క్షమించు. మా పనుల్లో మా వల్ల జరిగిన 'అతి'ని మన్నించు. మా పాదాలకు నిలకడను ప్రసాదించు. అవిశ్వాస జనులకు వ్యతిరేకంగా మాకు తోడ్పాటునందించు."

فَآتٰهُمُ اللّٰهُ ثَوَابَ الدُّنْيَا وَحُسْنَ ثَوَابِ الْآخِرَةِ ۗ
وَاللّٰهُ يُحِبُّ الْمُحْسِنِينَ ﴿١٤٨﴾

**148** అల్లాహ్ వారికి ప్రాపంచిక ఫలాన్నీ ఇచ్చాడు, పరలోకపు ఉత్తమ పుణ్య ఫలాన్ని కూడా ప్రసాదించాడు. సత్కార్యాలను ఉత్తమ రీతిలో నిర్వర్తించేవారిని అల్లాహ్ ఎంతగానో ప్రేమిస్తాడు.

يٰٓأَيُّهَا الَّذِينَ آمَنُوٓا إِنْ تُطِيعُوا الَّذِينَ كَفَرُوا
يَرُدُّوكُمْ عَلٰٓى أَعْقَابِكُمْ فَتَنْقَلِبُوا خٰسِرِينَ ﴿١٤٩﴾

**149** ఓ విశ్వాసులారా! మీరు గనక అవిశ్వాసుల మాట విన్నారంటే, వారు మిమ్మల్ని మీ కాలి మడమలపైనే తిరోన్ముఖుల్ని చేస్తారు (ధర్మభ్రష్టుల్ని చేస్తారు). అప్పుడు నష్టపోయేది మీరే.

بَلِ اللّٰهُ مَوْلٰىكُمْ ۚ وَهُوَ خَيْرُ النّٰصِرِينَ ﴿١٥٠﴾

**150** వాస్తవానికి అల్లాహ్‌యే మీ రక్షకుడు, ఆయనే అత్యుత్తమ సహాయకుడూను.[146]

ధైర్యాన్ని నూరిపోయడానికి వెనుకటి ప్రవక్తల, వారి ప్రియసహచరుల అసాధారణ త్యాగాలను, సహన స్థయిర్యాలను కూడా ఉదాహరించటం జరిగింది.

145. అంటే యుద్ధ సందర్భాలలో ఎదురయ్యే కష్టాలకు వెరవకుండా, ఖేదపడకుండా, భయభ్రాంతులకు లోను కాకుండా, శత్రువుకు ఎదురొడ్డి నిలబడే వారిని యిక్కడ సహనశీలురు అని అనటం జరిగింది.

146. ఈ విషయం ఇంతకు ముందు కూడా వచ్చింది. అయినా మళ్లీ పునరావృతమయింది. ఎందుకంటే ఉహుద్ యుద్ధంలో ముస్లింలకు కలిగిన స్వల్ప పరాజయాన్ని అదనుగా తీసుకొని అవిశ్వాసులు, కపటులు ముస్లింలకు ఉచిత సలహాలు ఉదారంగా యివ్వసాగారు. "ఎందుకొచ్చిన తంటాగానీ, మీరు మీ తాతముత్తాతల ధర్మం వైపుకు మరలిపొండి" అని పురికొల్పసాగారు. ఇలాంటి పరిస్థితిలో ముస్లింలు గనక వారి తప్పుడు సలహాలపై అమలుచేస్తూ, నిజంగానే మరలిపోతే జీవితాలు దుర్భరమైపోతాయని,

151 త్వరలోనే మేము అవిశ్వాసుల హృదయాలలో భయాన్ని కలిగిస్తాము. ఎందుకంటే అల్లాహ్ ఏ ప్రమాణాన్నీ అవతరింపజేయనప్పటికీ– నిరాధారంగా– వారు ఇతరత్రా వాటిని అల్లాహ్‌కు భాగస్వాములుగా కల్పిస్తున్నారు. కనుక నరకాగ్నియే వారి నివాస స్థలం.[147] అది దుర్మార్గుల చెడ్డ నివాసం.

سَنُلْقِىْ فِىْ قُلُوْبِ الَّذِيْنَ كَفَرُوا الرُّعْبَ بِمَآ اَشْرَكُوْا بِاللّٰهِ مَا لَمْ يُنَزِّلْ بِهٖ سُلْطٰنًا ۚ وَمَاْوٰىهُمُ النَّارُ ۗ وَبِئْسَ مَثْوَى الظّٰلِمِيْنَ ﴿١٥١﴾

152 అల్లాహ్ మీకు చేసిన వాగ్దానాన్ని నిజం చేసి చూపాడు. అప్పుడు మీరు ఆయన అనుజ్ఞతో వారిని వధించ

وَلَقَدْ صَدَقَكُمُ اللّٰهُ وَعْدَهٗٓ اِذْ تَحُسُّوْنَهُمْ بِاِذْنِهٖ ۚ حَتّٰٓى اِذَا فَشِلْتُمْ وَتَنَازَعْتُمْ فِى الْاَمْرِ وَعَصَيْتُمْ

ఇహపరాలలో వినాశాన్ని చవిచూడవలసి వస్తుందని హెచ్చరించటం జరిగింది. యదార్థానికి సాఫల్యం సిద్ధించేది దైవమార్గంలోనేనని, దైవం మాత్రమే అత్యుత్తమ సహాయకుడనీ ముసల్మానులకు బోధపరచటం జరిగింది.

147. ముస్లింల పరాజయాన్ని చూసిన అవిశ్వాసులు కొందరు, ముస్లింలను నామరూపాల్లే కుండా చేయటానికి ఇంతకన్నా మంచి అవకాశం దొరకదని భావించారు. అయితే అల్లాహ్ ఈ కీలక సమయంలో ముస్లింలంటే సత్య తిరస్కారుల గుండెల్లో దడ పుట్టించాడు. అందుచేత వారు తమ ఆంతర్యాల్లో జనించిన దుష్ట ఆలోచనకు కార్యరూపం యివ్వలేకపోయారు (ఫత్‌హుల్ ఖదీర్). 'సహీహైన్'లోని హదీసు ప్రకారం మహాప్రవక్త (సఅసం) ఇలా అన్నారు : "నాకు పూర్వం ఏ ప్రవక్తకూ యివ్వబడని అయిదు వస్తువులు నాకు యివ్వబడ్డాయి. వాటిలో ఒకటేమంటే, శత్రువు ఒక నెలకాలం ప్రయాణించినంత దూరంలో ఉండగానే అతనిలో నా తాలూకు భయాన్ని కలుగజేసి నాకు సహాయం చేయటం జరిగింది.

ఈ హదీసు ద్వారా బోధపడేదేమంటే శత్రువులకు ఎల్లప్పుడూ ఆయన (స) అంటే ఒకలాంటి భయము, భీతి ఉండేవి. ఆయనతో పాటు ఆయన అనుచరులంటే కూడా శత్రువులు జడుసుకునేవారు. దానికి కారణం వారి షిర్కే. షిర్కుకు ఒడిగట్టేవారు ఎల్లప్పుడూ భయకంపితులై ఉంటారు. మీరు గమనించారో, లేదో! ముస్లింలలోని ఒక పెద్ద వర్గం వారి విశ్వాసాలు బలహీనమై, వారిలో షిర్క్ భావాలు పొడసూపినప్పటి నుంచి వారు సయితం పిరికివారుగా తయారయ్యారు. శత్రువులు వారికి భయ పడాల్సింది పోయి, వారే శత్రువులకు భయపడుతున్నారు.

سَاغَارُ... 

مِنۢ بَعۡدِ مَآ أَرَىٰكُم مَّا تُحِبُّونَۚ مِنكُم مَّن يُرِيدُ
ٱلدُّنۡيَا وَمِنكُم مَّن يُرِيدُ ٱلۡأٓخِرَةَۚ ثُمَّ صَرَفَكُمۡ

సాగారు.[148] అయితే ఆఖరికి మీరు పిరికి తనం చూపారు. కార్యనిర్వహణలో విభేదించుకున్నారు.[149] మీరు ఇష్టపడే వస్తువును ఆయన మీకు చూపేసరికి, మీరు అవిధేయతకు[150] ఒడిగట్టారు. మీలో కొందరు ప్రపంచం కోసం ప్రాకు లాడగా,[151] మరికొందరు పరలోకాన్ని కోరుకున్నారు.[152] అందువల్ల అల్లాహ్

148. ఇంతకీ అల్లాహ్ నిజం చేసి చూపిన ఆ వాగ్దానం ఏది? అన్న ప్రశ్న ఈ సందర్భంగా జనించవచ్చు. ఇది, అల్లాహ్ తాను మూడువేల లేక ఐదువేల దూతల్ని దింపుతానని చేసిన వాగ్దానమేనని కొంతమంది వ్యాఖ్యాతలు తలపోశారు. కాని ఇలా తలపోయ టానికి వీలులేదు. ఎందుకంటే దూతలను దింపుతానన్న అల్లాహ్ వాగ్దానం బద్ర్ యుద్ధానికి మాత్రమే పరిమితం. కాగా; ఈ ఆయతులో ప్రస్తావనకు వచ్చిన వాగ్దానం ముస్లింల విజయానికి, దైవ సహాయానికి సంబంధించిన సర్వసామాన్యమైన వాగ్దానం. ఈ వాగ్దానాన్ని అల్లాహ్ తరఫున అంతిమ దైవప్రవక్త (స), ముస్లిములకు వినిపించి ఉన్నారు. మక్కాలో ఉండగానే ఈ మేరకు కొన్ని ఆయతులు అవతరించాయి. దీని ప్రకారం యుద్ధారంభంలో ముస్లిములు ఆధిక్యతను ప్రదర్శించారు కూడా. 'అప్పుడు మీరు అల్లాహ్ అనుజ్ఞతో వారిని వధించసాగారు' అన్న వాక్యం ఈ విషయాన్నే సూచిస్తోంది.

149. ఇక్కడ విభేదించుకోవటం అంటే అర్థం, ఉహుద్ యుద్ధ సందర్భంగా పర్వతంపై నియమించబడిన 50 మంది విలుకాండ్ర మధ్య ఏర్పడిన భేదాభిప్రాయం. తొలుత ముస్లిములకు లభించిన విజయాన్ని చూసి, విజయధనాన్ని ప్రోగుచేసుకోవాలన్న ఆరాటంతో వారు అక్కడి నుంచి తరలివెళ్ళిన సందర్భం ఇది. దీన్ని అదనుగా తీసుకొని అవిశ్వాసులు ఆ పర్వత మార్గం ద్వారానే వచ్చి ముస్లింలపై విరుచుకుపడ్డారు.

150. అంటే ఈ స్థలం నుంచి ఎట్టి పరిస్థితిలోనూ కదలవద్దన్న దైవప్రవక్త (స) సూచనను ఖాతరు చెయ్యకుండా యుద్ధప్రాప్తి కోసం ఎగబడ్డారు.

151. అంటే తమ కర్తవ్య పాలనను విస్మరించి ప్రాపంచిక ప్రయోజనాలపై దృష్టిని నిలిపారు. నిజానికి వారు ఆ స్థలంలో స్థిరంగా నిలబడి ఉంటే సంపూర్ణ విజయం లభించేది. కాని 'మాలె గనీమత్' (విజయధనం)పై వారికి కలిగిన మక్కువ మూలంగా ఎదురుదెబ్బ తగిలింది.

152. పరలోకాన్ని కోరుకున్నవారంటే, తాము మోహరించబడివున్న స్థలాన్ని వదలి ముందుకు పోవటానికి సుతరామూ ఒప్పుకోనివారు అని భావం. దైవప్రవక్త (స) చేసిన సూచనను

عَنْهُمْ لِيَبْتَلِيَكُمْ ۚ وَلَقَدْ عَفَا عَنكُمْ ۗ وَاللَّهُ ذُو فَضْلٍ عَلَى الْمُؤْمِنِينَ ﴿١٥٢﴾

మిమ్మల్ని పరీక్షించే నిమిత్తం, మిమ్మల్ని వారి నుంచి వెనక్కిమళ్లించాడు.[153] అయినా ఆయన మిమ్మల్ని క్షమించాడు. యదార్థానికి అల్లాహ్ విశ్వాసుల పట్ల గొప్ప అనుగ్రహమూర్తి.[154]

إِذْ تُصْعِدُونَ وَلَا تَلْوُونَ عَلَىٰ أَحَدٍ وَالرَّسُولُ

**153** ఆ సమయంలో మీరు పరారవ సాగారు.[155] ఇంకొకరిని పట్టించుకునే ధ్యాసే మీకు లేకపోయింది. ఆ క్షణంలో వెనుక నుంచి ప్రవక్త మిమ్మల్ని కేక వేస్తూనే వున్నాడు.[156] కనుక మీకు దక్క

ఖచ్చితంగా పాటిస్తూ, తదుపరి ఆజ్ఞ అయ్యేవరకూ అక్కడే నిఘావేసి ఉంచాలని వారు పట్టుబట్టారు.

153. అంటే మొదట్లో మీకు లభించిన విజయాన్ని తరువాత అపజయంగా మార్చి అవిశ్వాసుల ముందు మీరు నిలదొక్కుకోకుండా చేశాడు. ఆ విధంగా మిమ్మల్ని పరీక్షించాడు.

154. మహాప్రవక్త ప్రియసహచరుల (రజి) ఔన్నత్యాన్ని, విశిష్ఠతను ఇది సూచిస్తోంది. మానవ సహజమైన దౌర్బల్యాల వల్ల కొన్ని సందర్భాలలో వారి అడుగులు తడబడినప్పటికీ అల్లాహ్ వారికి ఈ విశిష్టతను అనుగ్రహించాడు. వారిని కటాక్షించాడు. ఎందుకంటే వారు అంతిమ దైవప్రవక్త (స)కు చేదోడు వాదోడుగా నిలిచిన మానవ నవనీతం! సత్యబలమున్న వర్గం!! శ్రేష్ఠసమాజం (ఖైరె ఉమ్మత్)లో ప్రథమశ్రేణికి చెందిన సద్వర్త నుల వర్గం!!! అటువంటి మహనీయులపై భవిష్యత్తులో ఎవరూ వేలెత్తకుండా ఉండటా నికి అల్లాహ్ అప్పటికప్పుడే వారి పొరబాటును ఎత్తిచూపి, మన్నించి, ఇకమీదట ఇలాంటి పొరబాట్లు చెయ్యరాదని ఉపదేశించాడు. అల్లాహ్ స్వయంగా ఖుర్ఆన్‌లో వారిపట్ల సర్వసాధారణమైన మన్నింపుల ప్రకటన చేయగా, ఇకవారి చర్యను తూలనాడే అవకాశం ఇతరులకు ఎక్కడ ఉంది? సహీహ్ బుఖారీలో పొందుపరచబడిన ఒక సంఘటన ప్రకారం, ఒకసారి హజ్ యాత్ర సందర్భంగా ఒకానొక వ్యక్తి హజ్రత్ ఉస్మాన్ (రజి)పై కొన్ని అభ్యంతరాలు లేవనెత్తాడు. బద్ర్ యుద్ధంలోనూ, బైతె రిజ్వాన్ (రిజ్వాన్ ప్రతిజ్ఞ) సందర్భంగానూ ఆయన ఎందుకు హాజరు కాలేదు? అన్నది వాటిలో ఒకటి. ఉహుద్ యుద్ధంలో ఆయన వెన్నుచూపి పారిపోయారని కూడా అతడు ఆక్షేపించాడు. దానికి హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) ఎంతో సముచితమైన రీతిలో

| | |
|---|---|
| కుండా పోయిన దాని గురించి, వాటిల్లిన నష్టాన్ని గురించి మీరు బాధపడకుండా ఉండటానికి అల్లాహ్ మీకు దుఃఖం వెంబడి దుఃఖం[157] కలుగజేశాడు.[158] మీరు చేసే పనులన్నీ అల్లాహ్‌కు తెలుసు. | يَدْعُوكُمْ فِيٓ أُخْرَىٰكُمْ فَأَثَٰبَكُمْ غَمًّۢا بِغَمٍّ لِّكَيْلَا تَحْزَنُوا۟ عَلَىٰ مَا فَاتَكُمْ وَلَا مَآ أَصَٰبَكُمْ ۗ وَٱللَّهُ خَبِيرٌۢ بِمَا تَعْمَلُونَ ﴿١٥٣﴾ |

సమాధానమిచ్చారు. ఆ సమాధానం ఇది: "బద్ర్ యుద్ధ సందర్భంగా ఆయన సతీమణి (అంటే దైవప్రవక్త కుమార్తె) వ్యాధిగ్రస్తులై ఉన్నారు. బైతె రిజ్వాన్ సందర్భంగా ఆయన దైవప్రవక్త (స) తరపున ప్రత్యేక దూతగా మక్కా వెళ్ళి ఉన్నారు. ఇక ఉహుద్ యుద్ధంలో పలాయనమంటారా! దాన్ని అల్లాహ్ మన్నించాడు" (సహీహ్ బుఖారీ : ఉహుద్ యుద్ధ ప్రస్తావన).

155. అవిశ్వాసులు చేసిన మెరుపుదాడి ధాటికి ముస్లింలు తట్టుకోలేకపోయారు. ఒక్కసారిగా గంద్రగోళం ఏర్పడింది. కలకలం రేగింది. ముస్లింలలో చాలామంది కదనరంగం నుండి పరుగెత్తసాగారు. **'తుస్‌యిదూన'** – ఇది 'ఇస్‌ఆద్' నుంచి ఏర్పడిన పదం. వెనక్కి చూడకుండా పరుగెత్తటం, గుట్టపైకి పరుగెత్తటమని దాని అర్థం (తబ్రీ).

156. దైవప్రవక్త (సఅసం) కొద్దిమంది సహచరులతో యుద్ధ మైదానంలోనే ఉండిపోయారు. పారిపోతున్న వారినుద్దేశ్యించి "దైవదాసులారా! నా వైపుకు తిరిగి రండి. దైవదాసులారా! నా వైపుకు తిరిగి రండి" అని కేకలేశారు. కాని ఆ గంద్రగోళంలో ఆయన (స) మాటను ఎవరూ వినిపించుకోలేదు.

157. **'ఫఅసాబకుమ్'** (فَأَثَٰبَكُمْ) అంటే మీ బాధ్యతా నిర్లక్ష్యం మూలంగా దేవుడు మీకు దుఃఖం తరువాత దుఃఖం కలుగజేశాడు. ఇబ్నె జరీర్, ఇబ్నె కసీర్ తదితర వ్యాఖ్యాతలు తీసుకున్న అర్థం ప్రకారం యిక్కడ మొదటి దుఃఖానికి భావం విజయం మరియు విజయప్రాప్తి దక్కకుండా పోవటం. రెండవ దుఃఖానికి భావం ముస్లింలకు అపారమైన ప్రాణనష్టం జరగటం. దైవప్రవక్త (సఅసం) వారి ఆదేశాన్ని పాటించకపోవటం వల్ల ఈ పరిస్థితి ఉత్పన్నమైంది. అదీగాక, దైవప్రవక్త(స) యుద్ధంలో అమరగతి నొందారన్న వదంతి కూడా వారి దుఃఖాన్ని మరింతగా పెంచింది.

158. ఈ విధంగా అల్లాహ్ వారికి దుఃఖం వెంబడి దుఃఖం కలుగజేయటంలో ఒక పరమార్థం కూడా దాగి ఉంది. అదేమంటే కష్టాలకు ఓర్చుకునే, ప్రతికూల పవనాలకు ఎదురీదే సామర్థ్యం, స్థయిర్యం వారిలో పెరగాలి. ఈ గుణం వారిలో పెంపొందిననాడు జరిగిన నష్టంపై కృంగిపోయి, చేతులెత్తేసే దయనీయ స్థితి రాకుండా ఉంటుంది.

**154** మరి ఈ దుఃఖం తరువాత ఆయన శాంతియుత స్థితిని మీపై అవతరింప జేశాడు. దాంతో మీలోని ఒక వర్గం వారిపై కునుకు ఆవహించసాగింది.[159] అయితే మరోవర్గం వారు తమ ప్రాణ రక్షణ[160] గురించి తీవ్ర విచారంలో పడి పోయారు. వారు అల్లాహ్ యెడల మరీ అజ్ఞానంతో కూడిన, సత్యదూరమైన సందేహాలను, అనుమానాలను వ్యక్తపరచ సాగారు.[161] "ఇంతకీ మాకంటూ ఏదన్నా అధికారం ఉందా?"[162] అని వారనేవారు. "దీనికి సంబంధించిన నిర్ణయాధికారం

ثُمَّ أَنزَلَ عَلَيْكُم مِّن بَعْدِ الْغَمِّ أَمَنَةً نُّعَاسًا يَغْشَىٰ طَائِفَةً
مِّنكُمْ وَطَائِفَةٌ قَدْ أَهَمَّتْهُمْ أَنفُسُهُمْ يَظُنُّونَ بِاللَّهِ غَيْرَ الْحَقِّ
ظَنَّ الْجَاهِلِيَّةِ يَقُولُونَ هَل لَّنَا مِنَ الْأَمْرِ مِن شَيْءٍ قُلْ إِنَّ
الْأَمْرَ كُلَّهُ لِلَّهِ يُخْفُونَ فِي أَنفُسِهِم مَّا لَا يُبْدُونَ لَكَ يَقُولُونَ

159. ఇంతకు ముందు ప్రస్తావించబడిన దీనావస్థ తరువాత అల్లాహ్ ముస్లింలపై దయ చూపాడు. యుద్ధరంగంలో మిగిలిపోయిన ముస్లింలపై ఆయన ఒక రకమయిన ప్రశాంత స్థితిని కల్పించాడు. దాంతో వారు కునుకు తీశారు. ఈ కునుకు అల్లాహ్ తరఫు నుంచి అవతరించిన సహాయానికి, ప్రశాంతతకు నిదర్శనం. దాని గురించి హజ్రత్ అబూ తల్హా (రజి) ఇలా అంటున్నారు: ఉహుద్ మైదానంలో కునుకు పట్టిన వారిలో నేనూ ఉన్నాను. నా చేతిలో వున్న ఖడ్గం ఎన్నోసార్లు చేజారి కిందపడింది. నేను దాన్ని పట్టుకునేవాణ్ణి. అది మళ్లీ పడిపోయేది. మళ్లీ పట్టుకుంటే మళ్లీ జారిపడేది" (సహీహ్ బుఖారీ); **'తాయిఫతున్'** అనే పదం – ఏకవచనం, బహువచనం – రెండింటి కోసం ఉపయోగించబడుతుంది (ఫత్‌హుల్ ఖదీర్).

160. వీరు ఎవరో కాదు, మదీనాలోని కపటులు (మునాఫిక్‌లు). వారికెంతసేపటికీ తమ ప్రాణాల గురించిన దిగులు తప్ప మరో ఆలోచన ఉండేది కాదు.

161. అంటే దైవప్రవక్త (సఅసం) వారి సందేశంలో ఏదో లోపం ఉందనీ, ఆయన (స) అందజేసే జీవన విధానం (దీన్) యొక్క భవిష్యత్తు ప్రమాదంలో పడిందనీ, ఆయన (స)కు దైవసహాయం అందటం లేదనీ – ఇలా రకరకాలుగా అనుమానించసాగారు.

162. ఇప్పుడింతకీ దైవం తరఫున మాకేదన్నా సహాయం అందుతుందా? లేదా? పోనీ అదీ కాదంటే కనీసం మా మాట అయినా చెల్లుతుందా? లేదా? అన్నది వారి ఉద్దేశం.

అంతా అల్లాహ్‌దే"[163] అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు. వారు తమ ఆంతర్యాల్లో అణచి పెట్టుకున్న విషయాలను నీ ముందు వెలిబుచ్చటం లేదు.[164] "మా కంటూ అధికారమేదైనా ఉండి ఉంటే మేమిలా హతమార్చబడి ఉండేవాళ్ళం కాము"[165] అని వారంటున్నారు. (అంటే తమ మనుషులు చంపబడేవారు కాదు అని వారి అభిప్రాయం). "ఒకవేళ మీరు మీ ఇండ్లల్లోనే ఉన్నప్పటికీ, వధించబడటం అన్నది మీకు రాసిపెట్టి ఉంటే మీ అంతట మీరే వధ్యస్థలాలకు వచ్చి తీర్తారు"[166] అని వారికి చెప్పు. మీ మనసుల్లో దాగి ఉన్న వాటిని పరికించేందుకు, మీ హృదయాలలో వున్న దానిని శుద్ధి చేసేందుకు[167] (అల్లాహ్ ఈ పరిస్థితులను ఉత్పన్నం చేశాడు). అల్లాహ్ గుండెల్లోని గుట్టును బాగా ఎరిగినవాడు.[168]

لَوْ كَانَ لَنَا مِنَ الْأَمْرِ شَيْءٌ مَّا قُتِلْنَا هَاهُنَا قُل لَّوْ كُنتُمْ فِي بُيُوتِكُمْ
لَبَرَزَ الَّذِينَ كُتِبَ عَلَيْهِمُ الْقَتْلُ إِلَىٰ مَضَاجِعِهِمْ ۖ وَلِيَبْتَلِيَ
اللَّهُ مَا فِي صُدُورِكُمْ وَلِيُمَحِّصَ مَا فِي قُلُوبِكُمْ ۗ وَاللَّهُ عَلِيمٌ
بِذَاتِ الصُّدُورِ ﴿١٥٤﴾

163. అంటే, ఈ వ్యవహారం మీ అధీనంలో లేదు. సహాయమైనా, విజయమైనా దైవాజ్ఞతోనే లభిస్తుంది. ఏది చేయాలి? ఏది చేయకూడదనే దాన్ని ఆయనే నిర్ణయిస్తాడు, మీరు కాదు అని భావం.

164. అంటే, వారు తమ మనసుల్లో 'కాపట్యం' (నిఫాఖ్) అనే కుల్లును దాచిపెట్టుకున్నారు. పైకి మాత్రం 'మార్గదర్శకత్వం' కోసం ఎదురుచూస్తున్నామని అంటారు. కాని అంతరంగంలోని ఉద్దేశం వేరే ఉంది.

165. ఈ మాటలు వారు పరస్పరం చెప్పుకుంటారు లేదా లోలోపలే చెప్పుకుంటారు.

166. ఇలాంటి కాకిలెక్కల వల్ల ప్రయోజనం ఏమిటీ? మరణం ఏదో ఒకరోజు రావటం తథ్యం. దాన్నుంచి ఎవరూ తప్పించుకోలేరు. దాన్ని వాయిదా వెయ్యనూ లేరు. అది కూడా దేవుడు రాసిపెట్టినచోటే ఆ మృత్యువు మిమ్మల్ని కబళిస్తుంది. ఒకవేళ ఏదో ఒకచోట మీ మరణం లిఖించబడి ఉండి, మీరు మీ ఇండ్లల్లో కూర్చుని ఉన్నా- అది మిమ్మల్ని ఏదో ఒక వంకతో అక్కడికి లాక్కుపోతుంది.

| | |
|---|---|
| **155** ఇరు సమూహాలు ముఖాముఖీ అయిన రోజున మీలో కొందరు వెన్ను చూపారు. వారు చేసిన కొన్ని తప్పుల వల్ల షైతాన్ వారిని తడబాటుకు లోను చేశాడు.[169] అయినా అల్లాహ్ వారిని మన్నించాడు.[170] అల్లాహ్ క్షమించేవాడు, సహనశీలుడూను. | إِنَّ الَّذِينَ تَوَلَّوْا مِنكُمْ يَوْمَ الْتَقَى الْجَمْعَانِ إِنَّمَا اسْتَزَلَّهُمُ الشَّيْطَانُ بِبَعْضِ مَا كَسَبُوا وَلَقَدْ عَفَا اللَّهُ عَنْهُمْ إِنَّ اللَّهَ غَفُورٌ حَلِيمٌ ﴿١٥٥﴾ |

167. సంభవించిన పరిణామాలను తలచుకుని మీరు ఆందోళన చెందకండి. ఈ పరిణామాల ద్వారా కాపట్యరోగం ఉన్నవారెవరో మీనుండి ఏరిపారవేసే అవకాశం కలిగింది. ఈ పరీక్షలో మీరు పోతపోయబడ్డారు. తప్పాతాలంతా ఎగిరిపోగా దైవానికి కావలసిన మేలైన సరకు – అంటే సత్యబలం ఉన్న వర్గం – నిలబడింది. ఆ తరువాత ఆయన పైశాచిక ప్రేరణల నుంచి మీ హృదయాలను పరిశుద్ధం చేశాడు.

168. మీలో నికార్సయిన ముస్లింలు ఎవరో, కాపట్య ముసుగును వేసుకున్న వారెవరో అల్లాహ్‌కు బాగా తెలుసు. ధర్మయుద్ధంలో దాగివున్న అసంఖ్యాక పరమార్థాలలో ఒకటేమంటే దాని ద్వారా చిత్తశుద్ధిగల విశ్వాసులెవరో – వంచనా శిల్ప నిష్ణాతులెవరో స్పష్టంగా తేలిపోతుంది. ఆ తరువాత సభ్యసమాజ సభ్యులు వారిని గుర్తెరిగి వారి యెడల అప్రమత్తంగా ఉండగలుగుతారు.

169. అంటే ఉహుద్ యుద్ధ సందర్భంగా ముస్లింల వల్ల జరిగిన పొరబాట్లకు కారణం వారిలోని కొన్ని బలహీనతలే. అందువల్ల షైతాన్ వారిని బోల్తా కొట్టించటంలో ఆ రోజు కూడా సఫలీకృతుడయ్యాడు. తొలికాలపు సజ్జనులు (సలఫ్‌లు) కొంతమంది వక్కాణించినట్లు "సత్కార్యానికి బదులుగా మరిన్ని సత్కార్యాలు చేసే సద్బుద్ధి మనిషికి ప్రసాదించబడుతుంది. చెడుకు ప్రతిఫలంగా మరిన్ని చెడులకు ద్వారం తెరచుకుంటుంది."

170. అల్లాహ్ ప్రవక్త (స) గారి ప్రియసహచరుల పొరబాట్లను ఎత్తిచూపి, వాటి పరిణామాలను, అందలి పరమార్థాలను వివరిస్తూనే తన మన్నింపుల ప్రకటన కూడా చేయటం విశేషం! దీనిద్వారా మనకు బోధపడే ముఖ్య విషయం ఏమిటంటే ప్రవక్త (స) గారి ప్రియసహచరులు అల్లాహ్‌కు కూడా ప్రీతిపాత్రులు. ఆ సత్య విశ్వాసులను స్వయంగా అల్లాహ్ మన్నించి, వారిపట్ల ప్రసన్నుడవగా, ఇక ఆ మహనీయులను విమర్శించే, వారి చర్యలను గర్హించే హక్కు మనబోటి సామాన్య ముస్లింలకు ఏమాత్రం లేదు. ఇది ముస్లిములందరికీ ఒక హెచ్చరిక లాంటిది.

يَاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَكُوْنُوْا كَالَّذِيْنَ كَفَرُوْا وَقَالُوْا
لِاِخْوَانِهِمْ اِذَا ضَرَبُوْا فِى الْاَرْضِ اَوْ كَانُوْا غُزًّى لَّوْ كَانُوْا
عِنْدَنَا مَا مَاتُوْا وَمَا قُتِلُوْا لِيَجْعَلَ اللّٰهُ ذٰلِكَ حَسْرَةً فِىْ
قُلُوْبِهِمْ وَاللّٰهُ يُحْىٖ وَيُمِيْتُ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ
بَصِيْرٌ ﴿١٥٦﴾

**156** ఓ విశ్వసించిన వారలారా! మీరు ఆ అవిశ్వాసుల్లాగా ప్రవర్తించకండి. వారు, తమ సోదరులు ప్రయాణంలోనో, యుద్ధం లోనో ఉన్నప్పుడు "ఒకవేళ వారు మా వద్దనే ఉండిఉంటే చనిపోయేవారూ కాదు, చంపబడేవారూ కాదు"[171] అని అంటారు. ఈ విధమైన వారి ఆలోచనలను అల్లాహ్ వారి హృదయశోకానికి కారణాలుగా చేయాలనే[172] వారిలాంటి మాటలు మాట్లాడుతుంటారు. వాస్తవానికి ప్రాణ భిక్ష పెట్టేవాడు, ప్రాణం తీసేవాడు అల్లాహ్ మాత్రమే. మీరు చేసే పనులన్నిటినీ అల్లాహ్ కనిపెడుతూనే ఉన్నాడు.

وَلَئِنْ قُتِلْتُمْ فِىْ سَبِيْلِ اللّٰهِ اَوْ مُتُّمْ لَمَغْفِرَةٌ مِّنَ اللّٰهِ
وَرَحْمَةٌ خَيْرٌ مِّمَّا يَجْمَعُوْنَ ﴿١٥٧﴾

**157** మీరు దైవమార్గంలో చంపబడినా లేక చనిపోయినా, (మీకు లభించే) దేవుని క్షమాభిక్ష మరియు కారుణ్యం వారు కూడబెడుతున్న దానికన్నా ఎంతో మేలైనవి.[173]

171. ఇలాంటి మిథ్యా విశ్వాసాల నుండి ముస్లిములను జాగరూకపరచటం దీని అసలు ఉద్దేశం. 'అయితే గీతే' లాంటి ఊహాగానాలు మనిషి విశ్వాసాన్ని (ఈమాన్‌ను) బలహీన పరుస్తాయి. వాస్తవానికి ఆనాటి అవిశ్వాసులలో, కపటులలో ఇలాంటి భావాలు తిష్ఠవేసి ఉండేవి. ఇవి పిరికితనానికి ప్రతీకలు. జీవన్మరణాలు దైవాధీనమై ఉన్నాయనీ, మరణానికి ఒక సమయం నిర్ధారించబడి ఉందని మనిషి తలపోసినపుడు అతనికి సంకల్ప బలం సిద్ధిస్తుంది. అతనిలో ఆత్మ విశ్వాసం పెంపొందుతుంది. దైవమార్గంలో పోరాట పటిమను ప్రదర్శించే స్ఫూర్తి లభిస్తుంది.

172. విశ్వాసంలోని ఈ చెడుగు హృదయావేదనకే కారణభూతం అవుతుంది. "ఒకవేళ వారు ఇల్లు విడిచిపోకుండా ఉంటే లేక కదన రంగానికి కదం తొక్కకుండా – ఇంట్లోనే ఉండిపోతే–ఈ దుర్గతి పట్టేది కాదు" లాంటి మాటలు అర్థం పర్థం లేనివి. పటిష్టమైన కంచుకోటలలో కూర్చుని ఉన్నా, కాంక్రీటు బంకర్లలో తలదాచుకున్నా మృత్యువు వదలిపెట్టదు. రావలసిన సమయానికి అది వచ్చితీరుతుంది. "మీరెక్కడున్నా,

ولَبِنْ مُّتُّمْ اَوْ قُتِلْتُمْ لَاِالَى اللّٰهِ تُحْشَرُوْنَ ﴿١٥٨﴾

**158** మీరు చనిపోయినా లేక చంప బడినా (చివరకు) మీరు సమీకరించబడేది అల్లాహ్ వద్దకే (అని మరువకండి).

فَبِمَا رَحْمَةٍ مِّنَ اللّٰهِ لِنْتَ لَهُمْ ۚ وَلَوْ كُنْتَ فَظًّا غَلِيْظَ الْقَلْبِ لَانْفَضُّوْا مِنْ حَوْلِكَ ۖ فَاعْفُ عَنْهُمْ وَاسْتَغْفِرْ لَهُمْ

**159** (ఓ ప్రవక్తా!) అల్లాహ్ దయవల్లనే నీవు వారి యెడల మృదు మనస్కుడ వయ్యావు. ఒకవేళ నువ్వే గనక కర్కశుడవు, కఠిన మనస్కుడవు అయివుంటే వారంతా నీ దగ్గరి నుంచి వెళ్ళిపోయేవారు.[174] కనుక నువ్వు వారిపట్ల మన్నింపుల వైఖరిని అవలంబించు, వారి క్షమాపణ కోసం (దైవాన్ని) వేడుకో. కార్య నిర్వహణలో వారిని సంప్రదిస్తూ ఉండు.[175]

పటిష్టమయిన కోటలలో ఉన్నాసరే మృత్యువు మిమ్మల్ని పట్టుకొని తీరుతుంది" (అన్ నిసా-78). కాబట్టి దృఢ విశ్వాసంగల ముస్లిములు మాత్రమే ఇలాంటి హృదయావేదన నుంచి బయటపడగలుగుతారు.

173. మృత్యువైతే ఎట్టి పరిస్థితిలోనూ రాక తప్పదు. అయితే మరణించిన పిదప మనిషి దేవుని క్షమాభిక్షకు, దైవకారుణ్యానికి అర్హుడయ్యాడంటే అతడు ఇహలోకంలో జీవితాంతం కష్టపడి కూడబెట్టిన సిరిసంపదలన్నింటికన్నా శ్రేష్ఠమైన దాన్ని పొందినట్లే. అందుకే దైవమార్గంలో పోరాడేందుకు ఎన్నడూ వెరవకూడదు. సంతోషంగా, ఆనందంగా దానికోసం ముందుకు రావాలి. చిత్తశుద్ధితో అతనాపని చేస్తే నిశ్చయంగా దైవకారుణ్యం, దేవుని క్షమ అతన్ని వరిస్తాయి.

174. మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం) స్వతహాగా ప్రేమమయులు. అల్లాహ్ తన ప్రవక్తలోని ఈ గుణాన్ని గురించి చెబుతూ, నీలోని ఈ మృదుత్వానికీ, దయార్ద్రతలకు అసలు కారణం దైవకృపే. దైవధర్మ ప్రచారానికి ఈ మృదుత్వం ఎంతో అవసరం. నీలోనే గనక ఈ సద్గుణం ఉండి ఉండకపోతే, దీనికి బదులుగా నీవు కఠిన స్వభావుడవు, దురుసు వైఖరి కలవాడవు అయివుంటే జనులు నీకు దగ్గరయ్యేబదులు, దూరం వెళ్ళిపొయ్యేవారు. అందుకే నీవు నీ సహచరుల పట్ల నిత్యం మన్నింపుల వైఖరినే అవలంబిస్తూ ఉండాలని ఉపదేశిస్తున్నాడు.

175. అంటే, తోటి ముస్లింల హృదయాలను జయించే పనుల్లో ఒకటి అభిప్రాయాలను తెలుసుకుంటూ ఉండటం. ఈ ఆయతు ద్వారా సలహా సంప్రతింపుల ఆవశ్యకత

وَشَاوِرْهُمْ فِي الْأَمْرِ ۚ فَإِذَا عَزَمْتَ فَتَوَكَّلْ عَلَى اللّٰهِ ۚ إِنَّ اللّٰهَ يُحِبُّ الْمُتَوَكِّلِينَ ﴿١٥٩﴾

ఏదైనా పని గురించి తుది నిర్ణయానికి వచ్చినప్పుడు, అల్లాహ్‌పై భారం మోపు.[176] నిశ్చయంగా అల్లాహ్ తనను నమ్ముకున్న వారిని ప్రేమిస్తాడు.

إِنْ يَنْصُرْكُمُ اللّٰهُ فَلَا غَالِبَ لَكُمْ ۚ وَإِنْ يَخْذُلْكُمْ فَمَنْ ذَا الَّذِي يَنْصُرُكُمْ مِنْ بَعْدِهِ ۗ وَعَلَى اللّٰهِ فَلْيَتَوَكَّلِ الْمُؤْمِنُونَ ﴿١٦٠﴾

**160** అల్లాహ్‌యే గనక మీకు తోడ్పాటు నందిస్తే ఇక మిమ్మల్ని ఎవరూ జయించ లేరు. ఒకవేళ ఆయనే గనక మిమ్మల్ని విడిచిపెట్టేస్తే, తరువాత మీకు సహాయపడ గలవాడెవడు? కాబట్టి విశ్వసించిన వారు సదా అల్లాహ్‌నే నమ్ముకోవాలి.

ఏమిటో అర్థమవుతుంది. కొంతమంది విద్వాంసులు ఈ సలహా సంప్రతింపులను ‘వాజిబ్’ (అవశ్యం) గా తలపోయగా, మరికొంతమంది ‘ముస్తహబ్’ (అభిలషణీయం)గా భావించారు (ఇబ్నె కసీర్). ఈ నేపథ్యంలో ఇమామ్ షౌకానీ ఇలా వ్యాఖ్యానించారు : “పరిపాలకులు తమకు తెలియని విషయాలపై లేక తమకు అనుమానం ఉన్న అంశాలపై చర్య తీసుకునే ముందు విద్వాంసులను సంప్రతించటం అవసరం. సైనిక వ్యవహారాల్లో సైనికాధికారుల్ని సంప్రతించాలి. ప్రజా ప్రయోజనాల గురించి ఆలోచిస్తున్నప్పుడు నిపుణులను, మేధావులను సంప్రతించాలి. వివిధ ప్రాంతాల వారి అవసరాలను, ప్రాధాన్యతలను అవలోకనం చేసే సమయంలో తన క్రిందివారిని, గవర్నర్లను సంప్రతించాలి.”

‘ధర్మవేత్తలను, విద్వాంసులను సంప్రతించకుండా నిర్ణయాలు తీసుకునే పరిపాలకుణ్ణి గద్దె దింపటం వాజిబ్ (తప్పనిసరి) అన్న విషయంలో ఎలాంటి భేదాభిప్రాయం లేదు’ అని ఇబ్నె తైమియా అన్నారు. అయితే ఈ ధర్మవేత్తలను సంప్రతించటమనేది, షరీఅత్‌లో వివరించబడని లేక రాజ్యంలో ఏర్పాట్లకు సంబంధించిన విషయాల వరకు మాత్రమే పరిమితం. పోతే ఏ విషయంలో షరీఅత్ ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయో వాటిలో ఇక వేరొకరి సలహాలు తీసుకోవలసిన అవసరం ఉండదు (ఫత్‌హుల్ ఖదీర్).

176. అంటే, సలహా తీసుకున్న తరువాత నీవు ఏది సముచితమనుకుంటే దాన్ని చెయ్యి. కాని అల్లాహ్‌పై ఆధారపడి మరీ చెయ్యి. దీని ద్వారా బోధపడేదేమిటంటే, సలహా మండలిని సంప్రతించిన మీదట కూడా అంతిమ నిర్ణయం రాజ్యాధికారిదే అవుతుంది. సలహా మండలి చెప్పిన ప్రతిదానినీ పరిపాలకుడు పాటించనవసరం లేదు.

وما كان لنبي أن يغل ومن يغلل يأت بما غل يوم
القيامة ثم توفى كل نفس ما كسبت وهم لا يظلمون ١٦١

**161** ఒక ప్రవక్త ద్రోహానికి పాల్పడటమనేది జరగని పని.[177] ద్రోహానికి పాల్పడే ప్రతి ఒక్కడూ తను ద్రోహానికి పాల్పడిన దానిని తీసుకుని ప్రళయదినాన హాజరవుతాడు. తరువాత ప్రతి ఒక్కరికీ వారు చేసుకున్న కర్మలకు పూర్తి ప్రతిఫలం ఇవ్వబడుతుంది. వారికెలాంటి అన్యాయం జరగదు.

أفمن اتبع رضوان الله كمن باء بسخط من الله ومأواه
جهنم وبئس المصير ١٦٢

**162** ఏమిటీ, దైవ ప్రసన్నతకు అనుగుణంగా నడుచుకున్నవాడు, దైవాగ్రహానికి పాత్రుడై అతిచెడ్డ నివాసమైన నరకానికి పోయేవానితో సమానుడవుతాడా?

هم درجت عند الله والله بصير بما يعملون ١٦٣

**163** అల్లాహ్ వద్ద వారి స్థానాలు వేర్వేరుగా ఉన్నాయి సుమా! వారు చేసేదంతా అల్లాహ్ చూస్తూనే ఉన్నాడు.

గమనార్హమైన మరో విషయం ఏమిటంటే సలహాదారులు ఎన్ని మంచి సలహాలిచ్చే వారైనప్పటికీ పరిపాలకుడు అల్లాహ్‌పై ఆధారపడక తప్పదు. వచ్చే ఆయతులో కూడా అల్లాహ్‌పై భారం మోపమని మళ్ళీ తాకీదు చేయబడింది.

177. ఉహుద్ యుద్ధ సందర్భంగా తమ స్థానాలను వదలిపెట్టి విజయప్రాప్తి వైపుకు పరుగులు తీసినవారి మనసుల్లో వచ్చిన ఆలోచన ఏమిటంటే తాము గనక సకాలంలో అక్కడికి చేరుకోకపోతే, ఇతరులు వాటిని స్వాహా చేస్తారు. దానిపై ఈ హెచ్చరిక వచ్చింది. విజయ ధనంలో నుంచి మీ వాటా మీకు దక్కదని అసలు మీరెలా అనుకున్నారు? ఏమిటీ, మీకు మీ నాయకుడు అయిన ముహమ్మద్ (సఅసం)పై భరోసా లేకుండా పోయిందా? గుర్తుంచుకోండి! ఒక ప్రవక్త ద్వారా ఎన్నటికీ, ఎలాంటి అవినీతీ జరగదు. ఇది ముమ్మాటికీ అసంభవం. ఎందుకంటే అవినీతి అనేది ప్రవక్త నైజానికే వ్యతిరేకం. ఒకవేళ ప్రవక్తే అవినీతిపరుడైతే మరి అతని దైవదౌత్యం ఎలా నమ్మశక్యం అవుతుంది? అవినీతి లేక ద్రోహం (ఖియానత్) మహాపరాధం. హదీసులలో అది నిర్ద్వంద్వంగా ఖండించబడింది.

**164** అల్లాహ్ విశ్వాసులకు చేసిన మహోపకారం ఏమిటంటే, ఆయన వారిలో నుండే ఒక ప్రవక్తను ఎన్నుకుని వారి వద్దకు పంపాడు.[178] అతడు వారికి ఆయన వాక్యాలను చదివి వినిపిస్తాడు. వారిని పరిశుద్ధుల్ని చేస్తాడు. వారికి గ్రంథ జ్ఞానాన్నీ, వివేకాన్నీ బోధిస్తాడు.[179] నిశ్చ

لَقَدْ مَنَّ اللّٰهُ عَلَى الْمُؤْمِنِيْنَ اِذْ بَعَثَ فِيْهِمْ رَسُوْلًا مِّنْ اَنْفُسِهِمْ يَتْلُوْا عَلَيْهِمْ اٰيٰتِهٖ وَيُزَكِّيْهِمْ وَيُعَلِّمُهُمُ الْكِتٰبَ وَالْحِكْمَةَ

178. దైవప్రవక్త ఒక మానవ మాత్రుడు కావటం, ఆ ప్రజా సమూహంలో నుంచే వారిని సంస్కరించే ప్రవక్తను దేవుడు ఎంపిక చేయటం నిశ్చయంగా దైవకృపే అనీ, ఇది మానవాళికి దేవుడు చేసిన మహోపకారం అనీ వివరించటం జరిగింది. (1). ఎందుకంటే అతడు ఆ జాతి జనులు మాట్లాడే భాషలోనే దైవసందేశాన్ని అందజేస్తాడు. వారి యాసలోనే వారిని పలకరిస్తాడు. అందువల్ల ప్రతివ్యక్తీ అతని మాటను తొందరగా అర్థం చేసుకుంటాడు. (2). అతడు మానవమాత్రుడై ఉండటం మూలంగా మనుజ జాతి అతనికి తొందరగా దగ్గరవుతుంది. (3). ఒక మనిషి మరో మనిషిని అనుసరించగలడు గాని, మనిషనేవాడు దైవదూతలను అనుసరించలేడు. దైవదూత కూడా మానవుల మనోభావాలను, వారి అవసరాలను సరిగ్గా అర్థం చేసుకోలేడు. అందుకే ప్రవక్తలను దైవదూతల నుంచి ఎన్నుకుని ఉంటే వారు దైవధర్మ ప్రచారానికి సంబంధించిన బాధ్యతలను సజావుగా నిర్వర్తించలేకపోయేవారు. అందుకే తన ప్రవక్తలందరినీ అల్లాహ్ మానవజాతి నుంచే ఎన్నుకున్నాడు. వారు మాట్లాడే భాషలోనే దైవసందేశాన్ని అవతరింపజేశాడు. దానికి నిదర్శనాలివి :

1. "(ఓ ప్రవక్తా!) మీకు పూర్వం మేము పంపిన ప్రవక్తలంతా మానవులే. వారికి మేము 'వహీ'ని అందజేసేవారం." (అంబియా – 7)
2. "(ఓ ప్రవక్తా!) మీకు పూర్వం మేము పంపిన ప్రవక్తలంతా అన్నం తినేవారే. బజార్లలో సంచరించేవారే." (అల్ ఫుర్ఖాన్ – 20)

స్వయానా దైవప్రవక్త చేత ఇలా చెప్పించటం జరిగింది :

3. "(ఓ ప్రవక్తా!) వారితో అనండి: నేనూ మీలాంటి ఒక మానవుణ్ణే. అయితే నాపై 'వహీ' అవతరిస్తుంది." (హామీమ్ సజ్దా – 6)

ఈనాడు చాలామంది ముహమ్మద్ ప్రవక్త (స) మానవ మాత్రులేనన్న విషయాన్ని గ్రహించకుండా, అంధ విశ్వాసాలకు లోనవుతున్నారు.

179. ఈ ఆయతులో దైవప్రవక్త (స) వారి మూడు ముఖ్య బాధ్యతలు సూచించబడ్డాయి.

యంగా అంతకు ముందైతే[180] వాళ్ళు స్పష్టమైన అపమార్గానికి లోనై ఉండేవారు.

**165** (ఏమిటీ?) మీపై ఆపదరాగానే – దీనికన్నా రెండింతలుగా మీరు వారిపై విరుచుకుపడి ఉండి కూడా – ఇదెక్కడి నుంచి వచ్చిపడిందని అంటారా?[181] "ఇది చేజేతులా మీరు కొనితెచ్చుకున్నదే"[182] అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు. నిశ్చయంగా అల్లాహ్ ప్రతి దానినీ చేయగల సమర్థుడు.

وَإِنْ كَانُوا مِنْ قَبْلُ لَفِي ضَلَٰلٍ مُّبِينٍ ﴿١٦٤﴾

أَوَلَمَّآ أَصَٰبَتْكُم مُّصِيبَةٌ قَدْ أَصَبْتُم مِّثْلَيْهَا قُلْتُمْ أَنَّىٰ هَٰذَا ۖ قُلْ هُوَ مِنْ عِندِ أَنفُسِكُمْ ۗ إِنَّ ٱللَّهَ عَلَىٰ كُلِّ شَىْءٍ قَدِيرٌ ﴿١٦٥﴾

1. దివ్య వచనాల పారాయణం. 2. హృదయశుద్ధి. 3. గ్రంథజ్ఞానాన్ని, వివేకాన్నీ నేర్పటం.

గ్రంథాన్ని నేర్పించటంలో 'పఠనం' (తిలావత్) కూడా వచ్చేస్తుంది. పఠనంతోపాటే విషయాన్ని విడమరచి చెప్పే పనిని కూడా చేయవచ్చు. పారాయణం చెయ్యకుండా పాఠం చెప్పటం సాధ్యమయ్యే విషయం కాదు. అయినప్పటికీ పారాయణాన్ని వేరుగా ప్రస్తావించటం గమనించదగిన విషయం. దీన్నిబట్టి అవగతమయ్యేదేమిటంటే గ్రంథ పారాయణం ఒక పుణ్యప్రదమైన విషయం. పారాయణం చేసేవానికి, దాన్ని వినేవానికి అది అర్థమైనా, అర్థంకాకపోయినా పఠించినందుకు పుణ్యం ఎలాగూ ప్రాప్తిస్తుంది. దివ్య ఖుర్‌ఆన్ వాక్యాలపై యోచన చేయటం, దాని భావాన్ని తెలుసుకోవటానికి కృషి చెయ్యటం ముమ్మాటికీ అవసరమే. అయితే ఈ లక్ష్యం నెరవేరనంత వరకూ ఖుర్‌ఆన్‌ను పఠించకుండా చేతులు ముడుచుకుని కూర్చోవటం కూడా సమ్మతం కాదు.

హృదయశుద్ధి (తజ్‌కియ) అంటే విశ్వాసాలను, ఆచరణలను, నడవడికను సంస్కరిం చటం, చక్కదిద్దటమని భావం. ఉదాహరణకు–మహనీయ ముహమ్మద్(స) తన జాతి ప్రజలను షిర్క్ భావాలనుంచి తౌహీద్ భావాల వైపుకు మళ్ళించారు. నైతికంగా ఎంతో దిగజారి పోయిన వారిలో దైవభీతి, పరలోక భీతి ఆధారంగా ఉత్తమ నైతికపు విలువలను నూరిపోశారు. 'హిక్మత్' అంటే చాలా మంది ఖుర్‌ఆన్ వ్యాఖ్యాతల దృష్టిలో హదీసు అని భావం.

180. అంటే మహనీయ ముహమ్మద్ (స) దైవప్రవక్తగా ఎన్నుకోబడక మునుపు అరబ్బులు మార్గవిహీనత, మార్గభ్రష్టతల ఆఖరి అంచులకు చేరిపోయారన్నది నిర్వివాదాంశం; సాధారణంగా అరబీలో 'ఇన్' ( إِنْ) అనే పదానికి 'ఒకవేళ' అని అర్థం వస్తుంది.

**166** ఇరువర్గాల వారు ఢీకొన్న ఆ రోజున మీకు కలిగిన బాధ దైవాజ్ఞ మేరకేనని తెలుసుకోండి. మీలో (సిసలైన) విశ్వాసు లెవరో అల్లాహ్ (బహిరంగంగా) తెలుసుకో దలిచాడు.

وَمَآ اَصَابَكُمۡ يَوۡمَ الۡتَقَى الۡجَمۡعٰنِ فَبِاِذۡنِ اللّٰهِ وَلِيَعۡلَمَ الۡمُؤۡمِنِيۡنَ ۝١٦٦

**167** దగాకోరులెవరో[183] కూడా ఆయన తెలుసుకోవాలనుకున్నాడు. "రండి, దైవ మార్గంలో పోరాడండి లేదా అవిశ్వాసు లను ఎదుర్కోండి" అని వారితో (కపటులతో) అన్నప్పుడు, "యుద్ధం జరగబోతుందని మాకు తెలిసి ఉంటే తప్పకుండా మీవెంట వచ్చే వాళ్ళమే"[184]

وَلِيَعۡلَمَ الَّذِيۡنَ نَافَقُوۡا ۖۚ وَقِيۡلَ لَهُمۡ تَعَالَوۡا قَاتِلُوۡا فِىۡ سَبِيۡلِ اللّٰهِ اَوِ ادۡفَعُوۡا ؕ قَالُوۡا لَوۡ نَعۡلَمُ قِتَالًا لَّا تَّبَعۡنٰكُمۡ ؕ هُمۡ لِلۡكُفۡرِ

అయితే ఈ ఆయతులో వచ్చిన ఇన్ ( اِنۡ ) అటువంటిది కాదు. దీనిని 'ముఖఫ్ఫఫ్హ్ మినల్ ముసఖ్ఖలహ్' అంటారు. అంటే ఈ 'ఇన్', సదరు ఆయతులో, 'ఇన్న' (నిశ్చ యంగా, నిస్సందేహంగా) అనే అర్థంలో ఉపయోగించబడిందన్నమాట!

181. అంటే ఉహుద్ యుద్ధంలో మీ పక్షానికి చెందిన 70 మంది అమరగతి నొందితే, బద్ర్ యుద్ధంలో మీరు కూడా 70 మంది అవిశ్వాసులను వధించి ఉన్నారు. మరో 70 మందిని బందీలుగా పట్టుకున్నారు.

182. అంటే – దైవప్రవక్త (సఅసం) మీకు గట్టిగా తాకీదు చేసినప్పటికీ మీరు ఆయన (స) మాటల్ని లెక్కచేయకుండా నిర్ణీత స్థలాన్ని వదలి మీరు ఘోర తప్పిదం చేశారు. మీరు చేసిన ఆ తప్పువల్లనే అవిశ్వాసులు ఆ వైపునుంచే ఆకస్మిక దాడి చేసి మీకు నష్టం కలిగించారు.

183. ఉహుద్ యుద్ధరంగంలో మీకు చేకూరిన నష్టం దైవప్రణాళిక ప్రకారమే చేకూరింది (భవిష్యత్తులో మీరు దైవప్రవక్త (స) ఆదేశాన్ని శాయశక్తులా పాలించేలా చేయడానికి ఇలా చేయటం జరిగింది). దైవవిశ్వాసులను – వంచకుల నుండి స్పష్టంగా వేరు పరచాలన్న పరమార్థం కూడా ఇందులో దాగి ఉంది.

184. ఈ మాటల ద్వారా వారు ఏం చెప్పదలచుకున్నారంటే, మీరు నిజంగానే యుద్ధానికి వెళుతున్నట్లయితే మేమూ మీతోపాటు వచ్చి ఉండేవాళ్ళం. కాని మీరు వెళుతున్నది యుద్ధం చేయటానికి కాదు, కష్టాలు కొనితెచ్చుకోవటానికే! ఏరికోరి మీరు కష్టాలను, కడగండ్లను కొనితెచ్చుకుంటూ ఉండగా మేమెందుకు సహాయం చేయాలి?

يَوْمَئِذٍ أَقْرَبُ مِنْهُمْ لِلْإِيمَانِ ۚ يَقُولُونَ بِأَفْوَاهِهِم مَّا لَيْسَ
فِي قُلُوبِهِمْ ۗ وَاللَّهُ أَعْلَمُ بِمَا يَكْتُمُونَ ﴿١٦٧﴾

అని వారు బదులిచ్చారు. ఆనాడు వాళ్లు విశ్వాసం కన్నా అవిశ్వాసానికి బహు చేరువలో ఉన్నారు.[185] తమ మనసుల్లో లేని దాన్ని నోటితో పలుకుతున్నారు.[186] వారు దాచి ఉంచే దానిని అల్లాహ్ బాగా ఎరుగు.

الَّذِينَ قَالُوا لِإِخْوَانِهِمْ وَقَعَدُوا لَوْ أَطَاعُونَا مَا قُتِلُوا ۗ قُلْ
فَادْرَءُوا عَنْ أَنفُسِكُمُ الْمَوْتَ إِن كُنتُمْ صَادِقِينَ ﴿١٦٨﴾

**168** వారు తమ ఇండ్లల్లోనే కూర్చున్నది గాక, తమ సోదరుల గురించి మాట్లాడు కుంటూ, వారు కూడా తమ మాట విని ఉన్నట్లయితే ఈ విధంగా చంపబడి ఉండేవారు కాదు అని అంటారు. "మీరు సత్యవంతులే అయితే మీ ప్రాణాలను మృత్యువాతన పడకుండా కాపాడు కోండి"[187] అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు.

కపటాగ్రేసరుడైన అబ్దుల్లా బిన్ ఉబై మరియు అతని అనుంగు అనుచరులు పలికిన పలుకులివి. తాము చెప్పేదాన్ని పట్టించుకోనందుకు నిరసనగా వారు 'షౌత్' అనే స్థలం వద్దకు చేరుకున్నాక మదీనాకు తిరుగు ముఖం పట్టారు. ఆ సమయంలో అబ్దుల్లా బిన్ హిజామ్ అన్సారీ (రజి) వాళ్లకు నచ్చజెప్పి యుద్ధంలో పాల్గొనేలా ఒప్పించేందుకు తీవ్ర ప్రయత్నం చేయసాగారు (ఇతర వివరాలు వెనుకటి అంశాల్లో పేర్కొనబడ్డాయి).

185. ఆ సమయంలో వారి నోట వెలువడ్డ మాటలు వారిలోని కాపట్యానికి (నిఫాఖ్‌కు), అవిశ్వాసానికి (కుఫ్ర్‌కు) ప్రతిబింబంగా ఉన్నాయి.

186. వారు పైకి చెప్పిన మాటలు ఇంతకుముందు వివరించబడ్డాయి. ఇప్పుడు ఈ ఆయతులో వారి అంతరంగం గురించి చెప్పబడుతోంది. తాము వెళ్ళకపోవటం వల్ల ముస్లింల సైన్యంలో ఆత్మ విశ్వాసం క్షీణిస్తుందనీ, ఇది పరోక్షంగా శత్రువులకు లాభం చేకూరుస్తుందనీ వారు మనసులో అనుకునేవారు. అంటే ఏదో ఒకవిధంగా ఇస్లాంకు, ముస్లింలకు, దైవప్రవక్త (స) ఉద్యమానికి విఘాతం కలగాలన్నది వారి మనసులో ఉన్న కోరిక.

187. తమ సలహాను పాటించి ఇళ్ళల్లోనే కూర్చుని ఉంటే యుద్ధంలో అమరగతులైన తమ సోదరులకు ఈ దుర్గతి పట్టేది కాదన్నది కపటుల ఉవాచ. దీనికి సమాధానంగా,

**169** అల్లాహ్ మార్గంలో చంపబడిన వారిని సుతరామూ మృతులుగా తలపోయ కండి. వారు సజీవులు. వారికి తమ ప్రభువు వద్ద ఆహారం[188] ఇవ్వబడు తుంది.

وَلَا تَحْسَبَنَّ الَّذِينَ قُتِلُوا فِي سَبِيلِ اللَّهِ أَمْوَاتًا بَلْ أَحْيَاءٌ
عِندَ رَبِّهِمْ يُرْزَقُونَ ﴿١٦٩﴾

**170** అల్లాహ్ తన అనుగ్రహం వల్ల వొసగిన దాంతో వారు చాలా సంతోషంగా ఉన్నారు. ఇంకా తమతో వచ్చిచేరని, తమ వెనుక (ప్రపంచంలోనే) ఉండిపోయిన వారి[189] (విశ్వాసుల) గురించి పరస్పరం శుభవార్త వినిపించుకుంటున్నారు. భయ పడవలసిన, దుఃఖించవలసిన అవసరం లేనందులకు (వారు ఆనందంగా ఉన్నారు).

فَرِحِينَ بِمَا آتَاهُمُ اللَّهُ مِن فَضْلِهِ وَيَسْتَبْشِرُونَ بِالَّذِينَ لَمْ
يَلْحَقُوا بِهِم مِّنْ خَلْفِهِمْ أَلَّا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ ﴿١٧٠﴾

---

ఒకవేళ మీ మాటల్లో ఏమాత్రం నిజాయితీ ఉన్నా మీరు మీ మరణాన్ని వాయిదా వేసి చూపించండి అని అల్లాహ్ సవాలు విసిరాడు. దీని భావం ఏమిటంటే విధివ్రాత నుంచి ఎవరూ తప్పించుకోలేరు. మృత్యువు ఎప్పుడు రావాలో, ఎక్కడ రావాలో రాసిపెట్టి ఉంటుంది. దాని ప్రకారం అది వచ్చితీర్తుంది. దైవమార్గంలో పోరాటపటిమను ప్రదర్శించవలసిన కీలక సమయంలో వెన్నుచూపి పారిపోయినంత మాత్రాన లేక యుద్ధ రంగానికి వెళ్ళకుండా కాకిలెక్కలు వేస్తూ ఇంట్లో కూర్చున్నంత మాత్రాన మృత్యువు కబళించకుండా ఉండదు.

188. అమరగతులు సజీవులుగా ఉంటారన్నది వాస్తవమా? లేక కేవలం వారి గౌరవం దృష్ట్యా అలా అనబడిందా? అంటే ముమ్మాటికీ వాస్తవమే. కాని ప్రపంచవాసులు ఆ విషయాన్ని అర్థం చేసుకోలేరు. (దివ్య ఖుర్ఆన్ ఈ విషయాన్ని స్పష్టంగా ప్రకటించింది. అల్ బఖరా సూరాలోని 154వ ఆయతును చూడండి). మరి ఆ జీవితాన్ని స్థూలంగా ఎలా అర్థం చేసుకోవాలి అన్నది ప్రశ్న. సమాధులలోకి వారి ఆత్మలు తిరిగి పంపబడతాయనీ, దైవానుగ్రహాలను ఆస్వాదిస్తూ వారు అందులో హాయిగా ఉంటారని కొంతమంది విద్వాంసులు అభిప్రాయపడ్డారు. స్వర్గంలో పండ్లు ఫలాల సువాసనను పీల్చుతూ వారు సుఖంగా, సంతృప్తంగా ఉంటారని మరి కొందరు వ్యాఖ్యానించారు. అయితే హదీసు ద్వారా మూడో విషయం కూడా తెలియవస్తోంది. ఇదే నిజమయింది. అదేమిటంటే వారి ఆత్మలు పచ్చని పక్షుల ఉదరాల్లోకి ప్రవేశపెట్ట బడతాయి. అవి

**171** అల్లాహ్ వరాల పట్ల, (ఆయన) అనుగ్రహం పట్ల వారు ఎంతగానో సంతోషిస్తున్నారు. అల్లాహ్ విశ్వాసుల పుణ్యఫలాన్ని వృథా కానివ్వడన్న విషయం కూడా వారినెంతగానో సంతృప్తపరచింది.[190]

يَسْتَبْشِرُونَ بِنِعْمَةٍ مِّنَ اللَّهِ وَفَضْلٍ وَأَنَّ اللَّهَ لَا يُضِيعُ أَجْرَ الْمُؤْمِنِينَ ﴿١٧١﴾

స్వర్గంలో తింటూ త్రాగుతూ, అందలి అనుగ్రహాలను తనివితీరా ఆస్వాదిస్తూ ఉంటాయి (ఫత్‌హుల్ ఖదీర్ – సహీహ్ ముస్లిం : కితాబుల్ ఇమారహ్ ప్రకరణం ఆధారంగా).

189. అంటే ఇప్పటివరకూ (చనిపోకుండా) ప్రపంచంలోనే ఉన్న విశ్వాసులు, లేక జిహాద్‌లో పాల్గొన్నవారు వీరమరణం పొంది తమలాగా వారు కూడా అనుగ్రహభరితమైన ఇలాంటి జీవితానికి నోచుకుంటే ఇంకా బావుంటుందేమో! అని అనుకుంటూ ఉంటారు. ఉహుద్ యుద్ధంలో అమరగతినొందినవారు అల్లాహ్‌నుద్దేశ్యించి, "ప్రపంచంలో మా వెనుక ఉండిపోయిన మా సోదరులకు సుఖసంతోషాలతో నిండిన మా జీవన పరిస్థితులను గురించి తెలియజేసేవారెవరయినా ఉన్నారా?! ఈ వార్త గనక వారికి అందితే వారెన్నడూ ధర్మయుద్ధం (జిహాద్) పట్ల విముఖత చూపకుండా ఉంటారు" అని విన్నవించుకోగా, "మీ అభిప్రాయాన్ని నేను వారికి తెలియజేస్తాను" అని అల్లాహ్ హామీ యిచ్చాడు. ఈ నేపథ్యంలోనే అల్లాహ్ ఈ ఆయతును అవతరింపజేశాడు (ముస్నదె అహ్మద్, సుననె అబూ దావూద్). ఇదేగాక ఇంకా అనేక హదీసుల ద్వారా కూడా షహాదత్ (అమరగతి) గొప్పదనం విదితమవుతోంది. ఉదాహరణకు ఒక హదీసులో ఇలా అనబడింది: "మరణించి దేవుని సన్నిధిలో ఆదరణ పొందిన ఏ ప్రాణీ తిరిగి ఇహలోకంలోకి రావటానికి ఇష్టపడదు. అయితే అమరగతుడు మాత్రం మళ్ళీ ఇహలోకంలోకి వచ్చి మరోసారి దైవమార్గంలో వీరమరణం పొందాలని అభిలషిస్తాడు. అమరగతి నొందేవారికి లభించే ఉన్నత శ్రేణిని తిలకించిన కారణంగా అతనిలో ఈ ఆశ, అభిలాష పెరుగుతుంది" (ముస్నదె అహ్మద్, సహీహ్ ముస్లిం).

దైవప్రవక్త (సఅసం) తనతో ఈ విధంగా అన్నారని హజ్రత్ జాబిర్ (రజి) చెప్పారు: "నీకు తెలుసా! అల్లాహ్ నీ తండ్రిని బ్రతికించి, 'నానుండి ఏమన్నా కోరుకో' అని అడిగాడు. దానికి నీ తండ్రి, 'నాకు ఒకే ఒక్క కోరిక ఉంది – అదేమిటంటే మళ్ళీ నన్ను ప్రపంచంలోకి పంపిస్తే నేను మళ్ళీ నీ మార్గంలో పోరాడి అమరగతి నొందాలన్నది నా కోరిక' అని బదులిచ్చాడు. 'ఇది అసంభవం. ఎందుకంటే ఒకసారి నా దగ్గరకు వచ్చిన తరువాత ప్రపంచంలో తిరిగివెళ్ళే అవకాశం ఎవరికీ ఇవ్వబడదని నేను ముందే నిర్ణయం చేసేశాను' అని అల్లాహ్ అంటాడు.

الَّذِينَ اسْتَجَابُوا لِلَّهِ وَالرَّسُولِ مِن بَعْدِ مَا أَصَابَهُمُ
الْقَرْحُ ۚ لِلَّذِينَ أَحْسَنُوا مِنْهُمْ وَاتَّقَوْا أَجْرٌ عَظِيمٌ ﴿١٧٢﴾

**172** ఎవరయితే తీవ్రంగా గాయపడిన తరువాత కూడా దైవం మరియు దైవ ప్రవక్త ఆజ్ఞలను శిరసావహించారో, వారిలో ఎవరయితే సదాచరణ చేసి, భయభక్తులతో మసలుకున్నారో వారి కొరకు గొప్ప పుణ్యఫలముంది.[191]

190. ఇక్కడ అమరగతుల సంతోషాన్ని మరోమారు ప్రస్తావించి వారికి సంతోషం తప్పకుండా లభించి తీరుతుందని నొక్కి చెప్పబడుతున్నది. అలాగే మరో విషయం ఏమిటంటే వారి ఈ సుఖసంతోషాలకు కారణం భయం, దుఃఖంతో కూడుకున్న పరిస్థితులు దూరమవటం ఒక్కటే కాదు. అల్లాహ్ ప్రసాదించిన అనంతమైన వరాలను, అనుగ్రహా లను చూచిన తరువాత వారి హృదయాంతరాళాలు ఆనందంతో పరవశిస్తాయి. మరి కొంతమంది వ్యాఖ్యాతల ప్రకారం వారికి కలిగిన మొదటి సంతోషానికి కారణం ప్రపంచంలో తమ వెనుక ఉండిపోయిన తమ సహోదరులు. రెండవ సంతోషానికి కారణం అల్లాహ్ వొసగిన అనంత అనుగ్రహాలు (ఫత్హుల్ ఖదీర్).

191. ఉహుద్ యుద్ధం నుండి మక్కాకు తిరిగివస్తున్నప్పుడు మార్గమధ్యంలో ముష్రిక్కులకు ఒక ఆలోచన తట్టింది. తాము మదీనాపై దండెత్తే సువర్ణావకాశాన్ని జారవిడుచు కున్నామనీ, ముస్లింలు అన్ని విధాలుగానూ ధైర్యసాహసాలను కోల్పోయి, పలాయనం చిత్తగిస్తున్న తరుణంలో తాము గనక మదీనా నగరంపై దాడిజరిపి ఉంటే ఇస్లాం వృక్షం కూకటివ్రేళ్ళతో పెకలించబడేది కదా! అని ఖురైషులు బేరీజు వేసుకున్నారు. సరిగ్గా అదే సమయంలో అటు మదీనాలో మహాప్రవక్త (సఅసం), శత్రువులు ఏ క్షణంలోనయినా మరోసారి మదీనాపైకి దండెత్తి వస్తారని అనుమానించారు. అందుకే తన సహచరులతో సంప్రతింపులు మొదలెట్టారు. అప్పటికే యుద్ధంలో అపారమైన ధన ప్రాణ నష్టం సంభవించి బాధాతప్త హృదయంతో ఉన్న ప్రవక్త ప్రియసహచరులు తమ నాయకుని ఆదేశంపై ఆత్మ రక్షణకు సిద్ధమైపోయారు. మదీనాకు 8 మైళ్ళ దూరాన ఉన్న "హమ్రావుల్ అసద్" వద్ద మోహరించారు. ఈ సమాచారం అటు ముష్రిక్కులకు చేరిపోయింది. దాంతో మదీనాపై దాడిచేయటానికి ఇది సరైన సమయం కాదని తలపోసి మక్కా ముష్రిక్కులు తోక ముడిచారు. ఆ తరువాత దైవప్రవక్త (స) తన సహచరులతో కలసి మదీనాకు వాపసు అయ్యారు.

ఈ ఆయతులో ప్రవక్త సహచరుల్లోని ఈ విధేయతా భావం కొనియాడబడింది. మరికొంతమంది వ్యాఖ్యాతల అభిప్రాయం ప్రకారం ఈ ఆయతు అబూ సుఫ్యాన్ హెచ్చరిక నేపథ్యంలో అవతరించింది. వచ్చే ఏడాది 'బద్రె సుఘ్రా'లో మీకు – మాకు

**173** “అవిశ్వాసజనులు మీకు వ్యతిరేకంగా భారీ సైన్యాన్ని మోహరించి ఉన్నారు. మీరు వారికి భయపడండి” అని ప్రజలు వారితో అన్నప్పుడు, ఆ మాట వారి విశ్వాసాన్ని మరింతగా పెంచింది. దానికి జవాబుగా “మాకు అల్లాహ్ చాలు. ఆయన చాలామంచి కార్యసాధకుడు”[192] అని వారన్నారు.

الَّذِينَ قَالَ لَهُمُ النَّاسُ إِنَّ النَّاسَ قَدْ جَمَعُوا لَكُمْ فَاخْشَوْهُمْ فَزَادَهُمْ إِيمَانًا وَقَالُوا حَسْبُنَا اللَّهُ وَنِعْمَ الْوَكِيلُ ١٧٣

మధ్య పోరు జరుగుతుందని అబూ సుఫ్యాన్ హెచ్చరించాడు. (ఆయన అప్పటికింకా ముస్లిం కాలేదు). అతని సవాలును స్వీకరిస్తూ ముస్లింలు దైవానికి, దైవప్రవక్తకు పూర్తి విధేయతను కనబరుస్తామని ముందుకు వచ్చారు. శక్తి వంచన లేకుండా పోరాడతామని మాటిచ్చారు (ఫత్‌హుల్ ఖదీర్, ఇబ్నె కసీర్‌లలోని వ్యాఖ్యాన సారాంశం). అయితే ఈ చివరి అభిప్రాయం రాబోయే ఆయతు భావంతో సమరసం చెందటం లేదు.

192. ‘హమ్రావుల్ అసద్’ సందర్భంగా (కొంతమంది ఇది బద్రె సుగ్రాలో జరిగిన సంఘటన అని చెబుతారు) అవిశ్వాసుల నాయకుడైన అబూ సుఫ్యాన్ కొంతమందికి ధనం ఇచ్చి, వారిచేత ముస్లింలలో వదంతుల్ని వ్యాపింపజేశాడు. మక్కాకు చెందిన ముష్రిక్కులు సర్వ విధాలా యుద్ధానికి సన్నద్ధులై వస్తున్నారన్నది ఆ వదంతుల సారాంశం. దీనివల్ల ముస్లింల శిబిరాలలో కలవరం పుట్టాలనీ, వారు ధైర్యసాహసాలను వీడి పరస్పరం విభేదించుకోవాలని అవిశ్వాసులు ఆశించారు. మరికొన్ని ఉల్లేఖనాల ప్రకారం షైతాన్ తన మూకల చేత ఈ పుకార్లు పుట్టించాడు. అయితే ముస్లింలు ఈ రకమయిన వదంతులకు ఏమాత్రం తొణకలేదు సరికదా, ద్విగుణీకృత విశ్వాసంతో, సమధికోత్సాహంతో ప్రతికూల పవనాలకు ఎదురీదడానికి నిశ్చయించుకున్నారు. ముస్లింలలోని ఆ భావాన్నే ఇక్కడ విశ్వాసంలో పెరుగుదలగా సూచించటం జరిగింది. ఎందుకంటే విశ్వాసం (ఈమాన్) ఎంత గట్టిగా ఉంటే సంకల్పం కూడా అంతే దృఢంగా ఉంటుంది. మనిషిలో పోరాటభావం, స్ఫూర్తి కూడా అప్పుడే పుట్టుకు వస్తాయి. ఈ ఆయతు ద్వారా తేటతెల్లమయ్యే ఇంకొక విషయమేమిటంటే ఈమాన్ (విశ్వాసం) అనేది పెరగకుండా, తరగకుండా ఖనిజం లాగా పడి ఉండే వస్తువుకాదు. అందులో హెచ్చు తగ్గులు అవుతూ ఉంటాయి. హదీసు వేత్తల అభిప్రాయం కూడా ఇదే. కష్టకాలంలో విశ్వాసులనబడేవారు తమ ప్రయత్నాలు తాము చేస్తూనే సర్వలోక ప్రభువు, కార్య సాధకుడు అయిన అల్లాహ్‌పై పూర్తి భరోసా చేస్తారు. అందుకే **“హస్బునల్లాహు వ**

**174** (తత్ఫలితంగా) వారు అల్లాహ్ ప్రసాదించిన వరాలతో, అనుగ్రహంతో తిరిగి వచ్చారు.[193] వారికెలాంటి కీడూ కలగలేదు. వారు అల్లాహ్ ప్రసన్నతను అనుసరించారు. అల్లాహ్ గొప్ప అనుగ్రహం కలవాడు.

فَانْقَلَبُوْا بِنِعْمَةٍ مِّنَ اللّٰهِ وَفَضْلٍ لَّمْ يَمْسَسْهُمْ سُوْٓءٌ وَّاتَّبَعُوْا رِضْوَانَ اللّٰهِ ۗ وَاللّٰهُ ذُوْ فَضْلٍ عَظِيْمٍ ﴿١٧٤﴾

**175** నిజానికి (ఈ వార్త అందజేసిన) వాడు షైతాను. వాడు తన మిత్రుల గురించి మీకు భయపెట్టాడు.[194] కనుక మీరు అవిశ్వాసులకు భయపడకండి, మీరు విశ్వాసులే అయితే నాకు భయపడండి.[195]

اِنَّمَا ذٰلِكُمُ الشَّيْطٰنُ يُخَوِّفُ اَوْلِيَآءَهٗ ۖ فَلَا تَخَافُوْهُمْ وَخَافُوْنِ اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ ﴿١٧٥﴾

**నీఅ్మల్ వకీల్"** (మాకు అల్లాహ్ చాలు. ఆయన అత్యుత్తమ కార్యసాధకుడు) అనే వచనాన్ని అత్యధికంగా పఠిస్తూ ఉండటం మహత్పూర్వక విషయం అని హదీసులు చెబుతున్నాయి. సహీహ్ బుఖారీ తదితర గ్రంథాలలోని ఉల్లేఖనం ప్రకారం దైవప్రవక్త హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం)ను అగ్నిలో పడవేసినప్పుడు ఆయన నోట ఈ వచనమే వెలువడింది (ఫత్హుల్ ఖదీర్).

193. ఇక్కడ వరం (నీ'మతున్) అంటే శాంతి అనీ, అనుగ్రహం (ఫజ్ల్) అంటే లాభం అనీ అర్థం. బద్రె సుఘ్రాలో వర్తకం ద్వారా ముస్లింలకు ఇది ప్రాప్తించింది. బద్రె సుఘ్రా వద్ద మహాప్రవక్త (స) ఒక వర్తక బిడారు వద్ద సరకు కొని విక్రయించారు. తద్వారా వచ్చిన లాభాన్ని ఆయన (స) సహచరులందరికీ పంచిపెట్టారు (ఇబ్నె కసీర్).

194. మీ శత్రువులు ఎంతో బలవంతులని వాడు మీకు నూరిపోశాడు. ఈ మాటలకు మీరు నీరుగారి పోతారని వాడనుకున్నాడు.

195. వారు మీమధ్య వదంతుల్ని వ్యాపింపజేస్తున్నప్పుడు మీరేమాత్రం ఖేదపడకుండా మీరు నాపైనే ఆధారపడండి. నా వైపుకే మరలండి. మీకు నా సహాయం చాలు. నేను మీకు అండగా ఉండి, మీ కార్యం సాధించిపెడతాను. వేరొకచోట తాకీదు చేసినట్లు "ఏమిటీ, అల్లాహ్ తన దాసునికి సరిపోడా?" (అజ్జుమర్–36). మరోచోట ఇలా అనబడింది : "నేనూ, నా ప్రవక్తలు మాత్రమే ఆధిపత్యం వహిస్తారు అని అల్లాహ్ రాసిపెట్టేశాడు" (ముజాదలహ్–21).

**176** (ఓ ప్రవక్తా!) అవిశ్వాసంలో ముందుకు దూసుకుపోతున్న వారిని చూసి నువ్వు దిగులు చెందకు. వారు అల్లాహ్‌కు ఏమాత్రం కీడు కలిగించలేరు. వారికి పరలోకంలో ఎలాంటి భాగమూ ఇవ్వరాదన్నది అల్లాహ్ ఉద్దేశం.[196] వారి కొరకు ఘోర శిక్ష కలదు.

وَلَا يَحْزُنكَ الَّذِينَ يُسَارِعُونَ فِي الْكُفْرِ ۚ إِنَّهُمْ لَن يَضُرُّوا اللَّهَ شَيْئًا ۗ يُرِيدُ اللَّهُ أَلَّا يَجْعَلَ لَهُمْ حَظًّا فِي الْآخِرَةِ ۖ وَلَهُمْ عَذَابٌ عَظِيمٌ ﴿١٧٦﴾

**177** విశ్వాసానికి బదులుగా అవిశ్వాసాన్ని కొనేవారు ఎట్టిపరిస్థితిలోనూ అల్లాహ్‌కు అపకారం చేయలేరు. పైగా వ్యధాభరితమైన శిక్ష వారికోసం సిద్ధం చేయబడి ఉంది.

إِنَّ الَّذِينَ اشْتَرَوُا الْكُفْرَ بِالْإِيمَانِ لَن يَضُرُّوا اللَّهَ شَيْئًا وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿١٧٧﴾

**178** మేము ఇస్తున్న అవకాశాన్ని అవిశ్వాసులు తమ పాలిట మేలైనదని భావించరాదు సుమా! వారు తమ పాపాల పుట్టను పెంచుకోవటానికే ఈ అవకాశం ఇస్తున్నాం.[197] అవమానభరితమైన శిక్ష వారి కోసమే ఉంది.

وَلَا يَحْسَبَنَّ الَّذِينَ كَفَرُوا أَنَّمَا نُمْلِي لَهُمْ خَيْرٌ لِّأَنفُسِهِمْ ۚ إِنَّمَا نُمْلِي لَهُمْ لِيَزْدَادُوا إِثْمًا ۚ وَلَهُمْ عَذَابٌ مُّهِينٌ ﴿١٧٨﴾

---

196. ప్రజలంతా ఇస్లాం స్వీకరించాలన్నది మహాప్రవక్త (సఅసం) కోరిక! అందుకే వారి ధిక్కార వైఖరి ఆయన్ని మనస్తాపానికి లోనుచేసేది. అందుచేత, 'నీవు దిగులు చెందకు. వీళ్లు అల్లాహ్‌కు ఎలాంటి కీడూ కలిగించలేరు. పైపెచ్చు వీళ్లు తమ పరలోక జీవితాన్నే పాడు చేసుకుంటున్నారు' అని అల్లాహ్ ఆయన్ని (స) ఓదార్చాడు. దైవప్రవక్తలు మానవుల శ్రేయోభిలాషులై ఉంటారన్న దానికి ఇది మచ్చుతునక.

197. ఈ ఆయతులో అల్లాహ్ వివిధ జాతులకు వ్యవధినిచ్చే తన విధానాన్ని విశదీకరించాడు. ఆయన తన ప్రణాళికననుసరించి సత్య తిరస్కారులకు, ముష్రిక్కులకు గడువు ఇస్తూపోతాడు. తాత్కాలికంగా వారికి సిరిసంపదల్నీ, సంతానాదుల్నీ, అధికారాలను కూడా ఇస్తాడు. దేవుడు వారికి అపారంగా అనుగ్రహిస్తున్నాడని ప్రజలు తలపోస్తారు. అయితే ఈ మహాభాగ్యాలను అనుభవించేవారు వీటిని దైవానుగ్రహాలుగా భావించి దైవవిధేయతా మార్గాన్ని అవలంబిస్తే సరి. లేకుంటే ఈ 'దైవకృపే' వారి పాలిట

**179** అపవిత్రులను పవిత్రుల నుంచి వేరు పరచే వరకూ[198] అల్లాహ్ విశ్వాసులను ఇప్పుడున్న స్థితిలోనే వదలిపెట్టడు. అలా అని అల్లాహ్ మీకు అగోచర విషయాలనూ తెలుపడు.[199] పైగా అల్లాహ్ తన ప్రవక్తలలో తాను కోరిన వారిని (ఇందుకోసం) ఎన్నుకుంటాడు.[200] అందుచేత మీరు అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తలను విశ్వసించండి. మీరే గనక విశ్వసించి, దైవభీతి పరులుగా మసలుకున్నట్లయితే మీకు గొప్ప పుణ్యఫలం లభిస్తుంది.

مَا كَانَ اللّٰهُ لِيَذَرَ الْمُؤْمِنِيْنَ عَلٰى مَاۤ اَنْتُمْ عَلَيْهِ حَتّٰى يَمِيْزَ
الْخَبِيْثَ مِنَ الطَّيِّبِ ؕ وَمَا كَانَ اللّٰهُ لِيُطْلِعَكُمْ عَلَى الْغَيْبِ
وَلٰكِنَّ اللّٰهَ يَجْتَبِيْ مِنْ رُّسُلِهٖ مَنْ يَّشَآءُ ۪ فَاٰمِنُوْا بِاللّٰهِ
وَرُسُلِهٖ ۚ وَاِنْ تُؤْمِنُوْا وَتَتَّقُوْا فَلَكُمْ اَجْرٌ عَظِيْمٌ ﴿۱۷۹﴾

'దేవుని గడువు'గా పరిణమిస్తుంది. పర్యవసానంగా వారి పాపం పండుతూ పోతుంది. తిరస్కార వైఖరిలో, తలబిరుసుతనంలో వారు మరింత వేగంగా ముందుకు దూసుకుపోతారు. భువిలో చెలరేగిపోతారు. కడకు దేవుడు వారిపై తన కొరడాను ఝుళిపిస్తాడు. శాశ్వితమైన నరకాన్ని వారి నివాస స్థానంగా ఖరారు చేస్తాడు. ఈ అంశాన్ని అల్లాహ్ దివ్య ఖుర్ఆన్‌లో అనేకచోట్ల ప్రస్తావించాడు. ఉదాహరణకు మోమినూన్ సూరాలో చూడండి: "మేము వారి సిరిసంతానాదులలో వృద్ధి వొసగుతూ ఉంటే, వారికి మేళ్లు చేయటంలో మేమే తొందరపడుతున్నామని వారనుకుంటున్నారా? లేదు. వారు అసలు విషయాన్ని అర్థం చేసుకోవటం లేదు" (55, 56).

198. అందుకే అల్లాహ్ తప్పకుండా పరీక్ష పెడతాడు. తద్వారా తన మిత్రులను బహిరంగ పరుస్తాడు. శత్రువులను అవమానానికి గురిచేస్తాడు. విశ్వాసులను, ఓరిమిగల వారిని ఒక వైపుకు – కాపట్యం, వైరభావం గల వారిని మరో వైపుకు స్పష్టంగా విడదీయడానికే అల్లాహ్ వారిని కష్టాలకు లోను చేస్తాడు, ఉహుద్ యుద్ధంలో చేసినట్లుగా.

199. మీకు అగోచరాల జ్ఞానం ఎలాగూ లేదు. నిజమైన, నమ్మదగ్గ సహచరులెవరో, విశ్వాస ఘాతకులెవరో స్పష్టంగా తేలిపోవాలంటే మీకు ఇలాంటి కఠిన పరీక్షలు ఎదురవటం చాలా అవసరం. ఇలాంటి సందర్భాలలోనే వ్యక్తుల నిజస్వరూపం బయటపడుతుంది.

200. అగోచర విషయాలను తెలియజేయటం దైవవిధానం కాదు. అయితే తాను కోరిన ప్రవక్తలలో కొందరికి కొన్ని విషయాలను ఆయన తెలియజేస్తాడు. తద్వారా ప్రవక్త తన జాతి ప్రజలలో దగాకోరులెవరో, వారి కార్యకలాపాలేమిటో, వారు పన్నుతున్న

**180** అల్లాహ్ తన కృపతో ప్రసాదించిన దానిలో పిసినారులుగా ప్రవర్తించేవారు, ఆ పిసినారితనం తమ పాలిట మేలైనదని భావించరాదు. వాస్తవానికి అది వారి పాలిట హానికరం. పిసినారితనంతో వారు కూడబెట్టుకున్న వస్తువే ప్రళయదినాన వారి మెడకు గుదిబండగా మారుతుంది.[201] భూమ్యాకాశాల వారసత్వం అల్లాహ్‌కే చెందుతుంది. మీరు చేసేదంతా అల్లాహ్‌కు తెలుసు.

وَلَا يَحْسَبَنَّ الَّذِينَ يَبْخَلُونَ بِمَا آتَاهُمُ اللَّهُ مِن فَضْلِهِ هُوَ خَيْرًا لَّهُم بَلْ هُوَ شَرٌّ لَّهُمْ سَيُطَوَّقُونَ مَا بَخِلُوا بِهِ يَوْمَ الْقِيَامَةِ وَلِلَّهِ مِيرَاثُ السَّمَاوَاتِ وَالْأَرْضِ وَاللَّهُ بِمَا تَعْمَلُونَ خَبِيرٌ ﴿١٨٠﴾

కుతంత్రాల వల్ల ధర్మపథంలో ఎలాంటి అవరోధాలు ఎదురవుతున్నాయో తెలుసు కుంటాడు. అంటే కొన్ని ప్రత్యేక సందర్భాలలో, ఎవరో ఒకరిద్దరు ప్రవక్తలకు సంకేతప్రాయంగా ఈ సంగతి తెలియజేయబడుతుంది. అంతేగాని ఇది సర్వసాధారణ విషయం ఎంతమాత్రం కాదు. అల్లాహ్ తలచనంతవరకూ ప్రవక్తలు సయితం కపటుల లోపలి విషయాలను, వారి మదిలో మెదలుతున్న కుయుక్తులను పసిగట్టలేరు (తౌబా సూరాలోని 101వ ఆయతులో అల్లాహ్ తన ప్రవక్తనుద్దేశ్యించి ఈ సంగతి చెప్పాడు – "ఓ ప్రవక్తా! పల్లెటూరి వాళ్ళల్లోనూ, మదీనా వాసుల్లోనూ పుట్టుకువచ్చిన కపటులను మీరు ఎరుగరు. మేము వారిని ఎరుగుదుము" అని జాగరూకపరచాడు). దీని మరో భావం ఇది కూడా కావచ్చు : అగోచర జ్ఞానాన్ని మేము కేవలం ప్రవక్తలకు మాత్రమే ప్రసాదిస్తాము. ఎందుకంటే వారి బాధ్యతల రీత్యా ఈ జ్ఞానాన్ని వారికి ప్రసాదించటం అవసరం. ఈ వహీ (దైవవాణి) మరియు అగోచర వ్యవహారాల ఆధారంగానే వారు జనులను దైవమార్గం వైపుకు పిలుస్తారు. వీటి ఆధారంగానే వారు తమను దైవప్రవక్తలుగా నిరూపించుకుంటారు. ఈ విషయమే ఖుర్‌ఆన్‌లో మరోచోట ఈ విధంగా పేర్కొనబడింది – "రహస్య జ్ఞాని ఆయన మాత్రమే. ఆయన తన రహస్యాలను తానెన్నుకున్న ప్రవక్తకు తప్ప ఎవరికీ తెలుపడు" (జిన్ – 26, 27). దీనిద్వారా బోధపడేదేమిటంటే ప్రవక్తలకు వారి నబువ్వత్ బాధ్యతలకు సంబంధించిన అగోచర విషయాలు మాత్రమే తెలుపబడతాయి, అంతేగాని, 'మా కాన – మా యకూను', అంటే జరిగినవన్నీ – భవిష్యత్తులో జరగబోయే విషయాలన్నీ వారికి తెలుపబడవు. కొంతమంది మిథ్యావాదులు ఈ రకమైన అగోచర జ్ఞానం ప్రవక్తలందరికీ ఉంటుందని చెబుతారు. మరికొందరైతే 'అయిమ్మయె మాసూమీన్' (పరిశుద్ధులైన ఇమాముల)కు

**181** "అల్లాహ్ పేదవాడు, మేము ధనికులం"[202] అని అన్నవారి మాటను అల్లాహ్ విన్నాడు. వారి ఈ మాటను మేము వ్రాసుకుంటాము. వారు ప్రవక్తలను అన్యాయంగా హతమార్చటాన్ని కూడా మేము నమోదు చేసుకుంటాము.[203] "దహించే అగ్ని శిక్షను చవిచూడండి.

لَقَدْ سَمِعَ اللّٰهُ قَوْلَ الَّذِيْنَ قَالُوْٓا اِنَّ اللّٰهَ فَقِيْرٌ وَّنَحْنُ
اَغْنِيَاۗءُ ۘ سَنَكْتُبُ مَا قَالُوْا وَقَتْلَهُمُ الْاَنْۢبِيَاۗءَ بِغَيْرِ حَقٍّ ۙ
وَّنَقُوْلُ ذُوْقُوْا عَذَابَ الْحَرِيْقِ ﴿١٨١﴾

**182** "ఇది మీరు ఇంతకుమునుపు చేసుకున్న కర్మలకు ప్రతిఫలం. అల్లాహ్ తన దాసులకు అన్యాయం చేసేవాడు కాదు" అని (తీర్పుదినాన) మేము వారికి చెబుతాము.

ذٰلِكَ بِمَا قَدَّمَتْ اَيْدِيْكُمْ وَاَنَّ اللّٰهَ لَيْسَ
بِظَلَّامٍ لِّلْعَبِيْدِ ﴿١٨٢﴾

కూడా అగోచర జ్ఞానం ఉంటుందని నమ్మించటానికి ప్రయత్నిస్తారు (అది శుద్ధ అవివేకం).

201. అల్లాహ్ ప్రసాదించిన సిరిసంపదల్లోంచి అల్లాహ్ మార్గంలో ఖర్చుపెట్టడానికి వెనుకాడే పరమపీనాసి గురించి ఇలా చెప్పబడింది. వాడు విధిగా చెల్లించవలసిన జకాత్‌ను కూడా యివ్వడు. ప్రళయదినాన అలాంటి లోభి యొక్క ధనాన్ని అత్యంత భయంకరమైన విషపూరితసర్పంగా మార్చి అతని మెడలో హారంగా వేయబడుతుందని సహీహ్ బుఖారీ హదీసులో వచ్చింది. ఆ సర్పం అతని దవడలను పట్టుకుని 'నేను నీ సంపదను, నీవు కూడబెట్టిన ఖజానాను' అని అంటూ ఉంటుంది (సహీహ్ బుఖారీ : కితాబుత్తఫ్సీర్).

202. అల్లాహ్ విశ్వాసులైన తన దాసులలో, తన మార్గంలో ధనాన్ని ఖర్చుచేసే స్ఫూర్తిని పెంపొందించే ఉద్దేశ్యంతో "అల్లాహ్‌కు మంచి రుణం యిచ్చేవారెవరు?" అని ప్రేరేపించాడు (అల్ బఖర – 245). దానిపై స్పందిస్తూ యూదులు, "ఓ ముహమ్మద్ (స)! ఏమిటీ, నీ ప్రభువు దాసులమైన మానుంచి అప్పు అడిగేంత పేదవాడై పోయాడా?" అని ప్రశ్నించారు. దీనికి సమాధానంగా అల్లాహ్ ఈ ఆయతును అవతరింపజేశాడు (ఇబ్నె కసీర్).

203. అంటే వారు ఒక వైపు ఇలాంటి అధిక ప్రసంగాలతో అల్లాహ్ పట్ల అమర్యాదకరంగా ప్రవర్తించటమేగాక, మరోవైపు (వారి పూర్వీకులు) దైవప్రవక్తలను అకారణంగా వధించి మహాపరాధానికి ఒడిగట్టారు. వారి అత్యాచారాలన్నీ దైవసమక్షంలో నమోదు చేయబడ్డాయి. వాటికి ప్రతిఫలంగా వారు నరకాగ్నికి ఆహుతి చేయబడతారు.

**183** “అగ్ని తినివేసేటటువంటి ఖుర్బానీని మా వద్దకు తేనంతవరకూ ఏ ప్రవక్తనూ విశ్వసించరాదని అల్లాహ్ మాకు ఆజ్ఞాపించాడు” అని చెప్పిన జనం వారు. ఓ ప్రవక్తా! వారితో ఇలా అను : “నాకు పూర్వం మీ వద్దకు వచ్చిన ప్రవక్తలు ఇతర అనేక మహిమలతోపాటు, మీరు కోరుతున్న ఈ మహిమను కూడా తీసుకు వచ్చారు. మరి మీరు సత్యవంతులే అయితే వారిని ఎందుకు చంపారు?”[204]

الَّذِينَ قَالُوا إِنَّ اللَّهَ عَهِدَ إِلَيْنَا أَلَّا نُؤْمِنَ لِرَسُولٍ
حَتَّىٰ يَأْتِيَنَا بِقُرْبَانٍ تَأْكُلُهُ النَّارُ ۗ قُلْ قَدْ جَاءَكُمْ رُسُلٌ
مِّن قَبْلِي بِالْبَيِّنَاتِ وَبِالَّذِي قُلْتُمْ فَلِمَ قَتَلْتُمُوهُمْ
إِن كُنتُمْ صَادِقِينَ ﴿١٨٣﴾

**184** (ఇంతగా బోధపరచినప్పటికీ) వారు నిన్ను ధిక్కరిస్తే, నీకు పూర్వం కూడా స్పష్టమయిన నిదర్శనాలను, సహీఫాలను, జోతిర్మయమైన గ్రంథాన్ని తీసుకువచ్చిన ప్రవక్తలు కూడా ఇటువంటి ధిక్కారానికి గురయ్యారు.[205]

فَإِن كَذَّبُوكَ فَقَدْ كُذِّبَ رُسُلٌ مِّن قَبْلِكَ جَاءُوا
بِالْبَيِّنَاتِ وَالزُّبُرِ وَالْكِتَابِ الْمُنِيرِ ﴿١٨٤﴾

204. యూదుల మరో ధిక్కరణ ఇక్కడ ఖండించబడింది. ఆకాశం నుండి అగ్ని వచ్చి ఖుర్బానీ వస్తువును, దానధర్మాలను తినివేసే మహిమను చూపేదాకా మీరు ఏ ప్రవక్తనూ నమ్మవద్దు అని దేవుడు తమకు తాకీదు చేసి ఉన్నాడని యూదులనేవారు. ఈ మాటల ద్వారా వారు చెప్పదలచిందేమిటీ అంటే, “ఓ ముహమ్మద్ (సఅసం)! మీరు ఇప్పటివరకూ అటువంటి మహిమను మాకు చూపనే లేదు. కాబట్టి దైవాదేశం ప్రకారం మీ దైవదౌత్యాన్ని స్వీకరించవలసిన బాధ్యత మాపై లేదు.”

మరి వాస్తవానికి అంతకు మునుపు వచ్చిన ప్రవక్తలు ఇలాంటి మహిమల్ని చూపినా– ఆకాశం నుంచి అగ్ని వచ్చి బలి దానాన్ని తినేసినా – వారు ప్రవక్తలను విశ్వసించలేదు. ఆకాశం నుంచి అగ్ని వచ్చి బలిదానాన్ని తినేస్తే దైవసమక్షంలో తమ సత్కార్యాలు ఆమోదించబడినట్లు లెక్క. ఇటువంటి మహిమను చూపిన ప్రవక్త సత్యవంతుడని కూడా వారు విశ్వసించాలి. కాని యూదులు అలాంటి మహిమల్ని చూపిన ప్రవక్తల్ని నమ్మలేదు సరికదా, వారిని ధిక్కరించారు. మీరు కోరిన మహిమల్ని మీకు చూపిన ప్రవక్తల్ని మరి మీరు ఎందుకు ధిక్కరించారు? మీ మాటల్లో ఏమాత్రం నిజాయితీ ఉన్నా మీరు ఆ ప్రవక్తల్ని ఆదరించాల్సింది! అన్యాయంగా వారిని హతమార్చవలసింది కాదు అని అల్లాహ్ సెలవిచ్చాడు.

**185** ప్రతి ప్రాణీ మృత్యువు రుచి చూడ వలసిందే. ప్రళయదినాన మీరు అందరూ మీ కర్మల పూర్తి ఫలితాన్ని పొందుతారు. అప్పుడు ఎవడు నరకాగ్ని నుంచి కాపాడ బడి, స్వర్గంలో ప్రవేశం కల్పించబడతాడో అతడు నిశ్చయంగా సఫలీకృతుడయ్యాడు. ప్రాపంచిక జీవితమైతే ఒక మాయావస్తువు తప్ప మరేమీ కాదు.[206]

كُلُّ نَفْسٍ ذَآئِقَةُ الْمَوْتِ ۗ وَإِنَّمَا تُوَفَّوْنَ أُجُورَكُمْ
يَوْمَ الْقِيٰمَةِ ۖ فَمَنْ زُحْزِحَ عَنِ النَّارِ وَأُدْخِلَ
الْجَنَّةَ فَقَدْ فَازَ ۗ وَمَا الْحَيٰوةُ الدُّنْيَآ
إِلَّا مَتَاعُ الْغُرُورِ ۝١٨٥

**186** నిశ్చయంగా మీ ధనప్రాణాల ద్వారా మీరు పరీక్షించబడతారు.[207] అంతేకాదు, మీకు పూర్వం గ్రంథం వొసగబడిన వారి తరఫునుండీ, ముష్రిక్కుల తరఫునుండీ

لَتُبْلَوُنَّ فِيْٓ أَمْوَالِكُمْ وَأَنْفُسِكُمْ ۗ وَلَتَسْمَعُنَّ
مِنَ الَّذِيْنَ أُوْتُوا الْكِتٰبَ مِنْ قَبْلِكُمْ وَمِنَ الَّذِيْنَ

205. ఈ వాక్యంలో మహాప్రవక్త (సఅసం)ను ఓదార్చటం జరిగింది. వారు (యూదులు) మిమ్మల్ని ధిక్కరించినందుకు బాధపడకండి. వారు వేసే చొప్పదంటు ప్రశ్నలు, నిర్హేతుకమయిన వాదనలు మిమ్మల్ని మనస్తాపానికి గురిచెయ్యరాదు. ఇలాంటి దుర్వ్యవహారం మీ పట్లనేకాదు, మీకు పూర్వం గతించిన అనేకమంది ప్రవక్తల పట్ల కూడా ఇలాగే జరిగింది అని ఉపదేశించబడింది.

206. ఒకటేమంటే; మరణం ఏదో ఒకనాడు తథ్యం అన్నది తిరుగులేని సత్యం. రెండో విషయం ఏమిటంటే; ప్రపంచంలో ఎవరు మంచి చేసినా చెడు చేసినా దాని పూర్తి ప్రతిఫలం వారికి ఇవ్వబడుతుంది. మూడవదేమంటే; ఈ ప్రపంచ జీవితంలో తమ ప్రభువు అభీష్టానికనుగుణంగా మసలుకుని, దానికి బహుమానంగా నరకాగ్ని బారినుంచి రక్షించబడి స్వర్గసుఖాలను పొందినవాడు సిసలైన విజేత. నాల్గోది : ఈ ప్రపంచం ఓ మాయాజాలం. ఈ మాయలో చిక్కుకుపోకుండా అత్యంత లాఘవంగా తనను కాపాడుకున్నవాడు ధన్యుడు. ఇక్కడి మాయోపాయాలలో, మోసపూరిత వలయంలో దారుణంగా చిక్కుకున్నవాడు విఫలుడయ్యాడు.

207. విశ్వాసులు తమ విశ్వాసానికి తగ్గట్టుగా పరీక్షించబడతారని చెప్పబడింది. అల్ బఖర సూరాలోని 155వ వచనంలో కూడా ఇది వివరించబడింది. ఈ ఆయతు వ్యాఖ్యానంలో ఒక సంఘటన కూడా ప్రస్తావించబడింది. దాని ప్రకారం వంచకుల నాయకుడైన అబ్దుల్లా బిన్ ఉబై అప్పటికింకా ముస్లింనని ప్రకటించలేదు. అప్పటికి బద్ర్ యుద్ధం కూడా యింకా జరగలేదు. హజ్రత్ సాద్ బిన్ ఉబాద (రజి)ను

اَشْرَكُوْٓا اَذًى كَثِيْرًا ۭ وَاِنْ تَصْبِرُوْا وَتَتَّقُوْا فَاِنَّ ذٰلِكَ مِنْ عَزْمِ الْاُمُوْرِ ۝١٨٦

మీరు బాధాకరమైన మాటలెన్నో వినవలసి వస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో మీరు గనక సహనం పాటిస్తూ, భయభక్తులతో మసలుకుంటే ఇదెంతో సాహసోపేతమైన పనే.[208]

పరామర్శించే ఉద్దేశ్యంతో దైవప్రవక్త (సఅసం) హారిస్ బిన్ ఖజ్రజ్ తెగవారి వైపుకు బయలుదేరారు. దారిలో కొంతమంది కూర్చుని ఉన్నారు. వారిలో ముష్రిక్కులు, యూదులు, అబ్దుల్లా బిన్ ఉబై కూడా ఉన్నారు. ఆయన (స) వాహనం ద్వారా ఎగిరిన ధూళికి అతడు చిరాకుపడ్డాడు. దైవప్రవక్త (స) అక్కడే నిలబడి ఆ సమూహానికి ఇస్లాం సందేశం ఇవ్వసాగారు. దీనిపై అబ్దుల్లా బిన్ ఉబై తీవ్రంగా స్పందించటమేకాక, అసభ్యకరమైన మాటలన్నాడు. అదే సమయంలో అక్కడున్న కొంతమంది ముస్లింలు ఆయన్ని (స) ప్రశంసించసాగారు. రెండు వర్గాలమధ్య మాటా మాటా పెరిగింది. ఒండొకరిపై కత్తులు దూసుకోవటానికి సిద్ధమవుతుండగా ఆయన (స) అందరినీ శాంతపర్చారు. అక్కడి నుంచి సాద్ (రజి) వద్దకు వెళ్ళి జరిగిన దాన్ని గురించి చెప్పారు. దానికి సాద్ (రజి) బాధపడటమే గాక అబ్దుల్లాహ్ బిన్ ఉబైలోని అసహనానికి, వైరభావానికి అసలు కారణమేమిటో చెప్పారు. ఆయన (రజి) కథనం ప్రకారం, మహాప్రవక్త (సఅసం) మక్కా నుండి మదీనాకు ప్రస్థానం చేయకముందు, మదీనా పౌరులు అబ్దుల్లా బిన్ ఉబైకి కిరీటం తొడిగించి, అతన్ని తమ నాయకునిగా ఎన్నుకోవాలనుకున్నారు. కాని దైవప్రవక్త (స) రావటంతో అతను కన్న అందమైన కల చెదిరిపోయింది. ఆ విషయాన్ని తలచుకుని అతడు రుస రుసలాడేవాడు. అదే దైవప్రవక్త (స) పట్ల అతనిలో గల అక్కసుకు, ఈర్ష్యకు అసలు కారణం. కాబట్టి (ఓ ప్రవక్తా!) తమరు అతని అసహనాన్ని అంతగా పట్టించుకోకండి అని సాద్ బిన్ ఉబాదా (రజి) అభిప్రాయపడ్డారు (సహీహ్ బుఖారీ : కితాబుత్తఫ్సీర్ సారాంశం).

208. ముస్లింల మనసు నొప్పించే వారిలో గ్రంథవహులు ముఖ్యులు. గ్రంథవహులంటే యూదులు, క్రైస్తవులన్నమాట! అరబ్బు బహుదైవారాధకులూ అంతే. దాంతోపాటు మదీనాకు వచ్చిన తరువాత కపటులు కూడా తమ కపటచేష్టలతో తీవ్ర మనస్తాపానికి గురి చేశారు. ముఖ్యంగా కపటాగ్రేసరుడైన అబ్దుల్లా బిన్ ఉబై మహాప్రవక్త (స) వారిని అడుగడుగునా కించపరచేవిధంగా మాట్లాడేవాడు. ఇంతకు ముందు చెప్పుకున్నట్లు మహాప్రవక్త (స) రాకతో అతని పదవి చేజారిపోయింది. ప్రతీకారేచ్ఛతో లోలోపలే రగిలిపోతూ ఉండేవాడు. ఇలాంటి పరిస్థితుల్లో ముస్లింలు రెచ్చిపోయి, వాతావరణాన్ని మరింత ఉద్రిక్తంగా తయారు చేసేబదులు నిగ్రహంతో, సమయ స్ఫూర్తితో వ్యవహరించాలనీ, ఎదుటి వారిపట్ల వీలయినంత వరకు మన్నింపుల వైఖరిని

**187** (జ్ఞాపకం చెయ్యి,) అల్లాహ్ గ్రంథవహుల నుంచి, “మీరు గ్రంథ జ్ఞానాన్ని ప్రజలకు తప్పకుండా వివరించాలి. దానిని దాచకూడదు” అని వాగ్దానం తీసుకున్నాడు. అయినప్పటికీ వారు ఈ వాగ్దానాన్ని తమ వీపు వెనుక పడవేయటమేగాక అతి తక్కువ మూల్యానికి దాన్ని అమ్మివేశారు. వారు చేసిన ఈ వర్తకం బహుచెడ్డది.[209]

وَإِذْ أَخَذَ اللَّهُ مِيثَاقَ الَّذِينَ أُوتُوا الْكِتَابَ لَتُبَيِّنُنَّهُ
لِلنَّاسِ وَلَا تَكْتُمُونَهُ فَنَبَذُوهُ وَرَاءَ ظُهُورِهِمْ
وَاشْتَرَوْا بِهِ ثَمَنًا قَلِيلًا ۖ فَبِئْسَ مَا يَشْتَرُونَ ﴿١٨٧﴾

**188** తాము చేసిన పనులపై సంబరపడే వారు, తాము చేయని పనికి కూడా తమకు జేజేలు లభించాలని తహతహలాడేవారు శిక్షనుంచి బయటపడ్తారని నువ్వు అనుకోకు. వారి కొరకైతే వ్యధాభరితమైన శిక్ష ఉంది.[210]

لَا تَحْسَبَنَّ الَّذِينَ يَفْرَحُونَ بِمَا أَتَوا وَّيُحِبُّونَ أَن يُحْمَدُوا
بِمَا لَمْ يَفْعَلُوا فَلَا تَحْسَبَنَّهُم بِمَفَازَةٍ مِّنَ الْعَذَابِ ۖ
وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿١٨٨﴾

అవలంబించాలని తాకీదు చేయబడింది. ఈ పరిణామం ద్వారా బోధపడే ఒక ముఖ్య విషయం ఏమిటంటే సన్మార్గం వైపుకు ప్రజలను పిలిచేవారికి కష్టాలు రావటం, మనసు నొప్పించే సంఘటనలు ఎదురవటం ఎంతో సహజం, అనివార్యం కూడా. దీనికి విరుగుడు ఒక్కటే – ఓర్పుతో వ్యవహరిస్తూ దైవసహాయాన్ని అర్థించటం (ఇబ్నె కసీర్).

209. ఇది గ్రంథవహులకు చేయబడిన హెచ్చరిక. గ్రంథం (తౌరాత్, బైబిలు)లో ఉన్న విషయాలను, అంతిమ దైవప్రవక్త గురించి ఇవ్వబడిన సూచనలను ఎలాంటి దాపరికం లేకుండా ప్రజలకు వివరించాలని దేవుడు వారినుంచి ప్రమాణం తీసుకున్నాడు. కాని స్వల్పమైన ప్రాపంచిక ప్రయోజనాల కోసం వారు దైవానికిచ్చిన మాటను వీపు వెనుక పడవేశారు. ఈ ఆయతు ద్వారా విదితమయ్యే మరో ముఖ్యాంశం ఏమిటంటే పండితులు, మేధావులనబడేవారు తమ వద్ద గల ప్రయోజనకరమయిన విద్యా విషయాలను దాచకుండా లోకానికి చాటిచెప్పాలి. తద్వారా ప్రజల అంధవిశ్వాసాలు సంస్కరించబడి, వారు రుజుమార్గాన పయనించే అవకాశముంది. స్వార్థప్రయోజనాల కోసం, పదవుల కోసం విద్యను, శాస్త్రాలను కప్పిపుచ్చటం మహాపరాధం. ప్రళయదినాన అటువంటి వారికి అగ్ని కళ్ళెం వేయబడుతుంది (హదీసు).

210. తాము చేసిన ఘనకార్యాల గురించి మాత్రమే గాకుండా చేయని వాటి గురించి

189 భూమ్యాకాశాల సార్వభౌమత్వం అల్లాహ్‌దే. అల్లాహ్ ప్రతి వస్తువుపై అధికారం గలవాడు.

وَلِلّٰهِ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۗ وَاللّٰهُ عَلٰى كُلِّ شَىْءٍ قَدِيْرٌ ﴿۱۸۹﴾

190 నిశ్చయంగా భూమ్యాకాశాల సృష్టిలో, రేయింబవళ్ల రాకపోకలలో విజ్ఞులకు ఎన్నో సూచనలున్నాయి.[211]

اِنَّ فِىْ خَلْقِ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَاخْتِلَافِ الَّيْلِ وَالنَّهَارِ لَاٰيٰتٍ لِّاُولِى الْاَلْبَابِ ﴿۱۹۰﴾

ప్రజలు తమను పొగడాలనీ ఉవ్విళ్ళూరేవారు ఈ వాక్యంలో గట్టిగా మందలించబడ్డారు. దైవప్రవక్త కాలంలో కొంతమందిలో ఈ 'ప్రదర్శనా జాడ్యం' ఉండటం వల్ల వారిని సంస్కరించే ఉద్దేశ్యంతో ఈ వాక్యం అవతరించింది. ఇలాంటి వారు నేడు లోకంలో మరీ ఎక్కువై పోయారు. ప్రజా సేవకోసం వారికి పదవి కావాలి. పదవి లేనిదే, పత్రికల్లో తమ పేరు పడనిదే వారు ప్రజా సేవ చేయరు. సన్మానాలు చేసి పూలదండలు వేయనిదే వారు సంక్షేమ కార్యాల కోసం చందాలు ఇవ్వరు. ఈ ఆయతు ద్వారా బోధపడే మరో విషయం ఏమిటంటే యూదులు దైవగ్రంథంలో హెచ్చుతగ్గులు చేసేవారు. తమ ఉద్దేశాలకనుగుణంగా మార్చుకునేవారు. ఇంతచేసి కూడా వారు తమ కృత్యాలపై సిగ్గుపడేబదులు సంబరపడేవారు. నేటి మిథ్యావాదులు కూడా అంతే. వారు ప్రజలకు అపమార్గం పట్టించే ప్రకటనలు చేస్తూ, దైవ వచనాలకు వక్రభాష్యం చెప్పి ప్రజలను అయోమయంలో పడవేస్తూ ఉంటారు. పైగా తాము చేసింది చాలా గొప్పపని అనుకుని ఊరట చెందుతూ ఉంటారు. తమ వర్గం మాత్రమే సత్యవర్గమనీ సగర్వంగా చాటిచెబుతూ ఉంటారు – తస్మాత్ జాగ్రత్త!

211. అంటే భూమ్యాకాశాల నిర్మాణంపై, నిఖిల జగతిలోని నిత్యనూతన నిదర్శనాలపై చింతన చేసేవారికి సృష్టికర్త గురించి, ఆయన గుణగణాల గురించి క్షుణ్ణంగా బోధపడుతుంది. సువిశాలమైన ఈ విశ్వమండలం ఎలాంటి ఆటంకమూ, లోపమూ లేకుండా ఎంతో సజావుగా సాగిపోవటం వారిని అబ్బురపరుస్తుంది. దీనివెనుక ఓ ప్రణాళికా రచయిత ఉన్నాడనీ, ఆయన అనుజ్ఞప్రకారమే ఇదంతా జరుగుతోందని, ఆ మహాశక్తివంతుడూ అల్లాహ్‌యేనని వారికి అవగతమవుతుంది. ఈ విధంగా యోచించటం బుద్ధివివేకాలున్నవారికే సాధ్యమవుతుంది. జ్ఞానోదయం అయిన తరువాత వారు కాలక్షేపం చేస్తూ కూర్చోరు. వారు కూర్చుని ఉన్నా, నిలబడి ఉన్నా, పడకపై మేను వాల్చినా ఆ సర్వోన్నత ప్రభువు నామాన్ని స్మరిస్తూ ఉంటారు. ఆయన పవిత్రతను కొనియాడుతూ ఉంటారు. ఆయనకు తమ శ్రద్ధాభక్తుల నివాళి ఘటిస్తూ ఉంటారు.

హదీసులో వచ్చింది. మహాప్రవక్త (సఅసం) వారు **'ఇన్న ఫీ ఖల్‌ఖిస్సమావాతి'** అనే

الَّذِينَ يَذْكُرُونَ اللَّهَ قِيَامًا وَقُعُودًا وَعَلَىٰ جُنُوبِهِمْ
وَيَتَفَكَّرُونَ فِي خَلْقِ السَّمَاوَاتِ وَالْأَرْضِ رَبَّنَا مَا
خَلَقْتَ هَٰذَا بَاطِلًا سُبْحَانَكَ فَقِنَا عَذَابَ النَّارِ ﴿١٩١﴾

**191** వారు నిల్చుని, కూర్చుని, తమ పడకలపై ఒత్తిగిలి అల్లాహ్‌ను స్మరిస్తూ ఉంటారు. భూమ్యాకాశాల సృష్టి గురించి యోచన చేస్తూ ఉంటారు. వారిలా అంటారు : "మా ప్రభూ! నువ్వు ఈ సృష్టిని నిరర్థకంగా చేయలేదు. నువ్వు పవిత్రుడవు. మమ్మల్ని నరకాగ్ని శిక్ష నుంచి కాపాడు.[212]

ఆయతు మొదలుకుని ఈ సూరా ఆఖరివరకూ రాత్రి తహజ్జుద్ నమాజ్ కొరకు లేచినపుడు పఠించేవారు. ఆ తరువాత వుజూ చేసేవారు (సహీహ్ బుఖారీ – కితాబుత్తఫ్సీర్, సహీహ్ ముస్లిం; కితాబు సలాతిల్ ముసాఫిరీన్....)

212. ఈ పది ఆయతుల్లోని మొదటి ఆయతులో అల్లాహ్ తన శక్తియుక్తులను, అనితర సాధ్యమైన తన ప్రజ్ఞను విశదపరచి బుద్ధివివేకాలు గలవారు మాత్రమే ఈ నిదర్శనాలను గ్రహిస్తారని అన్నాడు. ఇన్ని నిదర్శనాలు కళ్ళ ముందర ఉన్నప్పటికీ వాటిని గురించి పట్టించుకోనివారికి, ఇంకా దేవుని ఉనికికి సంబంధించిన జ్ఞానోదయం కాలేదని అనుకోవాలి. కాని విచిత్రం ఏమిటంటే లోకంలో తమ నిజ ప్రభువు గురించి తీవ్రమయిన సంశయానికి, సందిగ్ధానికి లోనై సవాలక్ష ప్రశ్నలు వేసేవారే ఈనాడు మహాజ్ఞానులుగా, మేధా సంపన్నులుగా చెలామణీ అవుతున్నారు. **ఫ యిన్నా లిల్లాహి వ యిన్నా ఇలైహి రాజివూన్!;** తరువాతి వచనంలో దైవనామ స్మరణ చేసేవారి, దైవ నిదర్శనాలపై యోచనచేసేవారి ప్రస్తావన వచ్చింది. హదీసులో కూడా దీని గురించి వివరించబడింది. మహనీయ ముహమ్మదు (స) వారు ఇలా ఉపదేశించారు: "నిలబడి నమాజు చేయండి, ఒకవేళ నిలబడి నమాజు చేయలేకపోతే కూర్చొని నమాజు చేయండి. కూర్చుని కూడా నమాజు చేయలేకపోతే పరుండి – ఒక ప్రక్కకు ఒత్తిగిలి – నమాజు చేయండి" (సహీహ్ బుఖారీ ; కితాబుస్సలాత్).

ఇలాంటి సజ్జనులు ఎల్లవేళలా అల్లాహ్‌ను స్మరిస్తూ ఉంటారు. భూమ్యాకాశాల సృష్టి ప్రక్రియలోని పరమార్థంపై యోచన చేస్తారు. తద్వారా వారికి సృష్టికర్త యొక్క ప్రజ్ఞా పాటవాలు, ఔన్నత్యం, అధికారం, కారుణ్యం – ఇత్యాది విషయాలు తెలిసివస్తాయి. ఈ విశ్వవ్యవస్థ ఉత్తుత్తిగానే ఉనికిలోకి రాలేదనీ, దాసుల పరీక్షార్థమే ఇదంతా జరిగిందన్న సంగతి వారికి సుబోధకం అవుతుంది. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారు స్వర్గసుఖాలకు అర్హులవుతారనీ, ఉత్తీర్ణులు కానివారికి నరకమే గతి అని కూడా

رَبَّنَآ إِنَّكَ مَن تُدْخِلِ ٱلنَّارَ فَقَدْ أَخْزَيْتَهُۥ ۖ وَمَا لِلظَّٰلِمِينَ
مِنْ أَنصَارٍ ١٩٢

**192** "ఓ మా పోషకుడా! నువ్వెవరినైతే నరకాగ్నిలో పడవేస్తావో, వాణ్ణి నువ్వు పరాభవానికి, అవమానానికి గురి చేసినట్లే. యదార్థానికి దుర్మార్గులకు తోడ్పడేవారెవరూ ఉండరు.

رَّبَّنَآ إِنَّنَا سَمِعْنَا مُنَادِيًا يُنَادِى لِلْإِيمَٰنِ
أَنْ ءَامِنُوا۟ بِرَبِّكُمْ فَـَٔامَنَّا ۚ رَبَّنَا فَٱغْفِرْ لَنَا ذُنُوبَنَا
وَكَفِّرْ عَنَّا سَيِّـَٔاتِنَا وَتَوَفَّنَا مَعَ ٱلْأَبْرَارِ ١٩٣

**193** "మా ప్రభూ! పిలిచేవాడొకడు విశ్వాసం (ఈమాన్) వైపుకు పిలవటం, 'ప్రజలారా! మీ ప్రభువును విశ్వసించండి' అని పిలుపు నివ్వటం మేము విన్నాము. అంతే! మేము విశ్వసించాము. కనుక ఓ ప్రభూ! మా పాపాలను క్షమించు. మా చెడుగులను మా నుంచి దూరం చెయ్యి. సజ్జనులతోపాటు మాకు మరణం వొసగు.

رَبَّنَا وَءَاتِنَا مَا وَعَدتَّنَا عَلَىٰ رُسُلِكَ وَلَا تُخْزِنَا يَوْمَ ٱلْقِيَٰمَةِ ۗ
إِنَّكَ لَا تُخْلِفُ ٱلْمِيعَادَ ١٩٤

**194** "మా ప్రభూ! నీ ప్రవక్తల ద్వారా నీవు మాకు చేసిన వాగ్దానం ప్రకారం మమ్మల్ని అనుగ్రహించు. ప్రళయదినాన మమ్మల్ని అవమానపరచకు. ఎట్టి పరిస్థితిలోనూ నీవు వాగ్దానానికి విరుద్ధంగా వ్యవహరించే వాడవు కావు."

فَٱسْتَجَابَ لَهُمْ رَبُّهُمْ أَنِّى لَآ أُضِيعُ عَمَلَ عَٰمِلٍ مِّنكُم مِّن

**195** వారి ప్రభువు వారి మొరను ఆలకించి ఆమోదించాడు[213] : "మీలో పనిచేసేవారి పనిని – వారు పురుషులైనా

---

వారికి బోధపడుతుంది. అందుకే వారు తమను నరకాగ్ని నుంచి కాపాడమని దీనంగా వేడుకుంటారు. ఆ తరువాతి మూడు ఆయతులలో కూడా మన్నింపుకై, పరాభవ స్థితి రాకుండా ఉండేందుకై ప్రభువును ప్రార్థించటం జరిగింది.

213. అరబీలో **'ఫస్తజాబ'** అని ఉంది. అంటే వారి వేడుకోలును ఆమోదించాడు అని ఇక్కడ దాని భావం (ఫత్‌హుల్ ఖదీర్).

ذَكَرٍ اَوْ اُنْثٰى ۚ بَعْضُكُمْ مِّنْ بَعْضٍ ۚ فَالَّذِيْنَ هَاجَرُوْا
وَاُخْرِجُوْا مِنْ دِيَارِهِمْ وَاُوْذُوْا فِيْ سَبِيْلِيْ وَقٰتَلُوْا وَقُتِلُوْا
لَاُكَفِّرَنَّ عَنْهُمْ سَيِّاٰتِهِمْ وَلَاُدْخِلَنَّهُمْ جَنّٰتٍ تَجْرِيْ
مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ ۚ ثَوَابًا مِّنْ عِنْدِ اللّٰهِ ۗ وَاللّٰهُ
عِنْدَهٗ حُسْنُ الثَّوَابِ ﴿١٩٥﴾

సరే, స్త్రీలయినాసరే – నేను వృధా చేయను.[214] మీరు పరస్పరం ఒకే కోవకు చెందినవారు.[215] కాబట్టి తమ స్వస్థలం వదలి వలస వెళ్ళినవారు (హిజ్రత్ చేసిన వారు), తమ ఇళ్ళనుంచి వెళ్లగొట్టబడిన వారు, నా మార్గంలో వేధింపులకు గురైన వారు, నా మార్గంలో పోరాడి చంపబడిన వారు – అటువంటి వారి చెడుగులను వారి నుంచి దూరం చేస్తాను. క్రింద కాలువలు ప్రవహించే (స్వర్గ) వనాలలో వారిని ప్రవేశింపజేస్తాను. ఇదీ అల్లాహ్ తరఫున వారికి లభించే పుణ్యఫలం. అల్లాహ్ వద్దనే అత్యుత్తమమయిన పుణ్య ఫలం ఉంది" అని సెలవిచ్చాడు.

214. 'పురుషులైనా, స్త్రీలైనా' అని నొక్కి చెప్పటంలోని ముఖ్య ఉద్దేశం ఏమిటంటే పుణ్యఫలం ప్రాప్తించే విషయంలో ఎలాంటి విచక్షణకు, హెచ్చుతగ్గులకు ఆస్కారం లేదు. కొన్ని కొన్ని విషయాలలో ఇస్లాం స్త్రీ పురుషుల కార్యపరిధులను వేరుపరచటం వల్ల బహుశా పుణ్యఫలంలో కూడా తేడా ఉంటుందేమోనన్న సందేహం ఎవరికయినా కలగవచ్చు. ఉదాహరణకు : కుటుంబ యాజమాన్యం, సంపాదనా బాధ్యత, ధర్మయుద్ధంలో పాల్గొనటం, వారసత్వంలో సగం వాటా స్త్రీలకు ఇవ్వటం – ఇత్యాది విషయాలనుబట్టి సత్కార్యాల పుణ్యఫలంలో కూడా హెచ్చుతగ్గులుంటాయేమోనని అనుమానం రావచ్చు. కాని హెచ్చుతగ్గులేమీ ఉండవు. ఒక మంచి పనిచేసినందుకు పురుషులకు లభించే పుణ్యఫలమే స్త్రీలకూ లభిస్తుంది.

215. ఈ వాక్యం వెనుకటి వాక్యంతో ముడిపడినది. విధేయతలోనూ, పుణ్య ఫలప్రాప్తి విషయంలోనూ స్త్రీ పురుషులంతా ఒకే తరహాకు చెందినవారు. కొన్ని ఉల్లేఖనాల ప్రకారం ఒకసారి హజ్రత్ ఉమ్మె సలమా (ర.అన్హా) దైవప్రవక్త నుద్దేశించి, 'ఓ దైవప్రవక్తా (సఅసం)! హిజ్రత్ సందర్భంగా స్త్రీల ప్రస్తావన రాలేదేమీ?' అని ప్రశ్నించగా ఈ ఆయతు అవతరించింది (తఫ్సీరె తబ్రీ, ఇబ్నె కసీర్, ఫత్హుల్ ఖదీర్).

**196** (ఓ ప్రవక్తా!) నగరాలలో దైవ తిరస్కారుల స్వేచ్ఛా సంచారం నిన్ను మోసపుచ్చ కూడదు.[216]

لَا يَغُرَّنَّكَ تَقَلُّبُ الَّذِيْنَ كَفَرُوْا فِي الْبِلَادِ ﴿١٩٦﴾

**197** ఇది చాలా స్వల్ప ప్రయోజనం మాత్రమే.[217] ఆ తరువాత నరకమే వారి నివాస స్థలం అవుతుంది. అదెంతో అధ్వాన్నమైన స్థలం.

مَتَاعٌ قَلِيْلٌ ثُمَّ مَاْوٰىهُمْ جَهَنَّمُ ۗ وَبِئْسَ الْمِهَادُ ﴿١٩٧﴾

216. ఈ మాట దైవప్రవక్త (స) నుద్దేశించి చెప్పబడినప్పటికీ ఇది సమస్త ముస్లిం సమాజానికి వర్తిస్తుంది. పట్టాణాలలో సంచరించటం అంటే వర్తకం కోసమో, ఇతరత్రా వ్యవహారాల కోసమో ఒక నగరం నుంచి ఇంకో నగరానికి, ఒక దేశం నుంచి వేరొక దేశానికి రాకపోకలు సాగించటం అని భావం. ఈ సంచారం వాణిజ్య అభివృద్ధికి, ప్రాపంచిక వ్యవహారాల పురోగతికి ప్రబల తార్కాణం. అయితే ఇవన్నీ తాత్కాలికమైనవనీ, కొద్దిపాటి లాభం మాత్రమేననీ, ఈ హడావిడిని, సందడిని చూసి విశ్వాసులు ఆందోళన చెందవలసిన పని లేదనీ అల్లాహ్ ధైర్యం చెబుతున్నాడు. విశ్వాసి అయినవాడు సదా అంతిమ పరిణామంపై దృష్టి నిలపాలి. విశ్వాసం గనక లోపిస్తే శాశ్వితమైన నరకాగ్నిని చవిచూడవలసి ఉంటుంది. ప్రాపంచిక సిరిసంపద లలో మునిగి తేలుతున్న అవిశ్వాసులు ఈ నరకాగ్నికి పాత్రులవుతారు. ఈ అంశం దివ్య ఖుర్ఆన్‌లో పలుచోట్ల వివరించబడింది. ఉదాహరణకు : (1). "అవిశ్వాసులైనవారే అల్లాహ్ ఆయతుల విషయంలో జగడాలకు దిగుతారు. కాబట్టి పట్టణాలలో వారు తిరుగాడటం నిన్ను మోసంలో పడవేయరాదు" (అల్ మోమిన్ – 4). (2.) "ఓ ప్రవక్తా! ఇలా ప్రకటించు: అల్లాహ్‌కు అబద్ధాలను అంటగట్టేవారు ఎన్నటికీ సాఫల్యాన్ని పొందలేరు. వారు కొన్ని రోజుల పాటు ఇహలోక జీవితంలో సుఖాలను అనుభ విస్తారేమో. కాని తరువాత వారెలాగూ మా వైపునకు మరలి రావలసిందే" (యూనుస్–70). (3). "మేము వారికి కొంతకాలం ప్రపంచంలో సుఖాలను అనుభవించే అవకాశాన్ని ఇస్తున్నాము, తరువాత వారిని అశక్తులుగా చేసి ఒక కఠోర శిక్ష వైపునకు లాగుకొనిపోతాము" (లుఖ్మాన్ – 24).

217. అంటే ఈ ప్రాపంచిక సుఖసౌఖ్యాలు, భోగవిలాసాలు పైకి ఎంత ఎక్కువగా కనిపిస్తున్న ప్పటికీ, వాస్తవానికి అవి బహుస్వల్పమైనవి. ఎందుకంటే చివరకు అవన్నీ అంత మయ్యేవే. అవి అంతం కాక పూర్వమే వాటిని అనుభవించే వారు కూడా అంతమవు తారు. ఈ ప్రాపంచిక లాభాలను, భోగవిలాసాలను జుర్రుకునే ప్రయత్నంలో వారు అల్లాహ్‌ను విస్మరిస్తున్నారు. అన్ని రకాల నైతిక నియమాలను, కట్టుబాట్లను, దేవుడు విధించిన హద్దులను అతిక్రమించే వీరు చివరకు సాధించేదేమిటీ?

**198** కాని తమ ప్రభువుకు భయపడుతూ మసలుకునేవారి కోసం క్రింద కాలువలు ప్రవహించే (స్వర్గ) వనాలున్నాయి. వాటిలో వారు కలకాలం ఉంటారు. ఇదీ అల్లాహ్ వద్ద నుంచి వారికి లభించే ఆతిథ్యం. సద్వర్తనుల కోసం అల్లాహ్ వద్ద ఉన్నది అన్నింటికంటే శ్రేష్ఠమైనది.[218]

لٰكِنِ الَّذِيْنَ اتَّقَوْا رَبَّهُمْ لَهُمْ جَنّٰتٌ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا نُزُلًا مِّنْ عِنْدِ اللّٰهِ ؕ وَمَا عِنْدَ اللّٰهِ خَيْرٌ لِّلْاَبْرَارِ ﴿١٩٨﴾

**199** గ్రంథవహులలో కొందరున్నారు – వారు అల్లాహ్‌ను, మీపై అవతరించిన దానినీ, వారి వైపునకు అవతరించిన దాన్ని కూడా విశ్వసిస్తారు. అల్లాహ్‌కు భయ పడుతూ ఉంటారు.[219] అల్లాహ్ ఆయతు లను కొద్దిపాటి మూల్యానికి అమ్ముకోరు. అలాంటివారి ప్రతిఫలం వారి ప్రభువు వద్ద ఉంది. నిశ్చయంగా అల్లాహ్ వేగంగా లెక్క తీసుకుంటాడు.

وَاِنَّ مِنْ اَهْلِ الْكِتٰبِ لَمَنْ يُّؤْمِنُ بِاللّٰهِ وَمَآ اُنْزِلَ اِلَيْكُمْ وَمَآ اُنْزِلَ اِلَيْهِمْ خٰشِعِيْنَ لِلّٰهِ ۙ لَا يَشْتَرُوْنَ بِاٰيٰتِ اللّٰهِ ثَمَنًا قَلِيْلًا ؕ اُولٰٓئِكَ لَهُمْ اَجْرُهُمْ عِنْدَ رَبِّهِمْ ؕ اِنَّ اللّٰهَ سَرِيْعُ الْحِسَابِ ﴿١٩٩﴾

218. పైన పేర్కొనబడిన వారికి భిన్నంగా అల్లాహ్ పట్ల భయభక్తులతో జీవితం గడుపుతూ, సదాచరణ చేస్తూ ఉండేవారున్నారు. వారి వద్ద ఆస్తి అంతస్థులు లేకపోవచ్చు. పలుకుబడి లేకపోవచ్చు. అయినాసరే దైవసన్నిధిలో వారు ఆదరించబడతారు. వారు దేవుని ఆతిథ్యం పొందుతారు. ప్రపంచంలో అవిశ్వాసులకు, ముష్రిక్కులకు లభించిన భాగ్యాలకన్నా విలువైన, శ్రేష్ఠమైన భాగ్యాలు ఈ సజ్జనులకు సర్వలోకప్రభువైన అల్లాహ్ దగ్గర లభిస్తాయి.

219. మహాప్రవక్త (సఅసం) దైవదౌత్యాన్ని సత్యమని ధృవీకరించి, విశ్వాస భాగ్యం పొందిన గ్రంథవహుల్లో సజ్జనుల ప్రస్తావన ఇక్కడ వచ్చింది. వారిలోని విశ్వాసాన్ని, ఇతర సద్గుణాలను కొనియాడుతూ అల్లాహ్ గ్రంథవహుల్లో వారి వైశిష్ట్యాన్ని స్పష్టపరిచాడు. అంటే గ్రంథవహుల్లోని అత్యధికులు ఇస్లాం మరియు ఇస్లాం ప్రవక్త (స)కు విరుద్ధంగా కుట్రలు పన్నుతుండగా, వారి వర్గానికే చెందిన కొద్దిమంది సజ్జనులు సత్యామృతాన్ని ఆస్వాదించి దేవుని దృష్టిలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారయ్యారు. ఎందుకంటే వీరు నిత్యం అల్లాహ్‌కు భయపడుతూ జీవించేవారు. జానెడు పొట్ట నింపుకోవటం కోసం దైవవాక్యాలను అమ్ముకునే రకం కాదు వీరు. దీన్నిబట్టి

**200** ఓ విశ్వసించిన వారలారా! మీరు సహనస్థయిర్యాలను ప్రదర్శించండి.[220] పరస్పరం సహనం గురించి బోధించు కుంటూ, (అల్లాహ్ మార్గంలో పోరుకు) సమాయత్తమై ఉండండి. అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. తద్వారా మీరు సాఫల్యం పొందవచ్చు.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ ٱصْبِرُوا۟ وَصَابِرُوا۟ وَرَابِطُوا۟ وَٱتَّقُوا۟ ٱللَّهَ لَعَلَّكُمْ تُفْلِحُونَ ﴿٢٠٠﴾

అర్థమయ్యేదేమిటంటే ప్రాపంచిక స్వప్రయోజనాల కోసం దైవవచనాలను పణంగా పెట్టేవారు, వాటికి వక్రభాష్యం చెప్పేవారు – లోకం దృష్టిలో ఎంతగొప్ప విద్వాంసులుగా, గురువులుగా చెలామణీ అయినప్పటికీ – దేవుని దృష్టిలో వారు విశ్వాసానికి, భక్తీ తత్పరతకు దూరమైపోయారు. హాఫిజ్ ఇబ్నె కసీర్ ఇలా అంటున్నారు: "గ్రంథవహుల్లో అల్లాహ్ చేత కొనియాడబడిన ఈ విశ్వాసులు యూదవర్గంలో పట్టుమని పదిమంది కూడా లేరు. అయితే క్రైస్తవుల్లో చాలామంది ఇస్లాం స్వీకరించారు" (తఫ్సీర్ ఇబ్నె కసీర్).

220. ఇక్కడ సహన స్థయిర్యాలను ప్రదర్శించటమంటే అర్థం మనోవాంఛలను అదుపులో ఉంచుకోవటం, విషయలోలత్వానికి దూరంగా ఉండటం, దైవాజ్ఞాపాలనకై మనసును సమాయత్తం చేయటం అన్నమాట! యుద్ధ సందర్భాలలో శత్రువుకు భయపడకుండా మొక్కవోని సాహసాన్ని **'ముసాబరత్'** అంటారు. ఇది సహనంలో అత్యంత కఠినతరమైన పరిస్థితి. అందుకే దీనిని వేరుగా ప్రస్తావించటం జరిగింది. యుద్ధరంగంలో చక్కని సమన్వయంతో, పటిష్టమైన రణనీతితో అప్రమత్తంగా ఉండాలని తాకీదు చేయబడింది. **'రాబితూ'** అంటే యుద్ధమైదానంలో మోహరించిన స్థలాల్లో అత్యంత అప్రమత్తతతో దైవమార్గంలో పోరాటం కోసం సమాయత్తమై ఉండటం. అందుకే "దైవమార్గం (యుద్ధం)లో ఒక్కరోజు చేసిన మోహరింపు ప్రపంచం మరియు అందులో వున్న సర్వస్వం కన్నా శ్రేష్ఠమైనది" అని హదీసులో అనబడింది (సహీహ్ బుఖారీ – బాబు ఫజ్లి రిబాత్). "మనసుకు భారంగా ఉండే పరిస్థితుల్లో పూర్తిగా వుజూ చేసి, చాలా దూరం వరకు మస్జిదులకు నడచిరావటం, ఒక నమాజు చేసి మరో నమాజు కొరకు మస్జిదులలో నిరీక్షించటం కూడా 'మోహరింపు' (రిబాత్) గానే పరిగణించబడింది" (సహీహ్ ముస్లిం – కితాబుత్తహార).